# త్యాగరాజ కీర్తనలు

## నాలుగవ భాగము

(స్వర సహితము)



స్వర సంకలనము :

'కళాప్రవీణ' మంచాళ జగన్నాధ రావు

సంపాదకుడు :

వాడ్రేవు పురుషోత్తం

తిరుమల తిరుపతి దేవస్థానముల వారి ప్రచురణ

Acc. No. 2032

# త్యాగరాజ కీర్తనలు

## నాలుగవ భాగము

(స్వర సహితము)

స్వర సంకలనము :

'కళాప్రవీణ' మంచాళ జగన్నాధరావు

సంపాదకుడు :

వాద్రేవు పురుషోత్తం

తిరుమల తిరుపతి దేవస్థానముల వారి ప్రచురణ

PLACED ON THE SHELF
Date 6-1-96

తిరుమల తిరుపతి దేవస్థానముల వారి
ప్రచురణ
డిసెంబర్ 1981
ప్రతులు 1,000

NR44 L67
35M81.4;2

T. T. D. GIFT BOOK

S. V. Central
Library,
T.T.D. TIRUPATI
Acc. No. 2032
Date

T. T. DEVASTHANAMS,
TIRUPATI.

T. T. D. GIFT BOOK

వెల : రు. 35-00

S. V. Central
Library,
T.T.D. TIRUPATI
Acc. No. 2032
Date

ప్రతులకు :
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ముద్రణ :
నాట్యకళ ప్రెస్
6-3-634, ఖైరతాబాద్.
హైదరాబాద్-500 004.

# ముందుమాట

సామవేద కాలం నుంచీ గాంధర్వ వేదమనే ఉపవేదం సంగీతాన్ని గురించి ప్రచారంలో వుంది. ఆ కాలం నుంచీ భారతీయ సంగీతం ఒకటిగానే వుంటూ క్రీ. శ. పదమూడవ శతాబ్దం తరువాత చారిత్రక కారణాల వల్లనైతేనేమి, వీణలో రామామాత్యులు, సోమేశ్వరపండితులు తెచ్చిన మార్పులవల్లనైతేనేమి, అటు ఉత్తర భారత సంగీతం హిందుస్తానీ సంగీతపద్ధతిగాను, ఇటు దక్షిణాత్య సంగీతం కర్నాటక సంగీత పద్ధతిగాను వేర్పడి మహోన్నత శిఖరాలనందుకొన్నాయి.

కర్నాటక సంగీతంలో మొదటినుంచీ ధాతు (సంగీతం), మాతువు (సాహిత్యం) లకు సమాన ప్రాధాన్యత వుంటూ ఆధ్యాత్మిక చింతనకు, లౌకిక, అలౌకిక అనుభవాలకు సంగీతం ఒక సాధనంగా ఏర్పడింది. పదకవితాపితామహుడైన అన్నమాచార్యులవారి నుంచి ఆధునిక వాగ్గేయకారులవరకూ సంగీతరచనలలో భక్తి సంగీతంపాలు అధికమే. మధురభక్తి పూరితాలైన అన్నమాచార్యులవారి శృంగారకీర్తనలు, క్షేత్రయ్యవారి పదములు మినహాయిస్తే, ఇంచుమించు దాక్షిణాత్య వాగ్గేయకారులందరూ భక్తితత్వాన్నే ఆలంబన చేసికొని తమ రచనలను సాగించారు. సాంప్రదాయిక పద్ధతులలో ధాతు మాతువులతో సుసంపన్నంగా విలసిల్లే భక్తి-సంగీతానికి మనది కాణాచి, తాళ్ళపాకకవులు, నారాయణతీర్థులు, భద్రాచలరామదాసులు, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి, త్యాగయ్య యింకా యెందరో వాగ్గేయకారుల రచనలు చెదురు మదురుగా ప్రచారంలో వున్నాయి.

మన సంస్కృతి, వాఙ్మయము, లలితకళలు వీని పునరుద్ధరణకు, బహుళవ్యాప్తికి తిరుమల తిరుపతి దేవస్థానంవారు అనేక పథకాలను చేపట్టారు. అందులో భక్తి సంగీత ప్రచారంలో భాగంగా త్యాగరాజకీర్తనలు, నారాయణ తీర్థుల వారి తరంగాలు, అప్రచలిత వాగ్గేయకారుల రచనలు స్వరసహిత సంపుటాలుగా అచ్చువేయాలన్నదీ ఒక భాగమే.

నిజానికి కర్నాటక సంగీతాన్ని అత్యున్నత శిఖరాలకు చేర్చిన ఘనత త్యాగరాజస్వామికే దక్కుతుంది. ఐతే యీనాడు దొరికిన ఏడువందల వరకు వున్న కీర్తనలైనా స్వరసహితంగా సంపుటాలుగా తెలుగులో లేవంటే ఆశ్చర్యం విచారం కలుగుతాయి. ఏదో ఒక పాఠం అచ్చులోలేని కారణంగా రాను రాను ప్రచారంలో త్యాగరాజకీర్తనల సంఖ్య తగ్గుతూ వస్తూండడమే కాక పాఠ భేదాలు యెన్నో తలయెత్తుతున్నాయి. ప్రముఖసంగీతవిద్వాంసులు, సంగీతవేత్త అయిన కళాప్రవీణ శ్రీ మంచాళ జగన్నాథరావుగారు తమవద్ద వేలాదిసంఖ్యలో మన వాగ్గేయకారుల రచనలు ధాతుమాతువులతో అచ్చునకు సిద్ధంగావున్నాయంటే కొంత అతిశయోక్తిగానే తోచింది. ఈ విషయాన్ని ముందుగా వూహించేననుకుంటూ, మంచాళవారు

వ్రాతప్రతులనుకూడా కొన్ని తెచ్చి చూపించారు. అన్నమాచార్యులవారి కీర్తనలను మంచాళ వారి ధాతుకల్పనతో మూడు సంపుటాలు తిరుమలతిరుపతి దేవస్థానంవారి ఆధ్వర్యంలోనే అచ్చువేయడం జరిగింది. త్యాగరాజస్వామివారి కీర్తనలు ౬.౭ సంపుటులుగా తేవాలని మాసంకల్పం. వీనిలో నాలుగవ సంపుటం మీముందు వుంది. ఈ సాపుటికి 'త్యాగరాజకౌముది' అనే శీర్షిక క్రింద పీఠిక వ్రాసియిచ్చిన ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపాధ్యాయులు శ్రీ ఆవుల సాంబశివరావు గారికి ధన్యవాదాలు.

సహృదయలోకం యీ మా ప్రయత్నాన్ని యెంతగా ఆదరిస్తే అంతగా మా కృషి ఫలించినట్లుగా భావిస్తాం. సెలవు.

పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

## వాగధీశ్వరి - ఆది

ప. పరమాత్ముడు వెలిగే ముచ్చట బాగ తెలుసుకోరే ! ||ప||

అ. ప. హరియట హరుడట సురలట నరులట
అఖిలాండకోటులట యందరిలో ! ||ప||

చ. గగనానిల తేజో భూమయమగు
మృగ ఖగ నగతరు కోటులలో
సగుణములలో విగుణములలో
సతతము సాధుత్యాగరాజార్చితుడిలలో ! ||ప||



SRI VENKATESWARA SWAMIVARU

Copyrights with
T. T. Devasthanams

Price : 0-25 Ps
T.T.D. Press Tirupati

# త్యాగరాజ కౌముది

అవునుమరి త్యాగరాజునుండి వెల్లివిరిసింది వెన్నెల వెల్లువ. పున్నమి చంద్రుడు సాగరాన్ని తరంగ విన్యాసంతో పొంగించినట్లు, త్యాగరాజు గాన, రాగ, వాగ్గేయ మాధుర్యం రసలోకాన్ని రాగరంజితం చేసింది. ఆనంద డోలికల్లో ఊగించింది. పరవశింప జేసింది. అయినప్పుడు త్యాగరాజు నుండి ప్రవహించిన రాగసుధను కౌముది అనడానికి అభ్యంతరం ఏముంటుంది? అలా అన్నప్పుడు కౌముదికే గౌరవం. కార్తీక పౌర్ణమినాటి వెన్నెలవన్నెలన్నీ, త్యాగరాజ సంగీత వైభవంలో నిండివున్నాయి కనుక.

త్యాగరాజు కాలం 1767 నుండి 1847 వరకు తలుచుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. 1750 నుండి ఒక శతాబ్దం పాటు వసుధైక సంగీతకళకే ఒక స్వర్ణయుగం. కర్నాటక సంగీత చరిత్రలో ఒక అధ్యాయాన్ని, ఔన్నత్యాన్ని సంతరించి పెట్టిన మూర్తిత్రయం–శ్యామశాస్త్రి (1761 - 1817), త్యాగరాజు (1767 – 1847), ముద్దుస్వామి దీక్షితులు (1776 – 1835) ఆ శతాబ్దంలోనివారు ముగ్గురూ తంజావూరు జిల్లాలోని తిరువారూరుకు సంబంధించినవారే! అలాగే యూరపులో రాగ విభావరిని పోషించిన బీథోవెన్, మోజార్ట్, మెండల్ సోన్, షోపైన్, షూబెర్ట్, వీబర్ ఆ కాలంనాటివారే! ఇది చూచినప్పుడు 'ఆ సమయంలో మానవాళి కళాహృదయం ఒక్కసారిగా పొంగిందా' అనిపిస్తుంది. వీరందరూ తమ సంగీత రచనలతో, ప్రయోగాలతో అపూర్వమైన ధాతుకల్పనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. ఆనాటినుండి ఈనాటివరకూ వారి ప్రభావం ఇటు దాక్షిణాత్య సంగీతంపైనా, అటు పాశ్చాత్య సంగీతంపైనా చెరగని ముద్రవేసింది.

ఈ ముగ్గురు ప్రముఖ వాగ్గేయకారులూ, తమిళ దేశంలో పుట్టి పెరిగి, గిట్టినా వారి గానసుధను అందించింది తెలుగు, సంస్కృతాలలోనే! తద్వారా తమిళ తెలుగు కళాహృదయాలలో సాన్నిహిత్యాన్ని కలిగించడమే కాక దక్షిణభారతంలో, కర్నాటక సంగీతంలో ఐక్యతను, సారూప్యాన్ని, సామీప్యతను సృష్టించివెళ్ళారు. అంతకుముందు మధుర నాయకులు, క్షేత్రయ్యల ద్వారా ఆరంభమయిన ఈ సమ్మేళనం, ఈ వాగ్గేయకారత్రయంతో పరిపుష్టిని చెందింది. దాక్షిణాత్య సామీప్యతకు త్యాగరాజు ప్రకృతులు పట్టుకొమ్మలైనారు.

త్యాగరాజు మరణించి, మనం స్వాతంత్ర్యం సంపాదించుకున్న 1947 నాటికి నూరేళ్లు మాత్రమే అయింది. కాని అంతటి వాగ్గేయకారుని జీవితం దాని వివరాలు మనకు పూర్తిగా తెలియవు. చరిత్ర రచన, పరిశోధన విషయాలలో భారతీయులకు ఎప్పుడూ ఏమరుపాటే!

బీథోవెన్, మోట్జార్ట్ జీవితాలు పూస గ్రుచ్చినట్లు వివరించబడివున్నాయి. ఏయే ప్రభావాలు, ఏయే పరిస్థితులు, త్యాగరాజు జీవిత గమనాన్ని మలుచుకొంటూ వచ్చాయో,ఆయనసృష్టించిన సంగీత సౌరభాన్ని గుబాళింపజేశాయో స్పష్టంగా చెప్పలేకుండావున్నాం. అందుకనే, పదేపదే పండితులు ఈ విషయంలో శ్రద్ధ చూపుతున్నారు. శ్రమ తీసుకొని పరిశోధనలు జరుపుతున్నారు. ఇది సంతోషించ తగ్గ విషయం.

త్యాగరాజు సంగీతసృష్టి విశాలమైనదని అందరికీ తెలుసు. కాని మొత్తం వారి గళం నుండి ఎన్ని కీర్తనలు పుట్టుకువచ్చాయో రూఢిగా నిర్ణయంకాలేదు. వారి శిష్యులైన సుందర భాగవతార్, కృష్ణభాగవతార్ మొదలైనవారి నుండీ, ప్రశిష్యుల నుండీ సేకరించిన కీర్తనలు మెండు. ఇప్పటికి సుమారు 710 కీర్తనలు దొరికినట్లుగా పండితులు నిర్ధారణచేసినారు. అవి 108, 104 రాగాలను ఆశ్రయించుకొని ఉన్నట్లుగా కూడా అభిప్రాయం వ్యక్తమవుతూ వుంది.

ఈ రాగాల ప్రశంస వచ్చినప్పుడు ఒక సందేహం కలుగుతుంది. రాగకదలికి చెలియలి కట్టలు కట్టిన 'స్వరార్ణవ' గ్రంథం త్యాగరాజుకి లభ్యమయిందేమో అని కొంతమంది ఊహించు కుంటారు. ఎందువల్లనంటే 'స్వరార్ణవం'లోని రాగాలు కొన్ని ఆయన ఆలాపనచేశారు. వాటిని తీసుకొని కొన్ని కీర్తనలు అల్లారు. అలా జరిగివుంటే 'స్వరార్ణవం' కొంత సార్థకత చెందినట్లే.

పరిశీలన తెలిపేదేమిటంటే, త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముద్దుస్వామి దీక్షితులు సంగీతరంగ ప్రవేశంచేసి ప్రతిభావ్యుత్పత్తులు సాధించి, సంగీతకళకు ప్రత్యేకమైన, విశిష్టమైన స్థానాన్ని సంతరించిపెట్టారు. అప్పటికి సంగీతం అన్యాశ్రయంగా వుండేది. ప్రత్యేక ప్రతిపత్తి లేక, నాట్యానికి ఒక భాగంగా వుంటూ వచ్చింది. నృత్త. నృత్యాలకు.అభినయానికి, అనువైన రచనలు బహుళ ప్రచారంలో వుండేవి. క్షేత్రయ్యగారి పదాల సొంపుకు ఇంపైన సహవాసిగా సంగీతం వర్థిల్లింది. అంతకుమునుపే సుమారు రెండువందల సంవత్సరాల క్రిందట తాళ్ళపాక వారి సంగీత స్రవంతులు ప్రవహించాయి. సంకీర్తన ప్రధానాంశంగా తాళ్ళపాకవారి గాన మాధురి స్రవించినది. వీటిలో సాహిత్యభావం మెండుగావుండి, సంగీత భావం దానికి తోడుగా మాత్రమే వుంటూ వచ్చింది క్షేత్రయ్యగారి పదవిలాసానికి, అభినయ విన్యాసానికి సరితూగే సంగీతస్థాయి కూడా కావలసి వచ్చింది. వారి పదాలలో సంగీత స్పృహ పెరిగింది.

అన్నమయ్యగారి తరువాత భక్తిసంగీతానికి పాదులుకట్టినవారు భద్రాచల రామదాసు, నారాయణతీర్థుల వారూను. వారి రచనలు సరళంగా వుండి భక్తకూటాలలో అనేక మంది చేరి భజనలు చేసుకోడానికి అనువుగా వుండేవి. అందుచేత అవి మిక్కిలిగా ప్రజాదరణ పొందాయి.

వీటికి తోడుగా యక్షగాన పరళి గొప్ప ప్రచారంలోకి వచ్చింది. జానపదులను సైతం అలరించి ఆకర్షించేకళ యక్షగానం. అన్ని కళలకు అది కాణాచి, అభినయం, నాట్యం, నృత్యం, సంగీతం వీటిని నడుపుతూ కథాగమనం వుండటంచేత యక్షగానం అందరినీ ఆకట్టుకొంటుంది.

ఇట్టిపరిస్థితులలో త్యాగరాజు ఉద్భవించారు. ఆప్రభావం ఆయనమీద కనిపిస్తూనే వుంది. వారు స్వయంగా రెండు యక్షగానాలు రచించారు. అవి (1) నౌకాచరిత్ర, (1) ప్రహ్లాద భక్తవిజయం. అలాగే రామదాసు పలుకుబడికూడా వారిమీద కనిపిస్తుంది.

అయితే త్యాగరాజు కళావేత్త మాత్రమేకాదు—భక్తుడుకూడా. గొప్పకళను సృష్టించాలంటే, కళాకారునికి గొప్పదైన ఆవేశంవుండాలి. త్యాగరాజుకు అట్టి ఆవేశాన్ని కలిగించింది భక్తి. ఆభక్తిలోనుండి వైరాగ్యంపెరిగింది. త్యాగరాజుపేరులోనే నిలబడివున్నాయి కదా త్యాగబుద్ధి, వైరాగ్యమూను. ఆధ్యాత్మికత పెరిగి త్యాగరాజు వేదాంతి అయినాడు. త్యాగరాజుకీర్తనా సాహిత్యాన్ని మథించాలంటే వేదాంతశాస్త్రాన్ని, అలంకారశాస్త్రాన్ని అధ్యయనం చెయ్యాలి. ఆసాహిత్యపు లోతులు అగాధాలుకావు కాని రసజ్ఞులకు, తాత్వికులకు నిరంతరానందాన్ని ప్రసాదించే కళాఖండాలుగా నిలిచేవున్నాయి.

త్యాగరాజుకీర్తనలలో ప్రత్యేకతలు, సంగీతసౌరభంతోపాటు, సాహిత్యవైభవం, కవితాప్రాభవం, సంగీతభాగం అలావుంచి, ఆకీర్తనలు చదువుతూవుంటే గొప్ప సాహిత్యాన్ని, మహనీయమైన కవిత్వాన్ని ఆస్వాదిస్తూవున్నట్లు వుంటుంది. తెలుగులోని తియ్యదనాన్ని త్యాగరాజు నిరూపించాడు గానానికి తెలుగు అనువైనదని వారి కీర్తనలు ఋజువుచేస్తున్నాయి. భావగాంభీర్యప్రకటనలో తెలుగు ఏమాత్రమూ తగ్గిపోదని ఈ కృతులు స్పష్టం చేస్తున్నాయి. ప్రకృతి, అందులోని భావాన్ని ఆవేశాన్ని అందించడానికి సరిగ్గా సరిపోయే పదజాలంతో నిండి వుంటుంది. ఆభావానికి ఆపదజాలానికి తులతూగే స్వరమాధుర్యం కుదిరివుంటుంది. త్యాగరాజు గొప్ప వాగ్గేయకారుడు మాత్రమేకాదు—కవీ, సాహిత్యవేత్తకూడాను.

అట్టి మహనీయమైన వాఙ్మయాన్ని పదిలపరచవలసివుంది. దాగివున్న సాహిత్యాన్ని బహిర్గతం చెయ్యవలసివుంది. తన బృహత్తరగాన, సృష్టిలో త్యాగరాజు ఎప్పుడు ఏకృతులను రచించాడో నిర్ణయించవలసివుంది. ఆయన అనుభూతులకు, కీర్తనలకు అవినాభావసంబంధం వుంది. దాన్ని కూలంకషంగా ఆవిష్కరించవలసివుంది!

ఆప్రయత్నాన్ని గొప్పవారైన పండితులు లోగడ చాలామంది చేసి వున్నారు. ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఈ సత్కార్యానికి పూనుకోవడం ఆనందించవలసిన విషయం.

అందుకు అన్నిటా అర్హులైన మంచాళ జగన్నాధరావుగారిని ఎంచుకున్నందుకు దేవస్థానంవారిని మెచ్చుకుంటున్నాను. జగన్నాధరావుగారు సంగీతకళకు అంకితమైన అపరత్యాగరాజు సంగీతం తప్ప మరొక జీవితం ఎరుగని ఋషిపుంగవుడు. అహర్నిశాదులు ఆయనకు అదేయావ అదే తపన అదేకృషి. వారికి దృష్టి సన్నగిల్లింది. అట్టి అనుభవం అందరికీ దురదృష్టకరం. కాని మంచాళవారు ఈ అవరోధాన్ని ఒక సోపానంగా మలుచుకున్నారు. బహిరంగంగా చూడలేరు కనక, అంతర్ముఖులైనారు త్యాగరాజు అంతర్ముఖుడై తాత్విక చింతనతో, భక్తిపారవశ్యంతో తన గాన లహరిని ఎలా ఆలపించాడో, అదేమార్గాన మంచాళవారు తమ సంగీత ప్రపంచాన్ని సృష్టించుకున్నారు. అందులో లీనమైపోయారు. పండితుడు, గాయకుడు, భక్తుడు, అన్నిటినీ మించి మంచి మనిషి అయిన జగన్నాధరావుగారికి త్యాగరాజ కీర్తనల సంకలన కార్యక్రమం అప్పగించడం గొప్పవిశేషం.

ఆ సంకలనాన్ని స్వరసహితంగా సంపుటాలుగా ప్రచురిస్తున్నారు. స్వరంతో పాటు, ఆయాకీర్తనల పుట్టుపూర్వోత్తరాలు, లోతుపాతులు, వాటిలోని సాహిత్య మాధుర్యం, సంగీతవైభవం—అన్నిటినీ మంచాళవారు కమ్మని తెలుగులో వివరించారు. ఇవి చదువుతూవుంటే "త్యాగరాజే స్వయంగా తన కీర్తనలకు వ్రాసిన వివరణాయిది" అనే భ్రమ పాఠకునికి కలుగుతుంది. జగన్నాధరావుగారికృషి, పాండిత్యం, కళానైపుణ్యం ఇందులో అక్షర రూపం ధరించాయి. సార్ధకతను సంతరించుకున్నాయి.

ఆవుల సాంబశివరావు

15 మే 1981

ఉపాధ్యక్షులు, ఆంధ్రవిశ్వవిద్యాలయం

వాల్తేరు.

# ప్రస్తావన

శ్రీమంతమైన భరతభూమిలో కొన్ని వందల సంవత్సరాలనుంచి తెలుగు వారు కళా సరస్వతిని తమ అమూల్యములైన కానుకలతో అలంకరిస్తూనే వున్నారు. దొరికినంత వరకు సంస్కృతాంధ్రములలో లక్షణ గ్రంథములు అనేకములు తెనుగువారు రచించారు. వీటిలో చాలా వరకు సంస్కృత గ్రంథములు దేశం నలుమూలల ప్రచారంలో వుండి ఇప్పటికి వివిధ దేశభాషలలో టీకా తాత్పర్యములతో అచ్చై నిలిచియున్నవి. సంగీతవాద్యములలో అనేకములగు పరిశోధనలు చేసి వాటిని భారతదేశమంతటను వాడుకొనడానికి వీలు కల్పించినదివారే. నేటికికూడా దక్షిణాదిని నిలిచివున్న సంగీతసంప్రదాయములు ప్రాచీన భారతదేశపు కళావైభముతే, దీనికి కారణములు. చరిత్ర పరిశోధించిన వారికి స్పష్టముగనే తెలియవచ్చును. విదేశీయుల ఆక్రమణలు, వారి సామ్రాజ్య స్థాపనా ప్రయత్నములు కొంతవరకు దక్షిణాదికి ప్రాకక పోవుటయే యిచ్చటి సంస్కృతియందు కలగలుపులు తక్కువగుటకు కారణమని చెప్పవచ్చును.

ఒకరితరువాత ఒకరుగా గడిచిన శతాబ్దములలో మహానుభావులైన సంగీత తపస్వులు పుట్టుచు వారి రచనా స్రవంతులను శిష్యప్రశిష్యుల ద్వారా ప్రచారమునందుంచుచు నేటికి మన వరకు ప్రవహించునట్లు పోషించుచునే యున్నారు.

తాళ్ళపాకవారు, వారి తరువాత క్షేత్రజ్ఞులు, అటుపిమ్మట భద్రాచల రామదాసు, వారికి కొంచెమించుమించు కాలము వారనదగు నారాయణ తీర్థులు, తరువాత మునిపల్లె సుబ్రహ్మణ్యకవి, మొదలగు వాగ్గేయకారులు తమ సంగీత సాహిత్యవైభవముల ఛాయలను నేటికిని మనపై ప్రసరించుచునే యున్నారు ఇట్టి వాగ్గేయకారుల ప్రభావములు ప్రసరించియే, శ్యామశాస్త్రి, ముద్దుస్వామి దీక్షితులు, త్యాగరాజస్వామివంటి మహానుభావులు అవతరించి నేడు మనము విని ఆనందించుచున్న సంగీత సృష్టిని చేయగలిగినారో యేమో !

నేడు మనము సంగీత త్రిమూర్తులని చెప్పుకొనుచున్న మువ్వురిలో, త్యాగరాజస్వామి వారి రచనలు, రచనారీతులు కొంతవరకు తక్కిన యిద్దరికంటె చాల అధికములనియే చెప్పుకొనవలెను. నిజమునకు అయ్యవారి సాహిత్యములను పరిశీలించెడి భాగ్యము కలిగినవారికి, అయ్యవారు నాదవిద్యారహస్యములను కూలంకషముగ నెరిగిన నాదోపాసకులనియు భక్తిజ్ఞాన వైరాగ్యములను త్రివేణీసంగమమును ప్రవహింపజేసిన రససిద్ధులనియు, భూతభవిష్యద్వర్తమానములను దర్శించిన ద్రష్టలనియు తోచక తప్పదు.

త్యాగరాజస్వామివారు సృష్టించిన సంగీత రస జగత్తు అలౌకికము. అయ్యవారి కాలము నాటికి కర్నాటక సంగీతము నాట్యమునకు ఒక అంగముగా రూపుదిద్దుకొని యున్నది. నాట్యమునందు తిరిగి నృత్యము, నృత్తము, అభినయము అను విభాగములకు అనువగు సంగీత సాహిత్యములు అనంతముగా వెలసి ప్రచారమునందు వేళ్ళుపాతుకొని నిలచియున్నవి.

సంగీతమనునది ఆముష్మిక, ఐహిక సంపాదనకు మూలమైనదేయైనను అందుగల రస ప్రవాహము ఐహికానందము వైపునకే ఎక్కువగా ప్రవహించుచుండుట ఆనాడు అధికముగనే యున్నదనుకొనవచ్చును. నృత్తనృత్యములకు కావలసిన గీత వర్ణ ప్రబంధ, దరు, తిల్లానలవంటి రచనలు కొంత ఎక్కువగానే వినబడుచుండేవి. అభినయమునకు అనువగు పదరచన కూడ నాటికి శిఖరస్థాయి నందుకొన్నది. అప్పటికే క్షేత్రజ్ఞులవారి పదములున్నత శ్రేణికి చెందినవై నిలద్రొక్కుకొని యున్నవి. రాజాస్థానములయందు విదుషీమణులైన నర్తకురాండ్రు నాట్య ప్రదర్శనములను యిచ్చునప్పుడు ప్రక్కవాద్యములు వాయించుటయందును, ఇట్టి నర్తకురాండ్రకు విద్యగరపుట యందును, అభినయాదులు ప్రదర్శించుటకు కావలసిన భావ సంపద పెంపొందింప జేయు సాహిత్యమర్మములు చెప్పుటకును, విద్వాంసులగు పండితులు కృషి చేయుచుండెడివారు. ఇట్లు చేయుటయందు వారికి ఐహికములగు సుఖభోగములకు వలసినన్ని మార్గములు ఆనాడు యేర్పడి యుండెడివి, ఇట్లు ఆముష్మిక ఫలప్రదమైన సంగీతము, తన ప్రథమధ్యేయమును క్రమముగా పోగొట్టుకొనవలసిన దశకు రాదొడగినది.

మధురభక్తియను నొక సాంప్రదాయమును మహానుభావులైన జయదేవాదులు కొంత రూపునిచ్చి తీర్చిదిద్దినారు వైష్ణవాచార్యులు అనేకులు తమరచనా వైదుష్యమును మధుర భక్తిసాంప్రదాయములతో నింపివైచిరి ఇందొకింత హద్దులు తప్పిన శృంగారము కనబడుచున్నను లౌకికమగు విషయ వాసనాలంపటములకు దూరములుగా వారి రచనలు గౌరవింపబడుచుండెడివి. ఇట్టి రచనలు ముఖ్యముగా అభినయమునకు ఎంతగానో ఉపయోగపడుచుండెడివి. వీనియందు నాయికానాయక భావములను, విప్రలంభశృంగారాదులను ప్రదర్శించుటకు అనువులు ఏర్పడి యుండుటకు, ముఖ్యముగా సౌందర్యవతులగు యువతులు ప్రదర్శించెడి యవకాశముండుటయు, ఇట్టి రచనలను మనోజ్ఞముగా పాడగల గాయనీగాయకులానాడు కోకొల్లలుగా తయారగు చుండుటయు వీటి ప్రచారమునకు ప్రధానకారణము లనుకొనవచ్చును.

మధురభక్తి సంప్రదాయములు కొంతవరకు వీరశైవుల పరమ మాహేశ్వరారాధన పద్ధతులతో కొంత కప్పబడి మరుగునకు పోవుచున్న కాలములో తిరుపతి యందు తాళ్ళపాకవారి వంశము ప్రారంభమైనది. శ్రీవేంకటేశ్వరుని నాయకునిగానెంచి యీ వంశస్థులు సుమారు పదుది వేలకు పైగా శృంగార, అధ్యాత్మ, వైరాగ్యకీర్తనములను తాముపాడి యితరులచే పాడించి ముఖ్యములగు అహోబిలను, శ్రీరంగము, సింహాచలము, శ్రీకూర్మము మొదలగు వైష్ణవ దేవాలయములయందు ఈ సంకీర్తనములను పాడెడివారిని, వీనిని అభినయించగల వారిని నిలిపెడి యాచారమును ప్రోత్సహించి తిరిగి యట్టివి నెలకొల్పి తాళ్ళపాకవారి రచనలు ఆయా దేవళము లకు రాగిపట్టములపై వ్రాయించి విద్వాంసులను పంపి ప్రచారమునకు తెచ్చుటకు కావలసిన వన్నియు సమకూర్చుచుండెడివారు.

జయదేవుని గీత గోవిందము నాటినుండియు తాళ్ళపాక అన్నమాచార్యులవారి కాలమువరకు దొరకిన రచనలను కొంత పరిశీలించి చూచినచో సంగీతమునది సాహిత్యమునందు

గల భావములను ప్రకటించెడి అభినయమునకు తోడుగానున్నదేగాని వేరుగా లేదని తోచుచున్నది. అప్పటిరచనలు అంతర్గర్భితమగు భక్తిగల శృంగారమునే ఎక్కువగా కలిగియుండెడివి. సంగీత సాహిత్యములొకదానితోనొకటి పోటీలుపడక సాహిత్యమను రాజునకు సంగీతమనునది మంత్రిగా నుండి రాజాజ్ఞకు బద్ధుడగు మంత్రివలె ఒదిగి ఒదిగి యుండెడిది, కనుకనే మాత్రాఛందస్సుల యందు గల వీరి రచనలు బలమగు తాళపు కట్టుబాట్లతో నుండి యేరాగమునందైనను సాహిత్యభావమును తెలిసి పాడగలిగినవారు పాడినచో రక్తికట్టగలిగినవిగా నుండెడివి. ఇందుగల సంగీతము గనుక వరికాదుల బరువులు, కాల, పైకాలపు సంగతి సందర్భముల బరువులు లేక సాహిత్యము ననుసరించెడి స్వరసందర్భములు కలిగి యుండెడివి.

ఇట్టి సాహిత్యపు బరువులను కొంతవరకు దించి, సంగీతపు సౌందర్యములను కొంతవరకు పెంచి నాటికాలమాన పరిస్థితులను గమనించి క్షేత్రజ్ఞులు వీటికి జతగా అభినయమును కూడ జోడించి కర్ణాటక సంగీత సరస్వతిని తీర్చిదిద్దినారు. క్షేత్రజ్ఞులవారి పదములు చదివి యానందించెడి వారు ఇది యొక అలౌకిక ఆనంద సాకరమని యందురు. పదములు పాడి ఆనందించెడివారు, ఒక్కొక్క రాగమునందు గల పదము ఆ రాగదేవతా స్వరూపమునకు సంపూర్ణ వివరణమందురు. అభినయము తెలిసినవారు యివి యొక రసజగత్తునకు సోపానముల వంటివని యందురు. ఎంకిపాటలు వ్రాసి వన్నెకెక్కిన మహాకవి కీ. శే. నండూరి వెంకట సుబ్బారావుగారు "పద పదము చిత్తరువు", అని ఊహా చిత్రములను కూడ చూడగలమని ఆనందించినారు.

ఇట్టి పదరచనా శిల్పమునకు తొలుదొల్త అన్నమాచార్యులవారు కొంతవరకు పునాదులను వేసినారని ఇటీవలనే బయల్పడిన తాళ్ళపాకవారి సంకీర్తన భండారము వలన మనకు తెలియవచ్చుచున్నది. ఏలననగా అన్నమాచార్యులవారికి పూర్వము ఎట్టి సంగీత యోగ్యములగు రచనలుండెడివో తెలిసికొనుటకు ఆధారములు అంతగా దొరకుట లేదు. ఇచట నొక విషయము కొంత స్పష్టముగా చెప్పుకొనక తప్పదు పదమూడవ, పదునాల్గవ శతాబ్దములకు పూర్వము రచింపబడిన సంగీత గ్రంథములయందంతటను శ్రుతుల నిర్ణయములు, తాళదశప్రాణములు మొదలగు శాస్త్రవిషయములపై "వారిట్లు చెప్పిరి, ఇది తప్పు, వీరిట్లు చెప్పిరి, అదితప్పు. ఇట్లుండుట సరియైన నిర్ణయము" అనుచు వాదోపవాదములు తప్ప ఆయా గ్రంథకర్తలకాలము నాటికి వాడుకయందున్న గీతకీర్తనాదుల లక్షణములుగాని, ఆయా కాలములనాటి వాగ్గేయకారుల రచనలుగాని, చరిత్రలుగాని, అప్పటివారు పాడుకొనెడి రచనల స్వరములు మొదలైన ఉపయుక్తములగు విషయములను వివరముగా ఎవ్వరును చెప్పియుండలేదు. కారణము బహుశః యిది శ్రవ్యవిద్య గనుక దీనిని వ్రాయుట అసాధ్యమనియో లేక వ్రాసినను ఉపయోగముండదని యెంచియో అప్పటివారు భావించి యుండవచ్చును. కనుకనే అన్నమాచార్యులవారు సంకీర్తన లక్షణములను ఏర్పరచి అందు వివిధ విధములగు గేయఫణతులను, వాటి పేరను అందు గమనించవలసిన యితర విషయములను సోదాహరణగా చెప్పియున్నారు.

అదృష్టవశమున తాళ్ళపాక వారి రచనలు తామ్రఫలకములపై మనకు నేడు లభ్యములగుచుండుటచే ఏల, జోల, శృంగార సంకీర్తనములు, ఆధ్యాత్మ సంకీర్తనములు, వైరాగ్యసంకీర్తనలు, తుమ్మెదపదములు, చందమామ పదములు, ఒకటియననేల. అనేకరకములగు గేయరచనాశిల్పములకు ఆధారములు కనబడుచున్నవి. దురదృష్టవశమున వీనికి సమకూర్చబడిన సంగీతము మాత్రము అంతరించి పోయినది. 'ఇట్లుండి యుండవచ్చును' అని యూహించుట తప్ప వేరు మార్గము లేదు.

ఈ శతాబ్దపు తొలిరోజులలో స్వరములను చదువుకొని పాడుకొనెడి విధమును కొంతవరకైనను తెలియజేయుటకు అనువగు పద్ధతిని ఆచరణలోకి తెచ్చి మహానుభావులగు వాగ్గేయకారుల రచనలను గ్రంథ రూపమున ముద్రించి నిలిపెడి ప్రయత్నములు జరిగినవి. అప్పటికే ఎందరో మహానుభావుల రచనలకు సంగీతరూపములు నశించి పోయినవి. సాహిత్యములను మాత్రము టీకా తాత్పర్యములతో వ్రాసియుంచుకొనెడి వారైనను యుండుటవలన కొందరి గీత కీర్తనాదుల స్వరూపములు కొంతవరకైనను మనకు లభ్యములగుచున్నవి. మనముందు తరముల వారికి కొంతవరకైనను నేటికి గల, మహానుభావుల రచనలను స్వరసహితములుగా అందించెడి ప్రయత్నము చేయుట న్యాయమని తోచుచున్నది. ఇట్లు జరిగిన ప్రయత్నములలోనివే 1) 1840–59 ప్రాంతములలో ప్రారంభించబడి 1904 నాటికి వెలువడిన 'సంగీత సంప్రదాయ ప్రదర్శిని', దీనియందు ముద్దుస్వామి దీక్షితుల తండ్రి తాతల పరంపరలలో గల వారి సంగీతరచనలన్నియు దీక్షితులవారి మనుమడగు సుబ్బరామ దీక్షితులవారు వారి స్వంతరచనలతో చేర్చి కూలంకషముగా ముద్రించుకొన్నారు. 2) 1880–90 ప్రాంతములలో తచ్చూరు సింగరాచార్య సోదరులు వారికి కొంత పూర్వులవియు, వారి సమకాలీనులవియు, వారివియు రచనలను నాటికి గల సంప్రదాయములు, పద్ధతులు మొదలగునవియును పుస్తకరూపముల ముద్రించినారు. ఈ శతాబ్దపు తొలిరోజులలో విద్వాంసు లనేకులు తమ పాఠాంతరములను గ్రంథ రూపమున వెలువరించి సంగీత విద్యాపిపాసులకు మహోపకారమును చేసినారు. ఇప్పుడు యిట్టి స్వరరచనా విధానము కొంత స్థాయీభావమునకు వచ్చి ముద్రణాది సౌకర్యములు ఇతోధికముగా పెరిగి గ్రంథములను ఉపయోగించెడి వారి సంఖ్యయు పెరిగి ప్రోత్సాహము ఎక్కువగా కనబడుచున్నది.

సంగీతమునందు గల ఆకర్షణ ప్రభావమునకు వశులు కాని వారుండరు. తమకు తాము ఉపదేశింపదలచిన విషయములను పాటలుగా చెప్పి, తాము పాడి, తమ శిష్య ప్రశిష్యులచే పాడించి, చదువను వ్రాయను నేర్వని వారికైనను కొన్ని మంచి విషయములను మనసునందు నాటునట్లు చేయుటకు మహానుభావులైన వాగ్గేయకారులు తమ రచనల మూలమున ప్రయత్నించిరనుటలో సందేహము లేదు. ఒక విషయమును చదివినప్పుడు కలిగెడి యానందముకన్న గేయరూపమున దానిని శ్రావ్యమైన కంఠస్వరముగలవారు పాడినప్పుడు వినెడి వారికి కలిగెడి ఆనందము అధికము అనుభవైకవేద్యము! దీనిని గుర్తించిన ప్రాచీనులు సంగీతమును ఆపాతమధురమనియు, సాహిత్యమును ఆలోచనామృతమనియు చెప్పియున్నారు. మత ప్రచారము

నకును, మానసికౌన్నత్యమును పెంపొందించుటకును, మానవునియందు గల దుష్ట ప్రవృత్తులను కొంత అదుపులో నుంచుటకును, క్షణికమగు మానవ జీవితమును అలౌకికమగు సంతోష సంపదలతో నింపుటకును సంగీతమును ఒక విశిష్ట సాధనముగా గుర్తించిన మన పెద్దలు ఆయా సందర్భములకు తగిన రీతిని గీత కీర్తనాది రచనలను సృష్టించుకొని యున్నారు.

భాష అక్షరముల కలయిక. ఇట్టి భాషను తీర్చిదిద్ది, సంస్కరించి, చందస్సులను నిర్మించి గద్య పద్యాత్మకములైన కావ్యములు, శాస్త్రములు సృష్టించుకొని ఆచంద్రార్కమగు కీర్తిని పొందినవారు మన పూర్వులు. భాషయందు వేరు వేరు భావములను వ్యక్తీకరించుటకెట్లు అనంతములగు పద వాక్యము లేర్పడినవో అట్లే సంగీత శాస్త్రమునందు ఓంకార రూపమగు నాదమునకు సప్తస్వరములతో కూడిన స్థాయిలు, గమకములు మొదలగు కట్టుబాట్లను సృష్టించుకొని ఆనందించినవారు మన పూర్వులు. ఏబది రెండక్షరములతో అనంతమగు వాఙ్మయము ఎట్లు సృష్టించబడుచున్నదో, అట్లే సప్తస్వరములు, స్థూలములగు పన్నెండు ధ్వనులుగలస్థాయి, వీటితో సంగీతమునందు రాగములను సృష్టించుకొని వానియందు గీతకీర్తనాదులను పాడుకొని ఆనందించిన వారు మన ప్రాచీనులు. వారు తీర్చిదిద్దిన యిట్టి మహత్తరమగు సంపదను క్షణ క్షణ పరివర్తనాత్మకమగు కాల ప్రవాహమున కరిగి నశింపకుండునట్లు కొంతవరకైనను ప్రయత్నించి నిలుపుటకు మార్గముల నన్వేషించుట మన కర్తవ్యము.

త్యాగయ్యావారు "కోలాహల సప్తస్వర ముల గృహముల గురుతే మోక్షమురా" అని తమ శంకరాభరణ రాగమునందలి "స్వర రాగ సుధారస" అను రచనయందు చెప్పుకున్నారు. అట్లే యింకను కొన్ని రచనలయందు తాము ముక్తిమార్గమని నమ్మిన యీ విద్యయందుగల రహస్యములను వారు చెప్పుటయు గమనార్హము.

సంగీత విద్యయందుగల ఆముష్మిక మార్గమును అన్వేషించెడివారు అప్పుడును, యిప్పుడును, ఎప్పుడును మన మధ్య ప్రభవించుచునే యున్నారు. ఇట్టి వారిలో కొందరు ఆత్మార్థము తమ ఉపాసనను వినియోగపరచుకొందురు కొందరు యిటి మహదానందకరమగు ముక్తి మార్గములు ఇతరులకు పంచి యిచ్చుటకు ప్రయత్నింతురు. మరి కొందరు యీ విద్యను ఐహికములగు యితర విషయములకును జీవనోపాధికిని వినియోగింతురు అట్టి వారిలో అయ్యవారు ఏ కోవకు చెందుదురో వారి ముఖారి రాగమునందుగల "సంగీతశాస్త్రజ్ఞానము సారూప్య సౌఖ్యదమే మనసా" అను రచనము చెప్పుచున్నది. అను పల్లవియందు "శృంగార రసాద్యఖిల సార పూరిత రామకథానందాదియుత సంగీత శాస్త్రజ్ఞానము" అనుకొన్నారు.

ఇట్లనుటలో నొక పరమ సత్యము అలవోకగా ఉటంకించుకొన్నారు. సృష్టి, స్థితి లయములనుమూడు శక్తులును అవినాభావ సంబధములగుటచే రామకథ యందుగల శృంగారము, భక్తి, ముక్తి మొదలగునవన్నియు మనసునందు నింపుకొని గానమునందు పాడి వినెడు వారిని తమతోపాటు తరింపచేయుటయే సంగీత శాస్త్రజ్ఞాన ఫలముగా లభించెడి సారూప్య

సౌఖ్యమని అయ్యవారి తాత్పర్యమై యుండవచ్చును. ఇట్టి జ్ఞానమును పొందిన వారికి కలుగబోయెడి శుభములను గూర్చి చరణమునందు ఇట్లు వివరించియున్నారు. 'ప్రేమ' అనగా సర్వజీవులయందు సమాన దృష్టిగల ప్రేమ, 'భక్తి' తమకన్న అతీతమగు దివ్యశక్తిగల పరమాత్ముని గుర్తించి వానికి వినమ్రులగుటయే భక్తి. "సుజన వాత్సల్యము"—మానవాళికి మేలు చేకూర్చెడి నడవడిగల వారును, ఆదర్శప్రాయములును అగువారు సుజనులు. ఇట్టి వారి యెడ కలిగెడి వినమ్ర ప్రేమ దృష్టియే సుజన వాత్సల్యము. ఇవి కల్గిన పిమ్మట అట్టివారికి శ్రీమద్రమావర కటాక్షము కలుగును. ఇట్టి గుణములను పొందినవారు నియమబద్ధులై సద్బుద్ధి సత్కార్యములయందును నిష్ఠ గలిగి యుందురు. అట్టి వారికి యశస్సు, ధనము కోరవలసిన యవసరము లేకుండగనే లభ్యము కాగలవు. మానవుడు యశోధనములకై ఆదినుండి పాటుపడినచో వానికి జ్ఞానము నశించునని కాబోలు ముందుగా 'ప్రేమ, భక్తి, సుజన వాత్సల్యము, శ్రీమద్రమావర కటాక్షము, నేను, నిష్ఠ' అనునవి ముందు సంపాదించుకొని యశోధనములయందు గల తబ్బిబ్బులను తప్పించుకొనుడని కాబోలు అయ్యవారి హెచ్చరిక. తాము ఇట్టి సంగీతమును ఆరాధించినారు. ఇట్లారాధించుటయందు నేర్పును అయ్యవారు కనబరచినారు. కనుకనే "నేర్పుగల్గు త్యాగరాజు నేర్చినట్టి సంగీతశాస్త్రజ్ఞానము సారూప్యసౌఖ్యదమే" అని యన్నారు. ఆముష్మిక సాధనకు సంగీతమును వినియోగించిన నాదయోగి గనుక ఆ మహానుభావు డట్లనగలిగినాడు.

అయ్యవారి కాలమునాటికి రాజ సభలయందు గాన విద్యకు కొంత గౌరవము లభించుచున్నను అది పాడి తరించెడి వారికి అంతగా అందుబాటులోనుండక కొంత క్లిష్టములగు మర్మములతో నిండి గురువుల కృప కల్గిననే వచ్చెడిదై, ఆ గురువుల కృపను సంపాదించుటకు ఎట్టి పనులకైనను సిద్ధపడిన వారికే తప్ప అన్యులకు వశముగానిదై యున్నది. అప్పటికి గాన విద్య, శృంగార రస పూరితములగు నాయికా నాయక భావములను వివరించెడి రచనలతో నుండెడిది. సాధారణముగా గోపికా కృష్ణుల ప్రణయ గాథలను వర్ణించెడివిగా రచన లసంఖ్యాకములుగా నాటి వాఙ్మయమున మనకు కనబడుచున్నవి వైష్ణవ సంప్రదాయమున యిట్టి రచనలకు గల ఆకర్షణను గమనించి కొందరు శైవులు తమ శివదేవునికి కూడ యిట్టి లీలలను సృష్టించుకొని రచనలను చేసుకొన్నారు. అట్టి వాని యందలివే పంచరత్న కవి విరచితమగు "గీత శంకరము" మొదలగునవి. ఇంకను శివ తాండవమును వర్ణించెడి రచన లెన్నియో నాడు వెలసినవి. కొంత సంస్కారముగల పండితులకు గాన విద్యను భక్తి మార్గమునకు తరలించి దీనిని, అభినయించెడి వారికి ఉప విద్యగా మాత్రము నిలిచి పోకుండ కాపాడవలెనను ఉద్దేశము కలిగి అట్టి ప్రయత్నములు నాడు కొంత సాగినట్లు తోచుచున్నది.

అగ్ని యనునది పూజించినచో పుణ్య సంపదమగును. తెలియని వారి చేతులయందు పడినచో వారిని, వారి పరిసరములను భస్మీపటలము చేయును. అట్లే శృంగారమనునది సృష్టికి మూలము. దానిని అలౌకికములగు తెరల మధ్యదాచి యుంచిననే ఐహిక సుఖప్రదమైనను, ఆముష్మిక చింతనమునకు దారి జూపెడిదియై మానవుల కుపయోగపడును. అట్లు కానిచో

మానవుని యందలి నీచ ప్రవృత్తులను ప్రకోపింపజేసి వాని యధః పతనమునకు దారి తీయును. అధ్యాత్మిక శృంగార మనునది యూహించిన మహానుభావుల దృష్టి అతి విచిత్రము స్త్రీ, పురుషుని యందు వాంఛించెడి సుఖము క్షణికమైనదే యైనను అది సర్వోన్నతము. దీనిని శాశ్వతముగా పొందుటకు జీవుడు తాను స్త్రీయై పరమాత్ముని పురుషునిగా భావించి ఆ పరమ పురుషునికి దాసిగా, పత్నిగా, ప్రియురాలిగా తనను సమర్పించుకొని శాశ్వతమగు ఆ సుఖమును పొందుటయే అధ్యాత్మిక శృంగారతత్త్వము జీవులు యిట్టి ప్రయత్నము అను సాధనను చేయుటయే మధుర భక్తి సంప్రదాయము. ఇది పరిణతి పొందని వారిని కొంత తప్పు త్రోవలను తొక్కించునదిగానే కనబడుచున్నది. ఐనను, జ్ఞానులు, తపస్వులు, ద్రష్టలు అయిన వాగ్గేయకారులనేకులు తమ అలౌకిక శృంగార సాహిత్యములతో పరమ పురుషునారాధించుకొని తరించినారు, అట్టి వారిలో జయదేవుడు, తాళ్ళపాక అన్నమయ్య, పెద తిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు, క్షేత్రజ్ఞులు, లీలాశుకుల యవతారమని చెప్పుకొనదగిన నారాయణ తీర్థులు మొదలగువారు. వారి రచనా వైభవములతో ఇంకను మనకు సన్నిహితులుగావే యున్నారు. జీవాత్మ పరమాత్మల ఏకత్వమును సాధించుటకు ఇదియొక విశిష్ట మార్గము.

వైష్ణవ సంప్రదాయనందలిదగు అధ్యాత్మ శృంగారము దైవభక్తి శూన్యులును సుజ్ఞాన హీనులు నగు వారికి సాధారణమగు కాముక క్రీడలవలెనే తోచును. అట్టి వారి సంఖ్య ఆనాడు అధికముగా నుండుట వలనను సంపన్నులు, ధనవంతులు. రాజులు మొదలగువారు కళా పోషణ మను పేర కొంత యిట్టి వారిని ప్రోత్సహించుట వలనను, అయ్యవారివంటి మహానుభావులైన వాగ్గేయకారుల యావిర్భావమునకును, అట్టి వారు చేసిన అముష్మిక ఫలప్రదమగు సంగీత సృష్టికిని కారణములలో నొకటి కావచ్చును.

అప్పటికే భక్త కూటములు, భజన మందిరములు, దేవాలయ ప్రాంగణములయందు భక్తజన గోష్ఠులు కొంత కొంత ప్రచారమునకు వచ్చుచుండుటయు, జరిగి యుండవలెను. నాడు భద్రాచల రామదాసు, నారాయణతీర్థ యతీంద్రులు మున్నగు వారి రచనలనేగాక, కొంత కొంత తాళ్ళపాక వారి రచనలు కూడా యీ భక్త బృందములలో పాడుకొనుచుండెడివారు. వారికి ఏక ధాతుకములు, ద్విధాతుకములునగు భక్తిరస పూరితములగు రచనలు పాడుకొనుటకు సులభ సాధ్యములుగా నుండెడివి. ఏలనగా, ఒకరు ఒక పంక్తిని పాడి విడువగా తక్కినవారు స్వర లయబద్ధముగా దానిని తిరిగి యనవలసి యుండుట వలన సంగీతపు బరువు అంతగా ఇందు ఒదుగుటకు వలను పడదు గదా! ఏమైనను నేటికిని తీర్థుల వారి తరంగములు రామదాసుల వారి రచనలు. మనకు కొన్నియైనను లభ్యములగుచున్నవనగా అది యిట్టి భక్త బృందముల కారణముననే యనుకొనుటకు సందేహము లేదు.

అయ్యవారి చిన్నతనమునందు వారి మాతృశ్రీ రామదాసులు, పురందరదాసులు మొదలగు వారి రచనలు శ్రావ్యముగా గానము చేయుచుండెడి వారట. కనుకనే అయ్యవారికి అప్పటికే మహాప్రసిద్ధుడై రామ సాక్షాత్కారమును పొందిన భక్తులలో నొకరని కీర్తిగలిగిన భద్రాచల రామదాసులు, ప్రహ్లాద పరాశర నారద పుండరీకులతోపాటు ఆరాధనీయులైనారు.

వారు తమ కీర్తనములు కొన్నిటియందు "రామదాసుని రక్షించిన విధముగా నన్నేల రక్షింపవ"ని రామభద్రుని ప్రశ్నించుకొన్నారు. రామదాసులవారి ఏకధాతుక, ద్విధాతుక రచనలును అయ్యవారి దివ్యనామ సంకీర్తనములయందలి యట్టి రచనలను గమనించినచో చాలవరకు భాష, శైలి, సంగీతము రామదాసులవారి యడుగుజాడలలో నడుచుకొన్నట్లు తోచుచుండును.

అయ్యవారి కీర్తనములలో సంగీతపు బరువులను కొంత పెంచినవియు అనేకములు గలవు. సుమారు వంద సంవత్సరములకులోపున, వెలసిన మహా విద్వాంసులు కొందరు అయ్యవారి రచనలకు ఈ సంగీతపు బరువులు యింకను అధికముగా పెంచిరని పెద్దలు చెప్పుదురు. ఏది యెట్లున్నను కృతి కీర్తనాదులకు సంగతులను చేర్చుకొనెడి పద్ధతి అయ్యవారి కాలమునుండియే ప్రారంభమైనదని అనుకొనవచ్చును.

అప్పటికి వాడుకయందు ఎక్కువగానున్న అభినయ విద్యకు అనుబంధముగా నుండెడి సంగీతమునందును వివిధ విధములగు భావములను అభినయమందు ప్రదర్శించుటకు అనువుగా సంగతులను వేయుటయనునది జరుగుచునేయుండి యుండవచ్చును. అది భక్తిసంగీతమునందును చోటు చేసుకొనుట అయ్యవారి కాలమునుండి ప్రారంభమైనదేమో!

నేటికిని పదము, శ్లోకము మొదలగువానిని అభినయించునప్పుడు వేరు వేరు భావములను ప్రకటించుటకు ఒకే వాక్యమును పలుమార్లు పాడుచుండుట మనము గమనించుచునేయున్నాము. నేడు నాట్యము సంగీత సంపర్కమును పూర్తిగా పోగొట్టుకొనినట్లు కనబడుచున్నది. కనుకనే కర్ణ కఠోరములగు గొంతులతో ఒక వాక్యమును ఒకే స్వరములయందు భావ హీనములుగా ఉప విద్యా నిర్వాహకులు పాడుచుండగా బంగారు బొమ్మల వంటి సౌందర్యము గలిగి మనోజ్ఞమగు అభినయ విద్య నభ్యసించిన వారైన నర్తకులు నర్తకురాండ్రు నాట్యమును ప్రదర్శించుచున్నారు. ఇది చూచుటకు ఎంత బాగున్నను వినుటకు అతి పేలవముగా నుండుననుటలో సందేహము లేదు.

నిజమునకు ముక్తిసాధనములగు యీ విద్యలను వాటివాటికి కావలసిన హంగులను సమకూర్చుకొనిగాని ప్రదర్శించుట న్యాయముగాదు. ఇట్లే కంఠస్వరమునందు మార్దవము ఆకర్షణ విద్యయందు అధికారము లేనివారగు గాయకులు మహానుభావుల రచనలను అపభ్రంశములగు ఉచ్చారణలతో అర్థహీనమగు రణగొణధ్వనియా యనునట్లుండ ప్రదర్శించుచున్నారు. ఇట్టివి విని చూచి ఆనందించెడి రసికలోకమునకును యిప్పుడు కొదువకనబడదు.

అయ్యవారి రచనలయందు మాటలు, వానికి తగిన స్వర సందర్భములు కలిగి కాల ప్రమాణములను తెలిసినవారు పాడి వినిపించదగిన రచనలెన్నియో గలవు. తిరిగి ఈ కాలప్రమాణమును సరిహద్దులు తప్పిపోవుటయు జరిగి కొంత కాలమగుచున్నది. సుమారు ఏబది యేండ్ల క్రిందట వినిన కొన్ని రచనలు నేడును వినుచున్నాము, అవి నానాటికి విమానవేగమువలె తమ గమ

నము సందర్భ్కి వేగమును పెంచుకొనుచు వెనుకటి కాలమున విన్నవారికి 'యిదియేనా ఆ రచన' అనిపించెడి విధముగా రూపుమారి వినబడుచున్నది. 'వెనుకటివారివలె పాడినచో నేడెవరు విందురు' అని కొందరు బుద్ధిమంతులు ప్రశ్నించుచుందురు. వెనుకటివారి రచనల్లోనుంచి తమకు తోచినవి తామే రచించుకొని పాడుకొనవచ్చునుగదా. ఇట్లు చేయక వెనుకటివారి రచనలోని సౌందర్య శిల్పమును చెరిపి పాడుచేయుటకు మనకేమి అధికారముగలదని వీరికి తోచకుండుట శోచనీయము. ఉదాహరణకు పూర్వనిర్మిత మహా మందిరములవంటివి నేడు మనము నిర్మించుకొనుటలేదు. అయ్యవారు చెప్పినట్లు 'వానగుడిసెలయందే' మనము నివసించుచున్నాము. వీనిని మన యవసరములకు, మన యంతస్థులకు తగిన రీతిని ఏర్పరచుకొనుచున్నాము. తాజ్ మహాలును ఒక మధ్య తరగతి కుటుంబపుటావాస యోగ్యముగాను, మధురమీనాక్షి దేవాలయమును సామూహిక విపణి స్థలముగాను మార్చుకొనుచున్నామా? ఇకముందు అట్లుచేసెడి ప్రబుద్ధులును అవతరింతురో ఏమో! భక్తిరస దృష్టిలేనివారికి కాళిదాసు కవిత్వమునందును, శంకర భగవత్పాదులవంటివారి దేవీస్తోత్రములయందును అమ్మవారి వర్ణనలలో అపభ్రంశములగు అవయముల స్వరూపములే కనబడవచ్చును. అట్లే వస్తుగౌరవము తెలియనివారికి రాళ్ళు, రత్నములు, ఒకే విధముగా నుండవచ్చును. ప్రాచీనమైనదంతయు మూఢాచారముగనే తోచెడివారిని యేమనుకొనవలసినది? ప్రాచీనుల సంప్రదాయములను గౌరవించి పాటించదలచినవారు పాటించవచ్చును, లేనివారు వానిని వదలి యూరకుండవచ్చును. కాని వంకరటింకరలుగా చేయుటమాత్రము న్యాయము కాదు. అనేక విషయములయందు ప్రాచీనులు నేటివారమగు మనకన్న తెలిసినవారు, గొప్పవారు అనుకొనుటలో దోషము లేదు.

ఒకప్పుడు గానసభలయందు సుమారు మూడు నాలుగుగంటల వ్యవధిలో అయ్యవారి రచనలు పది పన్నెండయినను వినబడుచుండెడివి. ఇందుకొన్ని మధ్యమకాలమున, కొన్ని విలంబకాలమున నుండెడివి. కొన్నిటియందుగల రసవత్తరమగు వాక్యములను గైకొని నెరవులుచేసి విస్తరించుట జరుగుచుండెడిది. గంభీరములును శ్రోతలయందధికులకు అర్థమగునవియును ఘన, నయ, దేశీయ రాగములను కొన్నిటిని ఆలపించుచుండెడివారు. ఇట్టి సభలలో శ్యామశాస్త్రిగారివియు, దీక్షితులవారివియు, పట్నంసుబ్రహ్మణ్యయ్యగారివియు రచనలు అచ్చటచ్చట ఒకటి రెండు వినవచ్చుచుండెడివి. సభాంతమున చిన్న చిన్న రచనలగు జావళి, తిల్లాన మొదలగునవి పాడి ముగించుచుండెడివారు. నేడు గాన సభలయందు ఆ విద్యలో కృషిచేసిన వారికే చెప్పుటకు వీలుకానంత క్రొత్తవియు, శ్రోతలకు అద్భుతాశ్చర్యములను మాత్రము కలిగించెడివియు నగు రాగములు వినవచ్చుచున్నవి. మహానైవేద్యమునకు ఒక కలకండముక్కను పెట్టుకొన్నట్లు అయ్యవారి కీర్తనలు ఒకటి రెండు మధ్యమకాల రచనలు దురితముగా పాడి ముగించి తక్కిన వాగ్గేయకారుల రచనలు ఇష్టమైనచో పాడి మిగిలిన సమయమంతయు నేటి విద్వాంసులు స్వీయ రచనలకు వినియోగించుచున్నారు.

భాషయందు డి శైలి, భావములయందుగాని, రాగసంచారములయందుగాని పరిపక్వత

శ్రోతలయందు, కర్ణాటక సంగీతముపై విముఖతను కొంతవరకు

పెంచుచున్నామేమో ననుభావము వీరియందు కలుగకుండుట శోచనీయము. అట్లని నేడు మనము వినుచున్న క్రొత్తరచలన్నియు యిట్టివేయని అనుకొనరాదు. నూతనరచనలను, రాగ సృష్టిని చేయగలవారు, చేసినవారు ఎందరో వాగ్గేయకారులు గడచిన వందయేండ్లలోను మన మధ్య మసలినవారు, యింకను మసలుచున్నవారు వున్నారు. ఎవరి ప్రతిభ యెట్టిదని నిర్ణయించెడి యధికారము వారు ఆత్మవిమర్శనతో సంతరించుకొని నిర్ణయించు కొందురుగాక, లేకున్నచో తరతరములుగా మనకు సంక్రమించిన మహోన్నత విద్యయగు శాస్త్రీయసంగీతమే తన నామ రూపములను మార్చుకొనవలసివచ్చును.

కీర్తన లేకకృతి యనునవి చెప్పునప్పుడు అవి చెప్పెడి యధికారము మనకు కలదా యనునది విమర్శించుకొననిచో హాస్యాస్పదము కాదా ! 'నిధిచాలా సుఖమా రాముని సన్నిధి సేవ సుఖమా నిజముగ తెల్పవే మనసా' అను వాక్యములను చెప్పిన అయ్యవారు ఉంఛవృత్తితో జీవితాంతము రాముని సన్నిధియందే గడపినారు. తంజావూరు ప్రభువులు పంపిన ధనకనక వస్తు వాహనాదులను తృణముగానెంచిన ఆ మహానుభావులు నాడు చెప్పిన యిట్టి సూక్తులు నేటికిని నిలచియున్నవనగా వారి త్రికరణశుద్ధి తెలియుచునే యున్నది కదా! అట్టి త్రికరణ శుద్ధి యున్నచో చెప్పెడివారు చెప్పనూ వచ్చును. వినెడివారు విననూవచ్చును. అట్లే ఇరువదియెనిమిది పదములు కాంభోజిరాగమునందు చెప్పిన క్షేత్రజ్ఞులను, ముప్పది రెండు కీర్తనలు తోడి రాగమున చెప్పిన అయ్యవారిని ఆనందభైరవి రాగమునందు సుమారు పది రచనలను చెప్పిన రామదాసులను, ఒక్కొక్క రాగమునందు కొన్నివందల రచనలను చెప్పిన తాళ్ళపాకవారిని, తానే సుమారు నూరు నూట యేబదిరాగములను సృష్టించుకొన్న అయ్యవారిని దృష్టియందుంచు కోని సంగీతరచనలను చేయగల సామర్థ్యమున్నదో ఎవరు కాదనగలరు. ఇచ్చట కర్ణాకర్ణిగ విన వచ్చు, మహానుభావులగు శ్యామశాస్త్రులవారి వాక్యమునొకదానిని ఉదహరించుచున్నాను.

'కాంభోజిరాగమున తమరు కీర్తనేల చెప్పలే'దని ఎవరో వారిని అడిగిరట. దానికి వారు 'క్షేత్రజ్ఞులు కాంభోజియందు ఎవరికిమాత్రము చెప్పుటకేమి మిగిల్చినార' అని నారట. అట్టి మహానుభావులే యిట్లనగా యితరులసంగతి చెప్పవలెనా !

సంప్రదాయసిద్ధముగా వినవచ్చుచున్న రాగములను వినిపించుటయందు ఒక విధమైన చిన్నమాపు కనబడుచున్నది. ఇది యెంతవరకు సరియైనది అనునది వారువారు తెలిసికొన వలసిన విషయము.

సంగీతము నవరసభరితమై యుండక అద్భుతరసమును మాత్రము అందించెడిదిగా నున్నచో రసములన్నిటికిని పరమావధియగు ఆనందము కలుగదుగదా ! ప్రారంభించినతోడనే గాయకుడు కాంభోజి పాడుచున్నాడని శ్రోతలు గుర్తించినచో 'అహా! ఈ సంగతి తరువాత ఈయాసంగతి వచ్చును. ఇచ్చట గమకములిట్లు పలికి మనకు ఆనందమునిచ్చును.' అని వారు గాయకునివెంట అతడు కొనిపోవు ఆనందసీమలకు చేరకయే 'యిదియేమి రాగము ! ధ్వాని

వలెనున్నది. దీనివలెనున్నది. స్వరముల పోకడ తెలియకున్నదే!' అను భావములు కలుగుటవలన గాయకుడు చూపదలచిన ఆనందసీమలను చూడకయే పోవుదురు. అట్టి సందర్భములలో గాయకుని ప్రతిభ శ్రోతలహృదయములయందు నిలువ నేరక వృథాయగును. ఇప్పటికినీ వయసు మళ్ళిన పెద్దలు తాము తమ అనుభవములను చెప్పుకొనునపుడు కొందరు గాయకులు పాడిన రాగములు చెప్పుకొనుచు 'కాంభోజి వీనిసొమ్ము. శంకరాభరణము వాని సొమ్ము. తోడి వినవలెనన్న వారే పాడవలెను' అని చెప్పుకొనుట మనము వినుచుందుము. నేటి సభలకు పోయివచ్చిన వారిని 'ఏమిపాడిరి, ఎట్లుపాడిరి' యనియడిగినచో వారు విన్న రాగముల పేరైనను చెప్పలేక పోవుచున్నారు. కారణము, వారింతవరకది వినలేదుగనుక. ఇట్లు నూతనమనుకొను మార్గమున నడచుటకు ప్రయత్నించినచో కర్నాటక సంగీతపు పరమావధుల గతి ఏమగునో తలచుకొనుటకు కొంత విచారముతో కూడిన భయము కలుగుచున్నది

పాతక్రొత్తల కలయిక వలన కొంతవరకు సంప్రదాయములను రక్షించుకొనుచు నూతన సృష్టిని చేసికొనవచ్చునేమో! సమర్థులైనవారు సృష్టించిన వానియందలి మంచి తప్పక నిలచును. ప్రతిభావంతమైన ప్రాచీన కళయు మాసిపోకుండ కాపాడుకొనవచ్చునని తోచుచున్నది.

అయ్యవారి కీర్తనలలో కొన్ని దివ్యనామ సంకీర్తనములు కనబడుచున్నవి. ఇందు అనేక చరణములుండి వానియందు మనోజ్ఞములగు భావములను వ్యక్తీకరించుచు వారు చెప్పియున్నారు. నేటియలవాటు ప్రకారము పల్లవి అనుపల్లవి, ముద్రాచరణము మాత్రము పాడుకొని మనము ముగించుచున్నాము. ఇట్లు చేయుటవలన ద్రష్టలును, మహోన్న భావులును నగు వాగ్గేయకారులు మనకు ప్రసాదించిన భావసంపదను మనము పోగొట్టుకొనుచున్నాము. నిజమునకు భగవద్భక్తిని మనయందు పెంపొందించి మానవత్వమును, ఆర్ద్రతను, ఉచితానుచిత జ్ఞానమును మంచి చెడ్డల వివక్షతయు మనయందు సుబోధకములగునట్లు చేయుటకే వాగ్గేయకారులు కృతి రత్నములను వెలయించినారను విషయము క్రమముగా మనము మరచిపోవుచున్నామేమో! కొన్ని కీర్తనములయందు పల్లవి, అనుపల్లవి. ఒకే చరణము కలవియు కనబడుచున్నవి. వీటికి కొన్ని సంగతులు కలిగి ఒక్కొక్కప్పుడు సాహిత్యపు వివరములే తెలియనంతటి సంగీతముతో నివి నిండియుండును. భావుకులగు గాయకులు ఈ సంగతులను కల్పించి ప్రచారమునకు తెచ్చియుందురని తోచుచున్నది. ఏమైనను మహావిద్వాంసులచే కల్పింపబడిన యీసంగతులు కొన్ని రచనలయందు అతి మనోజ్ఞములుగా నున్నవి.

అయ్యవారికిపూర్వులగు వాగ్గేయకారులు జటిలములగుసాహిత్యములతోతగుమాత్రపు సంగీతముతో రచనలు చెప్పుకొన్నట్లు పరిశీలించినవారికి తెలిసియేయుండును. ఇట్టి రచనలను కూడ అయ్యవారెన్నిటినో చెప్పియున్నారు వీనియందు పల్లవి, అనుపల్లవియునుండి చరణములు షట్పదులను. ప్రక్రియయందు నిబద్ధములైయుండును. వేరు వేరు ధాతువులకు, వేరు వేరు ధాతు

వులు కలిగియుండుటయు కద్దు. అట్టివే అయ్యవారి పంచరత్నకీర్తనలు. ఒక చరణమునకే ధాతువును కల్పించి అట్లే తక్కిన చరణములు పాడుకొనునట్లేర్పరచినవియు కొన్నియున్నవి 'కాల కనకమయచేల' వంటివి యీ కోవకు చెందిన కీర్తనలు.

సాధారణముగా వాగ్గేయకారులు తమ రచనలయందు నమ్మిన దేవీదేవతలను వర్ణించుట, వారి ప్రభావములను చెప్పుట, వారు భక్తులను ఎవరెవరిని ఎప్పుడెప్పుడు ఎట్లు కాపాడిరో కీర్తించుట మొదలగునవి చేయుచుందురు. అయ్యవారి కీర్తనములయందును యిట్టివి కలవు. పురాణ ప్రసిద్ధములును అతి ప్రాచీనములును అగు ఇతిహాసములను దృష్టియందుంచుకొని వర్ణించిన సన్నివేశములును అనేకములుగలవు. నిందాస్తుతియను నొక ప్రక్రియ ఇతరులరచనలయందు వలెనే అయ్యవారి రచనలయందును కనబడుచున్నది. ఇది యెక్కువగా భద్రాచల రామదాసులవారి రచనలయందును కనబడును. బహుశః వారివరవడియే అయ్యవారు అందిపుచ్చుకొన్నారేమోననుకొనవచ్చును. మహాభక్తులగు అయ్యవారు మధురభక్తిజోలికి కొంత తక్కువగానే పోయినారనుకొనవచ్చును. కాని అసలే లేదనుటకు వలనుపడదు. కొన్ని రచనలయందు కొంత కొంత మధురభక్తి భావగర్భితములగు మాటలు సొంపుమీర కనబడుచున్నవి. 'లావణ్య రామ' అనుపూర్ణ షడ్జమ రాగమునందలి కీర్తన, 'ఎందు కౌగిలింతురా' యను శుద్ధదేశియందలి కీర్తన వంటివి గమనించినచో యీ విషయము స్పష్టమగును.

అయ్యవారికి పూర్వులైన క్షేత్రజ్ఞులు, వారికి పూర్వులైన అన్నమాచార్యులవారు మధురభక్తినిఆలంబనముగాగైకొని చెప్పిన వేలాదిరచనలు ప్రసిద్ధములేకదా! అందు ప్రత్యేకముగా క్షేత్రజ్ఞులు వేరొకరసము జోలికే పోలేదనుకొనవచ్చును. అన్నమయ్యవారు కొన్ని వైరాగ్య సంకీర్తనములను చెప్పియున్నారు. కాని అన్నమయ్యవారి ముప్పది రెండువేల రచనలయందును వైరాగ్య సంకీర్తనలు మూడు నాలుగు వేలు మాత్రమే. అనగా శృంగార సంకీర్తనల సంఖ్యను బట్టి చూచినచో వారును తమ పదకవితా పితామహబిరుదును శృంగార సంకీర్తనలయందే నిలుపుకొన్నారేమోనని తోచుచున్నది.

ఇట్లు శృంగార రసమును ఆలంబనముగా చేసికొని చెప్పిన వారేయైనను తాళ్ళపాక వారికి శ్రీవేంకటేశ్వరుడు ఇష్టదైవము. వారు చెప్పిన వన్నియు ఆదేవుని లీలా విలాసములే అట్లే క్షేత్రజ్ఞులకు మువ్వగోపాలుడు ఇష్టదైవము ఏ దేవాలయమునందు ఏ దేవుని వారు దర్శించినను ఆ స్వామియందు వారు తమ మువ్వగోపాలునే చూచుకొన్నారు. ఇదియొక విచిత్రమగు భావ ప్రకటనము.

ధన్యాసిరాగమునందలి ఒక పదమునందు 'చక్కని దయగలదా ? యిది నీ బాగా ! చెవ్వందిలింగా ! ఇక్కడికి వచ్చినది హెచ్చుకంచివరదా!' అని చెప్పి చివరి చరణమునందు ఎవ్వరో యీ పడకింటిలో నవ్వేది చెవ్వందిలింగా! మువ్వగోపాలుడుగాక మరెవ్వరు కంచివరద" అని తన

''మనసు స్వాధీనమైన యా ఘనునికి మఱి మంత్ర తంత్రములేల'



ఆరాధ్యదైవమగు మువ్వగోపాలుని చెవ్వంది లింగడగు నటరాజస్వామి యందును కంచివరదరాజ స్వామియందును మువ్వగోపాలుని మూర్తినే చూచుకొన్నారు. అట్లే అన్నమయ్యవారు తమ సంకీర్తనములలో శ్రీవేంకటేశ్వరునియందు అహోబల నారసింహుని, శ్రీరామచంద్రుని, గోపాలబాలుడగు శ్రీకృష్ణ పరమాత్మని దర్శించుకొనుట సువిదితమే. అయ్యవారు ఎందరు దేవతలను దర్శించి వారిపై కృతిరత్నములను పాడుకున్నను వారికిని, తమ ఆరాధ్యదైవమగు శ్రీరామచంద్రునికి గల పురాణ ప్రసిద్ధములగు బాంధవ్యములను చెప్పకొనక విడువలేదు.

అయ్యవారి కాలమునాటికి తంజావూరు ప్రభువులు, మధుర ప్రభువులు, యక్షగానములను ప్రోత్సహించుచు తాము కూడ కొన్ని యక్షగానములను రచించుచు, ఇతరుల రచనలను తమ ఆస్థానములయందు ప్రదర్శింపజేయుచు నాట్య విద్యయందు కొంత భిన్నత్వముగల నాటక రూపమును తెచ్చి వినోదించుచుండెడివారు. యక్షగానములయందు తక్కువపాత్రలుండి, కథా గమనమును చెప్పెడి సందర్భమునకు తగిన రీతిని సంగీత నృత్యాభినయములు కలిగి, వచన రూపమున పరస్పర సంభాషణలు తక్కువ కనబడుచుండెడివి. ఇట్టి యక్షగానములయందు సౌందర్యవతులును, అభినయమునందును, సంగీతమునందును ఉన్నతశ్రేణికి చెందిన స్త్రీ పురుషులు మంచి విద్యాగంధము, అనగా, సంస్కృత కావ్యాలంకార నాటకాదులను బాగుగ నెరిగిన వారును యుండెడివారు. రాజుల యాస్థానములయందు యిట్టివి ప్రదర్శింపబడుచుండెడివి గనుక ఇందు కొంత శృంగారపు పాలు ఎక్కువగానే యుండెడిది. ఈ ప్రక్రియ అనాదరణమును పొందుచుండుటచే నాటి విద్వాంసులు ఒకటి రెండు యక్షగానములైనను [illegible] రచించవలెను తాపత్రయపడుచుండెడివారు.

ఆనాటి యక్షగానములను [illegible]టిని పరిశీలించినచో వానియందు మత ప్రచారమునకునై ప్రత్యేకముగ వ్రాసినవియు ఆధ్యాత్మిక విద్యను సామాన్యులకు సులభసాధ్యములుగా బోధించుటకు వ్రాసినవియు హాస్యరసము మాత్రము ఒప్పించెడివియు ఎన్నియో విధములగు కథావస్తువులతో మనకు నేటికిని కనబడుచున్నవి. ఇట్టి యక్షగాన ప్రక్రియయొక్క ఆకర్షణ అయ్యవారిపైనను కొంత ప్రసరించినట్లు తోచుచున్నది. అదిగాక త్యాగయ్యగారి తాతగారైన గిరిరాజకవి యక్షగానకర్త. అయ్యవారు ప్రహ్లాదభక్తవిజయము, నౌకాచరిత్రము అను రెండు యక్షగానములను చెప్పియున్నారు ఇందు ప్రహ్లాదభక్తవిజయమనునది సంపూర్ణముగా భక్తి రసప్రధానమై మంచి కృతిరత్నములతో కళకళలాడుచున్నది. రెండవదియగు నౌకా చరిత్రము గోపికాకృష్ణుల లీలా వినోదములను చెప్పునదియై మధురభక్తి భావ పూరితములును శృంగార రసగుళికలును నగు కీర్తనలతో నొప్పుచున్నది.

సీతాకల్యాణమను మరియొక యక్షగానము వీరు రచించినట్లు తెలియుచున్నది కాని లభ్యమగుటలేదు. ఇందలి గీతకీర్తనాదులు వారి ఇతర రచనలయందు కలిసిపోయి వేరు చేయుటకు వలనుపడుటలేదో యేమో! అట్టి యక్షగానమే అయ్యవారు రచించియున్నచో కాంభోజి రాగమునందు 'మా జానకి చెట్టబట్టగా' మధ్యమావతియందలి 'అలకల్ల లలాడగగని' శంకరాభరణమునందలి 'సీతాకల్యాణమే' వంటి కొన్ని రచనలయందలి సందర్భములు ఆ యక్షగానమునందలివే యైనను కావచ్చునని తోచుచున్నది. పరిశీలించినచో ఇంకను యిట్టివి యెన్నియో కీర్తనలు కనబడి వానిని వరుసక్రమముగా అమర్చినచో సీతాకల్యాణమును యక్షగానముగా రూపొందవచ్చుననుటలో ఆశ్చర్యము లేదు.

సంగీత సాహిత్యములయందు అసామాన్యమగు ప్రజ్ఞగల వారగుటచే అయ్యవారు ఆయా సందర్భములకు తగిన రాగములను నృత్యాభినయములకు తగినవియునగు రచనలను యీ యక్షగానములందు యిముడ్చుకొన్నారు. సామాన్యులకు వీధిభాగవతములు, యక్షగానములు, హరికథలు పురాణకాలక్షేపములు వంటివి మాత్రమే ఆనాడు అందుబాటు నందుగల వినోద కాలక్షేపములు.

ఇట్టివి సాధారణముగా దేవాలయ మంటపములయందును, గ్రామములయందలి రచ్చబండల వద్దను, ధనవంతులగు వారి యిండ్లలో జరిగెడి శుభ కార్యములయందును, దేవీనవరాత్రులు, శ్రీరామనవమి, విఘ్నేశ్వర చతుర్థి మున్నగు పండుగల సందర్భముల యందును విద్యావంతులు ప్రదర్శించుచుండెడివారు. ఇట్టివి చూచుటకు నేడు మనము చెల్లించుచున్నట్లు ప్రవేశ రుసుము చెల్లించవలసిన యవసరము లేకుండుటవలన సామాన్య ప్రజానీకము పోయి చూచి విని యానందించుటకు యవకాశము కలుగుచుండెడిది కనుకనే నాడు మంచి, చెడు, న్యాయము, అన్యాయము, ధర్మము, అధర్మము, పెద్ద, చిన్నవంటి గుణములు, విషయములు వివక్షతలు. సామాన్యప్రజలకు కూడ తెలియుచుండెడివి. సత్పౌరులుగా వారు ఎట్లు మసులుకొనవలె ననునది ప్రత్యేగముగా వారికి ఒకరు చెప్పవలసిన యవసరముండెడిది కాదు.

ఆధ్యాత్మిక విద్యా రహస్యములను వెలడి పరచెడి కృతిరత్నములు కోకొల్లలుగా అయ్యవారు చెప్పియున్నారు. నిజమునకు అయ్యవారు చెప్పినన్ని చిత్ర విచిత్రములగు విషయములను ఇతర వాగ్గేయకారులెవ్వరును చెప్పలేదనియే భావించవచ్చును. అయ్యవారు శివ కేశవ భేదమును పాటించని వారు గనుక శివ లీలలను తెలియచెప్పెడి రచనలను ఎన్నిటినో చెప్పియున్నారు. రామాయణము రామాయణమునందలి రామకథలు చెప్పుచున్నప్పుడు కథా సన్నివేశమునందలి పాత్రలలో తామునొకరై వారు మనకు రచనలయందు కనబడుచుందురు.

ఇతర దేవీ దేవతలను వర్ణించుచు వారు చెప్పిన రచనల యందును శ్రీరామచంద్రునికిని ఆ దేవీ దేవతలకునుగల బాంధవ్యములను చెప్పుకొని 'మీ రాముని నమ్మిన వాడను నేను సుమా' అని విన్న వించుకొందురు. ఉదాహరణకు "రామ సహోదరి" అని అమ్మవారిని పలుకరింతురు. కుమారస్వామిని పొగడుచు, "నీవు మా రామునికి భాగినేయుడవు సుమా" అని యందురు. శంకరుని కీర్తించుచు "సతత రామనామ స్మరణానందుడవగు నీకు తప్ప తారక మంత్ర మహిమ ఎవరికి తెలియవయ్యా!" అని అందురు. సీతా, లక్ష్మణ భరత శత్రుఘ్నులను, అంజనేయుని, విభీషణాదులను "మీరు మీతో బాటు రామునికి సేవ చేయుటకు నాకును అనుజ్ఞ నీయరాదా! ఏమయ్యా రామచంద్రా, వారితో బాటు నన్నును నీ వానిగ చేసికొనరాదా!" అని రాముని కడ తమ సన్నిహితత్వమును ఊహించుకొని చెప్పుకొందురు.

వైష్ణవ మత సంప్రదాయములను అన్నమయ్యవారు బాహాటముగా కొనియాడినారు. రామదాసులు వైష్ణవ మతము పేరెత్తక పోయినను రామకృష్ణులను మాత్రము కొనియాడినారు. అయ్యవారు రాముని త్రిమూర్తులకును అతీతుడగు పరబ్రహ్మ స్వరూపముగా భావించినారు. తొంబదియారు కోట్ల తారక మంత్ర పునశ్చరణ జరిగిన తరువాత వారికి రామ సాక్షాత్కారము కలిగినదని కనా వినుచున్నాను. రాముని వారు దర్శించిన విధము వారి రచనల యందు పరిశీలించినచో రూపలావణ్యములు, ధైర్య పరాక్రమములు, దుష్ట శిక్షణ శిష్ట రక్షణా క్రమములు, భక్త వాత్సల్యములు చెప్పెడి రచనలు కొన్ని మనకు కనబడుచున్నవి. కొన్నిటి యందు రాముని రూపమున కనబడుచున్న "యిది" పరబ్రహ్మస్వరూపమని వర్ణించిన కీర్తనలు కూడ కలవు.

సామవేదము నుండి పుట్టినదియును ఓంకార రూపమును నగు సంగీతమును, అందలి సప్తస్వర, మూర్ఛన గమక తాళ, యతి విన్యాసాదులను గూర్చియు, అయ్యవారు ఎన్నియో కీర్తనలయందు ప్రత్యేకముగా చెప్పియున్నారు. మహత్తరమగు సంగీత విద్యయందు భక్తిని మేళవించి అధ్యయనము చేసినవారే నాదోపాసకులని, అట్టి యుపాసనవలన జీవన్ముక్తులగుట సులభ మార్గమనియు, ఇట్టి ఓంకారనాద ముద్భవించెడి విధమిది యనియు చెప్పిన రచనలును ఎన్నియో కలవు.

ఆర్భాటములతో భావ శూన్యమై గారడి విద్యవలె సంగీతము పాడెడివారిని గురించి అయ్యవారు ఎన్నియో కీర్తనములయందు పరితపించుటయు మనము గమనించవచ్చును. భక్తుల వలె వేషము వేసుకొని ఇతరుల ధనములు, కాంతలు మొదలగు వాటికి ఆశపడుచు మోసగాండ్రై తిరిగెడి వారిని చూసి అయ్యవారు చింతించుటయు కొన్ని కీర్తనములలో మనకు కనబడుచున్నది.

తనచుట్టు తిరిగెడి వారు తన్ను హేళనచేయుట, కొంచెపరచుట, దుర్భాషలాడుట తన పూజా విధానమును గర్హించుట మొదలగునవియు అయ్యవారు శ్రీరామచంద్రునికి విన్నవించుకొన్న సందర్భములును అనేకరచనలయందు కనబడుచున్నవి. దీని వలన నాటి నాగరక జీవనము ఎట్లుండెడివో అనునది తెలిసికొనుటకు మనకు అవకాశము కలుగుచున్నది.

కొన్ని కొన్ని కీర్తనములయందు అయ్యవారిచ్చిన యుపమానములు హాస్యరసపూరితములుగా కనబడుచున్నను హృదయాంతరాళములయందు తగులవలసినచోట గాయమును తగిలించెడివిగానేయున్నవి. 'తన తలుపొకరింటికి తీసిపెట్టి కాకుక్కల గాయుటకే' 'మనసు విషయ నట విటుల కొసగితే' 'సోమిదమ్మ సొగసుగాండ్ర గోరితే సోమయాజి స్వర్గార్హుడగునా', 'వేగ లేచినీట మునిగి బూదిపూసి వ్రేళ్ళ నెంచి వెలికి వేషధారులై' వంటివి కోకొల్లలుగా కనబడి మనము నిత్యజీవితమున చేసెడి పనులను చూచి వెక్కిరించి అయ్యవారు నవ్వుచున్నారా యనునట్లుండును. కాంతాకనకములకును, భోగభాగ్యములకును ఆశపడి ధనికులను, ప్రభువులను ఆశ్రయించి యూళ్ళవెంబడి తిరిగి పొట్టకై తాపత్రయ పడెడి వారిని చూచి మోసపోకుమని మనసునుద్దేశించి అయ్యవారు చెప్పుకొన్న ఎన్నియో రచనలను మనము గమనించవచ్చును. ఒకటి యననేల, జీవితానుభవముల నెన్నిటినో అయ్యవారు తమ ఆరాధ్యదైవమగు శ్రీరామచంద్రుని కడ విన్నవించుకున్నారని వారి రచనలను ఆమూలాగ్రము పరిశీలించినవారికి తోచకమానదు.

అయ్యవారి కాలము నాటికి గల రచనలయందు ప్రధానముగా తిశ్ర త్రిపుట తాళము కనబడుచున్నది. ఇదియు ఆవర్తనమునకు పదక్షరముల కాలముగాక పదునాలుగు, అచ్చటచ్చట ఇరువది ఎనిమిది అక్షరముల కాలప్రమాణము కలిగినవిగా వాడుచుండెడివారు ఇట్లు విలంబ కాలమున త్రిపుట తాళము వాడుటయందు అభినయమునకు పనికి వచ్చు పదములు, సొగసుగల రాగ భావములతో నడపుటకు అనువుగా నుండెడిదని భావించి యుండవచ్చును. ఈ తిశ్రజాతి త్రిపుటయందు లఘువునందలి రెండుక్రియలను త్రోసి ఎత్తుగడయుండి రెండవయావర్తనమునకు సమమునుండి ఎత్తుగడ కలిగి లఘువునందలి మూడు క్రియలకు ఆరు అక్షరముల కాలమును, పన్నెండక్షరములకాలము సుళువుగా పలుకగలిగినంతటి విలంబమగు కాలప్రమాణమును పాటించుచుండెడివారు. విలంబకాలమున క్రియకు నాలుగక్షరముల వంతున లెక్కించుచు నప్పుడు ఇరువది ఎనిమిది అక్షరములు ఆవర్తనమునకు వచ్చుచున్నవి. ఇట్లు వచ్చునప్పుడు ఐదుజాతుల నడకలును యిందు యిముడుచున్నవి. ఎట్లనగా మూడు. నాలుగు. ఏడు, ఐదు, తొమ్మిది సంఖ్యలుగల ఐదు జాతులను కూడినచో యిరువదియెనిమిది యగుచున్నది. ఇందు తీర్మానములు, ముక్తాయిలు, అందముగా నప్పించుకొనుటకు వీలుకలుగుచున్నది. త్రిపుట తాళమున ఆవర్తనము పెద్దదిగాను మరియునంత చిన్నదిగాక పదమునందలి వాక్యార్థ భావమును ప్రదర్శించుటకు సౌలభ్యమును కలుగుచున్నది.

మధ్యమకాలము, దురితకాలములయందు పదతురములు లేక క్రియలు గల యిదియే చాపు తాళమగుచున్నది. సంకీర్తనములను పాడుకొనునపుడు, అదియును ఒకరుగాక పెక్కుమంది కలిసిపాడు కొనునపుడు చాపు తాళవునడక సులభముగానుండి మాటలు దూరదూరముగా జరుగక యుండుటకు వీలున్నది గనుక అయ్యవారు చాపుతాళమునందు కొన్ని రచనలు చెప్పియున్నారు.

నిజమునకు అయ్యవారి రచనలు దొరకినంతవరకు పరిశీలించి చూచినచో ఆదితాళము. రూపకతాళము. చాపుతాళము, ఝంపెతాళములను నాలుగు తాళములయందును క్రమముగా సంఖ్యలు తగ్గుచు కనబడుచున్నవి. ఆదితాళమునందలి రచనలు విలంబకాలమున క్రియకు నాలుగక్షరముల వంతున నడిచెడివి కొంత తక్కువగనే యున్నవని అనుకొనవచ్చును, మధ్యమ కాలమునందు నడుచునవి సంఖ్యయందు హెచ్చుగనే యున్నవి. ఇట్టిరచనలలో క్రియకు రెండక్షరముల వంతున సాగెడి తాళమునందు మూడక్షరములు త్రోసి యెత్తుగడలు కలిగిన కీర్తనల సాంఖ్య ఎక్కువ. విలంబకాలమునందలివి కొన్నియు, మధ్యమకాలమునందలివి కొన్నియు రచనలు సమమునుండి లేక రెండక్షరములు త్రోసి ప్రారంభించునవియు కొంత యధికముగనే యున్నవి. చతురశ్రరూపకమునందు గల రచనలు పరిశీలించినచో ఆవర్తమునకు సరిగా విరిగెడి వాక్యములు కలిగి పదవిభాగములను చేయుటయందు పాడెడివారికి శ్రమకలిగించని సొగసైన రచన లెన్నియోకలవు. అల్లే చాపు తాళమునందును రచనలు కనబడుచున్నవి. ఇట్టి వాని యందు కొన్నిటికి కాలప్రమాణము దించి త్రిపుటతాళమునందు పదములవలె పాడెడి పద్ధతియు కొంత ప్రచారమునకు వచ్చినది. అట్టిరచనలలో ఖరహరప్రియ యందుగల 'పక్కలనిలబడి' మోహన యందుగల 'ఎవరురా నినువిన' కల్యాణియందుగల 'నిధిచాల సుఖమా' అహిరియందలి 'చల్లరే' వకుళాభరణమునందలి 'ఏరామునిని నమ్మితినో' తోడి రాగమునందలి 'ఎందుదాగినాడో' వంటివి ఎన్నియోకలవు వీటికి యీమార్పును యెవరైన తెచ్చిరో లేక విలంబకాలప్రమాణము యొక్క ప్రభావము కొంత అయ్యవారిపైనను ప్రసరించినదో చెప్పుట కష్టము.

ఝంపె లేక కురు ఝంపె అను తాళము నందుగల రచనలు ఐదక్షరములు గల మాటలతో అందముగా సాగిపోయెడివి అయ్యవారు కొన్నిటిని చెప్పియున్నారు. మధ్యమావతి యందలి 'నాదుపై పలికేరు' యదుకులకాంభోజి యందలి 'హెచ్చరికగా రారా', 'శ్రీరామ జయరామ', బిలహరి యందలి 'తొలిజన్మమున చేయుదుడుకు' వంటివి కురు ఝంపె యందు కన బడెడు మణిపూసల వంటి రచనలు. ఉదాహరణలిచ్చుచు పోయినచో యిచట మరియొక [illegible] పట్టిక తయారగును. గనుక స్థాలీ పులాక న్యాయముగా కొన్నిటిని మాత్రమే [illegible] చున్నది.

CENTRAL LIBRARY

కురు ఝంపె త్రిపుట, చాపు తాళములలో అనాది నుండియు ఒక చక్కని ఏర్పాటు కనబడుచున్నది. రెండావర్తములు కలిపి వాక్యములను ఒదిగించుకొని అందుగల మొదటి ఆవర్తము ఝంపెతాళము ఐనచో ఒక అక్షరము. త్రిపుట, చాపు తాళములలోనైనచో రెండక్షరముల కాలమును త్రోసి యెత్తుగడ యుండి రెండవయావర్తము సమమునుండి యెత్తుచు రచన సాగును. ఇట్లు నడచు చుండుట వలన గతియందు ఒక చిన్న విన్యాసము గలిగి వాక్యముల పొందిక అందముగా నడచుచుండును. అట్లే ఆదితాళము, రూపకతాళము వచ్చునప్పుడు ఆవర్తముల సంఖ్య మూడు. నాలుగు, ఎనిమిది చొప్పున నుండవలె ననునదియు ఒక పద్ధతియే. కాని మహానుభావులైన ప్రాచీన వాగ్గేయకారుల రచనలు లభ్యమైనంత వరకు పరిశీలించినచో సరి సంఖ్యా సూత్రమును అంతగా పాటించినట్లు తోచుటలేదు. అయ్యవారి సమకాలికులగు దీక్షితుల వారి రచనలు కొన్నిటికి మూడావర్తముల పల్లవియు, మూడావర్తముల మిశ్రమును చెరసి ఆరు ఆవర్తములకు వచ్చెడి రచనలు అనేకములు కనబడుచున్నవి.

అట్లే అయ్యవారి కీర్తనముల యందు మూడావర్తములకు వచ్చెడి మధ్యమకాలపు కీర్తనములును, కొన్నిటిని సమసంఖ్యకు మార్చుటకు ఒక యావర్తమును అకార ఇకారములతో పెంచి స్వర సందర్భములను కూర్చుకుని పాడుచున్నారు. అట్లు పాఠాంతరముగా స్థిర పడి పోయిన కీర్తనములును కొన్ని కనబడుచున్నవి. అట్టి వానిలో 'రాగసుధారస' అను ఆందోళిక రాగకీర్తనమొకటి.

ఇట్లు చేయుట 'తప్పా', 'ఒప్పా' అనునది చెప్పజాలను కాని, సంప్రదాయములను పరిరక్షించి నిలుపుకొందమనుకొను వారికి యిట్టివి సమ్మతములు కావనుటలో సందేహము లేదు.

కొన్ని కీర్తనలకు రాగములను సృష్టించుట యందును, వానికి నామకరణములు చేయుట యందును అయ్యవారు కొంత చమత్కారమును చేసియున్నారు. అట్టివి ఆయా కీర్తనములకు వ్రాసిన యవతారికల యందు ఉదహరించియే యున్నాను ఇచ్చట ఒకటి రెండిట్టి వానిని చూపుచున్నాను. చంద్రవంశమునందు పుట్టిన వాడగు శ్రీకృష్ణపరమాత్ముడు అర్జునునకు గీతాసారము నుపదేశించిన సందర్భమును చిన్న చిన్న మాటలతో చెప్పుచూ 'బాగా యెనయ్యా నీమాయలెంతో'. అను కీర్తనమును చంద్రజ్యోతి రాగమున చెప్పియున్నారు. 'ఎవరైనలేరా' అను కీర్తనమును సిద్ధసేన రాగమునందు చెప్పుటను గమనించగా తపస్సిద్ధులు, యోగ సిద్ధులు, మంత్ర సిద్ధులు మొదలగు వారందరు దీనుల బాధలను శ్రీరామునితో విన్నవించెడివారు ఒకరైనను లేరా అను భావము గోచరించుచున్నది. అట్లే చిత్తమును రంజింపజేసెడిదగు నాద విద్యకు మూలాధారుడగు పరమశివుని 'నాదతనుమనిశం' అని కీర్తించుచు

చెప్పిన రచన చిత్తరంజని రాగమునందు కనబడుచున్నవి. ఇట్లే కొన్ని రాగములింకను కనబడుచున్నవి. అట్టి రాగములందు అయ్యవారి రచనలు ఒకటి రెండు మాత్రముండుట వలనను, అవి ప్రాచీనములుగాకుండుట వలనను యిట్లూహించుటకు తావు కనబడుచున్నది.

కొన్ని రాగములయందుగల రచనలయందలి సంగతులు సందర్భములు అయ్యవారు చెప్పెడి విషయమును మన మనోవీధిని స్పష్టికరించగలవిగా తోచుటయు గమనార్హము. అట్టి రచనలయందు దేవ గాంధారి రాగమునందలి 'క్షీరసాగర', ఆభేరి రాగమునందలి 'నగుమోము' ఖరహరప్రియ రాగమునందలి 'ప్రక్కల నిలబడి' కాంభోజిరాగము నందలి 'ఎవరిమాట' మొదలగునవి ఎన్నియో కలవు. ఇట్లు అయ్యవారి కీర్తనముల యందలి రాగ తాళములను, రచనా సౌందర్యములను పరిశీలించి పరిశోధించి చిత్రవిచిత్రములగు విషయములను తెలిసికొని రస పిపాసవులగు వారికి తెలియజెప్పి ఆనందింప జేయగల సద్విమర్శకులు చేయుదురుగాక.

ఇప్పటికిని దక్షిణ దేశమునందు త్యాగరాజస్వామిని త్యాగ బ్రహ్మమని అత్యంత గౌరవముతో వారి రచనలను పాడి, విని ఆనందించెడి వారు తలచకొను చుందురు. ఇట్లే మహానుభావులైన ప్రాచీన వాగ్గేయకారులను గూర్చి దక్షిణాపథమునందు చెప్పుకొనుట తెనుగు వారికి ఆనందమును కలిగించెడి విషయము. భాషరాని వారైనను, నేటికిని అనేకులగు వాగ్గేయకారుల రచనల నెన్నిటినో కుల ధనముగా భద్రపరచుకొని పాడి, పాడించి తరించుచున్న మన పొరుగు రాష్ట్రమువారికి తెనుగు వారెంతయో ఋణపడి యున్నారు. సంస్కృతి మనది, దానిని పరిరక్షించినది వారు. ఇది గుర్తింపక ఒత్తులు లేవు. తప్పులు పాడుచున్నారు అని వారిని దూషించెడి వారునూ మనలో యెందరో కలరు. భాష నెరిగి ఉచ్చారణ తెలిసి, అర్థ భావములను గుర్తెరిగి పోషించి పాడి వినిపించి ఆనందింప జేసినచో కాదనెడి వారెవరైనా గలరా ? ఆంధ్రదేశమునందు వెలసిన మహా విద్వాంసుల రచనలు నామ మాత్రముగనైనను మిగుల్చుకొనలేక పోతిమి గదా ! ఇప్పుడు వినబడుచున్న యీ కొద్ది రచనలనైన మనము సంపాదించుకొనుట జరిగినదనగా నిది యితరులకు ఆ రచనల యందును, రచయితల యందును గల భక్తిప్రపత్తులే కారణమని యనుకొనుటలో అతిశయోక్తి లేదనుకొందరు.

అయ్యవారి ముద్రను గూర్చి కొన్ని తర్క వితర్కములు వినబడుచుండుట కద్దు. వారి కీర్తనములను దొరకినంతవరకు పరిశీలించగా అందు కొన్ని చిత్రములు కనబడుచున్నవి. 'త్యాగరాజనుత' అనునప్పుడు కొన్నిటియందు త్యాగరాజస్వామి యగు 'పరమశివునిచే కీర్తింపబడెడివాడా ! అను అర్థము సుబోధకముగానున్నది పరమశివుని కీర్తించెడి రచనల యందు 'త్యాగరాజనుత' అని యున్నను అవి అన్వయమునందు తన నుద్దేశించి చెప్పుకొన్నదిగా

కనబడుచున్నది, ఇట్లే ఆయా సందర్భముల యందు సాహిత్యమును పరిశీలించి తెలుసుకొనుట
న్యాయము. కొన్నిటియందు 'శ్రీత్యాగరాజనుత' అనియు గనబడుచున్నది. ఇట్టివి చాల
వరకు సాంబశివుడగు త్యాగరాజస్వామిని అన్వయించ జేయునవియే యగును. జగదంబపై అయ్య
వారెన్నియో రచనలను చెప్పుకొన్నారు. ఇట్టి రచనలయందును 'త్యాగరాజనుత' యను
ముద్ర కనబడుచున్నది. వానికిని అర్థము నన్వయించుకొనగా 'స-అంబ', అంబాసహితుడగు
సాంబుడే మనకు అన్వయమునకు వచ్చుచున్నాడు. అదియునుగాక సుమారు ఒక శతాబ్దము
పాటు తెనుగువారు అయ్యవారి కృతుల జోలికిపోయినవారు కారు. ఇవి మహాభక్తిశ్రద్ధలతో
అయ్యవారి యందలి ప్రేమాభిమానములతో భాష తెలియనివారు పాడుకొనుచు ఉండుట వలన
అవసరమైనను లేకున్నను అందులోనున్ననూ లేకున్నను త్యాగరాజస్వామివారి నామధేయ
మునకు ముందు శ్రీని చేర్చుకొని వారు పాడుకొన్నారేమోనని అనుకొనుటలో అనుచితము
కనబడదు.

అర్థమునెరిగి అన్వయము తెలిసి అక్షరముల పొందికలో దిద్దుబాట్లుచేసికొని త్యాగరాజ
స్వామివారి కీర్తనలు పాడుకొనెడివారు లేరా? లేనివి చేర్చి వున్నవి విడిచియు అర్థమునవర్థము
చేసి పాడుకొనుచున్నవారును లేరా? కనుకనే త్యాగబ్రహ్మము వారి సంగీత సాహిత్యములకు
యిన్ని పాఠాంతరములు పుట్టినవి.

అయ్యవారు అంబను కీర్తించుచు ఎన్నియో కీర్తనలు చెప్పుకొన్నను ఇందు బహు
కొద్ది రచనలు మాత్రమే మనకు వినబడుచున్నవి. శ్యామశాస్త్రిలవారు, దీక్షితులవారు
దేవీస్తుతులనేకములు చెప్పుకున్నారు. సంగీత త్రిమూర్తులు కొంచెమించుమించుగ ఒకే కాలమున
ప్రభవించి తమ కృతిరత్నములను చెప్పియుండుటచే అయ్యవారి రచనలయందలి అంబపరముగా
చెప్పిన రచనలు కొంత తక్కువ ప్రచారమునకు జరిగిపోయినవేమోనని తోచుచున్నది. అట్లే
దీక్షితులవారు రామకృష్ణాది దైవములపై చెప్పిన కీర్తనలు కొంత తక్కువగానే ప్రచారమునకు
వచ్చినవి. శ్యామశాస్త్రిలవారు వారి కీర్తనలన్నియు అంబాపరముగా చెప్పినవే యిప్పుడు
కనబడుచున్నవి. వారును ఇతరదైవములపై రచనలు చెప్పియున్నారో లేదో తెలుసుకొనుట
కొంత కష్టసాధ్యము. ఏది యెట్లైనను అత్యంత మధురమైన అంబపరమగు అయ్యవారి కీర్తనలు
ప్రచారమునందు తక్కువగా నున్నవనుటలో సందేహము లేదు.

అయ్యవారి కీర్తనలు సుమారు ఏడు వందలకుపైగా లభ్యమగుచున్నవి. ఇందువారు
ఉపయోగించుకొనిన రాగముల వివరములు కొంత పరిశీలింతము. అయ్యవారు వాడిన రాగములు
సుమారు రెండు వందలు వీనియందు మేళకర్తలుగా వారి కాలమునాటికే స్థిరపడియున్న

డెబ్బది రెండు మేళములలో నలువది రెండు మేళములయందు వారి రచనలు కనబడుచున్నవి. ఇరువది రెండవ మేళమగు శ్రీరాగమునకు బదులుగా ఖరహరప్రియను, యిరువది యెనిమిదవదగు హరికేదారగౌళకు బదులుగా హరికాంభోజిని అయ్యవారు సృష్టించి ఆ మేళములకు జన్యము లుగా అనేక రాగములను చెప్పియున్నారు. అయ్యవారి కాలమునాటికి సర్వాంగ సుందరము లుగా రూపొందిన ప్రాచీన రాగముల యందు సుమారు అరువదికి పైగా రాగములలో వారి రచనలు కనబడుచున్నవి. కొన్ని కీర్తనల యందు శత రాగరత్నమాలికచే శ్రీరాముని కీర్తించితినని అయ్యవారు చెప్పుకొన్నారు. అట్టివాటిని గుర్తించుటకు ప్రయత్నించగా సుమారు నూరు రాగములకు పైగా కనపడుచున్నవి. వీనిలో కొన్ని ప్రాచీన వాగ్గేయకారులగు తాళ్ళ పాక వారి రచనలు గల రాగిరేకుల యందు యిప్పుడు దొరకుట వలన మనకు యీ రాగములు తాళ్ళపాకవారి కాలమున వాడుకలో నున్నట్లు తెలియుచున్నది. కాని అయ్యవారి కాలము నాటికే తాళ్ళపాక వారి రచనలు మరుగున పడి సుమారు రెండు మూడు శతాబ్దములై యుండును కదా! అయ్యవారి కాలము నాటికి ప్రాచీన వాగ్గేయకారులు అని మనము గుర్తించుచున్నవారగు మహానుభావులు క్షేత్రజ్ఞులు, భద్రాచల రామదాసులు, నారాయణ తీర్థులు. ఏలననగా వీరి రచనలు ఒక్కొక్కరివి నూరు నూటయేబదియైననూ దొరకుచుండుటచే వీరి రచనల యందు రాగములలోను, అయ్యవారి రచనల యందు గల రాగములలోను, దొరకినంత వరకు తాళ్ళపాక వారి తామ్రఫలకముల యందలి రచనలలోని రాగములలోను గల సామ్యాసామ్యములను పరిశీలించి చూచి, తాళ్ళపాకవారి కాలమున యిన్ని రాగములు వాడుక యందుండి క్షేత్రజ్ఞుల కాలము నాటికి యిన్ని మాత్రమే మిగిలి తక్కినవి అంతరించిన వనియు క్షేత్రజ్ఞులవారి కాలమున నుండిన రాగములలో రామదాసులవారు, నారాయణ తీర్థులవారు రచనలు చెప్పెడి కాలమునాటికి మిగిలిన వెన్ని, పోయిన వెన్ని అనియు చూడవలెను. ఇట్లు చూడగా మిగిలిన రాగములను అయ్యవారు ఉపయోగించిన రాగములతో పట్టికలను ఏర్పరచు కొనినచో అయ్యవారి కాలము నాటికి మిగిలిన ప్రాచీన రాగములెన్ని, అప్పటికే ఏర్పడుచున్న మేళకర్తలలో జనరంజకముగా వాడుకయందున్న వెన్ని అను సంఖ్యలు నిర్ధారణకాగలవు. మిగిలినవి అయ్యవారు సృష్టించిన రాగములని అనుకొనక తప్పదు. ఇందుకొన్ని రాగ నామ ములు తాళ్ళపాకవారి రచనల యందున్నను అవి యంతరించి అయ్యవారిచే తిరిగి రూపు నిర్ధారింపబడి యుండుట వలన వాటిని కూడ అయ్యవారే పునఃసృష్టిచేసిరని యనుకొనక తప్పదు.

జరిగినది, జరుగుచున్నది అర్థము చేసుకొని జరుగ బోవునది కొంత ఊహించుటకు ప్రయత్నించుట మానవ స్వభావము కదా! అయ్యవారి కాలము నాటికే అంతరించిన రాగము

లలో కొంత రుచి, మాధుర్యము మొదలగు లోపములు వుండి యుండవచ్చును. అట్లు కాచిచో రుచి మాధుర్యము గల రక్తి రాగములగు కాంభోజి, శంకరాభరణము, అఠాణా, నీలాంబరి, అహిరి, ఆనంద భైరవి, మొదలగునవియు అంతరించిన రాగములలోనికి చేరకుండుటకు కారణము వేరేమియు నుండ కూడదు కదా! ఇప్పటికిని అయ్యవారిచే సృష్టింపబడినవి, ఉద్ధరింప బడినవి, అనుకొన దగిన అనేక రాగములలో అయ్యవారి రచనలు ఒకటి రెండు తప్ప యిటీవల వాగ్గేయకారుల రచనలైనను మనకు కనపడుచుండుట లేదు. కారణమేమై యుండునని పరిశీలించగా యీ రాగములకు సంచార పరిధులు తక్కువ, సౌందర్య పూర్ణములగు సందర్భములు మరియును తక్కువ, వున్న వాటిని అయ్యవారు వాడుకొనసే వాడుకున్నారు. కనుక అట్టి రాగముల యందు రచనలు చెప్పుటకు నిజమునకు ఎవరికిని ఏమియు మిగిలియుండక పోవచ్చునని తోచుచున్నది.

ఒక ముఖ్యమగు విషయము యిచ్చట చెప్పుకొనక తప్పదు. ఏదైన ఒక రాగమును నాలుగైదు స్వరములు గల సంగతిగా ఆరంభించిన వెంటనే యిది యీ రాగము అని శ్రోతలకు తెలియవలెను అట్లు తెలియని రాగములు కూడ కలవు. వాని యందలి రచనల ద్వారా అవి గుర్తింపబడును. అట్టి సందర్భములలో ఆ రాగమునకు స్వతంత్ర ప్రతిపత్తిలేదు. అది రచనాశ్రయము అనుకొనక తప్పదు, నీలాంబరి, కాంభోజి, కల్యాణి, భైరవి మొదలగు ప్రాచీన రాగములను ఏ స్వరముల నుండి ఎట్లారంభించి ప్రస్తరించినను శ్రోతలకు యిది యీ రాగము అని ఆరంభించుట తోడనే స్పష్టముగా తెలియును ఇట్టివి రచనాధారములు కావు గనుకనే యిన్ని వందల యేండ్ల నుండియు మహత్తరములు, సౌందర్యపూర్ణములు నగు వాని రూపములను నిలుపుకొని నిత్య నూతనమగు రచనలతో నలంకరింపబడి మనకు, వీనుల విందొనరించుచున్నవి.

అయ్యవారి సృష్టి యందుగల కొన్ని అందమైన రాగముల యందు వారికి తరువాతివారైన పట్నం సుబ్రహ్మణ్యయ్యగారు కొన్ని రచనలను చెప్పియున్నారు. గనుక నేటికిని కొన్నియైనను నిలిచియున్నవి. త్వరపరచి భద్రపరచుకొనక పోయినచో నేటికి నిలచినవియూ రేపటికి లుప్తమై పోవచ్చును. ఎవరికి దొరికినన్ని రచనలు వారు సంపాదించుకొని కులధనము వలె దాచుకొన్నెడి యలవాటు సంగీత విద్వాంసులకు అనాది నుండియు గల గుణమే ఇట్లు వారు దాచుకొనిన వాటిలో కొన్నిటిని మహా ప్రసాదముగ కొందరు శిష్యులకు చెప్పుటయు, మిగిలినవి అయ్యో ఎవరికినీ చెప్పక పోతిమే' అని చింతించుచు తమతో పాటే అంతరింప జేయుటయు యిట్టి విద్వాంసులకుండెడి సుగుణములలో నొకటియే కదా! ఇట్లు లుప్తమై పోయినవి పోగా మిగిలిన కొన్నిటినైనను నిలుపు కొనుటకు ప్రయత్నించుటయే బుద్ధిమంతుల లక్షణమని తోచు

చున్నది పరిశోధనయను దానికి అవధులు లేవు. మన దేశమునందు అనేక విషయములను పరిశోధించి ఎన్నియో సమస్యలకు సమాధానముల చెప్పి కాల గర్భమున మరుగుపడి యంతరించుచున్న మహత్తరవిషయములను మిగిలినంతవరకు భద్రపరచి లోకమునకు వెల్లడి చేసి మన తరువాతి తరముల వారికి అందించవలెననెడి తపన జిజ్ఞాస మనము నేర్చుకొని చేయుట కారంభించి యింకనూ ఒకటి రెండు శతాబ్దములు కాలేదు. ఇట్లెవరైనను చెప్పినచో యీ నిజము కొంత కటువుగనే యుండును. పాశ్చాత్యులు మన దేశమునకు వచ్చి సంగీతాది కళలను అభ్యసించుటకు కష్టపడి అవుసరమగు భాషలను సహితము అధ్యయనము చేసి మనము గమనించుటకు ప్రయత్నించని విషయము లనేకములు చెప్పగలుగుచున్నారు. ఇట్టిపనులు మన సంగీతాభిమానులగు యువ కళాకారులకు చేయు ప్రోత్సాహము కలుగుగాక.

ఒకప్పుడు సంస్కారవంతులు కాని వారి చేతులలో సంగీత విద్య కొన్ని ఆటు పోటులకు గురియైనది ఇప్పుడు విద్యావంతులు, వివేక జ్ఞానము గలవారు ఈ విద్యను జీవనోపాధిగా గైకొని గౌరవముగా భృతి సంపాదించుకొనుటకు అవకాశములు మెండుగా నేర్పడి యున్నవి. కనుక ప్రత్యేకముగా దీక్షబూని అవసరమైన స్థలములకు పోయి అయా వ్యక్తుల నుండి విషయములను సేకరించినచో ఇతర విద్యల మాట యెట్లున్నను సంగీతవిద్యకు మాత్రము మహోపకారము కలుగును. కాని వాద్యములను వాయించువారు గానమునందు కృషిచేసిన వారును వారి వారి సంసారములను పోషించుకొనెడి తాపత్రయమునం యందే తీరికలేని వారై యున్నారు. ప్రభుత్వసంస్థలు, విశ్వ విద్యాలయములు, మొదలగునవి పూనుకొని ఇట్టి కృషి చేసెడి వారికి కావలసిన సౌకర్యముల నిచ్చి పని చేయించినచో సుమారు వెయ్యి రచనలకుపైగా చెప్పిన చెయ్యూరు వెంకటరామశాస్త్రి, అసంఖ్యాకములగు రచనలను చెప్పిన ఇనుప గుగ్గిళ్ళ వెంకటరామశాస్త్రి, యింకను పల్లవి గోపాలయ్య కూవనస్వామి, దొరస్వామి, అకుమళ్ళ వెంకటసుబ్బయ్య, వీణ కుప్పయ్య, ముత్యాలపేట త్యాగయ్య, సుబ్బరాయశాస్త్రి, ఒకరనేల ఇట్లు శతాధికులైన వాగ్గేయకారుల రచనలతో బాటు అయ్యవారివి, క్షేత్రజ్ఞుల వారిని, రామదాసులవి, నారాయణ తీర్థుల వారివి ఎన్ని సంపాదించగలమో ఊహింపజాలము. సుమారు నలుబది సంవత్సరముల పాటు ఇదియొక మానసికానందకరమగు విషయముగా మాత్రము భావించి, అనేకములగు యితర యిబ్బందులను, ఆటంకములను ప్రక్కకు జరుపు కొనుచు నావంటి ఒక సామాన్యుడుపైన పేర్కొన్న వాగ్గేయ కారుల రచనలు సుమారు పదిహేను వందలకు పైబడి సంపాదించి భద్రపరచ గలిగితినే. ఇదియే పనిగ పెట్టుకొని ప్రయత్నించెడి అవకాశములు గల వారికి యింకను యెన్ని లభ్యములై యుండెడివో కదా యనిపించును.

అయ్యవారు ఘనరాగ పూర్వపంచకమునందును, ఘనరాగ ఉత్తర పంచకమునందును గల పదింటిలో సాళంగనాట తప్ప తక్కిన తొమ్మిది రాగములయందును రచనలను చెప్పి

యున్నారు. ఇందు గౌళ, లోలియను రాగములయందు మాత్రము ఒక్కొక్క రచనయే కనబడు చున్నవి. పాట, శ్రీ, నారాయణగౌళ, రీతిగౌళ కేదార యను రాగములందు మూడు నాలుగు రచనలు చొప్పున కనబడుతున్నవి. ఆరభి, వరాళి రాగములయందు కొంచె మధికముగనే రచనలు కనబడుచున్నవి. శంకరాభరణము, తోడి మొదలగు ప్రసిద్ధ రాగములయందుమా రచనలెక్కువ గనే యున్నవి. ఏరాగమునందెన్ని రచనలు చెప్పియున్నారను విషయమును సూచించుపట్టిక యీ గ్రంథములయందు పొందుపరచడమైనది. అట్లే అయ్యవారు సృష్టించినవి, లేక పునరుద్ధరించినవి, అనుకొనవలసిన రాగములను అనుబంధమునగల రాగముల పట్టికలోగాని, ఆయా కీర్తనల రాగాలక్షణములలోగాని పేర్కొనబడినది. అదియే విధముగ వారు వాడిన మేళ కర్తలు. ప్రాచీనరాగములుకూడ గుర్తింపబడినవి.

అయ్యవారు వాడిన తాళములలో ఆదితాళమునందుగల రచనలు నాలుగునందలకు పైగా కనబడుచున్నవి. వారి కాలమునాటికి బహుళ ప్రచారమునందుండిన త్రిపుట తాళప్రభావము అయ్యవారిపై కొంత హెచ్చుగనే ప్రసరించియుండవలెను. గనుకనే త్రిపుట, లేక చాపు అను తాళమునందు సుమారు నూటయిరువది రచనలు, రూపక తాళమునందు సుమారు నూటపది రచనలు, ఝంపెతాళమునందు సుమారు ముప్పది రచనలు, మిశ్రఏక, చతురశ్ర ఏక, ఏకవంటి తాళములలో బహుతక్కువ రచనలు కనబడుచున్నవి.

మహానుభావులైన అయ్యవారి రచనలయందలి యేకొద్దిరచనలలో తప్ప ధాతు స్వరూపములు నిర్దుష్టముగా పరిష్కృతములై లిపిబద్ధముగా నుంచబడకుండుట కొంత విచారమునే కలిగించుచున్నది. ముద్దుస్వామి దీక్షితులవారి మనుమలగు సుబ్బరామ దీక్షితులవారు వారి వంశమునందలి వాగ్గేయకారుల రచనలన్నియు కొంచెమించుమించుగ ఎట్టయపురసంస్థానాధిపతుల సహాయముతో సంగీత సంప్రదాయ ప్రదర్శినియను గ్రంథరూపమున వెలువరించి యుండుటవలన వారి రచనలయందలి ధాతుమాతువులు కొంతవరకైనను పరిరక్షితములుగానుండ నిలిచియున్నవి. కాని మహానుభావులగు అయ్యవారికి ఎందరో శిష్యప్రశిష్యులుండియు వారి రచనలను ఇట్లు స్వర బద్ధము చేసి పరిరక్షించుటకు పూనుకొనిన వారు లేనట్లు తోచుచున్నది.

ఇందు నేను పొందుపరచిన పాఠములను వేరు వేరు రూపములను యితరులగు మహావిద్వాంసులకడ నుండిననూ యుండవచ్చును. ఏదైనను ఒక రూపమున సమగ్రముగా అయ్యవారి సంగీత సాహిత్యములను గ్రంథరూపమున ముద్రించి యుంచినచో ముందుతరములలో బుద్ధిమంతులగువారు పరిశోధించి వానియందలి కొదువలను పూర్తిచేయగలరని భావించి చేసినదియే యీ ప్రయత్నము.

సంగీత సాహిత్యములలో సంగీతమును శ్రవ్య విద్యయని పెద్దలు చెప్పుదురు. వేదము వెట్లు పాఠము చెప్పుకొందురో అట్లె సంగీతమును గురుముఖత అభ్యసించవలెననుటలో సందేహము లేదు. నేటికాలమున స్వరలిపిలోనికి యీసంగీతమును బంధించుటకు చక్కటి ప్రయత్నములు జరుగుచున్నవి. ఇది ముదావహము. కొంత వినికియున్న పెద్దవారు ముఖారిరాగమునందు గల స్వరములను చూచి వాని యందలి గమకవరికాదులను అన్వయింప జేసుకొని తాళబద్ధముగా రచన రూపు చెడకుండ ధాతువును తెలిసికొని తాముపాడి శిష్యులకు పాఠముచెప్పెడి యలవాటు యిటీవలి సంతవంవత్సరములలో బాగుగనే ప్రచారములోనికి వచ్చినది. ఇది యెంత నిర్దుష్టముగా నున్నను అహిరి, అఠాణా, తోడి, దేవగాంధారి, సౌరాష్ట్రిలవంటి కొన్నిరాగములు సంప్రదాయము లెరిగిన గురువులవలననే. తెలిసికొనక తప్పదు. ముఖ్యముగా భాషాంగరాగములు చాల వరకు యీ కోవకు చెందినవియే యనునది నిర్వివాదాంశము. ఇట్లు స్వరబద్ధము చేయబడిన రచనల ధాతు రూపములు స్థిరముగా నుండి వానికి అచ్చటచ్చట శక్తిగలవారు కొన్ని సంగతులను, సందర్భములను, సమకూర్చుకొని పాడినను, రచన స్వరూపమును కోల్పోవక నిలిచియుండుటకు వీలగుచున్నది. కర్ణాకర్ణి పాఠాంతరములు ఎక్కువై అయ్యవారి రచనలలో అనేకములగు మార్పులు చేర్పులు యిప్పటికే యేర్పడిపోయినవి. రానున్న తరములవారికైనను స్థిరమగు ఒక పాఠమును కల్పించి మన మేర్పరుపనిచో అయ్యవారి రచనలకు ధాతు స్వరూపములు మాసిపోయి, యింతవరకు సంగీతరూపములను పోగొట్టుకొని ప్రతిపదార్థ టీకా తాత్పర్యములతో సాహిత్యములు మాత్రము మనము నిలుపుకొన్న యెందరో వాగ్గేయకారుల రచనల వలెనే ప్రాణములేని బొమ్మలవలె నిలిచిపోగలవను భావముతో కొంత సాహసమేయైనను యీ పనికి పూనుకొంటిని.

నాలుగువేల రెండువందల రచనలను చెప్పిన క్షేత్రజ్ఞులవారి పదములలో సుమారు మూడువందల సాహిత్యములు మాత్రము అక్కడక్కడ దొరకుచున్నవి. సుమారు నూట పది పదములకు అచ్చటచ్చట ధాతు స్వరూపములు మిగిలియున్నవి. భద్రాచల రామదాసులు ఆంధ్రదేశపు పొలిమేరలు దాటినట్లు కనబడదు. కాని దక్షిణ దేశపు మూలమూలలలో యీ మహానుభావుని రచనల ధాతువులు, వివిధ క్షేత్రములలో ఆయా దేవతలపై క్షేత్రజ్ఞులు చెప్పిన పదములు, గోలకొండ తానీషా ఉంచిన బందిఖానాలో రామదాసులవారు పాడిన కీర్తనలు, మూలమూలల మనకందు బాటులో లేకుండ దక్షిణాదిన మరుగుననున్న ఎన్నియో అయ్యవారి కీర్తనలు, వీటన్నిటిని మనము యిప్పటికే పోగొట్టుకొని యున్నామో యేమోనని తలచినప్పుడు నయనములు బాష్పపూరితములై హృదయము ద్రవించిపోవును.

స్వర లిపిని వ్రాయుటయందు జరిగిన కొన్ని పరిశోధనలు కూడను గమనించవలసి యున్నది. సుబ్బరామ దీక్షితులువారి సంగీత సంప్రదాయ ప్రదర్శినియందు దశవిధ గమకములు, పంచాదశవిధ గమకములు వీటికి గుర్తులనేర్పరచి ప్రచురించియున్నారు. ఇది చాలవరకు వైణికులకు మాత్రము సులభగ్రాహ్యము గాని యితరులకు అతికష్ట సాధ్యమై యుండిపోయినది. వారి తరువాత తచ్చూరివారు ప్రచురించిన సంగీతగ్రంథములలో వేరొక పద్ధతి నవలంబించినారు. గుర్తులు వేయకయే ధాతుమాతువులను వచనగ్రంథములవలె ముద్రించినారు. ఇందుగల రచనలకు కాలము, పై కాలము, నిలుపులు, మొదలగునవి తెలుసుకొనుటకే ప్రత్యేకమగు పరిశ్రమ కావలసి యుండును. కృష్ణస్వామయ్యవారు పట్నం సుబ్రహ్మణ్యయ్యగారి శిష్యులు. 'శతకీర్తనస్వరావళి' యని అయ్యవారి రచనలు నూరింటిని గ్రంథరూపమున ప్రకటించియున్నారు. నిజమునకు యిన్ని రచనలు అయ్యవారివి సమగ్రముగా గ్రంథరూపమున స్వరసహితముగా తెనుగులో ముద్రింపబడినది యీ గ్రంథమొకటియేనేమో. ఇందు కాలప్రమాణములను చూపుటయందును మాతువునందలి యక్షరములయందుగల అకార ఇకారములను సూచించుటకును, వీరు ఉపయోగించిన పద్ధతి మరియు విచిత్రముగా నున్నది. ఇందు కొన్ని పుటలయందు +, × గుర్తులు మాత్రముండి ఎచటనో 'గమ' అనియు, లేక 'రిగ' అనియు మార్పు సూచింపబడియున్నవి. ఇదియు అత్యంత చతురులైన వారికి గాని సాధింపనలవికానిదిగనే యున్నది ఇట్లే యింకను కొన్ని గ్రంథముల యందు స్వరమంతయు ఒక పంక్తి క్రింద యింకొక పంక్తిగా వ్రాసి హ్రస్వదీర్ఘాక్షరములు మాత్రము చూపి, కాలము పై కాలములు, మాత్ర, కాలపు నిలుపులు చూపక, సాహిత్యమును విడిగా వచనము వలె చూపబడినది. వీటిని అప్పటివారు ఎట్లుపయోగించుకొనినారో తెలియదు గాని నేడివి నిరుపయోగములు, ఇరువదవ శతాబ్దపు మొదటి ఇరువదియైదు సంవత్సరములలో మహానుభావులగు కె. వి. శ్రీనివాస అయ్యంగారు మహాదాతలగు ఆది అండ్ కో వారి సహాయమున కొంతవరకు అయ్యవారి కీర్తనలు మేళకర్త క్రమమున జన్యజనకముల పద్ధతిలో ముద్రించుటకు ప్రయత్నించిరి. కాని కారణాంతరముల వలన యీ ప్రయత్నము హరి కాంభోజి జన్యమగు సురటిరాగము వరకు మాత్రము అచ్చయి నిలిచిపోయినది. వీరి గ్రంథములయందు చూపిన పద్ధతి కొంతవరకు ప్రౌఢముగా నుండి విద్వాంసులగు వారికి విశదము కాగల రీతివి యున్నది. వారు ప్రతి పదార్థము, టీకా తాత్పర్యము, అవతారిక వంటివియు పొందు పరచి మనోజ్ఞముగా వారికి దొరికినంతవరకు రచనలను అచ్చొత్తించియున్నారు

ప్రస్తుత గ్రంథముల యందు కాల ప్రమాణములను లెక్కించుకొనుట సులువుగా నుండవలెనని చుక్కలను మాత్రముపయోగించుట జరిగినది. అట్లే క్రియకు నాలుగక్షరముల కాలమున పాడుకొనవలసిన రచనల క్రియకును రెండక్షరముల నంతున లెక్కించు కొనుటకు

వీలుగా వ్రాయుట జరిగినది. గమకములను సూచించు ప్రయత్నము ఇందు జరుగలేదు. ఒక రాగమున కీర్తన, కృతి, అభ్యసించిన వారికి అందలి గమకములను ఎత్తిచూపుట అనవసరమని భావించుట జరిగినది. అయ్యవారి కీర్తనములలో అనేకములు మధ్యమకాల పరిధియందే నడచునవి యున్నవి. విలంబకాలమున తాళమును లెక్కించు కొనుచు పాడుకొనవలసిన రచనలకును మధ్యమ కాలపు తాళ గణితముననే సూచించినను పాఠమైన వెనుక వారికిష్టమగు కాలప్రమాణమున తాళమును లెక్కించు కొనవచ్చును. గదా! ముఖ్యముగా యీపద్ధతి విద్యార్థులకు సులభముగా నుండునని భావించి యిట్లు వ్రాయుట జరిగినది.

సుమారు నాలుగైదు దశాబ్దముల వెనుక ఊహించిన నా పథకములకు స్థిరమగు రూపమున నేటికి అవతరింప జేయుటకు నాకు తోడ్పడిన తిరుమల తిరుపతి దేవస్థానముల వారికి తి-తి-దే.ల నిర్వహణాధికారి శ్రీ పి. వి. ఆర్. కె ప్రసాద్ I. A. S. గారికిని యింకను యిట్టి మహాకార్యములను కొనసాగించునపుడు సందర్భోచితములగు సూచనలనిచ్చి తోడ్పడిన మిత్రులనేకులకును, నాకు పాఠములేని కీర్తనలను చెప్పి వాటిని సేకరించు కొనుటకవకాశముల నిచ్చిన అనేకులగు విద్వాంసులకును, నా విద్యా గురువులై, తమిళ తెనుగు భేదములేక, కన్నతల్లి వలె నన్నాదరించి ప్రేమతో తన వద్దనున్న రచనలన్నిటిని నాకు చెప్పి, ఎప్పటికైనను వీటిని భద్రముగా నుంచి పదిమందికి పనికివచ్చెడి విధముగా చేయగలవని యేదైన చేయుమని ఆశీర్వదించి నన్ను తీర్చిదిద్దిన కీ. శే. సీతామహాలక్ష్మి అమ్మాళ్ గారికి, వారి భర్త శ్రీ పద్మనాభ అయ్యరు గారికి, నా ప్రథమ గురువులకు కీ. శే బ్రహ్మశ్రీ ఆదిరాజు నరసింహమూర్తి గారికి, యింకను అనేకులగు పెద్దలకును కృతజ్ఞతలు చెప్పుకొనుచున్నాను.

కొన్ని కొన్ని పనులు చేయునప్పుడు ఆ పనులకు భవిష్యత్తు నందు కలుగబోవు విలువలను, అవసరములను మనమూహింప జాలము. నేను రచనలను సేకరించు చుండునపుడు నాలుగైదు దశాబ్దముల తరువాత వీనిని గ్రంధ రూపమున వెలువరించ గలిగెడి భాగ్యమును పొందుదునని ఊహించిన వాడను, కాను గనుక, ఎవరి వద్దనుండి ఏయే రచనలు సంపాదించితిని, వారి గురువు లెవరెవరు, వారి సంప్రదాయములేవి యను విషయములను సేకరించుట యందు శ్రద్ధ చూపించకుండ నుంటిని.

నిజమునకు నేను స్వహస్తముతో వ్రాయుట, నాకు గల పాటి దృష్టితో చదువుట జరుగుచున్న కాలములో దీనిని ముద్రించుటకు నేడు వచ్చిన యవకాశములు రాలేదు. పూర్తిగా నాకు గల వ్రాయుట, చదువుట అను యీశక్తులు పోయిన వెనుక యిట్టి పనులు చేయవలసిన యవసరము లేర్పడినవి. నాకు గల గ్రంథమును ఎటులైనను పరిష్కృతమగు వ్రాత

ప్రతులుగా నిలువుటకును నుద్దేశ్యముతో మా తమ్ముని కుమార్తెలు చి॥సౌ॥ భోగులాంబ చి॥సౌ॥ తరణి, నాకుమార్తె చి॥సౌ॥ సుబ్బలక్ష్మి, నాకడ విద్యనభ్యసించుచుటకు వచిన మిస్ శాంత, కుమారి చి.సౌ. గౌరీ శశిరేఖ మొదట నన్ను ఒప్పించి వ్రాసెటి, చదివెడి స్వరములు తారుస్థాయిచు, క్షేత్రజ్ఞులవారి పదములు, రామదాసులవారి కీర్తనములు, త్యాగరాజస్వామివారి కీర్తనలు నారాయణ తీర్థులవారి తరంగములు కొంతవరకు అన్నమాచార్యులవారి కీర్తనలు మొదలగునవి వ్రాతప్రతులు సిద్ధపరచిరి. క్షేత్రజ్ఞులవారి పదములు, రామదాసు కీర్తనలు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు శ్రీ కె. ఆర్. పరమహంస ప్రత్యేకాధికారిగా వున్న కాలమున ముద్రించిరి.

తిరిగి తిరుపతి దేవస్థానముల వారితో పరిచయము ప్రారంభమై వారికి తెలిపి, వారి ద్వారా గల అన్నమాచార్యులవారి రచనలను సంపుటములుగా ప్రచురించుటకు అనుజ్ఞ కోరితివది, మొదటి రెండు సంపుటములు వెలువడిన తదుపరి మన సంస్కృతికి ప్రతీకలై, భక్తిరసపూరితము అగు త్యాగరాజస్వామివారి కీర్తనలు, నారాయణ తీర్థులవారి తరంగములు, మరుగునపడిన ఇతర వాగ్గేయకారుల రచనలు కూడ అచ్చువేయుటకు టి. టి. డి. ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ I.A.S. గారు దయతో అనుమతించిరి. అంతవరకు అరకొరగా పడియున్న సంగీత సరస్వతిని తిరిగి యలంకరించి వెలికి తెచ్చుటకు నా శిష్యురాండ్రు కొందరు పూనుకొన్నారు. చి.సౌ. బి. కె. కుల్లేశ్వరి అయ్యవారి కీర్తనములకు అవతారికను తీర్చిదిద్దుట యందు నాకు తోడ్పడినది. అల్లే స్వరపరచునపుడు, అయ్యవారి కీర్తనలకు స్వరలిపి వ్రాయుటలో కూర్పు, చేర్పులతో సహకరించినది చి సౌ. హైమవతి.

చెప్పినవి చెప్పినట్లు వ్రాయుచు తమకు తోచిన సందేహములను తీర్చుకొనుచు గ్రంథములను నిర్దుష్టముగా వ్రాయుట యొక ఎత్తు. ఇట్లు వ్రాసిన ప్రతులలో తప్పులు, మార్పులు, చేర్పులు గమనించుచు తిరిగి ముద్రణకు సరియగు ప్రతిని సిద్ధము చేయుట మరియొక ఎత్తు. వందలు వేలు పుటలు గల నా గ్రంథములను సర్వాంగ సుందరముగా తీర్చిదిద్ది వెలికి తెచ్చుట యందు చిన్నతనము నుండియు నాకు తోడునీడగా నుండి నా కన్నులును చేతులును తానేయై నిస్వార్థముతో భక్తిశ్రద్ధలతో నీడవలె నన్నంటి చేయుచున్న నా సోదరుడు చిరంజీవి శాస్త్రివేదపు పురుషోత్తమునకు భగవంతుడగు శ్రీ వేంకటేశ్వరుడు సమస్త సౌభాగ్యములను ప్రసాదించుగాక యని ప్రార్థించుచున్నాను.

నా గ్రంథముల యందలి సాహిత్య భాగములను పరిశీలించి నన్ను తన యాప్త మిత్రునిగా భావించుచు సహాయపడుచున్న కళాప్రపూర్ణ శతాధిక గ్రంథకర్త, విఖ్యాత రచయిత

యగు చిరంజీవి రావూరి భరద్వాజను శ్రీ వేంకటేశ్వరుడే యగు రామభద్రుడు ఆశీర్వదించి ఇతోధికములగు ఖ్యాతి గౌరవ సంపదల నిచ్చుగాక యని ప్రార్థించుచున్నాను.

ఈ గ్రంథములయందు తమ పరిశీలనాత్మకములగు భావములను వ్యాస రూపమున అందించిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు శ్రీ ఆవుల సాంబశివరావు గారికి, కోరినంతనే ప్రథమసంపుటమును ఆమూలాగ్రము పరిశీలించి తమ అమూల్యములైన అభిప్రాయములను అందించిన కళాప్రపూర్ణ ఈమని శంకరశాస్త్రి గారికి, తి. తి. ఆస్థాన విద్వాంసులు శ్రీ నూకల చిన సత్యనారాయణ, చి. సౌ॥ శ్రీరంగం గోపాలరత్నం, శ్రీ డొక్కా శ్రీరామమూర్తి, శ్రీ నేదునూరి కృష్ణమూర్తి గార్లకు పండిత పక్షపాతము, సద్భావ సంపద న్యాయవిమర్శనా దృష్టి మొదలగు సద్గుణములను ఇతోధికముగా శ్రీ వేంకటేశ్వరుడగు రామభద్రుడు ప్రసాదించి మన సంస్కృతిని చిరస్థాయిగా నుంచుటకై వారు చేసెడి మంచి పనులను నిర్విఘ్నముగా సాగునట్లు చేయుగాక అని ప్రార్థించుచున్నాను.

కీర్తనములను సేకరించుటయందు నాకు తోడ్పడిన అనేకమంది విద్వాంసులలో చిరంజీవి ఆకెళ్ళ మల్లికార్జున శర్మ (వాయులీన విద్వాంసులు,) చిరంజీవి చల్లా కృష్ణమూర్తి శాస్త్రి (గాత్ర, వాయులీన విద్వాంసులు) శ్రీ పి. కుప్పుస్వామి అయ్యర్ (వాయులీన విద్వాంసులు) ముఖ్యులు. వీరియందు అయ్యవారి కృపా కటాక్షము, రామభద్రుని దయ ఇతోధికముగా ప్రసరించి యింకను వారు కళాసేవ చేయుటకు ఆయురారోగ్యైశ్వర్యములను ప్రసాదింతురుగాక. గ్రంథములను అత్యంత సుందరముగాను అతిశీఘ్రగతిని ముద్రించి అందించిన నాట్యకళ ముద్రణాలయము వారికి, తి. తి. దేవస్థానముల సంపాదకులు శ్రీ కె సుబ్బారావు గారికి, పి. ఆర్. ఓ. శ్రీ రావుల సూర్యనారాయణమూర్తి గారికి, తదితర అధికారులకు, ఇటువంటి మహత్కార్యములను శతాధికముగా జరిపించగల శక్తిని పద్మావతీ సమేతుడగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రసాదించుగాక.

కొన్ని కొన్ని మహత్తరములైన పనులు చేయునప్పుడు ఎంత శ్రద్ధాభక్తులతో పర్యవేక్షించుకొన్నను అక్కడక్కడ చిన్న చిన్న లోపములు, తప్పులు, పొరపాట్లు దొరలుట అనివార్యము. ఇట్టివి ఒక చేతిపై జరుగుట మరియు కష్టము. సుమారు పది పన్నెండు సంపుటములకు పైగా ఒక్కొక్కటి సుమారు ఐదువందల పుటల గ్రంథములను ముద్రించవలెనన్న, వ్రాత ప్రతులు ఎన్ని పుటలు వ్రాయవలసి యుండునో సాధారణులకు ఊహించుటయే కష్టము. ఒకరు వ్రాసినది మరియొకరు చదివి, ఇవి క్రొత్తవారు చదివినను సరిగా అవగాహన యగుటకు వీలుగా నున్నవా-యనునది చూచుకొన వలెను. అప్పుడు ఆ ప్రతికొక శుద్ధప్రతి ముద్రణశాలకు అందించుటకు వీలుగా మరియొక ప్రతిని సిద్ధపరుప వలసి యున్నది. ఇట్లు ముద్రణశాఖకు వెళ్ళిన ప్రతినుండి పదహారు పేజీలు కల ఫారములు ఒక్కొక్కటే సరిచూచుటకు పంపగా వాటిని సవరించి సరి చూచుచు దవలెను సరిచూచి పంపిన వెనుక అచ్చైన శుద్ధ ఫారములు ఒక్కొక్క ప్రతిగా వచ్చుచుండును. ఇది తిరిగి సరిచూచి తప్పొప్పుల పట్టికను తయారు చేయవలసి యుండును.

ఒక గ్రంథమును వెలికి తెచ్చుటయందు, యింతటి సాంకేతిక తతంగముండును. ఇంకను ఇట్టి కార్యములు కొన్ని సంవత్సరముల నుండి సంపాదించిన విషయములను క్రోడీకరించి వెలువరించ వలసినవిగా నున్నచో ఇందు మనకు సహాయము చేసిన వ్యక్తులను పేరు పేరు వరుసలతో జ్ఞప్తి యందుంచుకొని కృతజ్ఞతలు చెప్పుకొనుట కొంత కష్టసాధ్యమే. అందునను చెప్పుట, చదివి వినిపించుకొని వినుట తప్ప వేరు విధముగా చెయ్యజాలని నావంటి వారికి ఇట్టి తప్పులు దొర లుట మరియును సహజము, సహృదయులు గ్రంథముల యందలి ఉపయోగములను గమనించి ఆనందింతురుగాక. కృతి కీర్తనములను పాడుకొనెడి యంతస్థుకు పెరిగిన విద్యార్థులకు స్థాయి గుర్తులు, కాలపు గుర్తులు, హ్రస్వ దీర్ఘాక్షరములు అచ్చుపడుట యందు పొరపాట్లు దొరలినను వానిని దిద్దుకొని సరిచేసుకొను సామర్థ్యము గలిగియుందురు కదాయని తప్పొప్పుల పట్టికను ప్రత్యేకముగా తయారుచేసి ఇందు చేర్చలేదు.

చెదురుమదురగా పడివున్న కీర్తనల పాఠాంతరములు సరిచూచుకొనుటకును, సాహిత్య ముల యందలి స్ఖాలిత్యములను, అస్తవ్యస్తములను పరిష్కరించుకొనుటకును నాకు తోడ్పడిన గ్రంథముల పట్టికను ఈ గ్రంథము చివర చేర్చియున్నాను. మహానుభావులగు ఆయా గ్రంథ కర్తలకు నా కృతజ్ఞతా పూర్వక వందనములు.

విద్యార్థులు, విద్వాంసులు, సహృదయులు, రసికజనులు యీ గ్రంథములనుపయో గించుకొని అయ్యవారి కృపకు పాత్రులగుదురుగాక.

—మంచాళ జగన్నాథరావు
కర్నాటక సంగీత ప్రయోక్త
ఆకాశవాణి, హైదరాబాద్

## గ మ ని క

### 1. స్థాయి గుర్తు :

మంద్ర తారస్థాయిలను సూచించుటకు స్వరములకు పైన, క్రింద చుక్కలను పెట్టుట జరిగినది.

ఉదా॥ స ని ధ ప - - - మంద్రస్థాయి

స రి గ మ - - - తారస్థాయి

ఇట్లు చుక్కలతో చూపని స్వరములు మధ్యస్థాయి యందలివని గుర్తించవలెను.

### 2. కాల ప్రమాణము :

దీర్ఘాక్షరమునకు ప్రక్కగా ఎన్ని చుక్కలున్న అన్ని అక్షరములకాలము ఆదీర్ఘాక్షరము నిలువ వలెనని గుర్తించవలెను.

ఉదా॥ సా । - ఇది మూడక్షరముల దీర్ఘము.

ఇట్లే ఆవర్తనమునకు ముందు చూపిన చుక్కల సంఖ్యను గుర్తుంచుకొని అన్ని అక్షరములను వదలి ఎత్తుగడ యనునది గమనించవలెను.

ఉదా॥ - - - గ ప గా రి । సా - -

అనగా మూడక్షరములు వదలి ఎత్తునదియు, పద గద్యమునందు దీర్ఘారము కాక రెండక్షరములు నిలుపుమనియు యర్థము.

### 3. ఆది తాళము

క్రియకు రెండక్షరముల వంతున నడిచెడి మధ్యమకాల ప్రమాణముగల తాళమునందే యిందలి రచనలన్నియు వ్రాయబడి యున్నవి. ఇట్లు చేయుటవలన విలంబకాల కీర్తనములకు సహితము కాల ప్రమాణమును మనమునందు నిలుపుకొని లెక్కలు కట్టుకొను భారము కొంత తగ్గి సులభముగా పాఠము చేసుకొనుటకు వీలుండునని తలంచి అట్లు చేసితిని. అయా రచనలను గమనించినచో యిది తెలియువచ్చును.

సాధారణముగా యిప్పుడు వచ్చుచున్న సంగీత గ్రంథములలో కనబడుచున్నట్లు స్వరములకు క్రిందుగా గాక పైన ఒక గీత యుంచినచో పాడెడి వేగమునకు రెట్టింపనియు రెండు గీతలుంచినచో ఆ రెట్టించిన కాలమునకు రెట్టింపనియు గుర్తించవలెను.

ఉదా॥ గ మ గ మ ప ద ని స ని ద పా - |

యిట్లు చూపినచో ఎనిమిదక్షరములు గల ఆదితాళమందలి లఘువునందలి నాలుగు క్రియలగుచున్నవి.

4. రూపక తాళము :

ఇందుగల ఆరు క్రియలను అరక్షరముల కాలముగనే పరిగణించుట జరిగినది.

ఉదా॥ స స రి గా - || మ ప ద ప ప మ గ గ రి ||

5. చాపు లేక త్రిపుట తాళము

ఏడు క్రియలను ఏడక్షరములుగా చూపుట జరిగినది.

ఉదా॥ గ మ | సా మా || గ రి | స ని ని ధ నీ - | సా - - ||

ఇట్లు వచ్చునప్పుడు రెట్టింపు కాలము రావలసి వచ్చినచో క్రియకు రెండక్షరముల వంతున పై కాలపు గీతలతో చూపుట జరిగినది.

6. ఝంపె తాళము :

ఇందుగల క్రియలైదింటికిని ఐదక్షరముల వంతుననే వ్రాయుట జరిగినది. చాపు, త్రిపుట, రూపకములకు వలెనే కాల ప్రమాణమును రెట్టించవలసిన సందర్భములను పై కాలపు గీతలతో సూచించుట జరిగినది.

కీర్తనములు వ్రాయునపుడు పల్లవులకు, అనుపల్లవులకు, గల సంగతులను కొంత విస్తృతముగనే వ్రాయుట జరిగినది. అయ్యవారి కీర్తనముల యందు చాలవరకు చరణము నందలి రెండవ ఖండము అనుపల్లవి వలెనుండుట అందరికిని తెలిసిన విషయమే, కాని సాహిత్యాక్షరములను అవర్తపు క్రియలయందెట్లు సర్దుబాటు చేయవలెనో సూచించుటకు గాను అను పల్లవియందు గల వీలైనన్ని సంగతులకు స్వరములు వ్రాసి సాహిత్యము నమరించి చూపుట జరిగినది. తక్కిన సంగతులయందు సాహిత్యము యిట్లే పంపకము చేసుకొని పాడుకొనవచ్చును.

పల్లవి, అనుపల్లవి, చరణముల యందు నిలుపు సూచింపబడినది. ఇది సూచన మాత్రమే. వారి వారి మనోభావములకు తోచిన విధముగా నిలుపులు చేసుకొనవచ్చును. కొన్ని రచనలయందు, ముఖ్యముగా దివ్యనామ సంకీర్తనల యందు చరణము లెక్కువగా నున్నవి. ఒక్కొక్క చరణమునకును సాహిత్యాక్షరములను క్రియల యందు పంచుకొనుచు స్వరములు వ్రాయుటకు ప్రయత్నించినచో గ్రంథములయందు పుటల సంఖ్య వందల నుండి వేల సంఖ్యకు పెరుగవచ్చునను భయముతో ఒక్క చరణమునకే స్వరమును చూపుట జరిగినది. తక్కిన చరణముల తావమెరిగి మొదటి చరణము వలనే పాడుకొనవచ్చును.

సంగీత సంకలనకర్త

# త్యాగరాజ స్వామి

'గిరిరాజసుత తనయ', 'సీతమ్మ మాయమ్మ శ్రీరాముడు మాకు తండ్రి', 'దొరకునా యిటువంటి సేవ' అను కీర్తన మూడవ చరణములో 'రామ బ్రహ్మతనయుడౌ త్యాగరాజు'. అని 'నౌకా చరిత్ర'లో "కాకర్లాంబుధి చంద్రు, శ్రీకరుడగు త్యాగరాజు చిత్తనివేశ (పద్యం)" యీ విధంగా తన వంశం గురించి, తాతగారిని గురించి, తల్లిదండ్రులను గురించి, త్యాగరాజ స్వామివారే చెప్పుకున్నారు. క్రీ. శ. 1600 ప్రాంతంలో త్యాగరాజు ముత్తాతగారైన కాకర్ల పంచనద బ్రహ్మంగారు కంభం తాలూకాలోని కాకర్ల అనే గ్రామం నుండి తంజావూరి దగ్గర నున్న తిరువాలూరు అను పుణ్యక్షేత్రమునకు వెళ్ళి యుండిరి. ములకనాటి వారు, భారద్వాజస గోత్రులు, వేదశాస్త్ర పురాణాదులయందు నిపుణులు ఐన పంచనద బ్రహ్మముగారి ఐదుగురు పుత్రులలో కనిష్ఠుడగు గిరిరాజ బ్రహ్మముగారు కవి వాగ్గేయకారుడు. తంజావూరును పాలించిన షాహాజీ మహారాజు (క్రీ. శ, 1684–1711) ఆస్థానము నలంకరించిన వాడే గిరిరాజ కవి. గిరిరాజకవి పెక్కు యక్షగానములను రచించెను. వీరికి కూడ ఐదుగురు కుమారులు వారిలో రామబ్రహ్మము గొప్ప విద్వాంసుడు, సుప్రసిద్ధుడు. తంజావూరు సంస్థాన ఆస్థాన వైణికులు వీణ కాళహస్తయ్య కుమార్తె సీతమ్మ, రామబ్రహ్మము గారి పత్ని. సీతమ్మ చక్కని గాయని, పురందరదాసు కీర్తనలు, రామదాసు కీర్తనలు ఎన్నో ఆమెకు కంఠస్థములు. రామబ్రహ్మము గారు గొప్ప పౌరాణికులు కూడ వారి రామాయణ ప్రవచనమును విని ఆనందించి తంజావూరు ప్రభువులు ఆయనకు పశుపతి కోవిల గ్రామమున కొంత భూ వసతిని, తిరువాలూరు గ్రామము నందొక గృహమును బహుమానమిచ్చి సత్కరించెను.

రామబ్రహ్మముగారికి ముగ్గురు కుమారులు, మొదటి యిద్దరు పుత్రులు. చిన్నతనము నుండి చెడు సహవాసములకు లోనై అల్లరి చిల్లరి పనులు చేయుచు తల్లిదండ్రులకు మనస్తాప కారకులై యుండిరి. అట్టి సమయములో తిరువాలూరిలో వెలసియున్న త్యాగరాజ స్వామి దంపతులకు స్వప్నమున కనపడి తమకు కలుగబోవు మూడవ కుమారుడు తమ వంశమును పావనము చేయు మహాభక్తుడు, గొప్ప వాగ్గేయ కారుడు, నారద వాల్మీకి, సరస్వతుల అంశమున జన్మించునని, అతనికి తన పేరు పెట్ట వలసినదని చెప్పి అంతర్ధానమయ్యెనట. అట్లే తమకు జనించిన మూడవ కుమారునికి త్యాగరాజస్వామి అని పేరు పెట్టిరి. క్రీ. శ. 1767 మే 4వ తేదీ సర్వజిత్ సంవత్సర చైత్ర బహుళ దశమినాడు త్యాగయ్య జన్మించినట్లుగా పండితులు నిర్ణయించారు.

చిన్నతనం నుంచీ త్యాగరాజు భక్తి, దయాపరత్వం, వినయ విధేయతలు, విద్యాభ్యాసము నందాసక్తి కలవాడై తల్లితండ్రులకు అమితానందము కల్గించెను. కాని పెద్ద

కుమారుల అగడాలకు తిరువాలూరులో వుండలేక, దగ్గరలోనె వున్న పంచనద క్షేత్రమయిన తిరువయ్యారు చేరినారు. ఇచ్చట కూడ తంజావూరు నేలుచున్న తులసింగ మహారాజుగారు రామ బ్రహ్మం గారిని ఆదరించి తిరుమంజన వీధియందొక గృహామునిచ్చిరి. బాల్యము నుండి తల్లి, త్యాగయ్యకు పూజా సమయములలో జయదేవుని అష్టపదులు, పురందరదాసు, రామదాసు కీర్తనలు, తాళ్లపాక అన్నమాచార్యుల వారి సంకీర్తనలు నేర్పి, పాడిస్తూ వుండేవారట. సంస్కృతాంధ్రములను తండ్రి గారి వద్ద నేర్చుకొని పాండిత్యము సంపాదించి కొంతకాలానికి ఆయనే స్వయంగా కీర్తనలు వ్రాయడం ప్రారంభించాడట. ప్రతిరోజూ పూజా సమయంలో యింటిలోని గోడలమీద దివ్యనామ సంకీర్తనలు వ్రాస్తూ పాడు తూండడం రామబ్రహ్మంగారు చూచి, వాటిని జాగ్రత్తగా వ్రాసుకొని విద్వాంసులకు చూపగా, వారు త్యాగయ్య భక్తి, కవితాశక్తికి మెచ్చుకొని ఆ కీర్తనలను గ్రంథంగా వ్రాసి వుంచమని సలహా యిచ్చారట. త్యాగయ్య పాడేతీరు, కంఠము మనోహరంగా వుండటం చూచి తులజాజీ మహారాజు ఆస్థాన విద్వాంసులు శొంఠి వెంకట రమణయ్యగారి వద్ద శిష్యునిగా ప్రవేశ పెట్టిరట. ఏకసంత గ్రాహియైన త్యాగయ్య గురువుగారి దగ్గర ఒక్క సంవత్సరంలో నేర్చుకొన వలసినదంతా నేర్చు కున్నాడట వీణ కాళ హస్తయ్య త్యాగయ్యకు తాతగారు. వీరివద్ద చాలా సంగీత గ్రంథా లుండేవి. త్యాగయ్య ఆ గ్రంథాలన్నీ చదివి మననం చేస కొన్నాడు. ఇలా వుండగా రామకృష్ణా నందస్వామి అనే మరుద నల్లూరు మఠ సన్యాసివచ్చి త్యాగయ్యకు నారదోపాస్తి మంత్రం ఉప దేసించారట. తిరువయ్యూరు లోని పంచనదీశ్వరాలయం వద్ద ఆ మంత్రాన్ని త్యాగయ్య పునశ్చరణ చేయగా ఒకనాడు నారదుడే యతి వేషంలో త్యాగయ్యకు దర్శనమిచ్చి 'స్వరార్ణవ' మనే సంగీత గ్రంధాన్ని, 'నారదీయమ'నే మరో సంగీత గ్రంధాన్ని యిచ్చి అంతర్థాన మయ్యారట.

త్యాగయ్యకు 18వ యేట పార్వతమ్మ అనుకన్యతో వివాహము జరిగింది. ఆ తర్వాత రెండేళ్లకే త్యాగయ్య తండ్రి గారైన రామబ్రహ్మంగారు పరమపదించారు. అటు పిమ్మట ఐదేండ్లకు భార్య పార్వతి మరణించగా ఆమె చెల్లెలు కమలాంబను త్యాగయ్యకిచ్చి ద్వితీయ వివాహం జరిపించారు.

త్యాగయ్య రెండవ అన్నగారైన రామనాథము చిన్న తనముననే మరణించెను. పెద్దన్నగారైన పంచాప కేశునికి జపేశుడని నామాంతరము. తండ్రి మరణాంతరం జపేశుడు, త్యాగయ్య వేరుపడి, పిత్రార్జితమైన యింటిలోనే చెరిసగం భాగములోనూ వుంటూండేవారు. పూజామందిరముననున్న శ్రీరామ పంచాయతన విగ్రహమును త్యాగరాజు అత్యంత భక్తితో నిత్యము పూజచేయుచు వచ్చిరి.

పరమ భక్తశిరోమణియైన త్యాగయ్య జీవనోపాధికి నరుల కొలువున చేరి పనిచేయుట కిచ్ఛగించక తంబుర పట్టి, ఒకరిద్దరు శిష్యులు తాళం వేస్తూ వెంటరాగా, రామనామ సంకీర్తనం చేస్తూ గ్రామంలోని గృహస్థులు హృదయ పూర్వకంగా యిచ్చిన బియ్యం, పప్పులు మొదలైన వస్తువులను ఉంఛ వృత్తి చేసి సంపాదించుకొని దేవతార్చనా సంకీర్తనాదుల తరువాత శిష్యులతో కలిసి భుజించిచేవారట. అన్నగారైన జపేశునకు యిది నచ్చదు రాజాస్థానములో అందరినీ మెప్పించేలా పాడి ధనము సంపాదించక మూ తిరిపెపు బ్రతుకు వరించడం చూసి జపేశుడు మండి పడుతూ వుండేవాడు. త్యాగయ్యను నానా అగచాట్ల పాలూ చేస్తూ వుండేవాడు. అయితే త్యాగయ్య గారి కీర్తి ప్రాకిన తరువాత వారు చేయు ఉంఛవృత్తి సమయములు గొప్ప దేవోత్సవముల వలె తిరువారూరి వీధులు అలరారుతూ ఊరిలోని గృహస్థులందరూ భక్తి గౌరవాలతో వారి శక్త్యానుసారము సమర్పణలు చేయుచుండిరి. వారింట జరుగు రామారాధన మహోత్సవమును చూచుటకు పొరుగూళ్లనుండి వచ్చుచుండెడి భక్త జనులకు కూడ భోజనముల నిడుచుండిరి. ఈ విధంగా ఉంఛవృత్తితో నిత్యరామ సంకీర్తనలతో నలభై యేండ్లు గడిచాయి.

త్యాగరాజు సంగీత సాహిత్య, వేద పురాణేతిహాస, జ్యోతిష, గణిత శాస్త్రము లందు మంచి పాండిత్యము సంపాదించిరి. సంగీతంలో వీణ, కిన్నెర మొదలగు వాద్యములలో భూలోక నారదులనెడి కీర్తిని పొందిరి. సంగీతమునందే కాక వీరికి జ్యోతిష గణిత శాస్త్రాదులలో కూడా అనేకమంది శిష్యులుండెడివారు.

త్యాగయ్యగారి కీర్తి దేశం నలుమూలలా వ్యాపించింది. ఆనాడు విద్వాంసులు, గాయకులూ త్యాగయ్యగానం విని తరించాలని తహతహలాడేవారు. రాజాస్థానములవారు వీరిని ఆహ్వానించి, ఆశ్రయమిచ్చి అపూర్వ సన్మానాలు చెయ్యాలని అభిలాష చూపేవారు. తాతగారి కాలంనుండి మిత్రులైన ప్రభువులు తంజావూరు మహారాజు, రెండవ శరభోజీమహారాజు అమూల్యములైన కానుకలు పంపుతూ తమకొలువు పావనం చేయవలసిందిగా కబురుపంపినారు. ఈ మంచిఅవకాశాన్నైనా తమ్ముడు జారవిడువకుండా స్వీకరిస్తాడని ఆశపడ్డాడు, అన్న జపేశుడు. కాని నిరాడంబరజీవి, మహాయోగి, జ్ఞాని అయిన త్యాగయ్యగారు యీ ప్రలోభాలకు లోను గాక రాజాహ్వానాన్ని తిరస్కరించారు.

తనఆహ్వానాన్ని మన్నించనందుకు కోపగించి శరభోజి మహారాజు ఇద్దరుదండనాధులను తిరువయ్యారు పంపించారు. వారువెళ్ళగానే రాజుగారికి విపరీతమైన కడుపునొప్పి కలిగి చికిత్సకు లొంగలేదు. తిరిగి ఆదండనాధులను వెనుకకు తిరిగి రావలసినదని ఆజ్ఞ యివ్వగానే కడుపునొప్పి మటుమాయమయిందట అప్పుడు శరభోజీమహారాజు తన తప్పును గ్రహించిఅట్టిమహానుభావులను అవమానించదలచిన తనకు మంచి గుణపాఠము జరిగినదని యెంచి, తానే స్వయముగా

తిరువయ్యారుకు పోయి త్యాగయ్యగారి గానమాధుర్యాన్ని విని తరించేరట. ఇటువంటివే ఎన్నో మహిమాన్విత సంఘటనలవల్ల త్యాగరాజు మహాపురుషుడైన భక్తుడని ఆయనకీర్తి లోకమంతటా వ్యాపించింది.

కూటికి, గుడ్డకు ఆక్కరకురాని తమ్ముని రామపూజపై విసుగుచెంది అన్న జపేశుడు త్యాగయ్య పూజించుకొనే రామపంచాయతన విగ్రహాలను రహస్యంగా తీసుకుపోయి కావేరిలో పారవేసెనట. త్యాగయ్య తెల్లవారిలేచి తెలిసికొనెను ఆ సంఘటన త్యాగయ్యగారి రామభక్తిని మరింత అధికం చేసిందిగాని తగ్గించలేదట. నిశ్చలభక్తితో దీనుడై రాముని అనేక రీతుల ప్రార్థించి, బతిమాలి వేడుకున్నారట కొన్నాళ్ళకు రాముడే కలలో కనపడి విగ్రహాలు కావేరినదిలో ఫలానా ఘట్టంలో దొరుకుతాయని చెప్పినట్లు త్యాగయ్య ఘట్టానికి పోయి వెదుకగా ఆ విగ్రహాలక్కడ లభించినట్లు చెబుతారు. అన్నగారు తనను ఎట్టి ఇబ్బందులకు గురిచేసినా, వారిపై త్యాగయ్యకు మాత్రం భక్తిగౌరవాలు వుంటూనే వచ్చాయి ఒకసారి అన్న అస్వస్థుడై ఆపదలో వుంటే త్యాగయ్య తన ఆరాధ్యదైవమైన శ్రీరామచంద్రుని అనేకవిధముల ప్రార్థించినాడనియు, ఆ వెంటనే జపేశునికి స్వస్థతచేకూరి, మనసు మారి క్రమముగా రామభక్తుడైనాడనియు చెప్పుదురు.

త్యాగయ్యగారికి రెండవ భార్యయైన కమలాంబవలన సీతాలక్ష్మి యను కుమార్తె కలిగినది తరువాత త్యాగయ్య శిష్యులను వెంటపెట్టుకొని క్షేత్రదర్శనానికి బయులుదేరి కాంచీపురము. తిరువొత్తియూరు, కోవూరు, నాగులాపురం, తిరుపతి, పుత్తూరు, కంచి, వాలాజీపేట, శ్రీరంగం, నాగపట్టణం, తపస్తీర్థం, ఘటికాచలం మొదలైన అనేక క్షేత్రాలను దర్శించి అక్కడి వేల్పులను సేవించుకొని. కొన్నిచోట్ల కొన్నినాళ్ళు ఆగుతూ అనేక ఆశ్చర్యకరమైన అనుభవాలకు లోనైనారు.

చరమకాలంలో త్యాగయ్యగారి కీర్తి మహావాగ్గేయకారునిగా, పరమభక్తాగ్రేసరునిగా ఉన్నతశిఖరాలను చేరింది, క్రీ.శ. 1847 సంవత్సరం పుష్యశుద్ధ దశమినాటిరాత్రి ఆయనకు ఒక స్వప్నం వచ్చింది. ఇంక పదిరోజులలో భౌతికదేహం చాలించి, పరమాత్మ సాయుజ్యం కలుగుతుందని ఆయనకు ఆ కలలో ప్రబోధం కలిగింది. ఆ మరునాడు పుష్యశుద్ధ ఏకాదశి త్యాగయ్యగారు సంకీర్తనవేళ సమావేశమైన శిష్యబృందాన్ని, పురజనులను 'పుష్యబహుళ చతుర్థినాడు. ఒక అద్భుతం జరుగగలదు. మీరందరును తప్పకరండని' ఆహ్వానించారట. పుష్యబహుళ చతుర్థినాడు పరమహంస బ్రహ్మానందేంద్రస్వామి అధ్వర్యమున సన్యాసాశ్రమం స్వీకరించారు. వారి సన్యాసాశ్రమనామం నాదబ్రహ్మానందస్వామి. అక్కడ సమావేశమయిన వారందరితో రేపటి ఉదయం 11

గంటలకు శ్రీరామచంద్రమూర్తి నన్ను తన కడకు తీసుకొనిపోవుదురని చెప్పి 'ఈ క్షణంనుంచీ భజనగోష్ఠి ప్రారంభించ'మని ఆజ్ఞాపించారు. తిరువయ్యూరు అంతటా యీవార్త వ్యాపించింది. మర్నాడు ఉదయం 11గంటలకు యోగసమాధిలో కూర్చున్న నాదబ్రహ్మానందస్వామి కపాలము నుండి దివ్యతేజస్సు పైకిపోయి పరమాత్మలో లీనమయింది.

శ్రీత్యాగరాజస్వామివారిని వారి శిష్యులు తిరువాయూరు వాయులు అతి భక్తిశ్రద్ధలతో కావేరి ఒడ్డున సమాధిచేసి వారికోరిక ననుసరించి బృందావనము నేర్పరచిరి.

త్యాగరాజస్వామివారి శిష్యులు :

సంగీతవిద్యలో అయ్యా భాగవతులు, వాలాజీపేట వెంకటరమణ భాగవతులు, మానాంబు చావడి వెంకటసుబ్బయ్యర్, తిల్లస్థానం రామయ్యంగార్, తంజావూరి రామారావు, లాల్‌గుడి రామయ్య, నైకారపట్టి సుబ్బయ్య, ఉమయాల్పురం కృష్ణభాగవతులు, సుందర భాగవతార్, సొజిరిసీతారామయ్య, వంగవరం నీలకంఠయ్య, తిరువత్తియూర్ వీణకుప్పయ్య గణేశయ్య, వెంకటాచలపతి భాగవతార్, సుబ్బరాయశాస్త్రి మొదలగువారు శిష్యులు.

వీరిలో వాగ్గేయకారులైనవారు. వీణకుప్పయ్య కృతులను వర్ణాలను రచించారు. శ్యామశాస్త్రిగారి కుమారుడు సుబ్బరామశాస్త్రి కృతులను వర్ణాలను రచించారు. మానాంబు చావడి వెంకటసుబ్బయ్య కృతులను, రాగమాలికలను రచించారు. వాలాజీపేట వెంకటరమణ భాగవతులు, వాలాజీపేట కృష్ణస్వామిభాగవతులు యిద్దరూ కృత్యులను, వర్ణాలను, స్వరజతులను రచించారు.

త్యాగయ్యగారి శిష్యులలో ప్రసిద్ధ సభాగాయకులైనవారు ఉమయాల్పురం కృష్ణ భాగవతులు, సుందరభాగవతులు, గోవిందశివన్. సభాపతిశివన్, తంజావూరు రామారావు తిల్లస్థానం రామయ్యంగార్, కన్నయ్యభాగవతులు, అయ్యాభాగవతులు, నెయికరప్పాటిసుబ్బయ్య, నేమంసుబ్రమణ్యయ్య, గణేశయ్య, వంగవరం నీలకంఠయ్య, సుబ్బరాయ భాగవతులు, గణేశయ్య, సొజిరిసీతారామయ్య, లాల్గుడి రామయ్య, మొదలైనవారు.

త్యాగయ్యగారి శిష్యులలో మానాంబుచావడి వేంకటసుబ్బయ్యగారి శిష్యులు సుప్రసిద్ధ దక్షిణామూర్తిశాస్త్రిలుగారు, వీరిది కృష్ణామండలం, వీరిశిష్యులలో ప్రముఖులు శ్రీపాయపల్లి రామకృష్ణయ్యపంతులుగారు. వీరికి ప్రసిద్ధులగు శిష్యులనేకులు గలరు.

త్యాగయ్యగారికి మంత్ర, జ్యోతిషములలో శిష్యుడు వాలాజీపేట పొట్టిజోస్యర్ కుంభకోణం అరాముదయ్యంగార్.

## కొన్ని కీర్తనరచనా సందర్భములు :

చిన్నప్పుడే పూజామందిరంలో తల్లిగారు పాడే కీర్తనలు వింటూ, భాగవతాన్ని శ్రద్ధగా చదువుకుంటూ, రామపంచాయతన పూజచేస్తూ ఉండడంవల్ల స్వయంగానే కీర్తనలు వ్రాసే అదృష్టం కలిగింది. ఒకనాడు దేశితోడిలో 'నమోనమో రాఘవాయ' అనే దివ్యనామ కీర్తన వ్రాశారు. ప్రతిరోజు ఆవిధంగా దివ్యనామసంకీర్తనలను వ్రాస్తూ పాడుతూవుండేవారు.

నారదమహర్షి యతివేషంలో వచ్చి స్వరార్ణవము, నారదీయము అనే గ్రంథాలను యిచ్చి అంతర్ధానమైన వెనుక గురువర్యుని గురించి భైరవిరాగంలో 'రాజిల్లువీణకల్గు గురురాయ,' అనీ, కానడరాగంలో 'శ్రీనారద నాదసరసీరుహ భృంగ' అనీ విజయశ్రీ రాగంలో 'వరనారద నారాయణ' అని స్తుతిస్తూ కొన్ని కీర్తనలను రచించారు. ఈ విషయమునే శంకరాభరణంలోని 'స్వరరాగసుధారస' అన్న కీర్తన నాల్గవచరణంలో వివరంగా చెప్పారు.

రామతారకమంత్రాన్ని తిరువయ్యూరులోని పంచనదీశ్వరాలయంలో నిష్ఠగా జపిస్తూ 38 ఏండ్లయ్యేసరికి 96 కోట్లు పునశ్చరణ పూర్తిచేశారు. అప్పుడు శ్రీరామచంద్రుడు లక్ష్మణ సమేతంగా విశ్వామిత్రయాగ సంరక్షణచేస్తున్ననాటి రూపంలో ప్రత్యక్షమై ఒక్కక్షణకాలం దర్శనమిచ్చి అంతర్ధానమయ్యారు. అప్పుడు ఆనందపారవశ్యుడై అఠాణారాగంలో 'ఏలనీదయరాదు', అన్నకీర్తన వారు చూచిన రూపమును చిత్రీకరించినరీతిని వర్ణించారు. మధ్యమావతి రాగంలో అలకలల్లలాడగ 'గని' అనే కీర్తన, యదుకుల కాంభోజిరాగంలో 'శ్రీరామజయరామ' అనే కీర్తనలలో యిదే దివ్యమంగళ విగ్రహాన్ని ప్రప్రథమ దర్శనంలో చెరగని ముద్రవేసిన ఆ రూపాన్ని పదే పదే వర్ణించారని అనిపిస్తుంది. తదాదిగా వాల్మీకి 24 000 శ్లోకాలుగా రామాయణాన్ని రచించిన విధంగా త్యాగరాజ స్వామికూడా 24వేల కీర్తనలను చెప్పారని వాడుక కలదు.

అన్నగారైన జపేశుడు పిత్రార్జితమైన యింటిని రెండుభాగములుగా విభజించి ఉత్తరపువాటా తాను తీసుకొని దక్షిణపువాటా తమ్మునికిప్పించాడని అప్పుడే మధ్యమావతి రాగంలో 'నాదుపై బలికేరు నరులు' అనేకీర్తనతో తన మనోవేదన నంతా ఆ శ్రీరామ చంద్రునికి విన్నవించుకున్నారు. ఇల్లే తమ మనస్తాపమును సౌరాష్ట్రరాగంలోని 'రామరామ గోవింద రక్షించు ముకుంద' అనేదివ్యనామములోకూడా చెప్పుకొని రక్షింపుమని వేడుకున్నారు

'తానెప్పుడూ రాముడు, రాముడు అనే భజనచేస్తూంటాడుగాని తిరువయ్యూరులో వెలసిన ధర్మసంవర్ధని దేవిని తలచనేతలచడు' అని కొందరు త్యాగయ్యపైన చాడీలు చెప్పుకుంటూ

నిందలువేస్తూంటే అవి త్యాగయ్యచెవినిపడి 'కరుణజూడవమ్మా' అనే తోడికీర్తనలో యీ అప వాదుకు తాను తగనని ఆమెకు విన్నవించుకుంటూ వేడుకున్నారు.

తంజావూరు ప్రభువులు అమూల్యవస్త్రాభరణాది కానుకలను పంపి తమ కొలువుకు ఆహ్వానిస్తే వాటన్నిటినీ తిరస్కరించి 'నిధిచాలా సుఖమా--రాముని సన్నిధిసేవ సుఖమా' అనే కల్యాణిరాగకీర్తనపాడి రాజాహ్వానాన్ని కానుకలను నిరాకరించారు. ఆ నిరాడంబరజీవి, మహాయోగి.

అలాగే త్యాగయ్యగారి శిష్యులైన కన్నయ్య భాగవతులు మొదలైన వారిద్వారా త్యాగయ్యగారి కృతులను వినిముగ్ధులై తమ ఆస్థానగాయకులైన వడివేలుద్వారా తిరువాంకూర్ మహారాజు, ఆహ్వానాన్ని పంపినప్పుడు సాళగ భైరవిరాగంలో 'పదవీ నీసద్భక్తియు గల్గుటే' అనేకృతి చెప్పినారట.

త్యాగయ్యగారి జీవితంలో తొలిరోజుల్లో ఒకనాడు యింట్లో తినుబండారలన్నీ నిండు కున్నాయి. ఇంటినిండా శిష్యులు, భక్తులు యెంతోమంది వున్నారు. రాత్రి 11 గంటల వేళ ఒక ముసలిదంపతులు సేవకుని నెత్తిమీద పెద్దమూటతో వచ్చారు. వారికి తలుపు తెరచి త్యాగయ్య విచారపూరిత వదనంతో అతిథులకు పెట్టడానికి యింట్లో అన్నీ నిండుకున్నాయని చెప్పారట, అందుకా వృద్ధుడు విచారం వలదనీ, అన్నివున్నాయని చెప్పి నౌకరును వంటచేయమని ఆజ్ఞాపించి, దంపతులిద్దరూ త్యాగయ్యగారితో మాట్లాడుతూ కూర్చున్నారట. వంటకాగానే దైవనైవేద్యంచేసి అంతా అరగించారు. వృద్ధునిభార్యే అందరికీ వడ్డించింది. భోజనాలయ్యాక కూడా రాత్రి చాలాసేపు ముచ్చటించుకొని త్యాగయ్యగారిని గొప్పవాడవౌతావని దీవించి ఆదంపతులు, సేవకుడు కూడా కనబడకుండా అదృశ్యులైనారట అప్పుడు వారు సీతారామాంజనేయులేనని గ్రహించి త్యాగయ్య మోహనరాగంలో 'భవనుత' అనే కీర్తన రచించి స్తుతించినారట.

గంగాతీరమువందున్న రామదాసులను ఒక భక్తునికి శ్రీరామచంద్రుడు దర్శనమిచ్చి త్యాగరాజు దర్శనార్థము వారిని తిరువైయూరుకు పొమ్మని యానతిచ్చెనట. రామదాసులును భగవంతుని యానతిప్రకారము తిరువైయారుకు వచ్చి అయ్యవారిని దర్శించి, రామసన్నిధిలో నొకముహూర్తకాలము గానముచేసి తమస్వప్నవృత్తాంతమును, అయ్యగారికిని, సభికులకును దెలిపి వెడలిపోయెనట ఇట్లు తమ గృహమునకు రామభక్తులు, శ్రీరామునిచేతనే ప్రేరేపితులై పలుమారులురాగా జూచి సంతోషముతో 'ఎందరో మహానుభావులు' అనే శ్రీరాగకీర్తన 'విదులకు మ్రొక్కెద' అనే మాయామాళవగౌళ కీర్తనములలో రామభక్తులను కొనియాడి తరువాత శ్రీరామభద్రుని ధ్యానించితోడిరాగంలో 'దాశరథీ నీఋణము దీర్పనాతరమా' అను కీర్తనమును

పాడిరట అన్నగారైన జపేశుడు పూజావిగ్రహములను పారవేసినప్పుడు తమ ప్రాణముకంటె ప్రియమగు విగ్రహములు గానరాకయుండుటజూచి పరితపించి కీర్తనల రూపంలో తమ ఆవేదనను, ఆర్తిని, మనస్తాపాన్ని వ్యక్తంచేస్తూ వెదుకున్నారు. అఠాణా రాగంలో 'ఏపాపము చేసితిరా రామా.' దేవగాంధారి రాగంలో 'నామొఱాలకింప', కాపి రాగంలో 'అన్యాయము సేయకురా', నభోమణిరాగంలో 'నాయెడవంచన', శంకరాభరణరాగంలో 'మరియాదగాదురా' భైరవం రాగంలో 'మరియాదగాదురా', మణిరంగు రాగంలో 'రానిదిరాదు', తోడి రాగంలో ఎందుదాగినాడో', హరికాంభోజిరాగంలో 'ఎంతరాని', రీతిగౌళ రాగంలో 'చేరరావదేమిరా. మార్గ హిందోళ రాగంలో 'చలమేలరా', కాంభోజిరాగంలో 'మరి మరినిన్నే', కోకిలధ్వని రాగంలో 'కొనియాడే' శ్రీరంజని రాగంలో 'మారుబల్కకున్నావేమిరా', సారంగ రాగంలో 'ఏమిదోవ', ఆంధాళి రాగంలో 'అభిమానము హరికాంభోజిరాగంలో 'రామాననున్ను దేవమనోహరి రాగంలో 'కులబిరుదును', శంకరాభరణ రాగంలో 'ఏమినేరము', అభోగిరాగంలో 'నన్నుబ్రోవ', హరికాంభోజి రాగంలో 'ఎందుకునిర్దయ' యదుకులకాంభోజిరాగంలో 'పాహి రామచంద్ర' సురటిరాగంలో 'వేరెవ్వరేగతి' రామచంద్రనీదయ' రాగపంజరంలో 'సార్వభౌమ', సరస్వతి మనోహరి రాగంలో 'ఎంత వేడుకొందు', బేగడరాగంలో 'తనవారి తనము', నీలాంబరి రాగంలో 'మాటాడవేమినాతో', ఖమాచ్ రాగంలో 'సీతాపతీ', బంగాళ రాగంలో 'సాటిలేదనుచు', శుద్ధసావేరి రాగంలో 'కాలహరణ మేలరా' కోలాహలం రాగంలో 'మదిలోయోచన' ఆహిరి రాగంలో 'అదయశ్రీ', సావేరిరాగంలో 'దరిదాపులేక', సుపోషిణి రాగంలో 'రమించువారెవ్వరే', దర్బారురాగంలో 'రామాభిరామ' జనరంజని రాగంలో 'నాడాడినమాట' షణ్ముఖప్రియ రాగంలో 'వద్దనేవారు', నవనీతం రాగంలో 'లేమిదెల్ప', చంద్రజ్యోతి రాగంలో 'బాగాయెనయ్య', భూషావళిరాగంలో 'తనమీదనే', భవప్రియరాగంలో 'శ్రీకాంతనీ', ధన్యాసి రాగంలో 'నీచిత్తము', దేవక్రియ రాగంలో 'నాటిమాట' అనేకీర్తనలు పాడుతూ మనోవేదన చెందుతూండగా ఒకనాటి రాత్రి స్వప్నమునందు స్వామి ప్రత్యక్షమై కావేరి నదిలో ఒక ఘట్టంలో దొరుకుతాయి అని చెప్పి అంతర్ధానం అయ్యారు. త్యాగరాజస్వామి అక్కడికిపోయి యెచ్చట వెదుకుటయో తెలియక కర్నాటక బేహాగ్ రాగమున 'నేనెందు వెదకుదురా' అనే కీర్తన పాడగా విగ్రహములు కనబడినవని, ఆనందపరవశుడై బిలహరిలో 'కనుగొంటిని' యను కీర్తన, ఆసావేరి రాగంలో 'రార మా యింటిదాక', ఖరహరప్రియ రాగంలో 'రఘువీర', సూర్యకాంతం రాగంలో 'ముద్దుమోము', మధ్యమావతి రాగంలో 'అలకలల్లలాడగ', యదుకులకాంభోజి రాగంలో 'శ్రీరామ జయరామ' కీరవాణి రాగంలో 'కలిగియుంటే గదా' ఆసావేరి రాగంలో ఏపనికో జన్మించితి మొదలైన కీర్తనలు పాడి, యా విగ్రహములను తిరుమంజనముగావించి కొలువుకూటమున తెచ్చి యలంకరించి వేడుక

రాగంలో 'ఎట్లు దొరికితివో', సారంగ రాగంలో 'ఎంత భాగ్యము', నట భైరవి రాగంలో 'కొలువైయున్నాడే' తోడిరాగంలో 'కొలువ మరెగదా' బిలహరి రాగంలో 'దొరకునా యిటు వంటి' మొదలగు ననేక కీర్తనము లను పాడి శ్రీరామ చంద్రుని ఆరాధించెను.

తమ కుమార్తె వివాహ సందర్భమున త్యాగయ్య గారి శిష్యులైన వాలాజా పేట వెంకట రమణ భాగవతార్ గారి శిష్యులును, చిత్రకారుడును నైన రాయవేలూరు పల్లవి యల్లయ్యగారు తాను వ్రాసిన సీతాలక్ష్మణ హనుమత్సమేత కోదండ రామస్వామి వారి పెద్ద చిత్రమును, శాలువ, వస్త్రములు త్యాగయ్య గారికి కానుకగా సమర్పించెను. త్యాగయ్యగారు అందలి కోదండరామ చిత్రమును ఆత్రముతో పూజా గృహమునకు తీసుకొనివెళ్ళి పూజించి మోహన రాగంలో 'ననుపాలింప నడచి వచ్చితివో నా ప్రాణనాథ' అని ఆ చిత్రమును వర్ణించుచు అతి మనోహరముగ తన్మయులై పాడగా అందరు ఆనంద పరవశులై ఆశ్చర్యపడిరి. ఇప్పుడు కూడ ఈ పటము పంచనద బ్రహ్మముగారి ప్రపౌత్రుడైన రాముడు భాగవతార్ వద్ద తిరువాదిలో పూజలోనున్నది.

క్షేత్రయాత్ర :

తండ్రిగారైన రామబ్రహ్మంగారి స్నేహితులు కాంచీపుర మఠాధిపతులు అయిన ఉపనిషత్ బ్రహ్మస్వాములవారు త్యాగయ్యగారి సంగీత సాహిత్య, జ్యోతిష, మంత్ర శాస్త్రము లందలి అపార పాండిత్యమును గురించి, అఖండ రామభక్తి పారవశ్యమును గురించి విని తాము మిక్కిలి వృద్ధులై యుండుట చేత రాజాలమని, త్యాగయ్య గారిని కాంచీ పురను రమ్మని కోరినారు. ఆ కారణము చేత త్యాగయ్య వారు క్షేత్రయాత్ర సంకల్పించుకొని అనేక మంది శిష్యులతో బయలు దేరినారు

తమ ప్రియ శిష్యులు వీణ కుప్పయ్యగారి ప్రార్థనచే చెన్న పట్టణమునకు సమీపమున మున్న తిరువత్తియూరు చేరి అచట వారము రోజులుండి నిత్యము సాయంత్రము భగవదారాధన చేయునపుడు అద్భుతముగా ఒక్కొక్క క్రొత్త కీర్తన కల్పించి పాడుతూ వుండేవారు. ఆ ఆరాధన సభలకు విచ్చేసిన కోవూరి సుందర మొదలియారు వారింటికి త్యాగరాజ స్వామిని భక్తి పూర్వకముగా తీసికొని వెళ్ళినారట. తిరువత్తియూరు (ఆదిపురం) లోని త్రిపురసుందరి మీద ఐదు కృతులు చెప్పారు. సావేరిరాగంలో 'కన్నతల్లి', ఆరభి రాగంలో 'సుందరి నిను' బేగడ రాగంలో 'సుందరి నన్నిందరిలో', కల్యాణి రాగంలో 'సుందరి నీ దివ్య రూపము,' శుద్ధసావేరి రాగంలో 'దరిని తెలుసుకొంటిని' అనునవి యీ ఐదు కీర్తనలు. చెన్నపట్నంలో ఉన్న రోజులలో తిరువళిక్కేణి పార్థసారథి స్వామివారి దర్శనము చేసినప్పుడు అసావేరి రాగంలో 'సారివెడలిన' అనే కీర్తన పాడి ఆ స్వామిని సేవించారు.

సుందర మొదలియారు కోరికపై కోవూరి కేగినప్పుడు అచ్చట సుందరేశ్వరుని దర్శించినప్పుడల్లా కృతులను పాడినారు. సహానరాగంలో 'ఈ వసుధ నీ వంటి దైవము' ఖరహరప్రియ రాగంలో 'కోరి సేవింపరారే', వంతువరాళి రాగంలో 'శంభో మహాదేవ' కల్యాణి రాగంలో 'నమ్మివచ్చి నన్నునయముగ', శంకరాభరణ రాగంలో సుందరేశ్వరుని', వీని సామాన్యముగ కోవూరి పంచరత్నములు అందురు.

త్యాగయ్య గారికి ధనమిచ్చిన నిరాకరింతురని తెలిసి సుందేశ మొదలియారు శ్రీరామకైంకర్యమునకు తన ధనము వెచ్చించ వలెనని అయనకు తెలియకుండ శిష్యులతో చెప్పి త్యాగయ్య గారి పల్లకిలో ఒక మూల వెయ్యి బంగారు నాణెముల నుంచి త్యాగయ్య గారిని ఊరి చివర సగౌరవముగా సాగనంపిరి.

అడవులు దట్టముగానున్న మార్గము నందు పోవుచుండగా దొంగలు కొందరు ఆ పల్లకిని చుట్టుకొని వింధ్యయందు చిన్న చిన్న రాలను బెట్టి వారిని గురిచూసి కొట్టసాగిరి. శిష్యులకు భయముచేసి 'స్వామీ! దొంగలు వచ్చి యున్నారు భయముగా నున్నది. యేమి చేయుదము' అనిరి. అందులకు త్యాగరాజస్వామి 'మనకేల భయము? మనవద్దనేమున్నది?' అనిరి. అందులకా శిష్యులు 'స్వామీ! కోవూరు సుందరేశ మొదలియారు వేయి బంగారు నాణెముల నంచి నొకదానిని పల్లకిలో నుంచినారు' అనిరి. ఆ సొమ్ము దొంగల కిచ్చి వెయ్యం'డని అయ్యవారనగా, వారి శిష్యులలో తంజావూరు రామారావు 'ఇదిరామకైంకర్యము నకై యిచ్చిన సొమ్ము. రాముల వారిది, మన సొంతము కాదు' అనగా 'అయితే రాముడే తన సొమ్ము, తాను కాపాడుకుంటాడు. మీరు నిశ్చింతగా నుండు'డని చెప్పి అయ్యవారు దర్బారు రాగంలో 'ముందువెనుక', ఖరహరప్రియ రాగంలో 'రఘువీర' అనే కీర్తనలు పాడి ప్రార్థించగా, అప్పుడు శ్రీరామ లక్ష్మణులు మంచి యౌవనముతో గూడిన యుద్ధ వీరుల వలె వేషము వేసుకొని పల్లకికి ఇరు ప్రక్కల నిలిచి, బాణముల వేయ దొడగిరి. ఆ బాణములు దొంగలను గాయపరచు చుండినను ప్రాణాపాయకరములు కాలేదు. దొంగలును పల్లకికిరు ప్రక్కల నిలుచుండిన బంటుల యొక్క సౌందర్యాతిశయమును, పరాక్రమము చూపి నిశ్చేష్టులై గమనించు చుండిరి ఇంతలో తెల్లవార వచ్చెను. రామలక్ష్మణులు అంతర్ధానమైరి. ఇదంతయు త్యాగరాజస్వామికి గాని, వారి శిష్యులకు గాని తెలియదు పిమ్మట దొంగలు స్వామివారి వద్దకు చేరి తాము దొంగలమనియు, మార్గమంతటను తమ పల్లకికిరుప్రక్కల నిలుచుండి తమను కాపాడిన ఆ భటుల దర్శనమునకై వచ్చి యున్నామనియు తెల్పగా, తమ్ము రక్షించి యంతర్థానమైనది, శ్రీరామలక్ష్మణులేనని నిశ్చయించి, ఆనంద బాష్పము లొలుక మధ్యమావతి రాగంలో 'ఎవరిచ్చిరిరా' అనే కీర్తన, కైశిక రాగంలో 'వాచామ గోచరమే'

అనే కీర్తనపాడి శ్రీరామచంద్రుని కొనియాడిరి. నాటినుండి దొంగలును శ్రీరామభక్తులై త్యాగరాజస్వామివారి పల్లకీ మోసికొని పోవుచుండిరి.

మార్గమధ్యమున నాగులాపురం సమీపము నందు యాత్రార్థము తిరుపతి పోవుచున్న ఒక బ్రాహ్మణదంపతులు వారి బిడ్డ, ఆగ్రామము చేరిరనియు, ప్రమాదవశాత్తు ఆ బ్రాహ్మణుడు మరణించగా అతనిభార్య విలపించుచున్న దనియు శిష్యులు చెప్పగా అదివిని అయ్యవారు జాలి నొంది ఆ బ్రాహ్మణుని మృత దేహము దగ్గరకుపోయి వాని మెడలో తులసి మణుల హారము చూచి హరిదాసునిగా గుర్తించి బిలహరి రాగంలో 'నాతీవాధార' అనే కీర్తన పాడి శ్రీ రామ చంద్రునిప్రార్థించగా నిదుర మేల్కాంచిన వానివలె అతడు లేచి కూర్చుండెనట. అంతవారు త్యాగరాజస్వామికి నమస్కరించుకొని వారి యుత్తరవు పొంది తిరుపతి చేరిరి

అటు తర్వాత త్యాగయ్యవారు తిరుపతికి చేరి కొండమీద తిరుమలకు పోయి ఏడు కొండలవాని దర్శనము కొఱకై ఆలయములోనికిపోగ' స్వామి ముందు ఒక తెర అడ్డముగా నుండి అక్కడ కొంతసేపు వేచియుండినగాని దర్శనముకాదని విని చింతించి, అది తన దుర దృష్టమని నిశ్చయించుకొని గౌళిపంతు రాగంలో 'తెరతీయగరాదా, లోని, తిరుపతి వేంకట రమణ మచ్చరమను' అని దీనంగా వేడుకున్నారు అంతట యెవరో మహాభక్తులు వచ్చిరని తెలిసి కొనియో, ప్రబోధింపబడియో అర్చకులు వచ్చి తెర తొలగించిరి. అంత పరమానంద భరితులై త్యాగయ్య మధ్యమావతి రాగంలో 'వెంకటేశునిను సేవింపను పదివేల కన్నులు కావలెనయ్యా' అని పాడి పరవశులైనారు.

తరువాతశిష్య బృందముతో కంచి చేరుకొని శ్రీ ఉపనిషత్ స్వాములవారిని దర్శించి వారి యాశీర్వచనమును బొందిరి. అచ్చట ఏకాంబ్రనాధస్వామి, వరదరాజ స్వాములను దర్శించిరి. సర్వభూషణి రాగంలో 'వరదరాజ నినుకోరి వచ్చితి,' రాగపంజర రాగంలో 'వరదా నవనీతాశపాహి' మధ్యమావది రాగంలో కామాక్షి మీద 'వినాయకునివలెను' అన్న కీర్తనలు పాడారు.

కంచి నుండి వాలాజాపేట చేరి అచ్చట తమ ప్రియ శిష్యులు వాలాజాపేట వెంకట రమణ భాగవతుల ఇంట కొన్ని దినములుండిరి. అచటి నుండి తిరువయ్యూరు తిరిగి వెళ్ళిరి. కొన్నాళ్ళుండి క్షేత్రయాత్ర తిరిగి ప్రారంభించిరి.

'రాజువెడలె జూతాము రారె కస్తూరిరంగ రాజువెడలె' అను దేశిక తోడి కీర్తన పాడి శ్రీరంగపురమునకు బయలుదేరి వచ్చి శ్రీరంగధాముని సేవించి కాంభోజి రాగంలో

'ఓరంగశాయీ', ఆరభి రాగంలో 'జూతాముర రారె' సారంగలో 'కరుణ జూడుమయ్య' దేవగాంధారి రాగంలో 'వినరాద నా మనవి' కీర్తనలు పాడిరి.

శ్రీరంగపురము నుండి నాగపురము చేరి అచ్చటి కాయారోహణస్వామి జాయయగు నీలాయతాక్షిని సేవించి సావేరి రాగంలో 'కర్మమే బలవంతమాయె తల్లి కాయారోహణజాయ' అని పాడిరి. లాల్ గుడి (తపస్తీర్థము)లో దేవి శ్రీమతి మీద తోడి రాగంలో 'గతినీవని', భైరవి రాగంలో 'లలితే శ్రీ', మధ్యమావతి రాగంలో 'దేవి శ్రీతపస్తీర్థ' కాంభోజి రాగంలో "మహితప్రవృద్ధ" అనే కీర్తనలను గానం చేశారు.

షోలంగపురంలో యోగలక్ష్మీనరసింహస్వామి మీద బిలహరి రాగంలో "నరసింహ నను బ్రోవవే", యోగాంజనేయస్వామి మీద వసంత వరాళిలో "పాహి రామదూత" పూర్ణ లలితలో "కలుగునా పదనీరజసేవ" అను కీర్తనలు పాడియున్నారు.

"మనసు నిల్పశక్తి లేకపోతే" అను ఆభోగి రాగములోని కీర్తనలో "మధుర" అనునది మధుర క్షేత్రమున కన్యాయుంచి అయ్యవారు మధుర కూడ వేంచేసిరని కొందరు చెప్పుచున్నారు. ఇట్లే "కోటి నదులు ధనుష్కోటిలో నుండగా" అను తోడిరాగ కీర్తనలోని ధనుష్కోటి నాధారముగా చేసుకొని ధనుష్కోటి యాత్ర చేసినారనియు వ్రాయుచున్నారు.

చివరి రోజులలో వృద్ధాప్యము బాగా ప్రవేశించిన తరువాత త్యాగయ్యగారి ద్వితీయ కళత్రమగు కమలాంబగారు సుమంగళిగా మోక్షపదవిని పొందిరి. ఆమె బాగా జబ్బుపడి నప్పుడు విచారవదనులై త్యాగయ్యవారు అఠాణా రాగంలో "ఏ పాపము చేసితిరా" అని వేడుకున్నారని, ఆమె చనిపోయిన తరువాత బిలహరిలో "తొలి జన్మమున జేయు దుడుకు తెలిసెను రామ" అను కీర్తన పాడి మనస్సుకు సమాధానము తెచ్చుకొనిరి. 1845లో యిది జరిగిననాటి నుండి విరాగియై కేవలము సన్యాసి వలెనే ఉండిన, ఒక దినము అయ్యవారి ఎదట శ్రీరామచంద్రుడు ప్రత్యక్షమై "తండ్రీ! త్యాగరాజా! నేటికి పది నెలలు గడచిన వెంటనే నీవు ప్రాణవియోగమును చెందుదువు. ఇంకను నీకొక జన్మ గల"దని పలికి యంతర్ధానుడాయెనట. ఈ వార్త విన్న అయ్యవారు చింతాక్రాంతులై కుంతలవరాళి రాగంలో 'శ్యామై తిరుగ జన్మించు', సారమతి రాగంలో 'మోక్షము గలదా', తోడిలో 'నీదయ రావలెగాక' పున్నాగ వరాళిలో 'పట్టివిడువరాదు', ఆరభిలో "సాధించెనె" మొదలగు కీర్తనలను పాడి రామపాదార విందములపై ప్రీతి సదా వేడుకొనుచుండెను. కాలము కామతజవతో గడువుము వచ్చెను. తరువాత రెండేళ్లకు పరాభవ సంవత్సర పుష్యశుద్ధ ఏకాదశి రాత్రి భజన సమయమందు భగవా

సహానరాగంలో "గిరిపై నెలకొన్న రాముని గురి తప్పక గంటి" అను కృతినిపాడి తనకు పునర్జన్మలేని శ్రీరామ సాయుజ్యము ప్రాప్తించనున్నదని తెలిసికొనిరి. బహుళపంచమినాడు ఉషఃసమయమున అనేకులు భక్తులు, శిష్యులు వచ్చియుండగా శ్రీరామచంద్రమూర్తి ఆరాధనచేసి అందరూ భజన చేయుచుండగా, రామనామఘోష జరుగుచుండగా వాగధీశ్వరి రాగంలో 'పరమాత్ముడు' మనోహరి రాగంలో 'పరితాపముగని యాడిన పలుకులు మరచితివో' అని ప్రార్థించిరి. తరువాత దినముగా ధన్యాసిరాగంలో 'శ్యామసుందరాంగ' అని ప్రార్థించిరి.

ఇందు ఇతరుల రచనలు కానవచ్చుటలేదు. కాని తాళ్ళపాకవారి రచనలు కొన్ని కనబడుచున్నవి. కనుక ఇది ప్రాచీనరాగములలో నొకటియను కొనవచ్చును. అయ్యవారే దీనిని ఉద్ధరించి రచనలు చెప్పియుండుట వలన ప్రాచీన రాగస్వరూపమెట్లుండినదో తెలుసుకొను నవకాశములు లేకుండుటవలన దీనిని అయ్యవారు సృష్టించుకొన్న రాగములలోనిది గానే భావించ వలసియున్నది ఇందు రిషభ గాంధారములు లేకుండుటచేత దీనిని యింకను కొన్ని మేళకర్త లకు జన్యమని చెప్పుకొనుటకు అవకాశము కలదు. కాని హరికాంభోజి జన్యముగా చెప్పుటయే పరిపాటి.

## కుంతల వరాళి - ఆది

ప. శర శర సమరైక శూర శరధి మద విదార ! ॥శ॥

అ. ప. సుర రిపు మూల బలమును తూలగిరుల కనలసమమో శ్రీరామ ! ॥శ॥

చ. తొలిజేసిన పాప వన కుఠారమా కలనైన నేయగలేని
బలు విలును విఱిచి వెలసిన శ్రీరఘు
కులవర బ్రోవుము త్యాగరాజనుత ! ॥శ॥

ప. స మ స మ ప ని దా | ని ప స ని ని ద | ద ప ప మ మా ||
శ ర శ ర స మ రై | - క శూ - - - | - - - - ర ||

స మ ప ద ని ప ని ద ద ప | మా ప ద సా | ని ద ప ని ద ప మా ||
శ ర ధి మ ద వి దా - - - | ర శ్రీ - - | రా - - - - - - మ ||

అ. ప. మ ని ద ద సా సా | మ స మ స | స ద స ని ని ద ద ||
సు ర రి పు మూ ల | బ ల మ మ | తూ - - - - - - ల ||

మ మ మ మ స స స ని స ద | ప ద సా | ని ద ప ని ద ప మా ||
గి రు ల క న ల మో - - - | శ్రీ - | రా - - - - - - మా ||

స మ స మ ప ని దా | పా | ||
శ ర శ ర స మ రై | క

చ. ప ప పా ద ని దా | ని ద ని ప | దా - ప మా ||
తొ లి ని సి న పా | ప వ న కు | శా - ర మా ||

మ మ మా స స సా | స మ ప ని | ని ద ద ప మా ||
క ల నై న ను జే | యు గ లే - | - - - - ని ||

మ ని ద స స ని ద స స | మ స మ స | స ద స ని ని ద దా ||
బ లు వి లు ను - వి ర చి | వె ల సి న | శ్రీ - - - ర - ఘు ||

మ మ మ మ స స స ని ని ద | ప ద సా స ని దా | ప ని ద ప మా ||
కు ల వ ర బ్రో - వ - వే - | త్యా - గ రా - - | జ - ను - త ||

స మ స మ ప ని దా | పా ||
శ ర శ ర స మ రై | క ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "వేషధారులై భక్తులవలె నటించుచు భార్యాబిడ్డలను పోషించుకొనుటకును, ధనాదులను సంపాదించి పేరుప్రతిష్ఠలను కలుగజేసుకొనుటకును తిరుగాడెడువారికి నీ మహిమలను తెలియజెప్పుట వలన ఏమి ఫలము ? ఇది యంతయు కలికాల మహిమ ! అట్టి వేషధారులను చూచినచో వృషభాదులయిన జంతువులకు అటుకుల రుచి తెలియునా, అని పెద్దలు చెప్పినమాట జ్ఞప్తికి వచ్చుచున్నది" అని త్యాగరాజస్వామి చమత్కారముగా చెప్పుచున్నారు.

**కుంతలవరాళి - ఆది**

ప. కలి నరులకు మహిమలు తెలిపేమి ఫలమనలేదా ॥క॥

అ. ప. ఇలను వెలయు వృషరాజుల కటు
కుల రుచి తెలియు చందముగా నీ ! ॥క॥

చ. దార సుతులకై ధనములకై యూరు
పేరులకై బహుపెద్ద తనముకై
సారెకు భక్తవర వేసము కొనువారికి
తారకనామ శ్రీత్యాగరాజార్చిత ! ॥క॥

ప. - - ప దా ని దా । పా పా ని ద । ద ప మా మ మ ॥
- - క లి న రు । ల కు - - । - - - మ హి ॥

మా మ మా స సా । మా - - । పా పా ద ప ॥
- మ లు తె లి । పే - - । మి - - - ॥

ప మ ప ప ని ద సా । స ని ని ద । ద ప ని ద ద ప ॥
- - ఫ ల - మ న । లే - - - । - - - - - - - ॥

మా । సా - - । స ని ని ద ద ప ప మ ॥
దా । యీ - - । - - - - - - - - ॥

మా ప దా ని దా । పా పా । - - - - ॥
- క లి న రు । ల కు । - - - - ॥

అ ప. - - ప ద ని ద సా । సా స ని ని ద । ద స సా ॥
- - ఇ ల - ను వె । ల యు - - - । - వ ర ॥

2. సా ప ద ని ద సా । సా స ని ని ద । ప ద పా ॥
- ఇ ల - ను వె । ల యు - - - । - వ ర ॥

3. పా ప ద ని ద సా । సా స ని ని ద । ప మ మా ॥
- ఇ ల - ను వె । ల యు - - - । - వ ర ॥

4. మా ప ద ని ద సా । సా స ని ని ద । ప ద స సా ॥
- ఇ ల - ను వె । ల యు - - - । - - వ ర ॥

- - మ మా మ సా । స ని ని ద । స ని ని ద ॥
- - వృ ష రా - । జు - ల - । క - టు - ॥

దా ద సా స సా । స ని ని ద । దా సా ॥
- కు ల రు చి । తె - లి - । యు చం ॥

మా మ సా ని దా | సా ని ద | పా ని ద ద ప ప మ ||
- ద ము గా - | - - - | నీ - - - - - - ||

మా ప దా ని దా | పా పా | - - - - ||
- క లి న రు | ల కు | - - - - ||

చ. - - పా - ద ని ద | స ని ని ద | ద ప పా ద ప ||
- - దా - ర సు - | తు - ల - | కై - - - - ||

మా స స ద ని దా | స ని ని ద | ద ప మా ||
- ధ న - ము ల | కై - - - | యూ - రు ||

మా పా - ద ని ద | పా ని ద | ద ప మా ||
- పే - రు ల - | కై - - | బ - హు ||

- - మా - మ సా | మా పా | ని ద పా ||
- - పె - ద్ద త | న ము | కై - - ||

- - ప ద ని ద సా | సా స ని ని ద | ద స సా ||
- - సా - - రె కు | ళ - - - - - | - క్ష వే ||

సా మ మా మ సా | స ని ని ద | స ని ని ద ||
- ష ము గొ ను | వా - - - | రి - కి - ||

దా ద సా స సా | స ని ని ద | దా సా ||
- తా - ర క | నా - మ - | - శ్రీ ||

మా మ సా ని దా | సా ని ద | పా ని ద ద ప ప మ ||
- త్యా - గ రా | జా - - | ర్చి - - త - - - ||

మా ప దా ని దా | పా పా | - - - - ||
- క లి వ రు | ల కు | - - - - ||

ఈ కీర్తనమునందు శ్రీరామచంద్రుని చెంతనుండి సదా సేవించుకొను భాగ్యము కలిగిన హనుమద్భరత లక్ష్మణాదుల వలె తనను కూడ నుంచుకొమ్మనియు తాను ఎట్టి సేవల నైనను చేసి మెప్పించగలననియు, శ్రీరామునికి త్యాగరాజస్వామి విన్నవించుకొనుచున్నారు.

కుంతల వరాళి — ఆది

ప. చెంతనే సదా యుంచుకోవయ్యా ॥చెం॥

అ. ప. మంతు కెక్కు శ్రీ మంతుడైన హను
మంతురీతి శ్రీకాంత నీ ॥చెం॥

చ. తలచిన పనులను నే తెలిసి
తలతో నడచి సంతసిల్లుదురా
పలుమారు బల్క పనిలేదు రామ
భరతుని వలె త్యాగరాజనుత ॥ ॥చెం॥

ప - - - స మ పా ని | దా - స | ని ని ద దా ప ||
- - - చెం త నే స | దా - యుం | చు కో - - వ ||

2. మా - స మ పా ని | దా - ప ద | సా స ని ని ద ద ప ||
య్యా - చెం త నే స | దా - యుం - | చు కో - - - వ - ||

3. ని ద ద ప ప మ స మ ప ద ని ద ద ప | సా - ప ద |
య్యా - - - - - చెం త నే - - - స - | దా - యుం - |

సా స ని ని ద ద ప ||
చు కో - - - వ - ||

ని ద ద ప ప మ స మ పా ని | దా - - | పా - - ||
య్యా - - - చెం త నే స | దా - - | - - - ||

అ.ప. - - - మ ని ని ద దా ద | సా - స మ | మ మ స స ||
- - - మం తు కె - - క్కు | ( ) - మం - | తు దై - న ||

ద స ని ని దా ప ద సా స ని ని ద ప ద | సా - స ని | ని ద పా ని ద ||
హ - - ను - మం - తు రీ - - - తి - | ( ) - కాం - | - - త నీ - ||

ద ప మా స మ పా ని | దా - - | పా - - ||
- - - చెం త నే స | దా - - | - - - ||

చ. - - - ప ప ని ద ద ప మ | మ సా ధ | స స ని ని ధ ఫ ధ ||
- - - త ల చి - - - న | ప ను ల | ను నే - - - తె - ||

సా - సా - ధ ప మా మ | ప పా ప ద | స స స ని ద ప ||
లి - సి - త ల తో న | ద చి సం - | త సి - - - ల్లి ||

ని ద ప మా - మ ని ని ద దా ద | సా - సా - స̇ | మ̇ మ̇ స̇ స̇ ||
దు - ర - - ప లు మా - - రు | ప - ల్క - ప | ని శే - దు ||

ద స̇ ని ని దా ప ద సా స̇ స̇ ని ద ప ద | సా - సా - స̇ ని | ని ద పా ని ద ||
రా - - మ - భ - ర తు - - - ని - | వ - లె - త్యా - | గ - రా జ - ||

ద ప మా స మ పా ని | దా - - | పా - - ||
ను - త చెం త నే స | దా - - | - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు తులసీ మల్లికాదులతో సర్వాంగ పూజను గావించుచూ, "జలజాసన, సనకాదులచే నర్చింపబడు ఓ స్వామీ! నిరుపాధికుడనై నేను చేయు పూజను గైకొనుమా!" అని త్యాగరాజ స్వామి ప్రార్థించుచున్నారు.

కేదారగౌళ ప్రాచీనరాగము, రక్తిరాగము. ఇది 28వ మేళమగు హరికాంభోజి జన్యము.

ఆరోహణ : స రి మ ప ని స

అవరోహణ : స ని ద ప మ గ రి స

ముద్దుస్వామి దీక్షితులవారి సంప్రదాయమున 28వ మేళముగా చెప్పుచూ హరికేదార గౌళయని ఉదహరించి యున్నారు. ఇప్పుడు దీనిని హరికాంభోజి జన్యముగానే చెప్పుకొనవలసి యున్నది. దీనియందు మహానుభావులైన క్షేత్రజ్ఞులు మొదలైన వాగ్గేయకారుల రచనలెన్నో కలవు. నిజమునకు మేళకర్తల యావిర్భావమునకు ముందునుండియు ప్రచారమునందుండి, తమ స్వరూపములను చక్కగా నిలబెట్టుకొనిన రాగములలో నిది యొకటి

## కేదార గౌళ – ఆది

ప. తులసీ బిల్వమల్లికాది జలజ సుమ పూజల గైకొనినవే ॥తు॥

అ. ప. జలజాసన సనకాది కరార్చిత
జలదాభ సునాభ విభాకర
హృజ్జలేశ హరిణాంక సుగంధ! ॥తు॥

చ. ఉరమున ముఖమున శిరమున భుజమున
కరమున నేత్రమున చరణ యుగమ్మున
కరుణతో నెనరుతో పరమానందముతో
నిరతంబును శ్రీ త్యాగరాజు నిరుపాధికుడై యర్చించు! ॥తు॥

ప. – – రి రి రీ రీ మ గ | రి గ రి స | సా – – ||
– – తు ల సీ – – – | – – – బి | ల్వ – – ||

– – ని̣ స రీ సా | సా రి స | ని̣ ధ̣ ధ̣ ప̣ ||
– – మ – ల్లి – | కా – – | – – ది – ||

2. పా̣ ని̣ స రి మ మ గ గ రి | రీ మ గ గ రి సా | సా – – ||
– తు ల సీ – – – – – | – – – – – బి | ల్వ – – ||

– – ని̣ స ని̣ స రీ సా | సా సా – ని̣ | స ని̣ ధా̣ ధ̣ ప̣ ||
– – మ – – – – ల్లి | కా – – – | – – – ది – ||

3. ని̣ స రి రి పా మ గ | రీ మ గ గ రి సా | రి స ని̣ ధ̣ ధ̣ ప̣ ||
– – తు ల సీ – – | – – – – – బి | ల్వ – – – – – ||

– – ని̣ స ని̣ స రీ రీ | ని̣ స రి మ గ రి సా | రి స ని̣ ధ̣ ధ̣ ప̣ ||
– – మ – – – – ల్లి | కా – – – – | – – – – ది – ||

4. ని̣ స రి రి మ ప ని ద ద ప మ గ | గ రి మ గ గ రి సా | సా – – ||
– – తు ల సీ – – – – – – – – – | – – – – – – – బి | ల్వ – – ||

– – ని̣ స ని̣ స రీ రీ | ని̣ స రి మ గ రి సా | రి స ని̣ ధ̣ ధ̣ ప̣ ||
– – మ – – – – ల్లి | కా – – – – – – – | – – – – ది – ||

5. సా రి రి మ ప ని స రి మ గ రి | స ని ద ప మ గ రి గ | సా – – ||
– తు ల సీ – – – – – – – – | – – – – – – బి – | ల్వ – – ||

– – ని̣ స ని̣ స రీ రీ | ని̣ స రి మ గ రి సా | రి స ని̣ ధ̣ ధ̣ ప̣ ||
– – మ – – – – ల్లి | కా – – – – | – – – – ది – ||

ఫా ప ప పా - - | నీ సా | రి - - ||
- జ ల జ - - | సు మ | పూ - - ||

రి రి మ ప ని ద ప | మ గ రి మ | గ రి సా ||
- జ - ల - గౌ - | కొ - న - | వే - - ||

- - రి రి రి రి మ గ | రి గ రి స | సా - - ||
- - తు ల సీ - - - | - - - ది | ల్వ - - ||

అ. ప. - - స స సా - - | ని ద ద ప | - ద పా ||
- - జ ల జా - - | స - న - | - స న ||

- - ప స ని స రి | రి రి ప మ గ | గ రి గా సా ||
- - కా - - ది క | రా - - - - | - - ర్చి త ||

- - రి రి మ గ రి రి | గ రి స స | రి స ని ని ||
- - జ ల దా - భ సు | నా - భ వి | భా - క ర ||

సా రి సా స ని ద | పా మ గ | గ రి మ రి ||
హృ జ్జ లే శ హా రి | ణాం - క | సు - గం - ||

సా రి రి రి రి మ గ | రి గ రి స | సా - - ||
ధ తు ల సీ - - - | - - - ది | ల్వ - - ||

చ. - - ప పా ప పా | మ గ గ స | రి మ పా ||
- - ఉ ర ము న | ము - ఖ - | ము - న ||

- - రి మా ప ని ద | ద ప మ గ | రి గ రి ||
- - శి ర ము న - | భు - జ - | ము - న ||

రి ద పా మ గా | గ రి రి స | రి స సా ||
- శ ర ము న | నే - త్ర - | - ము న ||

- - ని సా రి మ గ | గ స రి | - మ పా ||
- - చ ర ణ యు - | గ - - | - మ్ము న ||

పా ప ప రి స సా | ని స రీ సా రి స ని ద | ప ద పా ||
- క రు - ణ తో | నె - - న - - - - | రు - తో ||

పా ప స ని స రీ | రీ రి ప మ గ | గ రి సా సా ||
- వ ర - మా - | నం ద - - - | - - ము తో ||

- - రి రి మ గ రి రి | గ రి స స | రి స ని ని ||
- - ని ర తం - బు ను | (శ్రీ) - త్యా - | - గ రా - ||

సా రి సా స ని ద | పా మ గ | గ రి మ రి ||
జు ని రు పా - ధి | కు డై - | య - ర్పిం - ||

సా రి రి రీ రీ మ గ | రి గ రి స | సా - - ||
చు తు ల సీ - - - | - - - వి | ల్వ - - ||

ఈ కీర్తనమునందు "ధర్మాత్ముఁడవు, పతితపావనుఁడవు, అన ఓ శ్రీరామ చంద్రా! నిన్ను చూచుటకు పదివేల కన్నులు కావలెను. నీ మాయలయందు చిక్కకుండునట్లు మమ్ములను కాపాడరాదా! నీవే గతియని యున్న మమ్మెవరు రక్షించెదరు!" అని త్యాగరాజస్వామి ప్రార్థించుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తనముల యందలి ఒక రచన.

కేదారగౌళ — ఝంపె

ప. ధర్మాత్మ నన్నిపుడు దయజూడవే యన
మర్మమున బలుకునది మంచిదో శ్రీరామ! ॥ధ॥

చ. పతిత పావనుడని బాగ పేరే నీకు
మతిలేక యుండునది మంచిదో శ్రీరామ! ॥ధ॥

2. గతిలేని నను నీవు గావవే యంటి స
మ్మతి లేక యుండునది మంచిదో శ్రీరామ! ॥ధ॥

3. నినుజూడ పదివేల కనులు కావలె నంటి
మనుపకే యుండునది మంచిదో శ్రీరామ! ॥ధ॥

4. ఏమినేరము పాదమే మిగుల గతియంటి
నామీద నెవమెంచ మంచిదో శ్రీరామ! ॥ధ॥

5. నీదుమాయల చేత నిష్ఠూరమేల మ
మ్మాదు కోకను యుండ మంచిదో శ్రీరామ! ॥ధ॥

6. నాటి వచనము లెల్ల నయము చేయవె యంటి
మాటాడకుండునది మంచిదో శ్రీరామ! ॥ధ॥

7. రాజనుత శ్రీత్యాగరాజ రక్షక శ్రిత ప
క్షాజి నను మఱచునది మంచిదో శ్రీరామ! ॥ధ॥

ప. స ని̣ స | రి̇ రి || రి మ గ | రి రి రి ||
ధ - - | ర్మాత్మ || న - - | న్నిపుడు ||

ప మ ప | పా స̇ ని || రి̇ స̇ ని ద | ని పా ||
ద - య | జూడ - || వే - - - | యనా ||

ప ని స̇ | రి̇ రి̇ మ̇ గ̇ | గ̇ రి̇ గ̇ రి̇ | స̇ ని ద
మ - - | ర్మము - న | ప - లు - | కునది

ద మ | ప పా || ని ద ద ప | మ గ గ రి స ||
మం - | చిదో || శ్రీ - - - | రా - - - మ || ||ద||

చ. స ని̣ స | రి రి రి || రి మ గ | రి రి రి ||
రా - - | జనుత || శ్రీ - - | త్యా - గ ||

ప మ ప | పా స̇ ని || రి̇ స̇ ని ద | ని ప ప ||
రా - జ | ర క్ష - || క - - - | శ్రితస ||

ప ని స̇ | రి̇ రి̇ మ̇ గ̇ || గ̇ రి̇ గ̇ రి̇ | స̇ ని ద ||
మా - జ | నను - మ || అ - చు - | నది - ||

ద మ | ప పా || ని ద ద ప | మ గ గ రి స ||
మం - | చిదో || శ్రీ - - - | రా - - - - || ||ద||

అవతారిక :

ఈ కీర్తనమునందు 'రఘునందనుడగు శ్రీరామచంద్రుని గూర్చి పాడి, వేడి, ఆడి, ఆనందించెదను. నిన్నే కోరెదను. వేరని యెంచకుమీ! నీవే గతియని, పతియని నిన్నే శరణంటిని. జీవులు ఎచట తిరిగినను, తిరిగి తమ తమ గృహములకే చేరినట్లు, వానలెన్ని పడినను జలములు జలనిధికే చేరును. గుణములెన్నియున్నను అవి యన్నియు నిర్గుణుడవగు నీకే చెందును. అట్లే నేనును నీవాడనైతిని, కాపాడు' మని త్యాగరాజస్వామి వేడుకొనుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తనముల యందలి కీర్తన.

### కేదారగౌళ - రూపకం

ప. రఘునందన రఘునందన రఘునందన రామ ॥ర॥

చ. పాడుదు నిను వేడుదు కొనియాడుదు శ్రీరామ ! ॥ర॥

2. కోరితి నిను జేరితి నను దూఱకుమీ రామ ! ॥ర॥

3. ఏమోయని నీమనసున ఏమఱకే రామ ! ॥ర॥

4. గతిలేదని పతినీవని మతి నే శరణంటి ! ॥ర॥

5. జాలము నీకేలను నేదాళను శ్రీలోల ! ॥ర॥

6. గట్టిగ నిను బట్టిన తనకిట్టి వెతలేల ॥ర॥

7. నీకే దయ నీకే దమ నీకెవరే సాటి ! ॥ర॥

8. నిను దెలిసిన ఘనులను నే దిన దినమును దలతు ! ॥ర॥

9. ముల్లోకము లల్లాడిన ఇల్లే గతిగాని ॥ర॥

10. ఇలనంతట గల వానకు జలధే గతిగాని ! ॥ర॥

11. గుణములలో నణిగుంటే గుణి యేగతి గాని ! ॥ర॥

12. ఎన్నివితములున్నాను నిన్నే చేరవలె ! ॥ర॥

13. శ్రీతమానవహిత కరపాలిత త్యాగరాజ ! ॥ర॥

ప. స ని̣ సా | స రి రి రి || రి రి | రి మ గా రి రి ||
ర - ఘు | నం - ద న || ర ఘు | నం - - ద న ||

రి మ పా | ప ని దా ద ని పా || ప ను గా | రి మ రీ సా ||
ర - ఘు | నం - - ద - న || రా - - | - - - మా || ||ర||

చ. ప మ ప | ప స స̇ రి̇ రి̇ || రీ̇ | రి̇ మ̇ గ̇ రి̇ గ̇ రి̇ ||
పా - - | డు - డు ని ను || వే | డు - డు కొ - ని ||

సా̇ | స̇ ని దా ద ని పా || ద ప మ గ | రి మ రీ సా ||
యా | డు - డు (శ్రీ) - - || రా - - - | - - - మా || ||ర||

2. ప మ ప | ప ని స̇ రి̇ రి̇ || రి̇ రి̇ | రి̇ మ̇ గ̇ రి̇ గ̇ రి̇ ||
శ్రీ - త | మా - - న వ || హి త | క - ర పా - - ||

స̇ స̇ | స̇ ని దా ద ని పా || ద ప మ గ | రి మ రీ సా ||
శి త | త్యా - - గ - - || రా - - - | - - - జ || ||ర||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "క్షుద్రదేవతలనుపాసించి, మహిమలను చూపు అల్పుడనని లోకులు నన్నాడి పోసుకొనుచున్నారు. పరివారలు నన్ను బాధలు పెట్టి అవమానించుచున్నారు. నాకెన్ని కష్టములు వచ్చినను, దుష్టుడనని ఎవరు దూరినను నీపదచింతనమును విడజాలను. నీవే నాభాగ్యము. నన్ను విడనాడకుమీ, ఓ శ్రీరామచంద్రా !" అని త్యాగరాజస్వామి మొఱపెట్టు కొనుచున్నారు.

ఇదియును దివ్యనామ సంకీర్తనములలోనిదగు నొకకీర్తనయే!

కేదారగౌళ - ఆది

ప. వారిజ నయన నీవాడను నేను
వారము నను బ్రోవు ! ॥వా॥

చ. స్వల్పఫలదులగు వేల్పులు పేచిన
అల్పుడనుచు నన్నందరు బల్కిన ! ॥వా॥

2. పరివారలు ఈ బాధలో నవ్విన
పరి పరి విధముల బాధలు పెట్టిన ! ॥వా॥

3. కష్టము రాని ఇష్టము రాని
దుష్టుడనుచు నను దూరినగాని ! ॥వా॥

4. పాపులు నాపై మోపిన నేరము
శ్రీపతి నీపద చింతనే గాని ॥వా॥

5. బాగుగ నీవే భాగ్యము గాని
రాగరహిత త్యాగరాజవినుత హరే ॥వా॥

ప. మ ప ని స రీ మ గ గ రి సా । రి స ని ద ద ప । ద ప మ గ గ రి ॥
వా - రి జ న య - న - నీ । వా - - - డ ను । నే - - - - ను ॥

గ రి మ గ గ రి సా సా రి స ని ద ద మ ప । సా - ని సా ॥ రి మ పా ॥
వా - - - ర - ము న - - - - - - - ను । బ్రో - - - ॥ - - వు ॥

మ ప ని స రీ మ గ రీ । సా - - । - - - - ॥
వా - రి జ న - య న । నీ - - । - - - - ॥

చ. రి మ ప ని ద ప ప మ గా । రి మ ప ప । పా రి స ని స స ॥
స్వ - ల్ప ఫ ల దు ల - గు । వే - ల్పు లు । ఏ - - - చి న ॥

ని స రి స స ని ద ద ప । మ ప ని ద ద ప మ గ । గ రి మ గ గ రి సా ॥
అ - ల్పు డ ను చు - న - । న్నం - - - ద - రు - । ఖ - - - లి౯ - న ॥

మ ప ని స రీ మ గ రీ । సా - - । - - - - ॥
వా - రి జ న - య న । నీ - - । - - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "వేణుగానలోలుడగు శ్రీకృష్ణుని గానమాధుర్యమునకు రవశులై గోపికలు వికసిత పంకజవదనలై, వివిధ గతులపాడుచు, నాడుచు, దృష్టి చుట్టి వేయుచు రాగ, సకలసురలు మ్రొక్కుచు వేడుచు నుండెడి ఆ దృశ్యమును చూచుటకు వేయి కన్నులు కావలెను," అని ఆనందపారవశ్యమున త్యాగరాజస్వామి చెప్పుకొనుచున్నారు.

### కేదారగౌళ – రూపకం

ప. వేణుగాన లోలుని గన వేయికనులు గావలెనే ! ॥వే॥

అ. ప. (అలి) వేణులెల్ల దృష్టి చుట్టివేయుచు మ్రొక్కుచురాగ ! ॥వే॥

చ వికసిత పంకజ వదనలు వివిధగతుల నాడగ
కొకరి కొకరు కరమున నిడి యోరకనుల జూడగ
శుక రవములు గల తరుణులు సొగసుగాను పాడగ
సకలసురులు త్యాగరాజ సఖుడని మ్రొక్కుచురాగ ! ॥వే॥

ప. రి | మ పా ప || మ ప ని ద | ద ప మ గ రి రి ||
వే | ణు గా న || లో - - - | లు - ని - గ న ||

రి | మ గ గ రి స స ని || సా | స రి గ రీ ||
వే | యి - క - ను లు - || కా | వ - లె ను ||

2. - రి | మ ప స సీ || సా రి స ని ద | ద ప పా ద ప మ గ ||
- వే | ణు గా - న || లో - - - - | లు ని గ - - న - ||

గ రి రి | మ గ గ రి స స ని || సా | స రి గ రీ ||
- - వే | యి - క - ను లు - || కా | వ - లె ను ||

3. - రి | మ ప స స || రీ | మ గ గ రి స ని స ||
- వే | ణు గా - న || లో | లు - ని - గ - న ||

రి మ | పా సా రి స ని ధ ప || మ ప ని ద | ద ప మ గ రి మ గ రి ||
వే - | యి క - - ను - లు || కా - - - | వ - లె - ను - - - ||

- గ రి | మ ప స స || సా | - స ని సా ||
- వే - | ణు గా - న || లో | - లు - ని ||

అ. ప. - - | - - - రి మ || ప ని | స రీ రి ||
- - | - - - అ డి || వే - | ణు లె ల్ల ||

రీ | మ గ గ రి స స || సా | ని ద పా పా ||
దృ | ష్టి - చు - - ట్టి || వే | యు - చు న్రెు ||

మ గ గ రి | రి మ గ రి సా ||
కృ - చు - | రా - - - ద ||

2\. - - | - - - రి మ || ప ని | స రీ ఠి || ఠి ప మ గ | గ ఠి ఠి మ రీ స ||
- - | - - - అ లి || వే - | ణు లె ల్ల || దృ - - - | ష్టి - చు - - ట్టి ||

స ఠి గ ఠి | ని స ఠి స ని ద ప || ద ప మ గ | రి మ గ రి సా ||
వే - - - | యు - చు - పా - - || డు - చు - | రా - - - గ ||

3\. - - | - - - రి మ || ప ని | స రీ ఠి || రి మ పా | మ గ ఠి మ గ ఠి సా ||
- - | - - - అ లి || వే - | ణు లె ల్ల || దృ - - | ష్టి - చు - - - ట్టి ||

ప ని స ఠి | మ గ గ ఠి ఠి స స ని || ని ద ద ప | ప మ మ గ రి మ గ రి ||
వే - - - | యు - చు - పా - - - || డు - చు - | రా - - - గ - - - ||

- గ రి | మ ప స స || సా | - స ని సా ||
- వే - | ణు గా - న || లో | - లు - ని ||

చ. - రి మ | - ప పా పా || మ ప ని ద | ద ప మ గ గ మ రి ||
- వి క | - సి త పం || క - జ - | వ - ద - ను - లు ||

రి ప మ | గ మ గ గ రి స || స ని సా | రి మ గ రి ||
వి వి - | ధ గ - తు - ల || నా - - | - ద - గ ||

- రి మ | ప స స స || స ఠి గ ఠి | ని స ఠి స ని ద ద ప ||
- నొ క | రి కొ క రు || క - ర - | ము - ల - ని - డి - ||

మ ప ని ద | ద ప మ గ గ రి || స ని సా | రి మ గ రి ||
యో - - - | ర - గ - ను ల || చూ - - | డ - - గ ||

- మ ప | - ని దా ప ప || పా ద ప మ గ | గ రి మ ప ప ||
- శు క | - ర వ ము లు || గ - - ల - | త - రు ణు లు ||

- రి మ | - ప సా స || సా రి స ని ద | ద మ పా సా ||
- సౌ గ | - సు గా ను || పా - - - - - | - - డ గ ||

- ప ని | స రి రి రి || రి మ గ | గ రి సా స ||
- స క | ల సు రు లు || త్యా - - | గ - రా జ ||

స స | ని ద ప పా || మ గ రి | రి మ గ రి సా ||
స ఖు | డ - ని మ్రొ || క్కు - చు | రా - - - గ ||

2. - ప ని | స రి రి రి || రి ప మ గ | గ రి రి మ రి స ||
- స క | ల సు రు లు || త్యా - - - | గ - రా - - జ ||

స రి గ రి | ని స రి స ని ద పా || ద ప మ గ | రి మ గ రి సా ||
స - ఖు - | డ - ని - మ్రొ - - || క్కు - చు - | రా - - - గ ||

3. - ప ని | స రి రి రి || రి మ పా | మ గ రి మ గ రి సా ||
- స క | ల సు రు లు || త్యా - - | గ - రా - - - జ ||

స రి గ రి | ని స రి స ని ద పా || ద ప మ గ | రి మ గ రి సా ||
స - ఖు - | డ - ని - మ్రొ - - || క్కు - చు - | రా - - - గ ||

- గ రి | మ ప స స || సా | - స ని సా ||
- వే - | ళ గా - గ || లో | - లు - ని ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు ఘోరమగు భవవారి నిధియందు కొట్టుమిట్టాడు వారిని ఉద్ధరించు వాడును, మన్మధుని కన్నతండ్రికిని మారులేని వానికిని, కుమారస్వామికి అప్పుడైన వానికిని, రాజవేషియైన వానిని, రాజశేఖరుని ధరించిన వానిచే నుతింపబడెడు వానిని, శ్రీరామచంద్రుని పేరు పేరు వరుసలను కొనియాడుచు మంగళములను అయ్యవారు కాంక్షించుచున్నారు.

ఇది ఉత్సవ సంప్రదాయ కీర్తనములయందలిదగు ఒక రచన.

### కేదారగౌళ – ఝంపె

ప. మా రామచంద్రునికి జయమంగళం
ఘోర భవ వారినిధి తారకునికి జయమంగళం ! ॥మా॥

చ. మారునిగన్న రాజకుమారునికి మంగళం
మారులేని వారికి ముమ్మారు జయమంగళం ! ॥మా॥

2. బాహులేయాప్తునికి సుబాహువైరికి మంగళం
బాహుజాళూరు డాజానుబాహునికి మంగళం ! ॥మా॥

3. బృందావన స్థితమౌని బృందావనునికి మంగళం
బృందాలోలునికి పాలిత బృందారకునికి మంగళం ! ॥మా॥

4. రాజవేషునికి రాజ రాజార్చితునికి మంగళం
రాజ ధరుడగు త్యాగరాజనుతునికి మంగళం ! ॥మా॥

ప. స ని సా రి | మ గ గ రి స ||
మా - రా మ | చం - ద్రు ని కి ||

స స ని రి స ని ద | ద ప పా ప ||
జ య - మం - - గ | ళం - ఘో - ||

ప మ ప ని ద ప | పా ద ప మ గ గ మ రి రి ||
భ వ వా - - రి | ని - - ధి - తా - - ర ||

గ స రి మ ప | ప స స ని సా ||
కు ని కి జ య | మం - గ - ళం ||

సా రి స ని ద ప ప మ పా || ప స స ని సా ||
ని - - - - త్యు శు - భ || మం - గ - ళం ||

చ. రి రి మా గ || రి ర గ స స ||
మ రు గ న్న || రా - జ - కు ||

రి మ ప మ || ప స ని ద పా ||
మా రు ని కి || మం - గ - ళం ||

ప మ పా ప ని స || రి రి రి మ గ రి ||
మా - రు లే - ని || హా రి కి - ము - ||

సా రి స ని ద ప పా ద ప మ గ || రి మ గ రి స రి మ ప ని ||
మ్మా - - - - రు జ - - య - || మం - - - గ - ళం - - ||

సా రి స ని ద ప ప మ పా || ప స స ని సా ||
ని - - - - త్యు శు - భ || మం - గ - ళం ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "సనకాది మౌని వందితుడవగు ఓ పరమాత్మా ! హంసతూలికా తల్పమునందు పవ్వళించి లాలియూగవయ్యా ! నీవు ఇనవంశమునందు పుట్టినవాడవు జగదేక ధనుర్ధరుడవై ఖరదూషణాదులవంటి రాక్షసులను చంపినవాడవు. తామరలవంటి పాదములుగల వాడా ! నీవు రాక్షసులకు భయంకరుడవు. పురహరునిచే కొనియాడబడెడి వాడవు. చంద్రబింబము వంటి ముఖము కలవాడవు. జితకాముడవు. మునిజన పూజితుడవు. పుడమివరదుడవైన నీవు నమ్మినవారికి కలధనమవు. నాపూజగైకొనుము. తామరరేకులవంటి కన్నులుగల నీకు నాయెడ కడగంటి చూపేల ! నీకొఱకై కోటి సూర్యప్రభలను గెలిచేయుమంటపమును పర్పరచి అలంక రించితిని. అందు పవ్వళించి మాటి మాటికి నేనిచ్చెడి విడెమును గైకొనుము. జాజులు పరచిన మంచముపై నీవు పవ్వళించిన నేను నీపాదములు వత్తి సేవ చేసెదను. భాగవతసేవలో నీవు అలసి యున్నావు. జనకజ భాగ్యమా ! నీవు రాగవిరహితుడవు. నన్ను మరవకుమా !" అని త్యాగ రాజస్వామి పరమాత్ముడగు శ్రీరామచంద్రునికి పవ్వళింపుసేవ చేయుచున్నారు.

ఇది ఉత్సవసంప్రదాయ కీర్తనముల యందలిదగు ఒక రచన.

కేదారగౌళ — ఝంపె

ప. లాలి లాలయ్య లాలి ॥లా॥

అ. ప. లాలి గుణశాలి వనమాలి సహృదయన
లాలి మృదుతరహంస తూలికాశయన ! ॥లా॥

చ. ఇనవంశమందు జనియించిన ఘనాభ
కనకమయ చేల దినకర కోటి శోభ
వనజనయనాంకూర వరదాబ్జనాభ
సనకాదినుత సకల సద్భక్తసులభ ! ॥లా॥

2. కరకలిత శరచాప ఖర శిరోహరణ
అరుణాబ్జనిభ చరణ అసుర మదహరణ
పురవైరి వినుత సంపూర్ణ శశివదన
శృంగారసౌధ గతకామ ముని శరణ ! ॥లా॥

8. పుడమి వరదనాదు పూజగై కొనుమా
కడునమ్మి వారింట కలుగు శ్రీకరమా
కడకంటి చూపు నీకది చాల ఘనమా
ఎడబాయజాల నన్నేలు కుల ధనమా !

4. కోటి సూర్యప్రభలగేరు మంటపము
చాటుగా నలంకరించినది నెలకొనుము
సాటి దొరకని సాధుజన వంద్య విడెము
మాటి మాటికి నొసగి మఱువక కొలుతుము ! ॥లా॥

5. అందు మధ్యంబునను అపరంజి తోను
సుందరంబైన మంచము వేసినాను
అందుపై జాజులను అమరపరచినాను
అందమౌ నీపాద యుగము బట్టేను ! ॥లా॥

6. అసమాన శూర ముక్తావళులు మెరయ
అసమాన గిరి మధ్య కుసుమములు గురియ
బిసరుహ భవాది సుర బృంద కోట్లరయ
అసలైన బిరుదులిడి యాచెదరు సదయ ! ॥లా॥

7. భాగవత సేవలో బడలి యున్నావు
రాగ విరహిత నన్ను మఱవగ బోయ్యేవు
బాగైన జనకజా భాగ్యమా నీవు
త్యాగరాజుని విందు దయచేసి బ్రోవు ! ॥లా॥

ప. - స | స ని రి స ని ద || ప ద ద ప | మ గ రి మ గ రి ||
- లా | లి లా - - - - || ల - - - | య్యో - లా - - - ||

సా | - - - || రి మ ప ని | మ ప ని స రీ ||
లి | - - - || శ్రీ - - - | రా - - - మ ||

మ గ రి స | స ని రి స ని ద || ప ద ద ప | మ గ రి మ గ రి ||
- - లా - | లి - లా - - - || ల - - - | య్యో - లా - - - ||

సా | - - - ||
లి | - - - ||

అ. ప. - ప మ | ప ప ని సా || రీ | రి రి రి ||
- లా - | లి గు - ణ || శా | లి వ న ||

రి ప మ గ | రి గ రి స స ని || రి స ని ద | ప ద ద ప ప మ ||
మా - - - | లి - సు - హ్మా - || ద - య - | న - య - న - ||

- ప మ | ప రి స || సా స ని | రి స ని ద పా ||
- లా - | లి మృ దు || త ర - | హాం - - - స ||

- మ ప | ద ని ద ప పా || మ గ గ స | రి మ ప ని స రి ||
- తూ - | లి - - కా - || శ - య - | న - - - - - ||

మ గ రి స | స ని రి స ని ద || ప ద ద ప | మ గ రి మ గ రి ||
- - లా - | లి - లా - - - || ల - - - | య్యో - లా - - - ||

సా | - - - ||
లి | - - - ||

చ. - రి రి మ ప ప || పా | ప ప ప ||
ఇన వం - స || మం | దు జ ని ||

పా స ని | రి స ని ద ద ప || ప ద ద ప | మ గ రి ||
యిం - - | చి - న - ఘ - || నా - - - | శ - - ||

- రి ప | మ గ గ రి సా || సా | స ని ధ ధ ||
- శ న | శ - మ - య || చే | ల - ది న ||

ధ ని సా | స రి రి || రి మ ప ని | రి స ని ద పా ||
శ - ర | కో - టి || కో - - - | శ - - - - ||

- మ ప | - ని స స || స రి | రీ రి ||
- వ న | - జ న య || నా - | క్రూ ర ||

రి ప మ గ | గ రి గ రి సా || సా - ని | రి స ని ద పా
న - ర - | దా - - - బ్జ || నా - - | శ - - - -

- మ ప | - రి స స || సా స ని | రి స ని ద పా ||
- స న | - కా - ది || ను త - | స - శ - ల ||

- మ ప | ద ని ద ప పా || మ గ గ స | రి మ ప ని స రి ||
- స - | దృ - - - క్ష || సు - ల - | శ - - - - - ||

మ గ రి స | స ని రి స ని ద || ప ద ద ప | మ గ రి మ గ రి ||
- - లా - | లి - లా - - - || ల - - - | య్యా - లా - - - ||

పా | - - - - ||
లి | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు సీతామనోహరుడగు శ్రీరామచంద్రుని జగన్నాధుడుగా భావించుచూ "నేపిలచిన ఓయనరాదా ! నీవు పున్నమి చంద్రుని వంటి ముఖము గలవాడవు. తామర రేకులవంటి కన్నులు గలవాడవు. సీతా హృదయ జలజమునందు నిలుపుకొంటిని. నీవు రాక యున్న తాళజాలను. దొరవగు నీకు తోచవలె గాని పరాకు జేసిన సేవిక తాళజాలను. నన్ను లాలించి కాపాడుమయ్యా !" అని అయ్యవారు ఆర్తితో ప్రార్థించుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తనములలోని రచన.

కేదార గౌళ - ఆది

ప. ఓ జగన్నాథాయని నే పిలచితే
నోయని రా రాదా ! ॥ఓ॥

చ. 1. రాజీవనయన రాకేందు వదన
రాజిల్లు సీతారమణి హృత్సదన ! ॥ఓ॥

2. ఇది వేళగాదు యిక తాళలేదు
మదిని నీవేగాని మఱి గతిలేదు ! ॥ఓ॥

3. ఇర వొందరాక ఇంక పరాకా
దొరనీవే యని తోపిక గాక ! ॥ఓ॥

4. లాలించు రాజా రవికోటి తేజా
లీలావతార పాలిత త్యాగరాజ ! ॥ఓ॥

ప. సా - ని రి̇ స̇ ని ద ద ప మ ప ని ద | ద ప మ గ గ మ రి | మ గ గ రి స స ||
ఓ - జ గ - - - న్నా - ధా - - - | య - ని - నే - - | పి - ల - చి తె ||

సా - ని̣ రి స ని̣ ధ̣ ఫా ఢ్మ ఢ్ప ని̣ స | రి మ గ గ రి | మ ప రి మ ప ని ||
ఓ - - య - న - రా దా - - - | - - - - - - | - - - - - - - ||

చ. పా - పా - పా మ ప ని ద ద ప మ గ | రి రీ - రీ - రి | మ గ గ రి సా ||
లా - లిం - చు రా - - - జ - - - | ర వి - కో - టి | తే - - - జ ||

సా - ని̣ ధ̣ ప̣ ఫ̣ ని̣ సా రీ | రి రీ మ గా సా | రి మ ప ని ||
శ్రీ - లా - వ ణా - ర పా | లి త త్యా - గ | రా - జ - ||

2. పా - పా - పా మ ప ని ద ద ప మ గ | రి రీ - రీ - రి | మ గ గ రి సా ||
లా - లిం - చు రా - - - జ - - - | ర వి - కో - టి | తే - - - జ ||

సా - ని̣ ధ̣ ప̣ ఫ̣ ని̣ సా రీ | రి రీ మ గా స | రి మ ప ని స రి̇ మ̇ గ̇ ||
శ్రీ - లా - వ ణా - ర పా | లి త త్యా - గ | రా - - - జ - - - ||

సా - ని రి̇ స̇ ని ద ద ప పా |
ఓ - జ గ - - - న్నా - ధా |

అవతారిక :

ఈ కీర్తనమునందు "విశ్వామిత్రుని యాగ సంరక్షణమును, రాక్షస సంహారమును, సజ్జన సంరక్షణమును చేసిన శ్రీరామచంద్రుడు దేవతల చేతను, భక్తులచేతను, కొనియాడబడు చుండెడి వాడు. అట్టివానిని, సంగీత లోలుని, రాముని మరువకే!" అని త్యాగరాజస్వామి తన మనస్సునకు చెప్పుకొనుచున్నారు.

ఇదియు దివ్యనామ సంకీర్తనములలోనిదగు ఒకరచనయే !

కేదార గౌళ – ఆది

ప. రాముని మఱవకవే ఓమనసా ! ॥రా॥

చ. రాముని యాగము గాచిన పావ వి
రాముని సద్గుణ ధాముని సీతా ! ॥రా॥

2 ధీరుని దైత్యవిదారుని లోకా
ధారుని వంశోద్ధారుని సీతా ! ॥రా॥

3. ధ్యేయుని మునిజన గేయుని ఘన నిభ
కాయుని దేవరాయుని సీతా ! ॥రా॥

4 వాసవ హృదయ నివాసుని బహు రవి
భాసుని శుభకర వేసుని సీతా ! ॥రా॥

5. గీతప్రియుని విధాత సుతుని శం
జాత బంధుకుల జాతుని సీతా ! ॥రా॥

6. ఈ జగతిని అవ్యాజమున నాష్ట స
మాజమునను బ్రోచు జగత్పతిని సీతా ! ॥రా॥

7. దానవ హరు నీశాన వినుతుని స
దా నరోత్తముల మానరక్షకుని ! ॥రా॥

8. శోభనదుని గిరిజా బాహుని దురి
తేభ హరుని బహుప్రభావుని సదా ! ॥రా॥

శిలిని సద్గుణశాలిని మునిక
పాలినుతుని వనమాలిని సీతా ! ॥రా॥

10. శ్రీగురుచరణములే గతియనిన స
దాగతి బహితుని త్యాగరాజనుతుని ! ॥రా॥

ప. - - - రి రి మ గ సా | సా రి ప ని ధ | ద ప ప మ ప సా ని ||
- - - రా - - ము ని | మ అ - - - | - - వ - - క - ||

సా - రి మ ప ని స రి గ మ గ రి | సా - - ని ద ప మ |
వే - ఓ - - - - - - - - - - - | - - - - - మ - |

ని ద ద ప మ గ గ రి ||
న - - - సా - - - ||

- - - రి రి మ గ సా | సా రి ప ని ధ | ద ప ప మ ప సా ని ||
- - - రా - - ము ని | మ అ - - - | - - వ - - క - ||

సా - - - - - - | - - - - - | - - - - - ||
వే - - - - - - - | - - - - - | - - - - - ||

చ. మ ప స ని స రి రి రి | రి మ గ రి | స ని స రి ||
రా - ము ని యో - గ ము | గా - చి న | పా - ప వి ||

స ని రి స ని ద ద ప | మ ప ని ద | పా ద ప మ గ రి గ రి స
రా - ము ని స - ద్గు ణ | ధా - ము ని | సీ - - - - తా - - -

- - - రి రి మ గ సా | సా రి ప ని ధ | ద ప ప మ ప సా ని ||
- - - రా - - ము ని | మ అ - - - | - - వ - క - - ||

సా - - - - - - | - - - - - | - - - - - ||
వే - - - - - - - | - - - - - | - - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "నీవు కరుణాసాగరుడవు. నామనవిని వినక యోచన చేసితే నేను తాళజాలను. నీవు తారకనాముడవు. పరమపావనుడవు. బ్రహ్మకు జనకుడవు. జనకరాజ తనయకు ప్రాణవల్లభుడవు. తండ్రివచనము నిలిపిన వాడవు సురలచే, మునులచే నుతింప బడు వాడవైనను నీవు నన్ను కరుణించుట వలన నీతండ్రి సొమ్మేమియు పోదుగదా ! ఇక నోర్వ జాలను. ధనమదమునే విర్రవీగెడి వారిని నేను యాచించను. నామనసు నిన్ను వీడజాలదు. నాతనువు నీసొమ్మే గదరా ! ఓ కుబేరవినుత ! ఓ కల్యాణసుగుణనిధీ ! నన్ను కాపాడు మయ్యా !" అని అయ్యవారు శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

## కేదార గౌళ - చాపు

ప. కరుణాజలధీ దాశరధీ
కల్యాణ సుగుణ నిధీ ! ॥క॥

అ. ప. తరుణారుణనిభ చరణాసుర మద
హరణాశ్రిత జన శరణ్యాద్భుతగుణ ! ॥క॥

చ. మనవిని వినక యోచన చేసితే నే
వినవయ్య శ్రీరామ ఓ పరమ పా
వన తారకరామ సుగుణధామ
జనక తనయా వన చతుర్ముఖ
జనకజ వచన సుపరి పా
లనము జేసిన వనజలోచన
వనకమత మాధనము నీవే ! ॥క॥

2. సురముని వరనుత సరసముతో నన్ను
కరుణించితే నీదు తండ్రి సొమ్ము
వెలవక పోనేరదు ఎందుకు వాదు
హరిగణాధిప పరిచారాగమ
చర పరాత్పర తరముగాదిక
జరణ శక్తి వితరణముగ నీ
తరుణమిది శ్రీకర ధరాధిప ! ॥క॥

౮. ధనమదమున నుండు జనులను నేను యా
చన సేయ రాలేనురా త్యాగరాజ
వినుత ఘృణా సాగర సమీర
తనయ సేవిత ధన దనుత స
జ్జన మనోహర ఘన రవ స్వర
మనసు చాలా వినదురా నా
తనువు నీదని వినుతి జేసెద! ॥క॥

ప. మ పా । సా - - ॥ ని దా । పా - - ॥
క రు । ణా - - ॥ జ ల । ధీ - - ॥

ప ని ద । ద ప మ గ ॥ రి మ గ । రీ - - ॥
దా - - । శ - ర - ॥ ధీ - - । - - - ॥

సా ని । సా రీ ॥ రి మ గ । గ రి సా ॥
క - । ల్యా - ॥ ణ - - । సు - గు ॥

సా - । ని ధ మ ప ॥ సా - । రి మ పా ॥
ణా - । - - ని - ॥ ధీ - । రా - మ ॥

మ పా । సా - - ॥ ని దా । పా - ॥
క రు । ణా - - ॥ జ ల । ధీ - ॥

౨. ప. ని సా । రీ - - । రీ రి । రిప మ గ ॥
త రు । ణా - - । రు ణ । ని - భ - ॥

గ రి గా । సా - - ॥ స సా । సా సా ॥
చ - ర । ణా - - ॥ సు ర । మ ద ॥

ని దా । పా - - ॥ మ పా । ని ద ద ప ॥
హ ర । ణా - - ॥ శ్రి త । జ - న - ॥

మ గా | గా సా || రి రీ | మా పా ||
శ ర | ణా - || ద్భుత | గు ణ ||

మ పా | రీ సా || ని దా | పా - - ||
క రు | ణా - || జ ల | ధి - - ||

చ. రి మా | గా సా || రి మా | పా పా ||
ధ న | మ ద || ము న | నుం డు ||

మ పా | సా సా || స ని దా | దా పా ||
జ ను | ల ను || నే - - | ను యా ||

మ పా | ని ద ద ప || మ గా | గ రి గా ||
చ న | సే - య - || రా - | తే - ను ||

సా - | ని ధ ఫా || ఫ వ ని | సా - - ||
రా - | త్యా - గ || రా - - | జ - - ||

రి రీ | మ గ సా || రి రీ | మా పా ||
వి ను | త - ఘృ || ణా - | సా గ ||

ప మా | ప స ని ద || పా - | పా - - ||
ర - | స - - - || మీ - | ర - - ||

మ పా | సా ని ద || మ పా | సా స ని ||
త న | య సే - || వి త | ధ న - ||

సా - | - - సా || సా - | సా - - ||
ద - | - - ను || త - | స - - ||

రి రీ | రీ - - || రి ప మ గ | రి గ సా ||
జ్జ న | మ - - || నో - - - | హా - ర ||

స రి | మ గ గ రి || సా - | సా - - ||
ఘ న | ర - వ - || స్వ - | ర - - ||

ని సా | రి సా || సా - | ని ద ద ప ||
మ న | సు ధా || లా - | వి - న - ||

పా - | పా - - || పా - | - - - - ||
దు - | రా - - || నా - | - - - - ||

రి మా | పా సా || ని దా | పా పా ||
త ను | వు నీ || ద న | వి ను ||

మ పా | ని ద ద ప || మ గా | రి మ పా ||
శి - | చే - - - || సె - | ద - - ||

మ పా | రి సా || ని దా | పా - - ||
క రు | ణా - || జ ల | ధి - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "గోపురమంటపములతోను, సుందరములగు వనములతో నలంకరింపబడిన కంబములు, శిలలు, దీపములతోరణములు, వాహనముల విశేషములు, తిరునాళ్ళలో సీసన్నిధిని నృత్యగానమును సలుపు ఆటవెలదుల యాటపాటలను ప్రదక్షిణములు చేయుచూ, యొరుల భామల సౌందర్యమును చూచుచూ, బహిర్ముఖుడనై కాలము గడపితినేగాని, హాటక సమంబగు నీ దివ్యాకృతిని అంతర్ముఖుడనై హృదయకమలమునందు నిలుపుకొని దర్శించనైతిని. నాతప్పులను పరామర్శించి నీవు నన్ను మన్నింపవలెను స్వామీ !" అని అయ్యవారు పరమేశ్వరుడగు శివునికి విన్నవించుకొనుచున్నారు.

## కేదారగౌళ - ఝంపె

ప. దర్శనము సేయనాతరమా
పరామర్శించి నీవు నను మన్నింపవలెను శివ ! ॥ద॥

చ. గోపురంబులను గడుగొప్పకంబముల భూ
స్థాపితంబగు శిలలు తరుణులాటలను
దీపాలవరుసలను దివ్యవాహనములను
పాపహర సేవించి బహిర్ముఖుండైతి శివ ! ॥ద॥

2. తరలి పదియారు ప్రదక్షిణము లెల్లగా
పరనింద్యవచనముల బాగు గాడుచును
ఒరుల భామల జూచుపొంగితిని గాని
వర శివాక్షరయుగ జపము సేయనైతి శివ ! ॥ద॥

3. హాటక సమంబైన అద్భుతాకృతిని నే
నాట జేసికొని హృన్నాళీకమునను
మాటి మాటికి జూచి మైమరచియుండేది
ఆటలా త్యాగరాజార్చిత సుపాద శివ ! ॥ద॥

ప. స ని నీ | స రి మ గ || సా | ని ధ ధ ఫ ||
ద - - | ర్శ న ము - || సే | య - నా - ||

ఫ మ ఫ | సా - || - - | స ని సా || రి మ | పా ప మ ||
త - ర | మా - || - - | ప - రా || మ - | ర్శిం చి - ||

పా | ని స రి గ రి || సా | సా రి స ని ద ప || మ ప ని ద | ద ప మ గ గ రి ||
నీ | వు - న ను - || మ | న్నిం - - - - ప || వ - లె - | ను - శి - వ - ||

స ని నీ | స రి మ గ || పా | ని ధ ధ ఫ || ఫ మ ప | సా - ||
ద - - | ర్శ న ము - || సే | య - నా - || త - ర | మా - ||

చ. రీ | రి రీ || రి మ పా ద ప | మ గ గ రి || రీ | మ గ సా ||
గో | పు రం || బు - ల - - | ను - గ డు || గో | ప్పు - కం ||

రి స ని ధ | ఫ ని స || రీ | రి మ గా స || రి మ | ప ప ప ||
బ - ము - | ల భూ - || స్థా | పి - తం - || బ గు | శి ల ల ||

- రి మ | ప ప ని సా రి స || ని ద ప ద | పా - || ప ని సా | రీ రీ ||
- త రు | ణు లా - - - - || ట - ల - | ను - || దీ - - | పా ల ||

రి ప మ గ | గ రి మ రి సా || ప ని సా | రీ గ రి సా || స ని దా |
వ - రు - | న - ల - ను || ది - - | వ్య - - వా || హా - న |

పా ప మ ప || రి మ | ప ప ని సా || సా రి స ని ద | ద ప మ ||
ము ల - ను || పా - | ప హ - ర || సే - - - - | విం - చి ||

ప మ పా | ని ద ద ప మ గ || రీ | మ గ గ రి స ||
బ - హి | - - ర్ము - ఖుం - || దై | శి - శి - వ ||

స ని నీ | స రి మ గ || సా | ని ధ ధ ప || ప మ ప | సా - ||
ద - - | ర్శ న ము - || సే | య - నా - || త - ర | మా - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "త్రిమూర్తులయందును నీవే మిన్నయై, దినకరుని వంశమునందు పుట్టినవాడవని నమ్మి, నిన్నే శరణంటిని. నన్ను కాపాడెదనని దయతో నీవానతిచ్చినది యింకను జరుగలేదాయె. దినములు ఏవేవో సాకులతో గడచిపోవుచుండె. లోకులందరిలో నా బ్రతుకు నిందలపాలాయె వదలిపోలేక జీవుడు బ్రతుకవలసినదాయె. వల్లమాలిన పనులకు జీవుడు వశముగాక యుల్లము తల్లడిల్లుచుండ భవసాగరము దాటెడి యుపాయముగానక, నిన్నాదుకొనుటకు మనసురాక, యున్నవాడను. వెన్నవంటిదగు నీమనసునకు కరుణ రాకున్నది. నాది వింత సిగ్గుమాలిన బ్రతుకైనదయ్యా ! రామచంద్రా !" అని అయ్యవారు అత్యంత వ్యసనముతో శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు. ఈ కీర్తనము కొందరు ఝంపె తాళమునందు పాడుచున్నారు. కాని మా పాఠము త్రిపుట తాళమునందుండుటచే ఆవిధముగనే పొందుపరచడమైనది.

## కేదార గౌళ - త్రిపుట

ప. సిగ్గుమాలి నావలె ధర నెవ్వరు తిరుగ జాలరయ్యా ! ॥సి॥

అ. ప. ముగ్గురిలో మేలైన రామ మాముఖాబ్జ దిన రమణ నిను నమ్మి ! ॥సి॥

చ. ముందర దయతో బలికిన దింక ముందు రాకపోయె
వందనాలతో దినములు గడిపేదాది తెలిసిపోయె
అందరి చేతను నా బ్రతుకు యిపుడు నిందల కెడమాయె
మందర ధర నాజీవుడు జీవన మిందు సేయనాయె అని తెలిసి ! ॥సి॥

౨. ఎల్లవారివలె భవసాగరమును ఈద మనసురాదు
ఉల్లమునను గని నీవే నేనై యుండ దెలియలేదు
ఒల్లని పనులకు పొయ్యేటి వ్యసన మోర్వదరముగాదు
తల్లడిల్లు చున్నది నామనసు కాళదింకమీదు అని తెలిసి ! ॥సి॥

౩. నిన్నాదను నామనసెపుడైన నిజముగ రాలేదు
వెన్నవంటి నీ చిత్తానికి నావెతలు తెలియలేదు
పన్నగ శయన నీదయకు నే పాత్రుడు గాలేదు
కన్నతండ్రి త్యాగరాజునికింక కరుణ జూడలేదని తెలిసి ! ॥సి॥

ప. మ గ గ రి మ । పా పా ॥ ని ద ద ప మ గ । గ రి రి రి ॥
సి - - - గ్గు । మా లి ॥ నా - - - వ - । లె - ధ ర ॥

స రి మ గ గ రి । గ రి స స్ని సా ॥ రి మ పా ద ప మ గ । రి మ గ రి సా ॥
నె - వ - రు - । తి - రు - గ ॥ జా - - - - ల - । ర - - - య్య ॥

2. మ గ రి మ । ప ని సా ॥ రి స ని ద పా । ద ప మ గ గ రి ॥
సి - - గ్గు । మా - లి ॥ నా - - - వ । లె - - - ధ ర ॥

రి మ ప స ని ద । మ ప ని ద పా ॥ ని ద ద ప మ గ । రి మ గ రి సా ॥
నె - వ - రు - । తి - రు - గ ॥ జా - - - ల - । ర - - - య్య ॥

3. మ గ రి మ । ప ని స రి ॥ మ గ గ రి సా । ని ద ద ప మ గ గ రి
సి - - గ్గు । మా - లి - ॥ నా - - - వ । లె - - - ధ - ర -

ప మ పా రి । సా రి స ని ద పా ॥ పా ద ప మ గ గ రి । మ గ గ రి సా ॥
నె - వ రు । తి - - రు - గ ॥ జా - - - - - ల - । ర - - - య్య ॥

మ గ గ రి మ । పా పా ॥
సి - - - గ్గు । మా లి ॥

అ. ప. పా ప మ ప । పా స ని సా ॥ స రి రి । మ గ గ రి సా ॥
ము గ్గు - రి । లో - - మే ॥ లై - న । రా - మ - మా ॥

ప రి స । సా స ని రి స ॥ ని ద మ ప ని ద । ద ప మ గ రి మ రి ప ॥
ము ఖా - । బ్జ ది - న - ॥ ర - మ - ణ - । ని - ను - న - మ్మి - ॥

మ గ గ రి మ । పా పా ॥
సి - - - గ్గు । మా లి ॥

చ. పా - | ని ధ ద ప మ గ || రి - | మ గ గ రి స స ||
ని - | న్నా - - - డ ను || నా - | మ - న - సె పు ||

రి మ రి మ | ప ని స స || రి స ని ద పా | మ గ రి మ పా ||
దై - - న | ని జ ము గ || రా - - - - - | లే - - - డు ||

రీ - | రీ రీ || రి మ పా ద ప మ గ | రి మ గ రి సా ||
వె - | న్న వం || టి - - - - - - | నీ - - - - - ||

సా ప ని | రి ప ని ధ ద ప || ప ని సా రి | మ గ సా రీ ||
చి - - | త్తా - - - ని - || కి - - - | నా - - - ||

రి రి మ | పా ద ప మా || ప పా - ని | సా స ని సా ||
వె త - | లు తె - - || లి - - - | య - - - ||

ని ద మ ప ని ద | ద ప మ గ గ రి మా || పా - | - - - - ||
లే - - - - - - | - - - - - - - - || దు - | - - - - ||

ప ప ని దా | పా ద ప మ గ గ రి || మ ప ప మ | పా - - ||
ప - న్న - | గ - - - - శ - || య - న - | - - - ||

ప స స ని | స రి రీ || సా రి స ని ద ప | ని సా ||
నీ - - - | ద - య || కు - - - - - - | నే - ||

సా స ని | రి స ని ద పా || మ గ రి మ గ రి | సా ; ||
జా - - | త్రు - - - డు || గా - - - - - - | - - - ||

ప ని సా రి స ని ద | ద ని పా పా || మ గ రి మ | పా పా ||
తే - - - - - - | - - - - || దు - - - | - - ||

మ పా | పా స ని సా || స రి | మ గ గ రి ||
క న్న | తం - - ద్రి || శ్యా - | గ - రా - ||

రి మ పా ధ ప మ గ | రి మ గ రి సా || సా రి స ని | సా
జు - - - - - - | ని - - - - || కిం - - - | క

ప మ పా | రి స సా || సా రి స ని ద పా | ని ద ప ద పా ||
క - రు | ణ - - || జూ - - - - - | డ - - - - ||

మ ప ని ద పా | ద ప మ గ గ మ రి || రి మ గ రి సా | రి స ని సా ||
తే - - - - | ద - - - వి - - || తె - - - - | లి - - సి ||

మ గ గ రి మ | పా పా ||
సి - - - గ్గు | మా లి ||

అవతారిక :

ఈ కీర్తనయందు "లోకములన్నిటికిని ప్రభువగు శ్రీరామచంద్రుని కీర్తించుచూ, శుక, సనక సనందన నారద, పురంధర బృందారక ఆదిగాగల లోకస్థులందరికిని పాదారవిందములయందుండెడి నీవు తప్ప వేరెవ్వరు గతి ?" అని త్యాగరాజస్వామి సీతాపతికి చెప్పుకొనుచున్నారు.

రాగ లక్షణము :

సురటి ప్రాచీనము. రక్తిరాగము ఇప్పటి వాడుక ప్రకారము 28 వ మేళమగు హరికాంభోజి జన్యము

ఆరోహణ : స రి మ ప ని ద ని స

అవరోహణ : స ని ద ప మ గ రి స

దీనిని వెంకటమఖి సంప్రదాయమున భాషాంగముగా చెప్పియున్నారు. కాని మహానుభావులైన క్షేత్రజ్ఞులవారి పదములయందును, త్యాగరాజస్వామివారి రచనలయందును, భాషాంగ ప్రయోగము పెద్దల వలన వినియుండలేదు. ఇప్పుడు సురటిరాగము పూర్తిగా హరికాంభోజి స్వరములను మాత్రమే కలిగి స్వతస్సిద్ధమగు రాగస్వరూపముతో యొప్పుచున్నది.

'మ గ ప మ గ రి', 'ని ద స ని ద ప' అనునవి మాత్రము విశేషప్రయోగములని గుర్తించునది.

సురటి - ఆది

ప. వేరెవ్వరే గతి వేమారులకు సీతాపతి ! ||వే||

అ. ప. ఈ రేడులోకముల కాధారుడగు నిను వినా ! ||వే||

చ. బృందారకాది ముని బృందాశుక సనక స
నందన శ్రీనారదార విందోద్భవశ్రీభవ పు
రందరులకు శ్రీత్యాగరాజునికి నిను వినా ! ||వే||

ప. - - - రి మ ప ని ద | పా - మ | ప ద ప మ మా మ గ ||
- - - వే - రె - వ్వ | రే - - | - - - - - - గ - ||

2. రి రి ప రి మ ప ని ద | పా - మ ప | ని ద ద ప ప మ మ గ ||
రి - - వే - రె - వ్వ | రే - - - | - - - - - - - గ - ||

3. రి రి స రి మ ప ని ద | పా - మ గ | రి మ ప ని ని ద ప మ ||
రి - - వే - రె - వ్వ | రే - - - | - - - - - - - గ - ||

4. గ రి స రి మ ప ని ద | స ని ని ద ద ప ప మ | ప ద ని ద ద ప ప మ ||
రి - - వే - రె - వ్వ | రే - - - - - - - - | - - - - - - - గ - ||

1. గ రి స రి మ రి మ స రి స | సా - ని సా రి | మ ప ని ద ||
రి - - వే - - - మా - రు | ల - - కు సీ | - తా - వ ||

2. పా - రి మ రి మ స రి స | సా - ని సా రి | మ ప ని ద ||
రి - వే - - - మా - రు | ల - - కు సీ | - తా - వ ||

3. ని ద ప మ గ రి రి మ రి మ స రి స | సా - ని సా రి మ |
రి - - - - - వే - - - మా - రు | ల - - కు సీ - |

ప ని స రి మ గ రి స ||
- - తా - - - వ - ||

ని ద ప మ గ రి రి మ ప ని ద | పా - - | - - - - ||
రి - - - - - వే - రె - వ్వ | రే - - | - - - - ||

అ. ప. - - - పా ని ద పా మ గ | రి - మ | ప ని ద ని ||
- - - ఈ - - రే డు - | లో - క | ము ల - - ||

2\. సా - రిస నిద పా మ గ । రి - మ । ప నిద ని ॥
కు - ఈ - - - రే డు - । లో - క । ము ల - - ॥

3\. సా - రిస నిద పా మ గ । రిస నిద నిస రి మ । ప నిస రి మ గ రి ॥
కు - ఈ - - - రే డు - । లో - - - - - - క - । ము - ల - - - - - ॥

సా - స స స ని ని ద ని । సా - రి స । ని ద పా ॥ మ ప ని
కా - ధా రు డ - - - - । గు - న - । ను వి నా ॥ - - -

4\. పా - పా స ని ని ద ని । సా - రి స । ని ద స ని ద ప ని ద ॥
కా - ధా రు - - - డ । గు - ని - । ను - వి - నా - - - ॥

ప మ గ రి రి స రి మ ప ని ద । పా - - । - - - - ॥
- - - - - - వే - రె - వ్వ । రే - - । - - - - ॥

చ. - - - పా పా ప మ । పా - ప మ । ప స ని ద పా మ గ ॥
- - - బృం దా ర - । కా - - - । - - ది - - ము - ॥

రి - రి మ రి మ రి స । సా - ని స రి । మ ప ని ద ॥
ని - బృం - - - దా కు । క - - - స । న క - - ॥

పా - రి మ పా ని । సా - స । స రి స ని ద ని ॥
ప - వం - ద న । శ్రీ - నా । ర దా - - - - ॥

సా - ని స రి మ రి స । రి స ని స రి స ని స । ని ద ని స ని ద ॥
ర - విం - దో - - దృ । వ - - - - - శ్రీ - । - శ వ - - - ॥

పా - రి మ ప ని స । రి మ రి సా స రి । రి స ని ద ని స రి ॥
పు - రం - ధ - రు । ల - - - కు - । - - శ్రీ - - - శ్యా ॥

సా - స̇ ని స̇ రి̇ సా ని ద | పా - రి̇ స̇ | ని ద స̇ ని ద ప ని ద ||
గ - రా - - - జు న - | కు - ని - | మ - వి - నా - - - ||

ప మ గ రి రి స రి మ ప ని ద | పా - - | - - - - ||
- - - - - - వే - రె - వ్వ | రే - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "విభీషణునికి శరణాగతినిచ్చి వైష్ణవ మతమును ప్రసాదించిన కథయు, తాను వెన్న తిని, గోపకన్యలయందు ఆదోషమును ఆపాదించుటకు కృష్ణావతారమున స్వామి చేసిన లీలలను ఉగ్గడించుచూ, నీకి దొంగవేషములేల ? రామదైవమా ! రాగ రాగ లోభమా !" అని త్యాగరాజస్వామి శ్రీరామచంద్రునితో చెప్పుకొనుచున్నార

సురటి - రూపకం

ప. రామదైవమా రాగ రాగ లోభమా ! ॥రా॥

అ. ప. మోము జూపుమా జగన్మోహనకరమా ! ॥రా॥

చ. దొంగజాడలేల ఇల్లు బంగరాయెనా
రంగడా విభీషణునికి పంగనామ మిడిన రీతి ! ॥రా॥

2. వెన్నతా భుజించి గోపకన్య ముఖమున
తిన్నగా నలంది నట్టు దీనరక్షక సీతా ! ॥రా॥

3. నేర్పు జూపుమాయంగ లార్పు జూపుమా
ఓర్పు గల్గు త్యాగరాజు ఒక పారి శరణంటె ! ॥రా॥

ప. - మ రి | మ పా - స ని ద || ద నీ ద | పా - - ||
- రా - | మ దై - - వ - || మా - - | - - - ||

పా | ప మ పా ని ద || ప మ మా | మ గ ప మ గ రి రి ||
రా | గ - రా గ - || లో - - - | క - మా - - - - ||

స మ రి | మ పా - స ని ద || ద నీ ద | పా - - ||
- రా - | మ దై - - వ - || మా - - | - - - ||

రి మ | మ గ మ పా ప మ || ప స ని ద | ప మ మ గ రి మ రి ||
రా - | గ - రా - గ - || లో - - - | క - మా - - - - ||

1. స మ రి | మ పా - స ని ద || ద నీ ద | పా - - ||
- రా - | మ దై - - వ - || మా - - | - - - ||

ప సీ | స ని రి స ని ద పా || మ ప ని ద | పా మ గ రి మ రి ||
రా - | గ - రా - - - గ || లో - - - | క మా - - - - ||

స మ రి | మ పా - స ని ద || ద నీ ద | పా - - ||
- రా - | మ దై - - వ - || మా - - | - - - ||

అ. ప. - ప ని | ని నీ ని ద || ని స ని ద | పా ప ప ||
- మో - | ము జూ పు - || మా - - - | - రం గ ||

2. - ప ని | ని నీ ని ద || దా స ని | సా సీ స ||
- మో - | ము జూ పు - || మా - - | - రం గ ||

3. - ప ని | ని నీ ని ద || దా స ని | ని స రి సీ సీ ||
- మో - | ము జూ పు - || మా - - | - - - రం గ ||

ని సరిం మ | గరిం సా స స ని ద || ని సి ని ద | పా మ గ రి మ ||
నోత్త - - - | - హా న క - ర - || మో - - - | - శ్రీ - - - ||

రి స మ రి | మ పా - స ని ద || ద నీ ద | పా - - ||
- - రా - | మ దై - - వ - || మా - - | - - - ||

చ. - రి | మ మా మ || మ గ ప మ | గ రి రీ రి స ||
- దొం | గ జా డ || లే - - - | ల - - రం గ ||

2. - రి | మ మా మ గ || మ ప ని ద | పా మ గ రి మ ||
- దొం | గ జా డ - || లే - - - | ల ఇ - ల్లు - ||

రి స రి | మ పా - స ని ద || ద నీ ద | పా మ గ రి మ
- - ఖం | గ రా - - యొ - || నా - - | - ఇ - ల్లు -

2. రి స రి | మ పా - స ని ద || ద నీ ద | పా - - ||
- - ఖం | గ రా - - యొ - || నా - - | - - - ||

- రి | మ ప ని ద || ద ని | స సి స సి ||
- రం | గ డా - వి || భి - | ష ణు ని కి ||

రిం మం గ | రి స రిం స ని ద ప || ప మ ని ద | ప పా ద ప మ గ రి మ ||
వం - - | గ నా - - - - మ || మి - డి - | న రీ - - - - తి - ||

రి స మ రి | మ పా - స ని ద || ద నీ ద | పా - - ||
- - రా - | మ దై - - వ - || మా - - | - - - ||

అవతారిక :

ఈ కీర్తనయందు "తొల్లిటి భక్తులు వారి భక్తితో పాటు నీకేమైన కానుకలు చెల్లించుకొన్నారా ? అట్టివి నేను నేరని వాడను. ఓ రామయ్యా ! నాపై పరాముఖమేల చేయుచున్నావు ? ఇభరాజును రక్షించితివి కదా ! అతడు నీకేమైన యిచ్చెనా ? శుభప్రదుడవగు నిన్ను నేను నిరాదరణతో చూచుచున్నానేమో తెల్పుమయ్యా" అని అయ్యవారు శ్రీరామ చంద్రుని యందుగల ప్రేమభావముతో నిష్ఠురము లాడుచున్నారు. అచ్చయిన అయ్యవారి కీర్తనల సంకలనములలో ఈ రచన కానవచ్చుటలేదు.

సురటి - ఆది

ప. పరాముఖ మేలరా రామయ్య ! ॥ప॥

అ. ప. నిరాదరము గలదా నీయెడల
నిత్యానంద కల్యాణ గుణ ! ॥ప॥

చ. ఇభరాజు నీకు ఏమైన నిచ్చేన తెలుపు
శుభప్రదుడ నీ వే నేరనుర శ్రీత్యాగరాజనుత నాయెడ ! ॥ప॥

ప. సా - స ని ని ద ప మ పా మ | మ గ రి రి | మ ప ని ని ||
ప - రా - - - ము ఖ మే ల | రా - - రా | - మ - య్యా ||

2 సా - స ని ని ద ప మ పా మ | మ గ రి మ గ | రి స రి మ రి మ ప ని ||
ప - రా - - - ము ఖ మే ల | రా - - రా - | - - మ - - - య్యా - ||

3. సా - స ని ని ద ప ప మ ప ని ద ప మ | మ గ రి మ గ |
ప - రా - - - ము ఖ మే - - - ల - | రా - - రా - |

రి స రి మ ప ని స రి ||
- - మ - - - య్యా - ||

4. రి మ గ రి సా ని ద ప మ ప స ని ద ప మ | మ గ రి మ గ |
ప - - రా - ము - ఖ - మే - - - ల - | రా - - రా - |

రి స రి మ ప ని స రి
మ య్యా -

5. సా - స ని ని ద ప మ పా మ | మ గ రి - | సా - - ||
ప - రా - - - ము ఖ మే ల | రా - - - | - - - ||

1. ప. పా - నీ - మ పా ప ని సా స ని | సా - - | రి స ని ద పా - మ ||
ని - రా - ద ర ణ - గ ల - | దా - - | రా - - - మ - - ||

2 పా - నీ - మ పా ప ని సా స ని | సా - - | ని స రి స ని ద ప మ ||
ని - రా - ద ర ణ - గ ల - | దా - - | రా - - - - - మ - ||

3. పా - నీ - మ పా ప ని సా స ని | సా - ప | ని స రి మ గ ||
ని - రా - ద ర ణ - గ ల - | దా - నీ | - యె డ ల - ||

సా సని రీ సనిదపా పమ | పసనిదపమ రి | - మ పని ||
ని - - ళ్యా - - - నంద - | క - - - - - - ల్యా | - ణగుణ ||

4. పా - నీ - మ పా పని సా సని | సా - ప | నిస రీమగ ||
ని - రా - దర ణ - గల - | దా - నీ | - యెడల - ||

సా సని రీ సనిదపా పమ | మగరిమరిస రి మ |
ని - - ళ్యా - - - నంద - | క - - - - - - ల్యా - |

రిమపమపనిసరి ||
- - ణ - గు - ణ - ||

సా - సనినిదపమపామ | మగరీ - | సా - - ||
ప - రా - - - ముఖ మే ల | రా - - - | - - - ||

చ. - మ మ మా మ మ గ ప మ | రీ - రి | మపనిద ||
- ఇ భ రా జ నీ - - - | కు - ప | - మై - న ||

పా - పమమా మగరిరి | సా - - | - పసనిదపమ ||
యి - చ్చే - - న - తెలు | పు - - | - రా - - - మ - ||

2. గరిమమమా మగమపనిద | పమగరిరీరీ | మప నిస ||
- - ఇ భ రా జ - నీ - - - | కు - - - - ప | - మై - న ||

రిసా నిదసనిదపమగపమ | రీ - - | సా - - ||
ని - చ్చే - - - న - తె - లు - | పు - - | - - - ||

1. పపనిమపా పని సా సని | సా - - | రిసనిదపా ||
శుభ - ప్రదుడ - నీ - - | వే - - | రా - - - మ ||

2. ప ప ని మ పా ప ని సా స ని | సా - ప | ని స రి మ గ ||
శుక - ప్రదుడ - వీ - - | వే - వే | - ర సు ర - ||

సా స ని రి స ని ద ప ప మ | మ గ రి మ రి స రి మ | రి మ ప మ ప ని స రి ||
శ్రీ - - త్యా - - - గ రా - | జ - ను - త - నా - | - - - - యో - ద - ||

సా - స ని ని ద ప మ పా మ | రి - - | సా - - ||
వ - రా జ - - ము ఖ మే ం | రా - - | - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు సీతాపతి చరణాబ్జములను హృదయకమలమ్మం దుంచుకొనిన వాడును, పార్థుని రథ కేతనమున నుండి పరమాత్ముడగు శ్రీకృష్ణ భగవానుడు అర్జునునికి గీతోపదేశమును చేయు సమయమున తానును గీతార్థమును సంగీతార్థముతో నాస్వాదించిన ఘనుడును, సమస్త మతముల తత్వముల నెరిగిన వాడును, హరిహర రూపుడును, హరిహయ వినుతుడును, నగు ఆంజనేయుని తలచుకొనుచూ, గీతార్థమును, సంగీతానందమును వారియందు దర్శించి ఆనంద పారవశ్యమున త్యాగరాజ స్వామి యీ కీర్తనమును పాడుకున్నారు.

సురటి - ఆది

ప. గీతార్థము సంగీతా నందము
యీ తావున చూడరా ఓ మనసా ! ||గీ||

అ. ప. సీతాపతి చరణాబ్జము లిడుకొన్న
వాతాత్మజునికి బాగ తెలుసురా ! ||గీ||

చ. హరి హర భాస్కర కాలాది కర్మములను
మత ముల మర్మముల నెరింగిన
హరి హర రూపుడు హరి హయ వినుతుడు
వర త్యాగరాజ వరదుడు సుఖరా ! ||గీ||

ప. మ రి మా మ గ రి రి స స మ రీ | మ రి మా పా | - - - - ||
గీ - - - - శా - - ర్థ - - | ము - - సం | - - - - ||

2. మ రి మ మ గ రి రి స స మ రి | రి మ పా | - - - - ||
గీ - - - - శా - - ర్థ - - | ము - సం | - - - - ||

రి మ గ మ ప మ ప ద ని ద | పా - మ | గ రి రీ ||
గీ - - శా - - నం - - - | - - ద | ము - - ||

రి రి ప మ గ రి రి ప రి మ | రి మ ప మ | ప ని సా ||
యీ - - - - శా - - వు - | న - చూ - | - డ రా ||

సా - - ని ద ప మ | ప ద ద ని ద స | ని ద ప ద ప మ ||
- - - ఓ - - - | మ న సా - - - | - - - - - - ||

మ రి మా మ గ రి రి స ప మ రీ | మ రి మా పా | - - - - ||
గీ - - - - శా - - ర్థ - - | ము - - - | - - - - ||

అ. ప. మ పా ప ని మ పా | పా స ని స ని స ని | స స సా ||
సీ - తా - - ప | తి - - - - - - - | - చ ర ||

- స ని స రీ సా | స ని నీ ని ద | ని స ని ద పా ||
- ణా - జ్ఞ ము లి | డు - - కొ - | న్న - - - - ||

2. మ పా ప ని మ పా | పా స ని స ని స ని | స స సా ||
సీ - తా - - ప | తి - - - - - - - | - చ ర ||

- స ని స రీ మ గ రి స | స ని రి స | స రి రీ ||
- ణా - జ్ఞ ము - - లి - | డు - కొ - | న్న - - ||

1. ప ని నీ - ని నీ | ని ద ని స ని ద | పా - - ||
వా - తా - త్మ జు | - ని కి - - - | - - - ||

- పా ప ని ద మ మ గ రీ | రి మ పా | - - మ గ రి మ ||
- తా గ - - తె లు - - | సు - రా | - - - - - - - ||

2. ప ని నీ - ని నీ | ని ద స నీ స | సా - - ||
వా - తా - త్మ జు | - ని - కి - | - - - ||

- ని ద పా ని ద ప మ మా మ గ రీ | రి మ పా - | మ గ రి మ - - ||
- తా - - గ - తె - - లు - - | సు - రా - | - - - - - - - ||

3. ప ని నీ - ని నీ | - ని రి సా రి స | నీ - - ||
వా - తా - త్మ జు | - ని - కి - - | - - - ||

- ని ద పా ని ద ప మ మా మ గ రి స | రి మ రి మ ప మ ప ని |
- తా - - గ - తె - - లు - - - | సు - - - - - - - |

ప నీ ని ద ప మ గ రి ||
రా - - - - - - - - ||

మ రి మా మ గ రి రి స స మ రీ | మ రి మా పా | - - - - ||
గీ - - - - తా - - ర్థ - - | ము - - - | - - - - ||

చ. రి రీ ని దా పా | పా - మ | మ గ రీ రీ ||
హా రి హా ర ళా | - - స్క | ర - - - ||

రి రి మా గ రి రి స స రి | స రి మా గ | రీ - - ||
కా - - - లా - ది క - | - - - ర్మ | ము - - ||

రి రి మ గ రి రి స ని ధ | నీ సా | - - - - ||
లను - - మ త ము - - | ల మ | - - - - ||

- రీ మ మా మా | మ ప ని ద ప మ | మ గ రీ రీ ||
త్రర్మ్మము అ నె | రిం - - - - గి | న - - - ||

ప పా ప ని మ పా | ప స స ని సా | సా - - ||
హా రి హా - ర రూ | - - - - పు | డు - - ||

ని స రి సా స ని | ని స రి స | స రి రి రి ||
హా రి హా య వి - | ను - తు - | డు - - - ||

1. ప ని నీ - - నీ | - ని దా ని స ని ద | పా - - ||
వ ర ళ్యా - - గ | - రా - జ - - - | - - - ||

- మ ప ని ద ప మ మా మ గ రీ | రి మ పా | - - - - ||
- వ ర దు - డు - - సు - - | శ్రీ - రా | - - - - ||

2. ప ని నీ - - నీ | - ద స నీ స | సా - - ||
వ ర ళ్యా - - గ | - రా - జ - | - - - ||

- ని ద పా ని ద ప మ మా మ గ రీ | రి మ పా | - - మ గ రి మ ||
- వ - ర దు - డు - - సు - - | శ్రీ - రా | - - - - - - ||

3. ప ని నీ - - నీ | - ని రి సా రి స | నీ - - ||
వ ర ళ్యా - - గ | - రా - - జ - | - - - ||

- ని ద పా ని ద ప మ మా మ గ రి స | రి మ రి మ ప మ ప ని |
- వ - ర దు - డు - - సు - - - | శ్రీ - - - - - - - |

ప స ని ద ప మ గ రి ||

మ రి మా మ గ రి రి స స మ రీ | మ రి మా పా | - - - - ||
గీ - - - - శా - - ర్థ - - | ము - - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "నిష్కామములై హృత్పుండరీకము నందు అండకోట్లయందు నిండియుండెడి శ్రీరామభద్రుని ముఖకమలమును జూచి నామ భజనపరులై యుండెడి వారికి దండపాణియగు యముని భయమేల ? అజ రుద్రాది దేవతలను వారి వారి స్థానములయందుంచి కాపాడునట్టి సమస్త భయములకును ఔషధమై యున్నదని" తారకమంత్ర మహిమను త్యాగరాజస్వామి చెప్పియున్నారు.

సురటి - రూపకం

ప. భజన పరులకేల దండ పాణి భయము ! ॥భ॥

అ. ప. అజరుద్ర సురేశుల కాస్థాన మొసంగు రామ ! ॥భ॥

చ. అండకోట్ల నిండిన కోదండ పాణి ముఖమును హృత్
పుండరీకమున జూచి పూజసల్పుచు
నిండుప్రేమతో కరంగు నిష్కాములకు వరవే
దండపాలు దాసుడైన త్యాగరాజు సేయు నామ ! ॥భ॥

ప. ప ప ని | ద ప మ మ గ || రి మ రీ | మ గ రీ రి స ||
భ జ - | న ప రు ల - || కే - - | ల - దం - డ ||

రి మ రీ | మ ప ప ప మ || ప ని దా | పా రి మ ||
పా - - | ణి భ య ము - || మ - న | సా రా మ ||

2. ప స నీ | ద ప మ గ || రి మ రీ | మ గ రీ రి స ||
భ - జ | న ప రు ల || కే - - | ల - దం - డ ||

రి మ రీ | మ ప ని స || స ని ని ద | ద ప మ గ రి మ ప ని ||
పా - - | ణి భ య ము || మ - న - | సా - రా - - - మ - ||

3. స స ని | ధ ప మ మ గ || మ గ ప మ | గ రి రి మ రి స ||
భ జ - | న ప రు ల - || కే - - - | ల - దం - - డ ||

రి మ రి మ | ప మ ప ని ప ని సా || ని ద స ని | ద ప మ గ రి మ ప ని ||
పా - - - | ణి - భ - య - ము || మ - న - | సా - రా - - - మ - ||

స ని | ద ప మ గ || రి మ | పా - - ||
భ జ | న ప రు ల || కే - | ల - - ||

అ. ప. [illegible] | ప ని ద ని || సా | స ని స రి స ||
- అ జ | రు - ద్ర సు || రే | శు - ల కు - ||

2. - ప మ | ప ని స రి || రీ మ గ | రి రి సా ||
- అ జ | రు - ద్ర సు || రే - - | శు ల కు ||

స రి మ గ | రి మ రీ స స || స రి గ రి | ని స రి స ని ద ప ని ||
[illegible] - - - | స్థా - - - వ || మొ - స - | గు - ఢా - - - ఘు - ||

స ని | ద ప మ గ || రి మ | సా - - ||
భ జ | న ప రు ల || కే - | ల - - ||

చ. - మ | మ మా మ || మ గ పా | మ మ గ రి ||
- అం | ద కో ట్ల || నిం - - | డి న - కో ||

రి మ రి మ | రి మ స రి స || రి మ రి | మ పా ప ||
దం - - - | డ - పా - ణి || ము - ఖ | ము నా హ్వా ||

రి మ | ప ప ని ద ప || మ గ ప మ | మ గ రి రి స
త్ర్యం - | డ రీ - - క || ము - న - | జూ - - - చి

స ని సా | రి ప మ గ రి || - ప ని దా | పా ప మ మ గ ||
పూ - జ | న - - ల్పు చు || - నిం - కు | ప్రే - - మ - ||

రి మ రి | మ పా మ || ప ని | ప ని ని మ ప ||
తో - - | క రం గు || ని - | పా్క - - మ ము ||

ని ని | స స ని సా || స ని స | రి రి మ రి స ||
ల కు | వ ర - వే || దం - - | డ పా - - లు ||

స ని స రి | రి మ గ రి రి సా || స రి గ రి | ని స రి గ ని ద ప ని ||
దా - సు - | రై న - త్యా - గ || రా - జు - | సే - యు - జా - ము - ||

స ని | ద ప మ గ || రి మ | పా - - ||
భ జ | న ప రు ల || కే - | ల - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "వనవాసమునందలి క్లేశము చేతనో, తన్ను వనవాసమునకు పంపిన కైకమీద కోపమువలననో, పర్ణశాలయందు వసించుట వలననో, తాటకాది రాక్షస సంహారము చేసిన నాటి కోపమువలననో మేము చేసిన పాపము వలననో నీదయ రాకున్నది. రామచంద్రా! ప్రేమమీర నిన్ను పిలచినచో ముందరకు వచ్చి దర్శన మీయరాదో !" అని త్యాగరాజ స్వామి శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు. ఇది దివ్యనామ సంకీర్తనముల యందలి రచన.

సురటి - తిశ్రఏక

ప. రామచంద్ర నీదయ రామ యేలరాదయా ! ॥రా॥

చ. కామకోటి సుందర కరధృత మందర
ప్రేమమీర ముందర బిల్వరాకయుందుర ! ॥రా॥

2. కాననంబు తాపమో కైకమీద కోపమో
నేను చేయు పాపమో నీకు శక్తిలోపమో ! ॥రా॥

3. ఆడదన్న రోసమో అలనాడు పాపమో
మేడలేని వాసమో మేముసేయు దోసమో ! ॥రా॥

4. కల్లలైన నేయమా కంటెనీకు హేయమా
తల్లడిల్ల న్యాయమా త్యాగరాజ గేయమా ! ॥రా॥

ప. మరిమ । పామ ॥ పనిద । పా - ॥
రా - మ । చంద్ర ॥ నీ - ద । యా - ॥

మాగ । మపనిద ॥ పమమగ । రిరిస ॥
రామ । ఏ - ల - ॥ రా - - ద । య - - ॥ ॥రా॥

చ. పామ । పాని ॥ సాని । సా - ॥ నిసరి । రిమగరి ॥
కామ । కోటి ॥ సుంద । ర - ॥ కరధృ । త - - - ॥

సానిద । నిదపా ॥ పసరిస । నీద ॥ పామ । పా - ॥
మంధ - । రా - - ॥ ప్రే - మ - । మీర ॥ ముంద । రా - ॥

పనిద । పాదప ॥ మాగ । రిరిస ॥
బి - ల్వ । రాక - ॥ యుందు । రా - - ॥

మరిమ । పామ ॥ పనిద । పా - ॥
రా - మ । చంద్ర ॥ నీ - ద । య - ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు "మనసిజవైరి యగు శివుని మానసము నందు ఎల్లప్పుడును వుండెడి వాడవును మదగజగమనుడవును, కోటి మన్మథ సమానమగు లావణ్యముగల వాడవును ముముక్షువులగు మౌనులను సదా బ్రోచెడి వాడవును, మా మనసులయందు నెలకొని, మాకులము నకు ఇహపరములను ఇచ్చెడి వాడవును, అగు ఓ శ్రీరామచంద్రా ! నీకు నిత్యమును శుభమంగళ ములను కాంక్షించుచున్నాను." అని అయ్యవారు ఆరాధ్యదైవమునకు మంగళములు పాడు చున్నారు. ఇది ఉత్సవ సంప్రదాయకీర్తనముల యందలి ఒక రచన.

సురటి - చాపు

ప. మాకులమున కిహపర మొసగిన
నీకు మంగళం శుభ మంగళం ! ॥మా॥

చ. మౌనుల బ్రోచిన మదనజనక
నీకు మంగళం శుభ మంగళం ! ॥మా॥

2. మదగజ గమన మానిత సద్గుణ
నీకుమంగళం శుభ మంగళం ! ॥మా॥

3. మనసిజవైరి మానస సదన
నీకు మంగళం శుభ మంగళం ! ॥మా॥

4. మనవిని విని మమ్మేలు కొన్న
నీకు మంగళం శుభ మంగళం ! ॥మా॥

5. మా మనసున నెలకొన్న రామ
నీకు మంగళం శుభ మంగళం ! ॥మా॥

6. మామనోహర పాలిత త్యాగరాజ
మంగళం శుభ మంగళం ! ॥మా॥

ప. పా - । పా పా ॥ ప పా । ప మ మా ॥
మా - । కు ల ॥ ము న । కి - హా ॥

ప సా । నీ దా ॥ ప ని ద । పా ప మ ॥
వ ర । మొ స ॥ గి - న । నీ కు - ॥

పా - । మ ని దా పా ॥ - - । మ గ రి ॥
మం - । గ - - ళం ॥ - - । నీ - కు ॥

సా - । ని ద నీ ॥ సా - । ని ద ప మ ॥
మం - । గ - ళం ॥ - - । ని - త్య - ॥

ప స నీ ద । ప మ మా గ ॥ రి - । సా - - ॥
శు - భ - । - - మం గ ॥ ళం - । - - - ॥

చ. రి మ రి । మా మా ॥ ప నీ । సా రీ ॥
మౌ - - । ను ల ॥ బ్రో - । చి న ॥

రి మ గ । రి స రి ॥ స ని ద । ని స రీ ॥
మ ద - । న జ - ॥ న క - । నీ కు - ॥

సా - । ని ద పా ॥ - - - । ప సి ని ద ॥
మం - । గ - ళం ॥ - - - । శు - భ - ॥

ప మ మా గ । రి - - ॥ సా - । - - - - ॥
మం - - - । గ - - ॥ ళం - । - - - - ॥

ని సి । సి సి ॥ ని సి । సి ని ద ॥
మ ద । గ జ ॥ గ మ । న మా - ॥

ని సా । నీ దా ॥ ప దా । మా పా ॥
ని త । ప - ॥ ద్గుణా । నీ కు ॥

పా మ | ని ద పా || - - - | మ ప ని ద ||
మం - | గ - ళం || - - - | శు - భ - ||

ప మ మా గ | రి - - || సా - | - - - - - ||
మం - - - | గ - - || ళం - | - - - - - ||

రి మ రి | మా పా || ప నీ | సా రీ ||
మా - - | ము న || సు న | నె ల ||

ర̇ి మ̇ గ̇ | ర̇ి స̇ రీ || స̇ ని ద | ని స̇ రీ ||
కొ - - | న్న - - || రా - - | ము - - ||

సా - | ని ద పా || - - - | ప స̇ ని ద ||
మం - | గ - ళం || - - - | శు - భ - ||

ప మ మా గ | రి - - || సా - | - - - - - ||
మం - - - | గ - - || ళం - | - - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "గోపికలందరును అలంకరించుకొని శ్రీకృష్ణుని వేడ్కమీర తమతో నౌకావిహారమునకు పిలచుకొని పోవుచుండెడి సందర్భమును చిత్రించుచూ, ఒకతె కను సైగలతో పిలచుచున్నదనియు, ఒకతె కరములు చాచి కౌగలించుకొనుచున్నదనియు, ఇంకొకతె స్వామికి కొప్పున పువ్వులు తురిమి అలంకరించుచున్నదనియు, వేరొకతె చిలిపి మాటలతో యతనిని రవ్వసేయుచున్నదనియు, ఒకతె యితడే నామగడని సొక్కుచు సోలుచున్నదనియు, ఒకతె పాదములకు మ్రొక్కుచున్నదనియు, ఒకతె పరిమళములను అలదుచున్నదనియు, ఇట్లు ఆ శ్రీహరిని యందు మధుర భావ లాలసులైన గోపికలు తమకు తోచిన విధముల మురిపెపు చేతలను చేయుచున్నా"రని త్యాగరాజస్వామి చెప్పుచున్నారు.

ఇది నౌకాచరిత్రమను యక్షగానము నందలి రచన.

సురటి - ఆది

ప. శృంగారించుకొని వెడలిరి శ్రీకృష్ణునితోను సొగసుగ ! ॥శృం॥

అ. ప. అంగరంగ వైభోగముతో గోపాంగనామణులెంతో సొగసుగ ! ॥శృం॥

చ. నవ్వుచు కులుకుచు నొకతె కొప్పున బువ్వులు ముడుచుచు నొకతె
దువ్వుచు కురులను నొకతె కృష్ణుని రవ్వజేయుచు నొకతె వేడ్కగ ! ॥శృం॥

౨. మగడు వీడనుచు నొకతె తవికెయు బిగువుగ జేర్చుచునొకతె
తగును తనకనుచు నొకతె పాదయుగముల నొత్తుచు నొకతె వేడ్కగ ! ॥శృం॥

౩. సొక్కుచు సోలుచునొకతె కృష్ణుని గ్రక్కున ముద్దిడు నొకతె
పక్కకు రమ్మనుచు నొకతె మడుపుల నక్కర నొసగుచు నొక్కతె వేడ్కగ! ॥శృం॥

౪. పరిమళములందుచు నొకతె శ్రీహరి హరి యనుచు నొకతె
యురమున జేర్చుచునొకతె పయ్యెదజరిపి వేడుకొనుచునొక్కతె వేడ్కగ ! ॥శృం॥

౫. సారసాక్షయనుచునొకతె కనుసైగను బిలచుచు నొకతె !
రారా యనుచునొకతె త్యాగరాజ సఖుడనుచునొక్కతె వేడ్కగ ! ॥శృం॥

ప. - సీ సా - ని ꠱ స ని ద పా ప మ | పా - - | మ ప ని ద ప మ గ రి ||
-శృం గా - - రిం - - - చు కో - | ని - - | వె - డ - లి - రి - ||

రి స రి మా మా - మా మ గ ప మ గ రి | రి స సా | - రి మా ప నీ ||
- - శ్రీ - కృ - ష్ణ ని - తో - - - | ను - - | - సొ గ సు న ||

2. - రీ సీ రి మ గ గ రి సా ని ద ప మ | రి మ ప స ని ద పా |
-శృం - గా రి - - - - చు కో - - - | ని - - - - - - - |

ని ద ద ప మ గ రి రి
వె - డ - లి - రి -

స రి మా మా - మా మ గ రి మ రి మ | పా - - || మ గ రి స రి మ ప ని ||
- శ్రీ - కృ - ష్ణ - ని తో - - - | ను - - || సొ - గ - సు - గ - ||

స రి మ గ సా - ని రి స ని ద పా ప మ | రి మ ప స ని ద పా |
- - శృం - గా - - రిం - - - చు కో - | ని - - - - - - - |

ప మ ని ద ప మ గ రి ||
వె - డ - లి - రి - ||

రి స రి మా మా - మా మ గ రి మ రి మ | పా - - | - ని దా ని స రి ||
- - శ్రీ - కృ - ష్ణ - ని తో - - - | ను - - | - సొ గ సు గ - ||

4. - స సా స స ని ద ద స ని ద పా ప మ | పా - - | ప మ ని ద ప మ గ రి ||
- - శృం గా - - - రిం - - - చు కో - | ని - - | వె - డ - లి - రి - ||

రి స రీ - మా - మా మ గ ప మ గ రి | రీ - - | సా - - ||
- - శ్రీ - కృ - ష్ణ ని - తో - - - | ను - - | - - - ||

ప. - ని ద పా ప ప ని ప ని | మ ప మ పా ని దా | ని స రీ సా ||
- అం గ రం గ వై - - - | - - భో - గ ము | తో - - గో ||

- ని సా రి రీ మ గ రి సా | స స ని ద పా | మ గ రి స రి మ ప ని ||
- పాం - గ నా - - మ ణు | లెం - - - తో | సొ - గ - సు - గ - ||

స సా స స ని ద ద స ని ద పా ప మ | పా - - | ప మ ని ద ప మ గ రి ||
శృం గా - - - - రిం - - - చు కొ - | ని - - | వె - డ - లి - రి - ||

- రీ - మా - మా మ గ ప మ గ రి | రీ - - | సా - - ||
- శ్రీ - కృ - ష్ణు - ని తో - - - | ను - - | - - - ||

చ. - ప స ని ద పా ప మ మా మ గ | రీ రి మ పా | - - ప ప ||
- సా - ర - సా క్ష - యం - చు | యొ క - తె | - - క ను ||

- సా - ని దా ప మ ని ద ప ప | మ గ ప మ గ రి రీ | స రి సా ||
- సై - గ ను పి - లి - చు చు | నొ - క - తె - - | - - - ||

ప ని ద పా - ప ని ప ని మ ప | - మ పా ని దా | నీ సా ||
రా - - రా - య - ను - చు - | - నొ క తె - | త్యా గ ||

రీ మ గ రీ స ని రి స ని ద పా | రి మ ప స ని ద ప | - మ గ రి మ ప ని ||
రా జ స ఖు - - డ - ను - చు | నొ క - తె - వే | - డ్క - గ - - - ||

- స సా స స ని ద ద స ని ద పా ప మ | పా - - | ప మ ని ద ప మ గ రి ||
- - శృం గా - - - రిం - - - చు కొ - | ని - - | వె - డ - లి - రి - ||

- రీ - మా - మా మ గ ప మ గ రి | రీ - - | సా - - ||
- శ్రీ - కృ - ష్ణ ని - తో - - - | ను - - | - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "జగములన్నిటికిని పతివగు నీవు భిక్షాటన వేషధారివై తిరుగ వలసిన గతియేమయ్యా! నీయిల్లాలు జగన్మాత చెంతనున్నదిగదా, శివగణాధిపతియగు విఘ్నేశ్వరుడు, సురసేనాధిపతియగు కుమారస్వామివంటి పుత్రులు నీకున్నారుగదా ఇంకను భక్తులనేకులు నిన్ను కొలుచుచునే యున్నారు. తన సతితో మా దాశరథియు నీకడనే యున్నారుగదా ! నీవు రాగద్వేష మద మాత్సర్యములకు అతీతుడవుగదా ! కనుక భాగవతులందరికి వలెనే యిట్టి వేషమును కోరుకొంటివా ! లోకమునందలి యాగయజ్ఞాదుల వలన కలిగెడి ఫలములయందలి మోహమునకును నీవు అతీతుడవుగదా ! ఓ పంచనదీశ ! ఇట్లుండియు ఈ భిక్షాటన వేసము నీకేలనయ్యా !" అని అయ్యవారు పంచనదీశ్వరుడగు జగద్విభువుని లీలలను కొనియాడుచున్నారు.

ఈ కీర్తనమునందు కొంతవరకు సాహిత్యసందర్భములు అన్వయమునకు వచ్చుచున్నను కొంత గజిబిజిగానే యున్నది. ఇదియు ప్రక్షిప్తములై యిటీవల బయల్పడిన వానియందలి దగు నొక రచన. కనుక యాధాతథముగనే యిందు పొందు పరచుట జరిగినది.

సురటి - చాపు

ప. భిక్షాటన వేషము నీకేలనయ్యా యీ
వివరము తెలుపవయ్యా పంచనదీశ నీకు ! ॥భి॥

అ. ప. దాక్షాయిని యుండగ తనయులుండగ
తన సతితో దాశరథియుండగ నీకు ! ॥భి॥

చ. రాగద్వేష మదమాత్సర్య రహిత
భాగవత భాగ్యముగాగ కోరితివో
యాగ యజ్ఞ భోగ మోహము మీరితివో నీ
త్యాగ రాజును కనుల జూడవో నీకు ! ॥భి॥

ప. - - స | స స ని ద ప ప || ప ప మా మ గ | రి రి మ రి స ||
- - శి | ఖా - - - ట న || వే - - ష - | ము - - నీ - ||

రి మ రి మ | పా పా || పా రి మ | పా ని ద నీ ||
కే - - ల | న య్యా || యీా వి వ | ర - - ము ||

ని ద ని స | రి స సా || ప స ని ద పా | మా - గ రి మ రి స ||
తె - లు ప | వ - య్య || పం - చ - న | దీ - శ నీ - - - ||

2. రి మ ప ని స | స స ని ద ప ప || ప మ పా ని ద | ద ప మ గ రి మ రి స ||
కు - - - శి | ఖా - - - ట న || వే - - ష - | ము - - - నీ - - - ||

రి స ని ధ ని స | రి స రీ || మ ప రి మ | ప ని స రి
కే - - - ల - | న - య్యా || యీా - వి వ | ర - ము -

రి ప మ గ రీ | రి స సా || ని ద ని స రి స | ని ద ని ద ప మ గ రి ||
తె - లు - ప | వ - య్యా || పం - చ - న - | దీ - - శ నీ - - - ||

రి మ ప ని స | స స ని ద ప ప || ప మ పా స | ని ద నీ సా ||
కు - - - శి | ఖా - - - ట న || వే - - ష | ము - - - ||

అ. ప. - - స | స స ని ద ప ప || ప మ పా ని ద | ప మ మా - గ రీ
- - దా | ఖా - - - యి ని || యుం - - డ - | గ - - - - -

రి స రి మ | ప ని దా నీ || సా రి స ని ద ని | సా సా ||
- - త న | యు - - లు || యుం - - - - - | డ గ ||

స స ని స | రీ రి ప మ గ || రి మ రి స | రి స ని ద ప ప మ గ
త న స తి | తో దా - శ - || ర - థి యుం | డ - గ - నీ - - -

రి మ ప ని స | స స ని ద ప ప || ప మ పా స | ని ద ని సా ||
కు - - - భి | జా - - - ట న || వే - - ష | ము - - - ||

చ. - - మ | మా మా || మ గ ప మ గ రి | రీ సా ||
- - రా | గ ద్వే || ష - - - - - - | మద ||

సా రి స | ని ధ నీ సా || స రీ | రి ప మ గ రీ ||
- మా - | త్స - - ర్య || ర హి | త - - - - - ||

రీ రి మ | ప ప పా || మ ప ని ద పా | ద ప మ గ రీ ||
- భా - | గ వ త || భా - - - గ్య | ము - - - గా ||

రీ ని స | రి ప మ గ రి స || రి మ రి మ | పా - - ||
గ కో - | - - - - - రి - || తి - - - | వో - - ||

- - సీ | స స ని ద పా || ప మ పా ని ద | ప ప మా - గ రీ ||
- - యా | గ - - - య || జ్ఞ - - - - - | భో - - - - గ ||

రి స రి మ | ప ని దా నీ || సా రి స ని ద నీ | సా సా ||
- - మో - | హ - - ము || మీ - - - రి - | తి వో ||

సా ని స | రీ రి పి మ గ || రి మ రి స | రి స ని ద ప ప మ గ ||
శ్రీ త్యాగ | రా జు - ను - || క - ను ల | జూ - డ - వో - ని - ||

రి మ ప ని స | స స ని ద ప ప || ప మ పా స | ని ద ని సా ||
కు - - - భి | జా - - - ట న || వే - - ష | ము - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు చుక్కలరాయనివంటి మోము గలిగి మెరుపు వన్నెల బంగరు వలువలను గట్టి సీతమ్మ ప్రక్కనయుండగా సింహాసనస్థుడైయున్న శ్రీరామచంద్రునికి సూర్య చంద్రాది దేవతలు, మునులు కొలిచియుండెడి సమయమున గాజులు ఘల్లుమనగా మంగళహారతు లను పట్టుడని త్యాగరాజస్వామి హెచ్చరించుచున్నారు. ఇది ఉత్సవ సంప్రదాయ కీర్తనముల యందలి ఒక రచన.

సురటి - ఆది

ప. పతికి హారతీరే సీతా ! ॥ప॥

అ.ప. అతి మృదుతర సత్యభాషణునికి అఖిలాండనాధునికి సీతా ! ॥ప॥

చ. బంగరు రంగు భుజంగునిపైని చె
లంగుచును మరకతాంగుడు మెఱపు తె
లంగున మెఱయు తన యంగనతో బలు
కంగ జూచి యుప్పొంగుచు సీతా ! ॥ప॥

౨. అక్కరతో నిరుప్రక్కల నిలచి త
ళుక్కని మెఱయగ చక్కని మోమున
చుక్కలరాయని మక్కువతో సరి
ముక్కెర కదలగ గ్రక్కున సీతా ! ॥ప॥

౩. రాజ విధాకర రాజధరామర
రాజ శుకాజ విరాజులు చూడగ
రాజ మానమగు గాజులు ఘల్లన
రాజిత త్యాగరాజనుతునికి శ్రీ ! ॥ప॥

ప. - స నీ ద పా ప మ మ గ ప మ | గ రి రీ | మ గ రి స రి మ ప ని || ద ని

- ప తి కి హా ర - తి - - - | రే - - | సీ - - - తా - - - || - -

అ.ప. - మ పా ని సా రి రి రీ | మ గ రి రి స | స స ని ద ని సా -

- అ తి మృ దు త ర స | త్య - భా - ష | ణు - ని - కి - -

ప రి సా - ని ద పా - ద | మ పా - | మ గ రి స రి మ ప ని ||

అ ఖి లాం - డ - నా - ధు | ని కి - | సీ - - - తా - - - ||

స నీ ద పా ప మ మ గ ప మ | గ రి రీ | సా - - ||

ప తి కి హా ర - తీ - - - | రే - - | - - - ||

చ. - రీ - మ మ మా మ మ గ | మ ప ప స ని ద | పా మ గ రి స ||

- బం - గ రు రం గు ఖు - | జం - గు - ని - | పై ని - చె - ||

- రీ - మ మ గ రి రి స స | స ని ధ ని స | రి మ గ రి స ||

- లం - గు చు - ను మ ర క | తాం - - గు డు | మె ర - పు తె ||

రి మ ప ని ని ని నీ ని ద | ద ద ని స స ని | సా స స ||

రం గు న - మె ర యు త న | యం - - గ న - | తో బ లు ||

స ని సా రి స రి మ గ రి స | సా ని ద పా | మ గ రి స రి మ ప ని ||

కం - - గ ళా - చి - యు - | ప్పొం గు - చు | సీ - - - తా - - - ||

- స నీ ద పా ప మ మ గ ప మ | గ రి రీ | సా - - ||

- ప తి కి హా ర - తీ తీ - - | రే - - | - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమున "తామరరేకులవంటి నయనములు, కుందకుట్మలములవంటి పలువరుస కలిగిన, ఓ దైవశిఖామణీ! నా మమత లన్నియు నీపై యుంచుకొంటిని నీ కమనీయాననము తలచుచూ కరగితిని. నామనసు తెలిసియు, తెలియని వానివలె నున్నావు. భువికి వచ్చి నాకు దర్శనమిచ్చుటకు కలిపురుషుని భయమా? నీవు దేవ శిరోమణివి కావా! నన్ను రక్షింపకుండిన నీకే అపకీర్తికాదా?" అని త్యాగరాజస్వామి మధురభక్తిభావముతో స్వామిని ప్రార్థించుచున్నారు.

**రాగ లక్షణము :**

నాటకురంజి 28 వ మేళమగు హరికాంభోజి జన్యము. ప్రాచీనము. రక్తిరాగము.

ఆరోహణ : స రి గ మ ని ద ని ప ద ని స

అవరోహణ : స ని ద మ గ రి స

'గ మ ప గ రి స', 'ద ని స ద ని ప' అను ప్రయోగములు ఇందు కానవచ్చుచున్నవి.

నాటకురంజి - ఆది

ప. కువలయదళ నయన బ్రోవవే
కుందకుట్మల రదన! ॥కు॥

చ. మమత మించి నీదుపైని
మరులుకొన్న నే నెందుబోదు!

2. కమనీయాననమును దలచి నే
కరగి నిల్వజూడవేటి గుణము! ॥కు॥

3. మనసుదెలిసి నీవు నన్ను
మఱచి మఱవనట్లున్నావు! ॥కు॥

4. మహిలో కలిభయమా రావు
మహిమ లేని దైవమా నీవు! ॥కు॥

5. దేవశిరోమణి నీ వనుచును
ఏవేళ మదిని పాడుచుంటి ! ॥కు॥

6. అన్యమతము లెఱుగ శ్రీరాజన్య
భజన జేసితి మది కరగ ! ॥కు॥

7. నేను భువిని మాని నీవు ఘృణ
హీనుడనుచు పేరు రాదోయని !

8. బుద్ధినొసగి త్యాగరాజుని
వద్దనిలిచి పూజ గొనుము బాగ ! ॥కు॥

ప. - - మ మా మ గా । రి గ మ ప । గ రి సా ॥
- - కు వ ల య ¦ ద - శ - । న - య ॥

సా - - ని ధ ని ప । ధ ని సా । మ గ మా ॥
న - - - - - - - । బ్రో - - । వ - వే ॥

2. మా మ మా మ గా । మా - ప గా - మ । రి - గ సా ॥
- కు వ ల య । ద - - శ - - । న - - య ॥

సా సా రి స ని ధ ని ప । ధ ని సా । మ గ మా ॥
న - - - - - - - - । బ్రో - - । వ - వే ॥

3. మా మ దా ని సా । స స ని ద । మ మ గ స ॥
- కు వ ల య । ద - శ - । న - య - ॥

సా సా రి స ని ధ ని ప । ధ ని సా । మ గ మా ॥
న - - - - - - - - । బ్రో - - । వ - వే ॥

4. మా మ దా ని సా । స స ని ద । మ మ గ స ॥
- కు వ ల య । ద - శ - । న - య - ॥

సా ధ ని సా రి గ రి స । ధా ని స ధ ని పా । ధ ని సా ॥
న - - - - - - - । బ్రో - - - - - । వ - వే ॥

రి గ మ గ మా ని ద । ని ప ధా ని స । ని ద మ ప ||
- - కుం - ద కు - । - - ట్మ - - । ల - ర ద ||

గా - - - - - - - । సా - - । - - - - ||
న - - - - - - - । - - - । - - - - ||

చ. - - ని ద నీ సా । ని ద ప మ । ని ద మ గ ||
- - మ మ త మిం । చి - నీ - । దు - పై - ||

మా రి గ మ ప గ రి । సా ని ధ । ని ప ధ ని ||
ని మ రు లు - గొ - । న్న సే - । నె టు లో - ||

సా మ మా మ గా । రి గ మ ప । గ రి సా ||
దు కు వ ల య । ద - శ - । న - య ||

సా - - - - - - - । - - - - । - - - - ||
న - - - - - - - । - - - - । - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "దేహికి సర్వవ్యాపారములకును ప్రధానమై యుండెడి మనస్సును తల్లి ని విషయములను విటులకు నొసగినచో వానికి మా రాముని కృప ఎట్లు కల్గును!" అని చెప్పుచూ, ఇది "తన తలుపొకరింటికి తోసిపెట్టి తాకుక్కలగాయు రీతిగను, తవుడు తెచ్చుకొనటకు రంకాడబోయిన కూటి తప్పెల కోతి గొంపోయినట్లును, చెవిటికి ఉపదేశించబోయినట్లుగను ఉన్న"దని త్యాగరాజస్వామి చెప్పుచున్నారు.

నాట కురంజి - ఆది

ప మనసు విషయ నట విటుల కొసగితే
మా రాముని కృప యెటుకల్గునో మనసా ॥మ॥

అ. ప తనతలు పొకరింటికి తీసిపెట్టి
తాకుక్కలు తోలు రీతి గాదో ! ॥మ॥

చ. తవిటికి రంకాడ బోయీ కూటి
తప్పెల కోతి కొంపోయిన రీతి
చెవిటికి యుపదేశించి నటుగాదో
శ్రీత్యాగరాజనుతుని తలంచక ! ॥మ॥

ప. - - ని స రి సా | స ని ధా ని స | ధ ని పా ధ ని ||
- - మ న సు వి | ష - య - - | - - - - వ - ||

సా సా ని సా - రీ - గా - | గ మ మ గ గ రి | గా సా ||
ట వి - టు - ల - కో - | సం - - - - - - | గి తే ||

2. సా ని స రి గ మ ప గ మ రి గ | పా - ని ధ ని స రి | స ని ధ ని ప ధ ని ||
- మ న సు - - - వి - - - | ష - - య - - - | - - - - - - వ - ||

సా సా ని సా - రీ - గా - | గ మ మ గ గ రి | గా సా ||
ట వి - టు - ల - కో - | సం - - - - - | గి తే ||

3. సా ని స రి గ మా ద ని సా | ని ద ప ద ని ద మ గ | రి గ మ ప గ రి ||
- మ న సు - - వి - - | ష - - - - - - య - | - - - - - - వ ||

సా సా ని సా - రీ - గా - | గ మ మ గ గ రి | గా సా ||
ట వి - టు - ల - కో - | సం - - - - - | గి తే ||

సా మ గ మ ని దా | ని ద ని ప | దా - ని సా ||
- మా - రా - - | ము - ని - | కృ - - వ ||

సా ని దా ప దా | ని ప ని ద మా - గ | రి రి సా ||
- ఎ టు క - | ల్గు - - - నో - - | మ న సా ||

- - ని స రి సా | - - - - | - - - - ||
- - మ న సు - | - - - - - | - - - - - ||

అ. ప. - - మ గ సా మ గ | మా ని ద | ని ద ని ప ||
- - త న త ల్లు - | పో క - | రిం - - - ||

దా - ని సా - ని సా - - | సా - ని దా - ని | సా సా ||
టి - - కి - - తీ - - | సి - - పె - - | - ట్టి ||

- - ని స రీ సా | స ని ని ద | ని ప ద ని ||
- - తా - కు - | క్క - - - | ల - - - ||

సా ని ద ప ద ని స ని ద | మా మ గ | రి గ మ ప గ రి ||
- తో - - - - - - - - | లు రీ - | - - - - - - - ||

సా ని స రి సా | - - - - | - - - - ||
తి మ న సు - | - - - - | - - - - ||

చ. - - ని స రి గ మ ప గ మ రీ | సా - ని ధా ని స | ధ ని ఫా ధ ని ||
- - త ఐ టి - - - కి - - | - - - రం - - | - - - కా - ||

సా సా ని సా - రీ - గా - | గ మ మ గ గ రి | గా - - ||
- ద - - - లో - - - | యి - - - - - - | కూ - - ||

సా సా ని సా - రీ - గా - | స ని ధా ని స | ధ ని ఫా ధా ||
టి త - - - ప్పె - ల - | కో - - - - | తి - - కొం ||

ధా సా ని సా - రీ - గా - | గా మ గ గా మ గ | గా మ గ గా మ గ ||
- పో - - - యి - న - | రీ - - - - - - | తి - - - - - - ||

మా మ గ సా మ గ | మా ని ద | ని ద ని ప ||
- చె వి టి కి - | వు ప - | దే - - - ||

దా - ని సా - ని సా స ని దా ని స | ద ని పా దా - ని | సా సా ||
శం - - - - - చి - - న - - | టు - - కా - - | - దో ||

సా నిసరి సా | సనినిద | నిపదని ||
- (శ్రీ) - త్యా - | గ - - - | రా - - - ||

సా నిదపదనిసనిద | మామగ | రిగమపగరి ||
జను - తు - ని - - - | త లం - | - - చ - - - ||

సా నిసరీసా | - - - - | - - - - ||
క మ న సు - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు దేహధారణమునకు కావలసిన అన్నపానాదులను యిచ్చెడి అన్నపూర్ణాంబికాసహితుడవగు నిన్ను అన్యులగు దైవములందరును కొనియాడుచూ, వినుతించుచుందురు. చిన్నతనము నుండియు నిన్ను సేవించుచూ, నీపదభక్తి చింతనాలోలుడనై యున్నానుగదా ! నాయందు కృపజేసి, అన్యునిగా చూడక నీమోము చూపరాదా ! మదనసుకుమారుడవు, మాధవ మనోహరుడవునగు నాదమయ ప్రాణుడవు, పంచభూతములచేత నుతియింపబడెడివాడవునగు ఓ ఓధవనేశా ! నాకు బోధసేయవే ! సంగీతానందరూపా ! పరాత్పరా !" అని అయ్యవారు పరమ శివుని ప్రార్థించుచున్నారు.

ఇదియు ప్రక్షిప్తములై యుండి యిటీవల బయలుపడిన కీర్తనములలో నొకటి, ఇందలి రాగ భావములు మనోజ్ఞములు ఇది "నాద తనుమనిశం" మొదలగు కృతిరత్నములు చెప్పుటకు పూర్వమే, అయ్యవారు చెప్పుకొనినట్లు తోచుచున్నది.

నాట కురంజి - ఆది

ప ఓధవనేశ్వర పరాత్పర శంకర
బోధ సేయవే సంగీతానంద ! ॥ఓ॥

అ. ప. నాదమయ ప్రాణ నత భూతగణ
మదన సుకుమార మాధవ మనోహర ! ॥ఓ॥

చ. అన్నపానాది అంశరూపయగు
అన్నపూర్ణాంబికా సహితుడవట
అన్యదైవములు అతిగారవమున
నిన్నుగొలుతురట నీలకంఠశివ

మధ్యమకాలం

చిన్ననాటి నుండియు నిన్నే చింతించు చుంటిని గాదా
మున్ను నిన్ను నేకోరిన నామొఱ వినరాదా నీకు
అన్యుడనా భిన్నము సేయకను కన్నులకగపడరాదా వాదా
విన్నపమును విని మోమును చూపింపవలె త్యాగరాజ పాలక ! ॥ఓ॥

ప. స స స స ని ని ద ని ప | దా ని ద | మ గ మ ప గ రి సా ||
ఓ ధ వ నే - - - శ ప | రా త్ప ర | శం - - - క - ర ||

- స స స ని ని ధ ని సా | సా మ గ మ | - ద ని స ద ని ద ||
- బో ధ సే - - - య వే | సం గీ - - | - తా - - నం - - ||

2. ద ని స మా గ సా స ని ద ని స రి ని స | ని ద ప ద ని ద |
ద - ఓ - ధ వ నే - - - శ - ప - | రా - - - త్ప ర |

మ గ మ ప గ రి సా ||
శం - - - క - ర ||

- స స స ని ని ధ ని సా | మ గ మా ని ద నీ | సా రి స ని ద నీ ని ద ప ||
- బో ధ సే - - - య వే | సం - - గీ - - | తా - - - - నం - - ద ||

ద ని స సి స స ని ని ద నీ | సా - - | - - - - ||
- - ఓ ధ వ నే - - - - | శ - - | - - - - ||

అ. ప. - స స స ని ని ద దా స ని ని ప దా | - గ మా ని దా | ని స సా ||
- నా ద మ - య - ప్రా - - - - ణ | - న త భూ - | త గ ణ ||

- ద ని సా స రి ని స ని ద ద ప దా | ని స ని ద మ గ | సా మ గ మ ద ||
- మ ద న సు - కు - మా - - - ర | మా - - - ధ వ | మ నో - - హ ||

ని స స రి గ మ ప గ మ రి స | ని ద ని స రి స ని ద | ని ప ద ని దా ||
ర నా ద మ - య - ప్రా - - ణ | న - త - భూ - - - | త - గ - ణ ||

- గ మ దా ద ని సా రి స ని ద ని ప ద ని | సా ని ద మ గ |
- మ ద న సు - కు - - మా - - ర - - | మా ధ - వ - |

సా మ గ మ ద ||
మ నో - - హా ||

ని స స స స ని ని ద ని | సా - - | - - - - ||
ర ఓ ధ వ శే - - - - | శ - - | - - - - ||

చ. - మ మ మా మ గ గ రి గా | గ రి గా మ మ ప | గ మ రి స ప ||
- అ న్న పా నా - - - ది | అం - - శ యా - | - - వ య గు ||

- స స స ని ని ధ ధ ని ఫ | ధా ని స | రి గ మ మ
- అ న్న పూ - - ర్ణాం - బి - | కా స హి | తు డ వ ట

- స స స ని ని ధ నీ ధ ఫ ధా | మ గ మా ని ద | ని ని స స ||
- అ న్య దై - - - వ ము - లు | అ - తి గా - | ర వ ము న ||

- ద ని సా స రి ని స ని ద ద ప దా | ని స ని ద మ గ | సా మ గ మా ని ద ||
- ని - న్ను గొ - లు - తు - ర - ట | నీ - - - లకం | - శ - శి వ - ||

రి మ గ సా స స ని ధ ఫ ధ ని సా | ద ని సా మ గ మా
చి - న్న నా ట నుం - డి యు ని - న్నే | చిం - తిం చు చు నుం

ని ద ప ద నీ ||
టి ని గా - దా ||

మ గ మ ని ద ని సా స ని ద ని సా |
ము - న్ను ని - న్ను నే కో - - రి న |

ని స రి గ మ ప గ రి | సా ని ద నీ ||
నా - మొ ర వి న రా - | దా నీ - కు ||

సా రి స సి సి స ని దా ని ద ప ద |
అ న్య్వ ద వా ళి న్న ము సే య క న ను |

గ మ ద ని స ని ద మ | గ రి గా మ ప మా ||
క - న్ను ల క గ ప డ | రా - దా వా - దా ||

సా స ని ద ని ద ప ద ని స ని సా |
వి న్న వ ము ను వి ని మో - ము ను చూ |

సా మ గ సా ని ద | - మ గ రి గ మ ద ని ||
పిం ప వె ళ్ళ్యా గ రా | - ఇ వ రి పా - ల క ||

- స స స స ని ని ద సి | సా - - | ||
- ం ధ వ సే - - - - | య - - |

**అవతారిక :**

ఈ కీర్తనయందు "నీవుతప్ప ఇతరదైవములను నేనెరుగనని, వినయముతో, భక్తితో ప్రేమతో నిన్ను నేను కొనియాడుచుండగా నాయెడ దయజూపవేల?" అని త్యాగరాజస్వామి శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

**రాగ లక్షణము :**

కోకిలధ్వని 28 వ మేళమగు హరికాంభోజి జన్యము.

ఆరోహణ : స రి గ మ ద ని ద స

అవరోహణ : స ని ద ని ప మ గ రి స

ఇందు త్యాగరాజస్వామివారి కీర్తనలు తప్ప ఇతర వాగ్గేయకారుల రచనలు కాన వచ్చుట లేదు ఇదియును అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటి కావచ్చును.

కోకిల ధ్వని - ఆది

ప. కొనియాడే నాయెడ దయవెలకు
కొనియాడేవుసుమీ రామ నిను ! ॥కొ॥

అ. ప. అనయము నీ సొగసునుగని పొంగుచు
నంతరమున నతిప్రేమతో నిను ! ॥కొ॥

చ. వింత వింత మతములలో జొలబడి
వెతజెందగ లేదని నీమనసున
కింతతెలిసి త్యాగరాజసన్నుత
ఏవేళను నీశుభ చరితంబును ! ॥కొ॥

ప. ద ని ని ద దా సా సా | స ని నీ స ని నీ | ని ద దా ద ని ప మ ||
కొ నియా - - దే నా | యె - డ ద - య | వె - ల కు - - - ||

ప మ మ గ గ రి సా స స | స రి గా రి గ మా | మా రి గ మా ||
కొ నియా - - - దే వుసు | మీ - - - - - | రా - - మా ||

2. ద ని ని ద దా సా సా | స రి గా గ మ రీ | స ని ద ని పా - మ ||
కొ నియా - - దే నా | యె - డ ద - య | వె - ల - కు - - ||

ప మ మ గ గ రి సా స స | స రి గా రి గ మా | మా రి గ మా ||
కొ నియా - - - దే వు సు | మీ - - - - - | రా - - మా ||

ద ని ని ద దా సా - - | - - - - | - - - - ||
కొ నియా - - దే - - | - - - - | - - - - ||

అ. ప. ద ని ని ద దా స రి రి స | స రి గా రి గ మా | గా గ రి స స ||
అ న య - ము నీ - సొ గ | సు - ను గ - ని | పొం - - గు చు ||

స ని ద ని ద ని పా మ గ | మ గ గ రి సా | స రి గా గ రి గ మ ||
అం - త ర ము - న న రి | ప్రే - - - - | మ - తో ని - ను - ||

ద ని ని ద దా సా - - | - - - - | - - - - ||
కొ నియా - - దే - - | - - - - | - - - - ||

చ. పా పా ప మ గా మా ద ని | ద స స ని ని ద | పా ప మ గా గ రి ||
విం త విం - - త మ - | త ము ల - లో - | కొ - ర బ డి - ||

పా ప మ గా గ రి సా స ద సా | స రి గా రి గ మా | దా ద ని ప మ ||
వె త - తెం - - ద గ - లే | ద - ని నీ - - | మ న - ము న ||

మ ని ని ద దా స రి రి స | స రి గా రి గ మా | గా గ రి సా ||
ఘం - త - తె లి సి త్యా - | గ - - రా - - | జ ను - త ||

స ని ద ని ద ని పా మ గ | మ గ గ రి సా | స రి గా గ రి గ మ ||
ఏ - వే - ళ - ను నీ - | శు భ చ - రి | త - ము ను - - - ||

ద ని ని ద దా సా - - | - - - - | - - - - ||
కొ ని యా - - డే - - | - - - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "నేను తొలి జన్మలయందు చేసిన పూజాఫలమెట్లున్నదో అట్లు జరుగును గాని పరమాత్ముడవైన నిన్నే మనుకొనినను ఏమిఫలము ? జగన్నాటకమునందు నేను భక్తుని వేషము వేయునప్పుడు 'వర్ణకాలమేమో!' అని పుణ్యఫలములకు వెలకట్టి తీసుకొనగలమా" అని త్యాగరాజస్వామి చింతించుచున్నారు.

కోకిల ధ్వని - ఆది

ప. తొలి నేను చేసిన పూజాఫల మీలాగే ఓ మనసా ! ||తొ||

అ.ప. వెలవేసి తీయగ వచ్చునా వెతదీరునా మనసారగ ! ||తొ||

చ. పరమాత్మ నీ వాయాసపడ పనిలేదురా కరుణాకర
వరభక్త వేషము వేయువేళ వర్జ్యకాలమేమొ త్యాగరాజనుత ! ||తొ||

ప. స రీ - గా - మ | దా - ని | పా - ప ప ||
తొ లి - నే - ను | జే - సి | న - పూ - ||

2. మ గ రి మ గ రి స రీ - గా - మ | ద సా స ని | ద ని పా ప ప ||
- - - జా - - తొ లి - నే - ను | జే - సి - | - - న పూ - ||

మ గ రి మ గ రి స రీ - గా - మ | రీ - మ గ | గ రి సా స ||
- - - జా - - ఫ ల - మీ - - | లా - గే - | - - ట మ ||

3. సా ధ సా - ప రీ - గా - మ | మ స స ని ని ద స | - స ని ద ని ప ప ||
- న సా - తొ లి - నే - ను | జే - - - - - - సి | - న - - - పూ - ||

మ గ రి మ గ రి స రీ - గా - మ | రీ - మ గ | గ రి సా స ||
- - - జా - - ఫ ల - మీ - - | లా - గే - | - - ట మ ||

సా ధ సా - స రీ - గా - మ | దా - ద ని | పా - - ||
- న సా - తొ లి - నే - ను | జే - సి - | న - - ||

అ. ప. - - - మ ని ని ద ద ద | సా - రి గ | మ గా రి ||
- - - వె ల వే - - సి | తీ - య - | గ వ చ్చు ||

మ గ రి సా - స స స ని ద ని | పా - స ని | ద ని పా ప ప ||
వా - - - - వె త లీ - - రు | నా - మ - | న - సా ర - ||

మ గ రి మ గ రి స రీ - గా - మ | దా - ద ని | పా - - ||
గ - - - - - తొ లి - నే - ను | జే - స - | న - - ||

చ. - - - ప ప పా ద | మా - గ | మ దా ని ||
- - - ప ర మా త్మ | నీ - వా | - యా స ||

ద పా దా - స స స ని ద ని | పా - స ని | ద ని పా ప ||
వ - డ - వ ని లే - - డు | రా - క - | రు - ణా క ||

మ గ రి మ గ రి మ ని ని ద ద ద | సా - రి గ | మ గా రి ||
ర - - - - - వ ర ళ - - క్ష | వే - ష - | ము వే యు ||

మ గ రి పా - స స స ని ద ని | పా - పా - స ని | ద ని పా ప ప ||
వే - - శ - వ ర్జ కా - - లి | మే - మొ - క్కా - | గ - రా జ - ||

మ గ రి మ గ రి స రి - గా - మ | దా - ద ని | పా - - ||
ను - - త - - తొ లి - నే - ను | చే - సి - | న - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు నారాయణియు, రమాపతి సోదరియు, కాత్యాయనియునగు అమ్మవారిని తనయందు కరుణజూపుమని త్యాగరాజస్వామి వేడుకొనుచున్నారు.

రాగ లక్షణము :

సింధుకన్నడ 28 వ మేళమగు హరికాంభోజి జన్యము.

ఆరోహణ : స మ గ మ రి గ మ ప స

అవరోహణ : స ని ద ప మ గ రి స

ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు కానవచ్చుటలేదు. కనుక ఇదియు అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటి యనుకొనవచ్చును.

సింధుకన్నడ - ఆది

ప. నన్నుగన్న తల్లి నాభాగ్యమా
నారాయణి ధర్మాంబికే ॥న॥

అ. ప. కనకాంగి రమాపతి సోదరి
కరుణింపవే కాత్యాయని ! ॥న॥

చ. కావు కావు మని మొఱ బెట్టగా
కరుగదేమి మది కమల లోచన
నీవుబ్రోవకున్న యెవరు బ్రోతురు స
దా వరం బొసగు త్యాగరాజనుత ! ॥న॥

ప. - - - స స మ గా గ మ । గ రి గా - గ మ । పా ప మ గా గ మ ॥
- - - న న్ను - గ న్న - । త - ల్లి - నా - । భా - - - గ్య - ॥

రి - సా స ని ని ధ ని । పా సా । - స మ మ ॥
మా - నా రా - - - య । ణి ధ । - ర్మాం - బి ॥

మ గ గ రి రి స స మ గా గ మ । గ రి గా - గ మ । పా ప మ గా గ మ ॥
కే - - - - న న్ను - గ న్న । త - ల్లి - నా - । భా - - - గ్య - ॥

రి - - - - - - । సా - - । - - - - ॥
మా - - - - - - । - - - । - - - - ॥

అ. ప. - - - ద ప సా స । స గా గ । రి రి గ మా గ ॥
- - - క న కాం గి । ర మా ప । తి సో - - ద ॥

రి - స స స ని ని ద । ద పా సా - ని ద । దా ప మ గా గ రి ॥
రి - క రు ణిం - - చ । వే - - - కా - । - త్యా - - య - ॥

మ గ రి సా - స స మ గా గ మ । గ రి గా - గ మ । పా ప మ గా గ మ ॥
ని - - - - న న్ను - గ న్న - । త - ల్లి - నా - । - భా - - గ్య - ॥

రి - - - - - - । సా - - । - - - - ॥
మా - - - - - - । - - - । - - - - ॥

చ. - - - ప ప పా ప । ద పా సా - స ద । ని ని ద దా ద ప ॥
- - - కా వు కా వు । మ ని నే - మొ ర । ర బె - - ట్ట - ॥

మా - ద ప సా స ద స ని ని ద । ప మ మ గ గ రి స ప । మ మ గ గా మ ॥
గా - క రు గ దే - - - మి - । మ - ది - - - క మ । ల లో - - చ ॥

12)



పా - ద ప సా స | స గా మ మ | గా రి గ మా గా ||
ని - నీ వు బ్రో వ | కుం టె ఎ వ | రు బ్రో - - తు ||

రీ - స స స ని నీ ద | ద పా సా - ని ద | దా ప మ గా గ రి ||
రు - స దా వ - ర మొ | నం - గే - త్యా - | గ రా - - జ - ||

మ గ రి సా - స స మ గా గ మ | గ రీ గా - గ మ | పా ప మ గా గ మ ||
ను - - త - న న్ను - గ న్న - | త - ల్లి - నా - | - భా - - గ్య - ||

రీ - - - - - - | సా - - | - - - - ||
మా - - - - - - | - - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు బ్రహ్మను, గజేంద్రుని రక్షించిన పరమాత్మని మహిమలను కొనియాడుచూ "నిజమైన నీ లీలలను తెలిసిన వారిని నీవు పెదమార్గములకు త్రిప్పగలవా ? శృతిశాస్త్రపురాణాదులను సృష్టించి ఆరు మతములను వెలయించి, ధనవంతులైన వారలను కుమతులను చేసి, జగన్నాటకమును ఆడించుచున్నావు కదా !" అని రామ చంద్రుని త్యాగరాజ స్వామి కొనియాడుచున్నారు.

రాగ లక్షణము :

ఉమాభరణం 28 వ మేళమగు హరి కాంభోజి జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ద నిస

అవరోహణ : స ని ప మ రి గ మ రి స

ఇది రక్తిరాగము. ఈ రాగమునందితరుల రచనలు కాన వచ్చుట లేదు. ఇదియు అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటి యని అనుకొనవచ్చును.

ఉమాభరణం - ఆది

ప. నిజ మర్మములను దెలిసిన వారిని
నీవలయించే దేమొకో రామ ! ॥ని॥

అ. ప. అజగజ రక్షక గజ చర్మాంబ
రాది దేవ భేదములను లీల కల్గ జేసిన ! ॥ని॥

చ. శృతి శాస్త్రపురాణ విద్యాది షణ్
మతనిష్ఠుల నామ వరాదుల
క్షితిపతులన్ ఇలగుమతులుగా జేసిన
క్షేమ త్యాగరాజనుత శ్రీమనోహర ! ॥ని॥

GIFT BOOK

రి గా మ పా ద ద ప ద ని ద | ని సని ప మా | రి గ మ రి స
ని జ మ - ర్మ ము ల - ను - | - తె లి సి న | వా రి - ని

- గ మా రి సా సా - రి స ని ధా | ధ ని స రి రి గ మ |
- నీ - వ ల యిం - - ని - - | దే - - - మొ కో - |

ప మ గ మ రి స ని స ||
- - - - రా - మ - || ||ని||

అ. ప. - మ పా ద ని సా - ని స స | రి గ మ రి | సా - రి స ని ప ||
- అ జ గ జ ర - - శు క | గ - జ చ | ర్మం - - బ - రా ||

దా - ని సా - ని పా ప మ రి | రి - గ మ పా మ | గ మ రి స ని సా ||
ఆ - ది దే - వ భే ద ము ల | లీ - ల క - ల్ల | జే - - సి - న ||

2. దా - ని సా రి గ రి స స ని ద ని ప మ గ మ | రి - గ మా ప ద ప మ |
ఆ - ది దే - - - వ భే - - - ద ము ల - | లీ - ల క - - ల్ల - |

గ మ రి స ని సా ||
జే - - సి - న || ||ని||

చ. - ప పా పా - ప మ రి గ మ ప మ | రి రి సా - రి | స ని ధ ధ ని స
- శృ తి శా - స్త్ర - పు రా - - - | ణ వి దా - - | ది - - షు - ణ్

- రి గా మ పా ద ద పా ద ని ద ని | స స ని ప మ రి | గ మ పా ||
- మ తి ని - ష్ఠు ల నా - - - - | మ ప - రా - - | - ము ల ||

- మ పా ద ని సా - ని స స | - రి గా మ రి | సా - రి స ని పా ||
- శి తి ష తు లన్ - - యు ల | - కు మ తు ల | జే - - సి - న ||

1. దా - ని సా - ని పా ప మ రీ | రీ - గ మ పా మ | గ మ రీ రి స ని స ||
షే - మ త్యా - గ రా జ ను త | శ్రీ - - మ నో - | హ - ర రా - మ - ||

2. దా - ని సా రి గ రి స స ని ద ని ప మ గ మ | రీ - గ మా ప ద ప మ
షే - మ త్యా - - గ - రా - - - జ ను - త | శ్రీ - మ నో - - హా -

గ మ రీ స ని సా ||
రా - - రా - మ ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "కొలువుకూటమునందు సభ తీరి యున్న శ్రీరామచంద్రుని వైభవమును ఊహించుకొనుచూ, నృత్యగానములతో ఆనందించుచూ సన్నిహితులగు వారితో ఆ స్వామి పలుకుచున్న పలుకులను తలచుకొనుచూ, కండ చక్కెరనుబోలు ఆవాక్కులను విని ఆనందించు"డని త్యాగరాజస్వామి చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

నవరసకన్నడ 28 వ మేళమగు హరికాంభోజి జన్యము.

ఆరోహణ : స గ మ ప స

అవరోహణ : స ని ద మ గ రి స

ఇది రక్తిరాగము. దీని యందు ఇతర వాగ్గేయకారుల రచనలు కానవచ్చుట లేదు. ఇదియు, అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటి యనుకొనవచ్చును.

నవరస కన్నడ - ఆది

ప. పలుకు కండ చక్కెరను గేరువే వనితులార చూడరే ! ॥ప॥

అ. ప. కొలువు కూటమునను కొలుచువారిని
బిలిచి దాశరథి ప్రేమ మీ.అపలికే ! ॥ప॥

చ. సురల కామినీ మణుల గాన మా
దరణ నాలకించుచు శృంగా
ర వార రమణులాడ జూచి
సరస త్యాగరాజ వరునితో బొగడే ! ॥ప॥

ప. - - - స గా మ పా ప | సా - స ని | - ద మా గ ||
- - - వ లు కు కం డ | చ - క్కె ర | - ను గే రు ||

2. రి మ గ రి స స గా మ పా ప | రి సా స ని | - ద మా గ ||
నే - - - - వ లు కు కం డ | చ - క్కె ర | - ను గే రు ||

3. రి మ గ రి స స గా మ పా ప | స గ రి మ గ రి స ని | - ద మా గ ||
నే - - - - వ లు కు కం డ | చ - - - - - క్కె ర | - ను గే రు ||

రి మ గ రి స స గా మ మ గ గ రి స | స ధ స ని ని ధ మ ప | సా - - ||
నే - - - - ఫ ణ తు లా - - - ర | చూ - - - - - డ - | రే - - ||

స గ రి మ గ రి స గా మ పా ప | రి సా ని ద | - మ పా ప ||
- - - - - - - వ లు కు కం డ | చ - క్కె ర | - ను గే రు ||

సా ||
నే | |

అ. ప. - - - ప పా ప సా స | రి గా మా - గ మ | గ రి సా స ని ||
- - - కొ లు వు కూ ట | ము న ను - కొ లు | చు - వా రి - ||

2. ని ద దా ప పా ప సా స | రి గా మ ప మ గ మ | గ రి సా స ని ||
ని - - కొ లు వు కూ ట | ము న ను - - కొ లు | చు - వా రి - ||

ని ద దా ప పా ప సా స | ని సా రి ని ని ద | ప మా మ గ ||
ని - - పి ల చి దా శ | ర - థీ - ప్రే - | మ మీ ర - ||

రి మ గ రి స స గా మ పా ప | రి సా ని ద | - మ పా ప ||
వ - లి - కే వ లు కు కం డ | చ - క్కె ర | - ను గే రు ||

సా - - - - - - | - - - - | - - - - ||
నే - - - - - - | - - - - | - - - - ||

చ. - - - ప పా ప సా స | స ద స ని ని ని ద | ద మా మ గ ||
- - - సు ర ల కా మి | నీ - - - - - మ ణు | ల గా న - ||

రి మ గ రి స స గా మ మ గ గ రి | సా - స ని | సా పా ||
మా - - - - - ద ర ణ నా - - ల | కిం - చు - | చు ళ్ళం ||

- - - పా ప సా - స | రి గా మా - గ మ | గ రి సా స ని ||
- - - గా ర వా - ర | ర మ ణు - లా - | డ - జూ - - ||

ని ద దా ప పా ప సా స | ని సా రి ని ని ద | ద మా గ ||
చి - - స ర స త్యా గ | రా - జ - వరు | ని తో బో ||

రి మ గ రి స స గా మ పా ప | రి సా ని ద | - మ పా ప ||
గ - దే - - వ లు కు కం డ | చ - క్కె ర | - ను గే రు ||

సా - - - - - - - | - - - - - | - - - - - ||
నే - - - - - - - | - - - - - | - - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "ఎచట చూచినను, ఏది వినినను, నీవే, నీనామమే తోచుచున్నది. కనులకు నీ సొగసు ఎంతో కమ్మనై తోచుచున్నది. ఓ భానువంశ తిలకా ! నిను వినా నామదెందు నిలవదు. శ్రీహరీ !" అని భక్తిపారవశ్యమున త్యాగరాజస్వామి చెప్పుకొనుచున్నారు. ఎంతో భక్తితత్పరతతో గానము చేసికొనవలసిన యీ రచనను వాద్య సంగీతము నందు నిపుణులైన విద్వాంసులు, ముఖ్యముగా వైణికులు, లయ విన్యాసములను చొప్పించి కీర్తనభావమును పూర్తిగా అభావము చేసినారు. 'నినువినా' అనుమాటను వదలి, నామదెందు నిలువదే' అను వాక్యార్థమువలె నిలకడలేని సంచారములతో నింపివైచినారు.

## నవరస కన్నడ - రూపకం

ప. నినువినా నామదెందు నిలువదే శ్రీహరి హరి ! ॥ని॥

అ. ప. కనులకు నీ సొగసెంతో కమ్మీయున్నది గనుక ! ॥ని॥

చ. నీదు కథలు వీనులందు నిండియున్నది<br>
శ్రీదనామము నోట చెలగి యున్నది గనుక ! ॥ని॥

2. నేను ఎచట జూచినను నీవై యున్నది<br>
భానువంశ తిలక నీదు భక్తుడనుచు పేరుగనుక ! ॥ని॥

3. కపటమౌ మాటలెల్ల కమ్మనైనది<br>
తపము యోగఫలము నీవే త్యాగరాజసన్నుత ! ॥ని॥

ప. సస | గ గా మ గ గా || మ రి రి మ | గ సా స ||
నిను | వి నా - - - || - - నా - | మ దెం దు ||

2. సస | గ గ మ ప మ మ గ || గ రి రి మ | గ సా స ||
నిను | వి నా - - - - - || - - నా - | మ దెం దు ||

3. సస | గ గ మ మ ప ప ద || ద మ రి మ | గ సా స ||
నిను | వి నా - - - - - || - - నా - | మ దెం దు ||

4. సస | గ గ మ ప స ని ద || మ గ రి మ | గ సా స ||
నిను | వి నా - - - - - || - - నా - | మ దెం దు ||

1. ప ప | స స ద స ని ని || ని ద ద | మ గ రి మ గ రి ||
నిలు | వ జే - - - - || ది - - | హా రి హా - రి - ||

2. ప ప | స ని స రి ని || ని ద ద | మ గ రి మ గ రి ||
నిలు | వ దే - - - || ది - - | హా రి హా - రి - ||

అ. ప. ప ప | స స ని సా || సా గ రి | గా మా ||
కను | ల కు - నీ || సొ గ - | సెం తో ||

మ గ గ | గ రి సా స ని || ని ద ద | మ మ గ గ రి సా ||
గ్ర - - | మ్మి - యు న్న - || ది - - | - క - ను - క ||

చ. - ప | ప ప స స || స ద స ని | ని ని ద ద ద ||
- నే | ను ఎ చ ట || చూ - - - | చి న - - ను ||

మ గ | మ ప స స || స ద స ని | ద ద మా ||
- సి | వే నై - - || యు - - - | - న్న ది ||

- గ । మ మ గ గ రి స ॥ గ గ రి । మా - - ॥
- నీ । వే రైు - - - - ॥ యు న్న - । ది - - ॥

- ప । ప సా స ॥ రి గ । మ మ గ గ రి స ॥
- భా । ను వం శ ॥ తి ల । క నీ - - - దు ॥

సా రి ద । ని ని ద ద మ ॥ మ గ గా । గ రి రి మ గ రి సా ॥
శ - - । క్షు డ - ను చు ॥ పే - - । రు - గ - ను - శ ॥

స న । గ గా మ గ గా ॥ మ రి రి మ । గ సా స ॥
ని ను । వి నా - - - ॥ - - నా - । మ రెం దు ॥

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "తామస, రాజస గుణములు గలవారికి దూరముగ నుండు వాడును, సముద్రమునకు సేతువును కట్టినవాడును, శ్రీ రమణీలోలుడును, మరకతమణి నిభమగు దేహము గలవాడును, అహల్యాశాప విమోచనమును చేసినవాడును, శంకరప్రభృతులగు దేవతలచే స్తుతింపబడువాడును, అగు శ్రీరామచంద్రుని, అవధులులేని సుఖమునిచ్చు వా"డని త్యాగరాజస్వామి కొనియాడుచున్నారు.

రాగ లక్షణము :

రవి చంద్రిక 28వ మేళమగు హరికాంభోజి జన్యము.

ఆరోహణ : స రి గ మ ద స

అవరోహణ : స ని ద మ గ రి స

పంచమ వర్జ్యమగు యీ రక్తి రాగమున ఇతరుల రచనలు కానవచ్చుటలేదు. ఇదియు అయ్యవారు సృష్టించిన రాగమేననుటలో సందేహము లేదు.

రవి చంద్రిక - ఆది

ప. నిరవధి సుఖద నిర్మలరూప నిర్జిత ముని శాప ! ॥ని॥

అ. ప. శరధి బంధనత సంక్రందన
శంకరాది గీయమాను సాధు మానస సదన ! ॥ని॥

చ. మామవ మరకత మణి నిభ దేహ
శ్రీ రమణీ లోల శ్రిత జన పాల
భీమ పరాక్రమ భీమకరార్చిత
తామస రాజస మానవ దూర త్యాగరాజ వినుత చరణ ! ॥ని॥

స రి గ మ రి స రి గ మ గ | రి గ మ గ రి గ | రి గ రి స ని
ని ర వ ధి సు ఖ దా - - - | ని - - - ర్మ ల | రూ ప - - -

స రి గ మ ద ని ని ద మా మ గ గ రి | సా - - స ని ద మ గ రి స ని ||
ని - - - ర్జి త ము - ని శా - - - | ప - - - - - - - - - - - - ||

అ. ప. - ద నీ ద సా సా స ని సా | - రి రి రి | స రి గా రి రి
- శ ర ధి బం ధ - - న | - న త సం | క్రం - - ద న

స గ రి స ని రి స ని ద ని ద మ ద ని స రి | సా - ని ని ద ద మ |
శం - - క రా - - ది గీ - - య మా - - న | సా - ధు మా - న స |

మ గ గ రి గ రి స ని ||
స - ద - న - - - ||

స రి గ మ రి స రి గ మ గ | రి - | సా - - ||
ని ర వ ధి సు ఖ దా - - - | - - | - - - ||

చ. - మా - మ మా మ గ గ రి స రి గా | - మ దా మ గా | రి గ మ గ గ రి సా ||
- మా - మ వ మ - ర - క - త | - మ ణి ని భ | దే - - - - - హ ||

సా స సా - స ని ని ధ స స | - స రి గ మా | ద స ని ద మా ||
శ్రీ ర మ - ణి - - - లో ల | - శ్రి త జ న | పా - ల - - ||

సా స సా - స ని ని ద స స | - రి రి రీ - | స రి గా రి రి ||
క్షీ మ ప - రా - - - క్ర మ | - ధీ మ త - | రా - - ర్చి త ||

స గ రి స ని రి స ని ద ని ద మ ద ని స రి |
శా - మ ప రా - జ న మా - న వ దూ - - ర |

సా - ని ని ద ద మ । మ గ గ రి గ రి స ని ॥
త్యా - గ రా - - జ । వి ను త - చ ర ణా - ॥

స రి గ మ రి స రి గ మ గ । రీ - - । సా - - ॥
ని ర వ ధి సు ఖ దా - - - । - - - । - - - ॥

చిట్టస్వరము :

అవతారిక :

ఈ కీర్తనమునందు 'మన్మథునికి కన్నతండ్రివైన ఓ శ్రీరామచంద్రా! జగములన్నిటిని ఏకసూత్రమున బంధించి సూత్రధారుడవై ఆడించుచున్నావు. ఇది తెలిసిన వారికి విచారమేల? నీవు సద్భక్త మందారుడవు కదా!' అని అయ్యవారు జగన్నాటక సూత్రధారియు, సాకేత రాజకుమారుడునునగు శ్రీరామచంద్రుని కీర్తించుచున్నారు.

రవి చంద్రిక - ఆది

ప. మాకేలరా విచారము
మరుగన్న శ్రీరామచంద్ర ! ॥మా॥

అ. ప. సాకేత రాజకుమార
సద్భక్తమందార శ్రీకర ! ॥మా॥

చ. జతగూర్చి నాటక సూత్రమును
జగమెల్ల మెచ్చగ కరమునిడి
గతి తప్ప కాడించేవు సుమ్మీ
నత త్యాగరాజ గిరీశ వినుత ! ॥మా॥

ప. - - - మా గా మ | గా - గ రి | రి మ గ రి స ||
- - - మా కే ల | రా - వి - | - - చా - - ||

2. గా - మా ద మ మ | గా - గ రి | రి మ గ రి స రి ||
ము - మా కే - ల | రా - వి - | - - చా - - ర ||

3. గా - మా ద మ మ | గా - రి గ | మ గ గ రి స రి ||
ము - మా కే - ల | రా - వి - | - - చా - - ర ||

4. గా - మా దా ని | ని ద దా మ గ | రి మ గ రి స రి |
ము - మా కే ల | రా - - వి - | - - చా - - ర |

గా - మ గ మా దా ని | ని ద దా స | - స సా ||
ము - మ - రు గ న్న | శ్రీ - - రా | - మ చం ||

5. స స ని ద దా మా దా ని | ని ద దా మ గ | రి మ గ రి స రి ||
ద్రా - - - - మా కే ల | రా - - వి - | - - చా - - ర ||

గా - మ గ మా దా ని ద | సా - రి గ | మ గ గ రి సా ||
ము - మ - రు గ న్న - | శ్రీ - రా - | - - మ - చం ||

స స ని ద దా మా దా ని | ని ద దా మ గ | రి మ గ రి స రి ||
ద్రా - - - - మా కే ల | రా - - వి - | - - - చా - ర ||

గా - - - - - - - | సా - - | - - - - ||
ము - - - - - - - | - - - | - - - - ||

6. ప. - - - ద ని ని ద దా ద | సా - రి గ | మ గా రి ||
- - - స్వా - కే - - త | రా - జ - | - కు - ||

మ గ రి సా - సా : ని నీ ద | ద మా దా - స | - స ని ని ద ||
మా - - ర - స ద్భ - - క్తి | మం - చా - ర | - శ్రీ - - క ||

మ గ రి స రి గ మా దా ని | ని ద దా మ గ | రి మ గ రి సా రి ||
ర - - - - - మా కే ల | రా - - వి - | - - చా - - ర ||

గా - - - - - - - | సా - - | - - - - ||
ము - - - - - - - | - - - | - - - - ||

చ. - - - మ మ మా మ | మ గ గా గ | మ దా స ని ||
- - - జ త గూ ర్చి | నా - - ట | క సూ త్ర - ||

ని ద దా ద స ని ని ద ద మ | మ గ రి మ గ రి ప రి | గ మ ద స ని ||
ము - ను జ గ - మె - - ల్ల | మె - - - - - - చ్చ - | గ క ర ము - ||

ని ద ద మా - ద ని ని ద దా ద | సా - సా - రి గ | మ గా రి ||
ని - - డి - గ రి త - - ప్ప | క - ఆ - డిం - | - చే వు ||

మ గ రి సా - ని స స ని ని ద | ద మా దా - స | స స ని ని ద ||
సు - - మీ - న త్యా - - గ | రా - జ - గి | రి శ - - వి ||

మ గ రి స రి గ మా దా ని | ని ద దా మ గ | రి మ గ రి స రి ||
ను - - త - - మా కే ల | రా - - వి - | - - చా - - ర ||

గా - - - - - - - | సా - - | - - - - ||
ము - - - - - - - | - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "నాసర్వస్వమును నీవేయని నెనరుతో నమ్మియున్నాను. అఘములను మేఘములను గాలివలె దూరము చేయు ఓ జలధిగంభీర ! కలిలో మాటలు నేర్చుకొని, కాంతలను, తనయులను బ్రోచుటకు శిలాత్ముడనై నేను పలుకనేరనురా !" అని తన ఆరాధ్యదైవమునకు త్యాగరాజస్వామి చెప్పుకొనుచున్నారు.

మాళవి ప్రాచీన రక్తిరాగము. 28 వ మేళమగు హరికాంభోజి జన్యము.

ఆరోహణ : స రి గ మ ప మ ద ని స

అవరోహణ : స ని ద ని ప మ గ మ రి స

ఈ రాగమునందు ఇతర వాగ్గేయకారుల రచనలు కానవచ్చుటలేదు. కాని తాళ్ళపాకవారి రచనలు ఇటీవలనే బయలుపడినవి. ఐనను దీనిని అయ్యవారే ఇటీవల ప్రచారమునకు తెచ్చియుండుటచే వారు సృష్టించిన రాగములలోనిదిగానే భావించవచ్చును.

**మాళవి - ఆది**

ప. నెనరుంచినాను అన్నిటికి నీదాసుడను నేను నీదుపై ! ॥నె॥

అ. ప. ఘనాఘ జీమూతాళుగ వనధిగంభీర నీపాదములపై ! ॥నె॥

చ. కలిలో మాటలు నేర్చుకొని కాంతలను తనయుల బ్రోచుటకు
శిలాత్ముడై పలుక నేరనుర శ్రీత్యాగరాజాప్త నీయెడ ! ॥నె॥

ప. దని పా - మ ప మ గ మ | రి - రి | గ మ ప ద ||
నె న రుం - చి నా - - - | ను - అ | - న్ని టి కి ||

2. ని ద పా - మ ప మ గ మ | రి - రి | గ మ ప ద ||
నె న రుం - చి నా - - - | ను - అ | - న్ని టి కి ||

3. మా - దా - ని స స స ని ద ని | పా - స | - స ని స రి గ ||
నీ - దా - సు డ ని నే - - - | ను - నీ | - దు పై - - - ||

4. స స ని ద ని పా మ ద ప మ గ మ | రి - రి | గ మ ప ద ||
నె న - - - రుం చి - నా - - - | ను - అ | - న్ని టి కి ||

మ దా ని స రి గ రి స ని ద ని | పా - స | - స ని స రి గ ||
నీ దా సు డ - ని - నే - - - | ను - నీ | - దు పై - - - ||

స స ని ద ని పా మ ద ప మ గ మ | రి - - | సా - - ||
నె న - - - రుం చి - నా - - - | ను - - | - - - ||

అ. ప. మ ని ద ని సా స ని ద ని | సా - - | స ని ద ని ప మ ||
ఘ నా - ఘ న మూ - - - | తా - - | - - - - - - ||

2. మ ని ద ని స ని ద ని | ద ని సా ద ని సా | స ని ద ని ప మ ||
ఘ నా - ఘ న - మూ - | తా - - - - - | - - - - - - ||

3. మ ని ద ని సా ద ని సా | రి గ మా గ మ రి | స ని ద ని ప మ ||
ఘ నా - ఘ న మూ - - | తా - - - - - | - - - - - - ||

4. మ ని ద ని సా ద ని | సా - ద | ని స రి గ ||
ఘ నా - ఘ న మూ - | తా - కు | గ వ న ది ||

మా - గా మ రీ | - సా ని | ద ని స రి ||
గం - భీ ర నీ | - పా ద | ము ల పై - ||

5. మ ని ద ని స రి స రి స ని ద ని | సా - ద ; ని స రి గ ||
ఘ నా - ఘ టీ - - - ము - - - | తా - శు | గ వ న ధి ||

మా - పా మ గా మ రీ ; - సా ని | ద ని స రి ||
గం - - - భీ ర నీ | - పా ద | ము ల పై - ||

స స ని ద ని పా మ ద ప మ గ మ | రీ - - | సా - - ||
నె న - - - రుం చి - నా - - - | సు - - | - - - ||

చ. ప మ దా - - ద మ | ద ద ద స ని ద | ని ద ప ప ||
క లి లో - - మా - | ట లు నే - - - | - ర్చు కొ ని ||

రి - గ మ ప ప రి రి గ | మ ప ప మ | ని ద పా ||
కాం - - - - త ల ను త న | యు ల బ్రో - | చు ట కు ||

2. ప మ దా - - ద మ | ద ద ద స ని ద | ని ద ప ప ||
క లి లో - - మా - | ట లు నే - - - | - ర్చు కొ ని ||

రి - గ మ ప ప రి రి గ | మ ప పా ద ప మ | ని ద పా ||
కాం - - - త ల ను త న | యు ల బ్రో - - - | చు ట కు ||

మ ని ద ని సా స ని ద ని | సా - - | స ని ద ని ప మ ||
శి లా - త్మ కై ప - లు - | క - - | - - - - - - ||

2. మ ని ద ని స ని ద ని | ద ని సా ద ని సా | స ని ద ని ప మ ||
శి లా - త్మ కై - ప లు | క - - - - | - - - - - - ||

3. మ ని ద ని సా ద ని సా । ఠి గ మా గ మ రి । స ని ద ని ప మ ॥
శి లా - త్మ్మ దై ప - లు । కా - - - - - । - - - - - - - ॥

4. మ ని ద ని స ఠి స ఠి స ని ద ని । సా - ద । ని స ఠి గ ॥
శి లా - త్మ్మ దై - - - ప - లు - । క - నే । - ర ను ర ॥

మా - గా మ రి । - సా ని । ద ని స ఠి ॥
(ఈ) - త్యా గ రా । - జా ప్త । నీ - పై - ॥

స స ని ద ని పా మ ద ప మ గ మ । రి - - । సా - - ॥
నె న - - - రుం చి - నా - - - । ను - - । - - - ॥

## అవతారిక

ఈ కీర్తనమునందు లోక వ్యవహారమును చెప్పుచూ మంచిని బోధించి నిజమును చెప్పి ఉపకారమును ఎవరికి చేయనెంచినను వారు కుమతులై మంచి చెప్పిన వారియందు ద్వేషమును పెంచుకొను చున్నారు. దీని నేమనవచ్చును? పూర్వజన్మార్జితమగు కర్మఫలమే యను కొనవలెనుగాని ఎవరేమి చేయగలరు ?'' అని శ్రీరామ చంద్రునికి లోకుల పోకడలను త్యాగ రాజస్వామి చెప్పుచున్నారు.

ఈ కీర్తనమునందలి మాటలను బట్టి అయ్యవారి కాలమునాటి లోకుల చిత్తవృత్తులు ఎట్లుండెడివో సూచన మాత్రముగా తెలియవచ్చుచున్నది. వేషధారులు, కుమతులు, సత్య దూరులు, వంచకులు, వీరందరును అయ్యవారిని ఆడిపోసుకొనెడి వారేమోనని తోచుచున్నది.

స్వరావళి ఇప్పటి వాడుక ప్రకారము 28 వ మేళమగు హరికాంభోజి జన్యము.

ఆరోహణ : స మ గ మ ప ని ద ని స

అవరోహణ : స ని ప ద మ గ రి స

ఇది వక్ర సంపూర్ణము. ఇందు అయ్యవారి రచనతప్ప వేరొకటి కానరాదు కొన్ని ఇటీవలి గ్రంధములలో ఈ రాగమునకు అవరోహణమును 'స ని ద ప మ గ రి స' అని చెప్పి యున్నారు. ఈ కీర్తనమునందు మాత్రము స ని ప ద మ గ రి స అనియే వచ్చుచున్నది. గనుక అట్లే అవరోహణమును వ్రాసితిని ఇదియు అయ్యవారిచే కల్పింపబడిన ఒక రాగము కావచ్చును.

### స్వరావళి - ఝంపె

ప. ప్రారబ్ధ మిట్లుండగా ఒరులనన
పనిలేదు నీవుండగ నా ! ॥ప్రా॥

అ. ప. వాల గుణశీల జనపాల వరద కృపాల
వాల కాలాతీత శూలధర వినుత నా ! ॥ప్రా॥

చ. ఉపకారి నేనైతె అపకారులయ్యేరు
కృపజూచితే మిగుల నెపము లెంచేరయ్య
చపల చిత్తులు భక్త వేషులైనను చూచి
శత్రులయ్యేరు శ్రీత్యాగరాజాప్త నా ! ॥ప్రా॥

ప పా మ గ మ || పా ని ద ని || పా - - - ||
ప్రా ర - బ్ధ || మి ట్లుం - డ || గా - - - ||

ప ద మా గ రి స || స మ గా మ || దా మ గ రి ||
ఒ - రు ల న న || ప ని లే దు || నీ వుం - డ ||

సా - - - || స మ గ మ ప ని ద ని దా ||
నా - - - || - - - - - - - - - ||

2. పా మ గ మ || ప ని ద ని స ని ద ని || పా - - - ||
ప్రా ర - బ్ధ || మి - - - ట్లుం - - డ || గా - - - ||

ప ద మా గ రి స || స మ గా మ || దా మ గ రి ||
ఒ - రు ల న న || ప ని లే దు || నీ వుం - డ ||

సా - - - || ప మ గ మ ప ని ద ని దా ||
నా - - - || - - - - - - - - - ||

అ. ప. పా ని ద ని || సా ని ప ద || దా ని స మ ||
శా ల గు ణ || శీ ల జ న || పా ల వ ర ||

మ గ గ రి రి స స స || నీ ని ద ని || సా ప ని దా - ని ||
ద - క్ష - పా - - ల || వా ల కా - || లా తీ - - - త ||

సా స ని ప || ద మ ప ద మ గ మా ||
శూ ల ధ ర || వి ను త - నా - - ||

పా మ గ మ || పా ని ద ని || పా - - - ||
ప్రా ర - బ్ధ || మి ట్లుం - డ || గా - - - ||

చ. ప ప పా ప || ద మ ప ని ద || ద ప దా మ ||
ఉ ప కా రి || నే - నై - తె || అ ప కా రు ||

మ గ గ రి సా స || స మ గా మ || పా ని ద ని ||
ల - - - య్యే రు || కృ ప జూ చి || తే మి గు ల ||

స̇ స̇ ని ద ని || దా ని పా || ప ప ని ద ని ||
నె ప ము లెం - || చే ర య్యా || చ ప ల చి - ||

స̇ ని పా ప || దా ని స̇ మ || మ గ గ రి̇ రి̇ స̇ స̇ స̇ ||
త్తు లు భ క్త || వే షు లై - || న - ను - చూ - - చి ||

ని̇ ని ధ ని || సా ప ని దా - ని || సా స నిప ||
శ త్రు ల - || య్యే రు - శ్రీ - - || త్యా గ రా - ||

ద మ ప ద మ గ మా ||
జా - ప్త - నా - - ||

పా మ గ మ || పా ని ద ని || పా - - - ||
ప్రా ర - బ్ధ || మి ట్లుం - డ || గా - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "గోపికలకై కొండనెత్తిన గోపాలదేవుని స్తుతి చుమా అండ కోట్లను కుక్షియందుంచుకొన్న ఓ స్వామీ! భువనమంతయు నీవై యుండి నన్నొక్కని బ్రోవ భారమా!" అని త్యాగరాజస్వామి ప్రార్థించుచున్నారు.

రాగ లక్షణము :

బహుదారి 28 వ మేళమగు హరికాంభోజి జన్యము.

ఆరోహణ : స గ మ ప ద ని స

అవరోహణ : స ని ద ని ప మ గ స

రక్తిరాగమగు దీనియందు ఇతరుల రచనలు కానవచ్చుట లేదు.

ఇచ్చట పరంపరాగతమగు ఒక గాథ కలదు. పరవశముతో అయ్యవారు ఈ కీర్తనమును గానము చేయగా వినిన కొందరు శిష్యులు ఏవేవియో రాగధోరణులు బహువిధములుగా కనబడుచున్నవి, ఇది యేరాగమని అడిగినారనియు, అయ్యవారు "దానికేమి! ఇది బహుదారి యనుకొనుడ"ని చెప్పినారనియు, పెద్దలు చెప్పగా వినియున్నాము. బహుశః అయ్యవారు సృష్టించిన రాగములలో నిదియొకటి కావచ్చును.

బహుదారి - ఆది

ప. బ్రోవ భారమా రఘు రామ
భువనమెల్ల నీవైన నన్నొకని ! ॥బ్రో॥

అ. ప. శ్రీవాసుదేవ అండకోట్లు కుక్షినుంచుకో లేదా, నన్ను ! ॥బ్రో॥

చ. కలశాంబుధిలో దయతో (దనే) నమరులకై యది గాక గోపి
కలకై కొండలెత్త లేదా కరుణాకర త్యాగరాజనుత ! ॥బ్రో॥

ప. - - - ప ద ని పా మ | గా - గ | మ పా - ||
- - - బ్రో - వ భా ర | మా - ర | ఘు రా - ||

2. ద ప మ పా మ ప ద స ని ని పా - మ | గా - గ | మ పా -
మ - - - - బ్రో - వ - - భా - ర | మా - ర | ఘు రా -

3. ద ప మ పా మ ప ద స ని ని పా - మ | గా - గ | మ పా ద ని ||
మ - - - - బ్రో - వ - - భా - ర | మా - ర | ఘు రా - - ||

4. స స ని ధ ని ప ద స ని ని పా - మ | గా - స | స సా - గ స ని ||
- మా - - - బ్రో - వ - - భా - ర | మా - ర | ఘు రా - - - - ||

1. ద ని ప మ గ మ ప మా గ సా స ధ | సా - స గ | మ ప ప మ గ మ ప ని ||
- - మా - - - భు వ న మె ల్ల - | నీ - వై - | - - న - - - నొ్న - ||

ద ని ప మ గ మ ప ద ని పా మ | గా - స | స సా - గ స ని ||
క - ని - - - బ్రో - వ భా ర | మా - ర | ఘు రా - - - - ||

2. ద ని ప మ గ మ ప మా గ సా స ధ | సా - స మ | గ మ ప ని ద ని స ని ||
- - మా - - - భు వ న మె ల్ల - | నీ - వై - | - - న - - - నొ్న - ||

ద ని ప మ గ మ ప ద ని పా మ | గా - - | సా - - ||
క - ని - - - బ్రో - వ భా ర | మా - - | - - - ||

౨. ప. - - - ద ని సా స ని ద ని ప | దా ని సా - ద ని | స గా మ పా ||
- - - శ్రీ - - వా - - - సు | దే - వ - అం డ | డ కో - - ||

మ గ సా స స స ని ద ని ప | దా ని సా - గ మ | పా ద ని స ని ద ని ||
- - ట్టు కు కొ నుం - - - చు | కో - - - లే - | - ద - - - - - ||

పమగస గమప దనిపామ | గా - - | సా - - ||
న - - న్ను - - బ్రో - వ ఖార | మా - - | - - - ||

2. - - - పదనిసస నిదనిప | దనిసదనిసదని | సగామప ||
- - - శ్రీ - - - వా - - - సు | దే - - వ - - అం | డకో - - ||

మగసాసస సనిదనిప | దానిసా - గమ | పాదనిసనిదని ||
- - ట్లుకుడునుం - - - చు | కో - - - లే - | - ద - - - - - - ||

పమగస గమప దనిపామ | గా - - | సా - -
న - - న్ను - - బ్రో - వ ఖార | మా - - | - - -

చ. - - - పపపాప | పామపా - పద | నిపామ ||
- - - కలశాంబు | ధి - లో - ద - | యతోన ||

గా - గమగమపమ | గా - సా - సగ | మగమపమ ||
మ - రు లకై - - - | అ - ది - గా - | - - - - - - ||

పా - దనిసా సనిదనిప | దానిసా - దని | సగామప ||
శా - గో - పి క - - - ల | కై - - - కొం - | డలెత్త - ||

మగసాససస నిదనిప | దానిసా - గమ | పాదనిసనిదని ||
లే - దా కరుణా - - - క | రా - - - శ్యా - | గరా - - - - - - ||

పమగసగమప దనిససనిదనిపా |
జు - - ని - - గో - - - పి - క - ల |

దనిసదనిస దని | సగామప ||
కై - - - - - కొం - | డలెత్త - ||

మ గ సా స స స ని ద ని పా | దా ని సా గ మ | పా ద ని స ని ద ని ||
శే - షా క రు ణా - - - క | ర - - ల్యా - | గ రా - - - - - - ||

ధ మ గ స గ మ ప ద ని పా మ | గా - - | సా - -
ణ - - ని - - శ్రో - వ ఖా ర | మా - - | - - -

అవతారిక :

ఈ కీర్తనమునందు "రామా! బ్రహ్మాది దేవతల ప్రార్థనలను మన్నించి సీతాలక్ష్మణ భరత శత్రుఘ్న సహితుడవై భూమియందవతరించి పితృవాక్య పరిపాలనమునుచేసి, ధర్మమును, సత్యమును నిలిపిన నీవుగాక నాకెవరున్నారు ? నీలమేఘ శరీరుడవైన నీవు భక్తపరాధీనుడవు గదా! నన్ను కాపాడు" మని అయ్యవారు ప్రార్థించుచున్నారు.

రాగ లక్షణము :

నారాయణి 28 వ మేళమగు హరికాంభోజి జన్యము.

ఆరోహణ : స రి మ ప ద స

అవరోహణ : స ని ద ప మ రి స

ఇది రక్తిరాగము. ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు కానవచ్చుట లేదు. కాని శార్ఙపాకవారి రచనలు యిప్పుడు కనబడుచున్నవి. ఐనను దీనిని రూపు దిద్ది అయ్యవారు ప్రచారమునకు తెచ్చియున్నారు గనుక ఇదియు అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటి యనుకొనవచ్చును.

నారాయణి - ఆది

ప. రామా నీవే గాని నన్ను రక్షించేవారెవరే ! ॥రా॥

అ. ప. సోమ సూర్యలోచన సుందర వదన (శ్రీ) ! ॥రా॥

చ. తాత వచన పరిపాల పురుహూతాద్యమర పారి
జాత సౌమిత్రితో సీతారమణితో వెలసిన ! ॥రా॥

2. ధారాధరాభ శరీర భావజ సుకు
మార సాకేత పుర విహార నన్నేలుకోరా ! ॥రా॥

3. నాగశయన ముని యాగ పాలన భక్త
భాగధేయ పావన త్యాగరాజ సన్నుత (శ్రీ) ! ॥రా॥

ప. - - - రీ - మా - పా | దా - ప ద | సా స ని ని ద ద ప ||
- - - రా - మా - నీ | వే - గా - | - ని - న - - - ||

2. మా - రీ - మా - పా | మ ప దా ప ద | సా స ని ని ద ద ప ||
న్న - రా - మా - నీ | వే - - గా - | - ని - న - - - ||

3. మ ద ప మ రి ప రి మ రి రి సా రి మ ప ద |
న్న - - - - - రా - - మా - నీ - - - |

రి స ని ద ప మ ప ద | స రి మ రి ప మ రి స ||
వే - - - - - గా - | - - ని - న - - - ||

ని ద ప మ రి స ప ద సా స స ని ద ప మ | ప మ పా ప ద | సా ని ద పా ||
న్న - - - - - ర - - శం - - - చే - | వా - - రె - | న రే - - ||

మ ద ప మ రి స రీ - మా - పా | దా - - | పా - - ||
శ్రీ - - - - - రా - మా - నీ | వే - - | - - - ||

అ. ప. - - - పా మ ప ద సా | స ని ద ప మా ప ద | స ద పా ||
- - - సో మ సూ - - | ర్యా - - - - లో - | - చ న ||

2. సా - పా మ ప ద ని ద | రి స ని ద ప మ ప ద | స ద సా ||
- - సో మ సూ - - - | ర్యా - - - - - లో - | - చ న ||

సా - స రి మ రి సా | పా - ప ద | స రి మ రి ప మ రి స ||
- - సుం - - ద ర | వ - ద - | - - న - - - - ||

ని ద ప మ రి స రీ - మా - పా | దా - - | పా - - ||
శ్రీ - - - - - రా - మా - నీ | వే - - | - - - ||

చ. - - - పా ప మ రి స రి మ | పా - ప ద | సా ని ని ద ద ప ||
- - - నా గ - శ - య | న - ము - | ని - - యా - - - ||

మా - పా ప మ రి స రి మ | రి సా స రి | మ రి రి మ ప మ ||
గ - పా ల - న - - - | - - భ - | - - క్త - - - ||

పా - పా మ ప ద సా | ని ద ప మా ప ద | ని ద సా ||
- - భా గ ధే - - | య - - - - పా - | - వ న ||

సా - పా మ ప ద ని ద | రి ని ద ప మ ప ద | ని ద సా ||
- - భా గ ధే - - - | య - - - - - - పా - | - వ న ||

సా - స రి మ రి సా | పా - ప ద | ని రి మ రి ప మ రి ని ||
- - త్యా - - గ రా | జ - న - | - - ను - త - - - ||

ని ద ప మ రి స రీ - మా - పా | దా - - | పా - - ||
(రా) - - - - - రా - మా - నీ | వే - - | - - - ||

## అవతారిక

ఈ కీర్తనమునందు "బ్రహ్మ, శంకరుడు, ఇంద్రుడు, విజయుడు, ఆంజనేయుడు మొదలగు నీసన్నిహితులైన భక్తులెట్లు నిన్ను భజించుచున్నారో ఆ మార్గమును నాకును చెప్పవయ్యా ! రామచంద్రా ! నీవు సకల వేదశాస్త్రములను, పురాణములను, మంత్రతంత్రములను, కొనియాడెడి జ్ఞాన స్వరూపమగు జ్యోతివి. దేవతలకు శత్రువులైన వారిని పరిహరించెడి ప్రతాపము కలవాడవు. భక్తితో నిన్ను కీర్తించెడి మార్గమును తెలుసుకొనుటకు ఆరాటపడు చున్నాను. ఒకింత నాకును దయతో తెలుపరాదా ?" అని అయ్యవారు శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

### నారాయణి - ఆది

ప. భజన సేయు మార్గమును జూపవే
పరమ భాగవత భాగధేయ న ! ॥భ॥

అ ప. అజుడు రుద్రుడా ఖండల పవన జ
విజయాదులు గుమిగూడి నీదు చరణ ॥భ॥

చ. సకలవేదశాస్త్ర పురాణాది దీప
సకలమంత్ర తంత్ర రూప నీతాప
సకల దేవ రిపు సమర ప్రతాప
సాధు త్యాగరాజనుత శ్రీరామ నిజ ! ॥భ॥

ప. - - - స నీ ధ పా మ | రీ - రి స | - రి మా ప ||
- - - భ జ న సేయు | మా - ర్గ ము | - ను జూ ప ||

2. ద ప ద సి నీ ద ప ద సా ని ద | ప మ రి మ ప మ రి స | - రి మా ప ||
వే - - భ జ న సే - - - యు | మా - - - - - - ర్గ ము | - ను జూ ప ||

3. ద ప ద సి నీ ద ప ద సా ని ద | ప మ రి మ ప మ రి స | - రి మా ప ||
వే - - భ జ న సే - - - యు | మా - - - - - - ర్గ ము | - ను జూ ప ||

4. ప ద సి రి మ రి స నీ ద పా మ | రీ - రి స | - రి మా ప ||
వే - - - - - - భ జ న సేయు | మా - ర్గ ము | - ను జూ పు ||

ద ప ద ప పా మ రి మ ప మ రీ | రీ - సా - ని ధ | సా రీ మ ||
వే - - ప ర మ భా - - - గ | వ - త - భా - | గ ధేయ ||

ప ద స రి మ రి స నీ ద పా మ | రీ - రి | సా - - ||
స - - - - - - ద్భ జ న సేయు | మా - ర్గ | ము - - ||

అ. ప. - - - ప దా ని దా పా | ప మ రీ రి స | రి మ పా ||
- - - అ జా దు రు ద్రా | ఖం - - డ ల | ప వ న ||

పా - ద సా రి మా రి రీ || సి స ని ద పా | ప మ రి రి స
జ - వి జ యా - దు లు || గు మి గూ - - | డి - నీ - దు

2. రి మ పా - ద ప దా సి ని ద పా | మ ప ద సి ని ద ప మ | రి స రి మ రి మ ||
చ - ర - ణ అ జా దు రు - ద్రా | ఖం - - - ఢ - ల - | ప వ న - - - ||

ప ద ప ద సా ఠి మా ఠి స ని ద | ప మ ప ద సా ఠి స ని ద |
జ - - వి జ యా - దు - లు - | గు - మి - గూ - - - - - |

పా ద ప మ రి సా రి స ని ద ||
డి - - - - - నీ - - దు - ||

స రి మ ప దా స నీ ద పా మ | రీ - రి | సా - - ||
చ - ర - ణ భ జ న సేయు | మా - ర్గ | ము - - ||

చ. - - - మ పా ద పా ప ప | ప మ పా దా ని ద ప మ | రి స రి మ
- - - స క ల వే - ద | శా - - స్త్ర - - పు - | రా - ణా ది

పా ప మ పా ప నీ ద పా ప మ | రీ - సా - రి స | ని ద సా రి ||
దీ - - ప స క ల మం త్ర - | తం - త్ర - రూ - | ప - సీ - ||

మా ప - ప దా ని దా పా | ప మ రీ రి స | రి మ పా ||
శా ప - స క ల దే వ | రి - పు స మ | ర ప్ర శా ||

పా - ద సా ఠి మా ఠి ఠి | స స ని ద పా | ప మ రి రి స ||
ప - సా - ధు శ్యా - గ | రా జ ను - త | శ్రీ - - రా మ ||

రి మ పా - ద స ని ద పా మ | రీ - రి | సా - - ||
ని - జ - - భ జ న సేయు | మా - ర్గ | ము - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "శ్రీరామచంద్రుడు సీతాసహితుడై ఓమనగుంటలను ఆడుచూ, అందు తాను గెలుపొంది ప్రేమతో జానకిని పరిహసించుచూ, ఆడిన పలుకులను విని ఆనందించెడి భాగ్యము కలిగిన లక్ష్మణ, భరత, ఆంజనేయాదులను తలచుకొనుచూ, తనకు అట్టి భాగ్యమును ప్రసాదింపరాదా ?" అని త్యాగరాజస్వామివారు రామచంద్రుని ప్రార్థించు చున్నారు.

**రాగ లక్షణము :**

ప్రతాప వరాళి **28** వ మేళము హరికాంభోజి జన్యము.

**ఆరోహణ :** స రి మ ప ద ప స

**అవరోహణ :** స ద ప మ రి స

రక్తిగల యీ రాగమునందు ఇతరుల రచనలు కానవచ్చుట లేదు. బహుశః ఇదియును అయ్యవారిచే ఏర్పరుప బడిన రాగములలో నొకటి కావచ్చును. ఈ రచనయందలి వయ్యారము లగు సంచారములు అత్యంత హృద్యముగానుండుట గమనార్హము.

### ప్రతాప వరాళి - ఆది

ప. విననాసగొని యున్నానురా విశ్వరూప రామా ! ॥వి॥

అ. ప. మనసారగ వీనులవిందుగ మధురమైన పల్కుల ! ॥వి॥

చ. సీతారమణితో ఓమనగుంటలాడి గెలుచుట
చేత నొకరికొకరు జూచి సా
కేతాధిప నిజమగు ప్రేమతో బల్కుకొన్న ముచ్చట
వాతాత్మజ భరతులు విన్నటుల త్యాగరాజ సన్నుత ! ॥వి॥

ప. ధ ఫ సా - - - రి | స రి మా మ గ గ రి | రి స రీ మ ||
వి న నా - - - స | గొ - ని యు - - - | - - న్నా ను ||

పా - - - - ప స | ద పా మ | గ రి రి స ||
రా - - - - వి - | శ్వ రూ ప | రా - మా - ||

2. ధ ఫ సా - - - రి | స రి ప మ మ గ గ రి | రి స రీ మ ||
వి న నా - - - స | గొ - ని - యు - - - | - - న్నా ను ||

పా రి మ పా రి మ పా ద ప సా | ద పా మ | గ రి రి స ||
రా - - - - - - - వి - - | శ్వ రూ ప | రా - మ - ||

3. ధ ఫ సా - - - రి | స రి ప మ మ గ గ రి | రి స రీ మ ||
వి న నా - - - స | గొ - ని - యు - - - | - - న్నా ను ||

పా రి మ పా రి మ పా ద ప సా | స ద ప సా ద ప | ద ప మ గ గ రి సా ||
రా - - - - - - - వి - - | శ్వ రూ - - ప - | రా - - - మా - - ||

ధ ఫ సా - - - రి | స రి మా మ గ గ రి | రి స రీ మ ||
వి న నా - - - స | గొ - ని యు - - - | - న్నా ను ||

పా - - - - - - | - - - - | - - - - ||
రా - - - - - - | - - - - | - - - - ||

అ. ప. ద ప సా - - ప స | రి మ గ రి | స రి మ గ రి ||
మ న సా - - ర గ | వీ - ను లు | విం - - - డు ||

సా - - - - ద ప | స ద ద ప | ద ప మ గ గ రి సా ||
గా - - - - మ ధు | ర మై - న | ప - - - ల్కు - లు ||

2. ద ప సా - - ప స | రి మ మ గ గ రి | స రి ప మ మ గ గ రి ||
మ న సా - - ర గ | వీ - ను - ల - | విం - - - దు - - - ||

సా - - - ద ప | స ద ద ప | ద ప మ గ గ రి సా ||
గా - - - మ ధు | ర మై - న | వ - - - ల్కు - ల ||

3. ద ప సా - - ప స | రి మ మ గ గ రి | స రి ప మ మ గ గ రి ||
మ న సా - - ర గ | వీ - ను - ల - | విం - - - దు - - - ||

సా - - - - స రి మ గ | గ రి రి స స ద ద ప | ద ప మ గ గ రి సా ||
గా - - - - మ - ధు - | ర - మై - - - న - | వ - - - ల్కు - ల ||

ధ ఫ పా - - - రి | స రి మా మ గ గ రి | రి స రి మ ||
వి న నా - - - న | గో - ని యు - - - | - - న్నా ను ||

పా | - -
రా ||

చ. రి ద పా - - - - | ద ప మ గ గ రి గ | రి రి పా రి ||
పీ - తా - - - - | ర - మ - ణి - - | తో ట - - ||

మ గ రి - - స రి ప మ | గ రి రి స | ధ ఫ స స ||
- మ న - - గుం - - - | ట లా - డి | గె లు చు ట ||

రి మ పా - ద ప సా | ద ప మ గ | రి స రి ||
చే - త - నొ క రి | కొ క రు జూ | - చి సా ||

దా పా మ ప దా ప ప | ద ప మా గ రి | స రి మా గ రి ||
కే తా - - - ధి వ | ని - జ మ గు | ప్రే - - మ తో ||

మ గ గ రి సా ధ ఫ సా | ధ ఫ సా | స రి ప మ మ గ గ రి ||
బి - - - ల్కు గొ - - | న్న - - | ము - - - చ్చ - ట - ||

1. ద వ సా - - ప స | ర̇ మ గ ర̇ | స̇ ర̇ మ గ ర̇ ||
వా - శా - - త్మ జ | భ ర తు లు | వి - - న్న టు ||

సా - - - - ద ప | స̇ ద ద ప | ద ప మ గ గ రి సా ||
లి - - - - క్ష్మ్యా - | గ రా - జ | స - - - న్ను - త ||

2. ద వ సా - - ప స | ర̇ మ మ గ గ ర̇ | స ర̇ ప మ మ గ గ ర̇
వా - శా - - త్మ జ | భ ర తు - లు - | వి - - - న్న - టు - ||

సా - - - - ద ప | స̇ ద ద ప | ద వ మ గ గ రి సా ||
లి - - - - క్ష్మ్యా - | గ రా - జ | స - - - న్ను - త ||

ధ ఫ సా - - - రి | స రి మా మ గ గ రి | రి స రి మ ||
వి న నా - - - స | గొ - ని యు - - - | - - న్నా ను ||

పా - - - - - - | - - - - | - - - - ||
రా - - - - - - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు నవనీతాశనుడును, వరదుడును, స్ఫురదాభరణుడును, సుజనాగ్రేసరుడును, పురములను దహించిన శివునిచే వినుతించ బడిన వాడును నగు శ్రీహరిని త్యాగరాజస్వామి కీర్తించుచున్నారు.

రాగ లక్షణము :

రాగపంజరము 28 వ మేళమగు హరికాంభోజి జన్యము.

ఆరోహణ : స రి మ ప ని ద స

అవరోహణ : స ని ద మ రి స

రక్తిరాగమైన దీనిలో ఇతర వాగ్గేయకారుల రచనలు కానవచ్చుట లేదు. ఇదియు అయ్యవారు కల్పించిన రాగములలో నొకటి కావచ్చును.

రాగ పంజరము - త్రిపుట

ప. వరదా నవనీతాశ పాహి
వరదా నవ మదనాశా ఏహి ! ॥వ॥

అ. ప. శరదాభశర విధృత శరాశర
శరదాశుగ సుమ శరదా శరహిత ! ॥వ॥

చ. ద్విరదాద్భుత గమన పుర దహన నుత
స్ఫురదా భరణా జరావన వర
గరదా శనతురగ రథాద్భ్యుతి జిత
వరదా సజనాగ్రేసర త్యాగరాజ ! ॥వ॥

ప. రి మ ప ద నీ । ప మ్మ రి ॥ మా - పా - । ప మ పా ॥
వ ర దా - - । న వ నీ ॥ తా - శ - । పా - హి ॥

రి మ ప ద ని ద । స ని ప మ రీ ॥ గా - రీ - । ప మ రి స ॥
వ ర దా - - - । న వ మ - ద । నా - శ - । ప - హి - ॥ ॥వ॥

అ. ప. రి రి రి మ । రి స ని ప ॥ ద ద ద । ద ని ని ద దా ॥
శ ర దా - । చ క ర వి ॥ ధృ త శ । రా - శ - ర ॥

స స సా । ని ప దా స ని ॥ ప మ రి । ప మ ర స ॥
శ ర దా । శు గ సు మ - ॥ శ ర నా । శ ర హి త ॥

రి మ ప ద నీ । పా - - ॥
వ ర దా - - । - - - ॥

చ. ప ప పా । మ రి ప మ రీ ॥ స స మ । రి రి రి మ రి మ ॥
ద్వి ర దా । ద్ధృ త గ మ న ॥ పు ర ద । హ న సు - త - ॥

ధ స రి మ । రి మ పా ॥ రి మా । ప ద నీ ప మ పా ॥
స్ఫు ర దా - । చ ర ణా ॥ జ రా । వ - న ప - ర ॥

రి రి రి మ । రి స ని ని పా ॥ ద దా । ద ని ని ద దా ॥
గ ర దా - । శ న తు ర గ ॥ ర థా । త్ర్యో వి జి - త ॥

స స సా । ని ప దా స ని ॥ ప మ రి । ప మ రి స ॥
వ ర దా । న జ నా గ్రే - ॥ స ర త్యా । గ రా - జ ॥

రి మ ప ద ని । పా - - ॥
వ ర దా - - । - - - ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు సార్వభౌముఁడగు సాకేతరాముని కీర్తించుచూ" చిరకాలము నీవు కద్దు కద్దని నమ్మించి సేవించిన నాముందర ముద్దు ముద్దుగా పల్కరాదా ! పార్వతీ రమణాదులచే నుతింపబడు నీకిది తగునా ?" అని త్యాగరాజస్వామి ప్రార్థించు చున్నారు.

రాగ పంజరము - ఆది

ప. సార్వభౌమ సాకేతరామ మన
సార బల్కరాదా దేవతా ! ॥సా॥

అ. ప. పార్వతీ రమణార్చిత పాద యుగ
భక్తవంద్య పరాత్పర దీనబంధో ! ॥సా॥

చ. ముఁద్దు ముద్దుగా మాటలాడినది
ముందు రాక నే వెతజెఁదుచును
కద్దు కద్దనుచును చిరకాలమును
కలుగుచుండ వలెనా త్యాగరాజనుత ! ॥సా॥

ప. - - - ప ని ని ద ద ద । సా - స ని । ద మ పా ప ॥
- - - సా ర్వ భౌ - - మ । సా - కే - । త - రా మ ॥

2. రి మ రి మా - ప ని ని ద ద ద । సా - ని ద । సా ని ద మ ప మ ॥
చం - - ద్రా - సా ర్వ భౌ - - మ । సా - కే - । త రా - - మ - ॥

3. రి మ రి మా - ప ని ని ద ద ద । స రి మ రి మ రి । సా రి స ని ద మ ॥
చం - - ద్రా - సా ర్వ భౌ - - మ । సా - - - కే - । త రా - - - మ ॥

ప మ రి స ని ధ ని ధ సా స ధ । సా - స రి । మ ప ని ద మ ॥
మ - న - - - సా ర జ ల్క - । రా - దా - । - - దే - వ ॥

రి స రి మ రి మ ప ని ని ద దా ద । సా - - । - - - - ॥
త - - - - - సా ర్వ భౌ - - - । మ - - । - - - - ॥

అ. ప. - - - ద స రీ రి । స రి మ రి । మ రీ స ॥
- - - పా ర్వ తీ ర । మ ణా - ర్చి । త పా ద ॥

2. ని ద మా ద స రీ రి । రీ స రి మా మ రి । రి మ రీ స ॥
యు - గ పా ర్వ తీ ర । మ ణా - - ర్చి - । త - పా ద ॥

3. ని ద ని ద మా ద స రీ రి । రీ రి స ని ద స రి । మ రి మ రి స ॥
యు - - గ - పా ర్వ తీ ర । మ ణా - - - ర్చి - । త - పా - ద ॥

ని ద మ పా - ద ద దా ద । ని ద దా రి స ని । ద మ రి మా రి స ॥
యు - - గ - భ క్త వం ద్య । వ - రా - - త్ప । ర దీ - న - - ॥

ని ధ ప రి మ ప ప ని ని ద దా ద । సా - । - - - - ॥
శం - భో - - - సా ర్వ భౌ - - - । మ - - । - - - - ॥

చ. - - - ద ప దా ద | ప ద ని ద ని ద | ప ప ద ని ద ||
- - - ము ద్దు ము ద్దు | గా - - - - - మా | ట లా - - - డి ||

ద మా రీ - రి మ రి మ రి స | రి స ని ధ స రి | మ ప ద ని ద ||
న - ది - ముం - దు - రా క | నే - - - వె - | త బె - - ట్టు ||

మ పా ద స రీ రి | రి రి స ని ద స రి | మ రి మ రి స ||
ట కా క ద్దు క ద్ద | ను చు - - - చి - | ర - కా - ల ||

ని ద మ పా - ద ద ద దా ద | ని దా సా - రి స | ని ద మ రి మా రి ప ||
ము - - - - క ర గు చుం డ | వ తె నా - ణ్యా - | గ - రా - - జ - ||

ని ధ స రి మ ప ప ని ని ద దా ద | సా - - | - - - - ||
ను - త - - - సా ర్వ భౌ - - - | మ - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "పరమపురుషుడవగు నిన్ను అరణ్యములయందు ముముక్షువులై జపతపములు చేసికొనెడి మహర్షులుకూడ కామించి మరు జన్మమున గోపికలై యవతరించి నీ యనుగ్రహమును పొందినారట. అట్టి సౌందర్యమూర్తివగు ఓరామచంద్రా! శమాది సద్గుణములు గల యవతారపురుషుడవు నీవు తప్ప పురుషులెవ్వరును లేరు జీవాత్మలన్నియు స్త్రీస్వరూపములే. రఘుకులమునందు జనించిన నీ నామ మర్మములను తెలిసినవారు ధన్యులుగదా !" అని అయ్యవారు శ్రీరామచంద్రుని కొనియాడుచున్నారు. ఇందు మధురభక్తి తత్వమును చిన్న చిన్న మాటలలో అయ్యవారు ప్రతిపాదించుచున్నారని తోచుచున్నది.

**రాగ లక్షణము :**

సుపోషిణి 28 వ మేళమగు హరికాంభోజి జన్యము ఇందు అయ్యవారి రచనయొక్కటి తప్ప ఇతరవాగ్గేయకారులరచనలు కానవచ్చుటలేదు. కనుక దీనిని త్యాగరాజస్వామి సృష్టించిన రాగములలో నొకటిగా యెంచుకొన వచ్చును.

ఆరోహణ : స రి మ ప ని ద స

అవరోహణ : స ద ని ప మ రి మ స

సుపోషిణి - రూపకం

ప. రమించువా రెవరురా రఘూత్తమా నినువినా ! ॥ర॥

అ.ప. శమాది సద్గుణగణ – సకల భువన జనులలో ! ॥ర॥

చ. 'రమే' యనే సుకర్మము రామయనే శర్మము లన
దమర వరుల కబ్బెనో త్యాగరాజ సన్నుత ! ॥ర॥

చ. స రీ స మా || - ప ప ని దా ||
రమించు వా || - రెవరు రా ||

సీ దా ని పా || - మ మ రి మా ||
ర ఘూ త్త మా || - ని ను వి నా ||

౨. చ. ప ప ని ద సా || - రీ రీ స సా ||
శ మా - ది స || - ద్గు ణ గ ణా ||

రీ మ స ద స ని || ప మ రి మా - ||
స క ల భు వ న || జ ను ల లో - || ||ర||

పా ప ద ని ప || మా రి మ సా ||
రా ము డ ను సు || మ - ర్మ ము ||

రి మ మ ప మ మ || స ద ని ప ప ప ||
రా - మ య నె డి || శ - ర్మ ము ల స ||

ప ని ద స స స || రీ రీ స సా ||
ద మ ర వ రు ల || క బ్బె - నో ||

రీ మ స ద ని ప || మా రి మా - ||
త్యా - గ రా - జ || స న్ను తా - || ||ర||

అవతారిక :

ఈ కీర్తనమునందు "శ్రీరామచంద్రుడు దుష్టశిక్షణ, శిష్టరక్షణము చేయుటకై భూమియందు అవతరించిన సత్త్వగుణ ప్రధానుడగు పరమాత్ముడేసుమా ! ఈతనిని మరచినచో వేరేగతి ఏమున్నది ? కనుక ఏమరుపాటులేక రామనామమును జపించుచుండుమనియు, వల్మీకములయందు జన్మించిన వాడగు మహర్షి రచించిన రామాయణమునందలి మూడవ, ఆరవ సర్గలయందు రామచంద్రుని తత్త్వము చెప్పబడి యున్నది. అది తెలుసుకొని తరించుమనియు, సృష్టి, స్థితి, లయము లనెడి కార్యములను బ్రహ్మవిష్ణు మహేశ్వరులకు వదలి భక్తులను కాపాడెడి కార్యమును తాను గైకొనిన పరంధాముడు ఈతడే" నని త్యాగరాజస్వామి తన మనస్సునకు బోధించుచున్నట్లు మనకు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

ఈశమనోహరి మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వమే వాడుకయందున్న ఒక భాషాంగరాగము. ఇది యిప్పటివాడుక ప్రకారము ఇరువది ఎనిమిదవ మేళమగు హరికాంభోజి జన్యము. వక్ర సంపూర్ణము. ఇందు మంద్రస్థాయి యందు 'స ని స' అనునపుడు కాకలినిషాదము వినబడుచున్నది. ఇందు దీక్షితులవారి రచనలు కొన్నిగలవు. ఇతర వాగ్గేయకారుల రచనలు దొరకుటలేదు. అయ్యవారివి రెండు రచనలు మాత్రము దొరకుచున్నవి. అయ్యవారి రచనలను పాడెడివారు కాకలి నిషాదప్రయోగమును చేయకయే పాడుచున్నారు. ఇందుగల కొన్ని వక్ర సంచారములు తప్ప హరికాంభోజి రాగమునకును, దీనికిని వ్యత్యాసము అంతగా కనపడదు.

ఆరోహణ : స రి గ మ ప ద ని స̇

అవరోహణ : స̇ ని ద ప మ రి మ గ రి స

దీనిని గూడ అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటిగా యెంచవచ్చును.

ఈశమనోహరి - ఆది

ప. మనసా శ్రీరామచంద్రుని మఱవకవే ఏమఱకే ఓ ! ॥మ॥

అ. ప. మునుబుట్టను పుట్టిన మునికృతమున
మూడున్నారధ్యాయమున జూచుకో ! ॥మ॥

చ. సృష్టి పుష్టి, నష్టి సేయుపనులు ని
కృష్టమనుచును త్రిమూర్తుల కొసగి ! ॥మ॥

2. దుష్టులై అరగె సద్భక్త మనో
భీష్టము లిచ్చే త్యాగరాజనుతుని ! ॥మ॥

ప. పపపా - - పమమా | రిమగరి | మగగరిస స ||
మనసా - - శ్రీ - - | - రా - మ | చం - - - ద్రుని ||

2. పపపా పదనిదపమమా | రిమగరి | పమగరిస స ||
మనసా - - - - శ్రీ - - | - రా - - | చం - - - ద్రుని ||

3. పపపదనిదపదనిదపమగమ | రిమగరి | పమగరి సరిగమ ||
మనసా - - - - - - - - - శ్రీ - - - | - రా - మ | చం - - - ద్రు - ని - ||

4. పపపా పదనిసని సనిదప | మరిమగగా రి | పమగరి సరిగరి ||
మనసా - - - - శ్రీ - - - | - - రా - - మ | చం - - - ద్రు - ని - ||

5. పపదనిసరిసనిదని పమగమ | రిమగగా రి |
మనసా - - - - - - - - శ్రీ - - - | - రా - - మ |

పమగరిస రిగమ ||
చం - - - ద్రు - ని - ||

6. పపదనిసరిగమగరిసనిదప | మరిమగగా రి | పమగరి సస ||
మనసా - - - - - - - - శ్రీ - - - | - - రా - - మ | చం - - - ద్రుని ||

సని ధా ని ని సా నిసరిగ | మగగరిసా | సా సరిగమ ||
మ - అ వ - కే ప - - - | మఅకే - - | - ట - - - ||

పపపా - - - - | - - - - | - - - - ||
మనసా - - - - | - - - - | - - - - ||

అ. ప. స నిసా రిరి సరిగా | రిగమా రి రి | మగగరిసస ||
మునుపుట్టనుబు - - | ట్టి - నమౌని | కృ - త - మున ||

సా - ద నీ ని ద దా ద పా । ప గ మ రి । మ గ గ రి స రి గ మ ॥
మూ - - డు - న్నా - ర ధ్యా । య ము ల ను । చూ - - - చు - కో - ॥

ప ప పా - - - - । - - - - । - - - - ॥
మ న సా - - - - । - - - - । - - - - ॥

చ. పా ప పా ప ప ద ని ద । ని ద మ ప । మ గ గా రి రి ॥
సృ ష్టి పు ష్టి న - - - । ష్టి చే - యు । ప - ను లు ని ॥

రి గ మ ప ప మ పా । ద ని సా స ని దా । ని స ని ద పా ॥
కృ - ష్ణ మ ను చు శ్రీ । మూ - - ర్తు - ల । కొ - న - గి ॥

స ని సా రి రి స రి గా । రి గ మా రి । మ గ గ రి సా ॥
తు ష్టు లై బ ర గు - - । స - - ద్భ । క్త - మ - నో ॥

సా - ద ని ని ని ద దా పా । ప గ మ రి । మ గ గ రి స రి గ మ ॥
భీ - - ష్ట ము లి - - చ్చు । త్యా గ రా - । జ - ను - తు - ని - ॥

ప ప ద ని స రి గ మ గ రి స ని ద ప । మ రి మ గ గా రి । ప మ గ రి స ని ॥
మ న సా - - - - - - - - శ్రీ - - - । - - రా - - మ । చం - - - ద్రు ని ॥

ప ని ధా ని ని సా - - । - - - - । - - - - ॥
మ - ల వ - కే - - । - - - - । - - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు 'శ్రీజానకీ మనోహరా ! నీవు నమ్రాననుడవై యూరకున్నావు. నేను చేసిన పాపములేమైన రూపుదాల్చి నీ సన్నిధిని నిలచి యున్నవా ? నా పుణ్యఫలమవు నీవే గదా ! నన్ను కాపాడి రక్షించలేవా ? నాకు నీ సేవ చేసెడి భాగ్యమును ప్రసాదించితివి గదా ! నీరజ దళముల వంటి నేత్రములుగల నీ కడగంటి చూపును ప్రసాదించి నా జాలిని దీర్పరాదా !" అని అయ్యవారు వినమ్రులై రామచంద్రుని ప్రార్థించుచున్నారు.

**ఈశమనోహరి - ఆది**

ప. శ్రీ జానకీ మనోహర శ్రీ రాఘవ హరే ||శ్రీ||

అ. ప. నా జాలిని నీవే తెలిసిన మ్రానను డౌటకేమి కారణము ||శ్రీ||

చ. నే సేయు దుష్కర్మ దేవత నీ సన్నిధిని నిల్వ సాగెనో
నీ సేవ నిల్వగ నేలరా నీరజాక్ష త్యాగరాజ సన్నుత రామ ||శ్రీ||

ప. - - - మా గా రి । సా - ని । సా - రి ॥
- - - జా న । కీ - మ । నో - హ ॥

2. గ మ రి గ మ మ గ గ రి స । సా - ని । సా - రి ॥
- ర - - జా - - - న । కీ - మ । నో - హ ॥

గ మ రి గ మ గా రి । సా - ని । సా - - ॥
- ర - - రా ఘు । వ - హ । రే - - ॥

అ. ప. - - - ద ని ద ని సా ని । ని ద దా ప మ । ని ద ని సా స ని ॥
- - - నా - జా - - లి । ని - - నీ - । - వె - తె లి - ॥

సా స ని సా ని ని । దా - ని దా - ప । ద ప మ రి ॥
సి - న మ్రా న ను । డా - ట కే - మి । కా - ర ణ ॥

మ గ గ రి స రి గ మ మ గ గ రి స । సా - ని । సా - రి
ము - - - - - - న । కీ - మ । నో - హ ॥

గ మ రి గ మ గా రి । సా - రి । సా - - ॥
- ర - - రా ఘు । వ - హ । రే - - ॥

చ. - - - పా పా ప । ప ద ని ద నీ ద ని । సా స రి ని ద ॥
- - - నే నే యు । దు - - - - ష్క - । - ర్మ - దే - ॥

ద ప మా రి మ మ గ గా రి । సా - స ని । స రి గ మ ॥
వ - త నీ - స - - న్ని । ధి - ని - । ల్వ సా - గె ॥

పా ద ని ద ని సా నీ । ని ద దా ప మ । నీ ద ని సా స ని ॥
నో నీ - నై - - వ । ని - - ల్పి - । గ నే - - లం - ॥

సా - ని స నీ ని | దా - ని దా - ప | ద ప మ రి ||
రా - నీ ర జా క్ష | త్యా - గ రా - జ | స - న్నుత ||

మ గ గ రి ప రి గ మ మ గ గ రి స | సా - ని | సా - రి ||
రా - - - మ - (•) - జా - - - న | కీ - మ | నో - హ ||

గ మ రి గ మ గా రి | సా - రి | సా - - ||
- ర - (•) - రా ఘు | వ - హ | రే - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "దేహమునందు పుట్టెడి నాదములు ప్రణవాకృతిని దాల్చుచున్న వను జ్ఞానము లేకున్నవారైనను తాము స్వరరాగ లయజ్ఞులమని విఱ్ఱవీగెడి యల్పుల బాధను భరింప లేకున్నానయ్యా ! ప్రణవనాదము, స్వరము జాతి, మూర్ఛన మొదలగు పరిణామములను పొంది సంగీతమై జరగుచున్నదను విషయమునే ఎరుగని వీరు తామే సర్వజ్ఞులమని విఱ్ఱవీగు చున్నా"రని తమ కాలమునాటి వదరుబోతులైన విద్వాంసులను గురించి శ్రీరామచంద్రునికి అయ్యవారు వాపోవుచు విన్నవించుకొనుచున్నారు. ఇందుగల సాహిత్యములయందు కొన్ని వాక్యాంతములయందు 'ముల్' అను లకారపొల్లును ఇప్పుడు పాడుచున్నారు. 'ములు' విడి యక్షరములతో కూడిన పాఠము మాకు కలదు. కనుక అల్లే యిందు పొందు పరచబడినది.

రాగ లక్షణము :

చెంచుకాంభోజి యిప్పటి వాడుకప్రకారము 28 వ మేళమగు హరికాంభోజి జన్యము వక్రసంపూర్ణము.

ఆరోహణ : స ప మ గ మ ని ద ని సా

అవరోహణ : సా ని ద ని ప మ గ మ రి స

ఇది ప్రాచీనము కాదు. ఇందు అయ్యవారి రచన తప్ప ఇతరుల రచనలు కానవచ్చుట లేదు. కనుక ఇదియు అయ్యవారిచే కల్పింపబడిన రాగములలో నొకటియనుకొనవచ్చును.

చెంచుకాంభోజి - ఆది

ప. వరరాగ లయజ్ఞులు తామనుచు
వదరేరయ్య శ్రీరామ ! ॥వ॥

అ ప. స్వరజాతి మూర్ఛన భేదములు
స్వాంతమందు తెలియక యుండిన !

చ. దేహోద్భవంబగు నాదములు
దివ్యమౌ ప్రణవాకారములు
దాహం బెరుంగని మానవులు
త్యాగరాజనుత మే చేరు తాము ! ॥వ॥

ప. - - - స పా మా - గ | మా - మా - మ | ని దా ని ||
- - - వ ర రా - గ | ల - య - జ్ఞు | లు తా మ ||

2. ప మ గ మ రి స స పా మా - గ | మా - దా - ద ని | సా ద ని స ని ద ని ||
ను - చు - - - వ ర రా - గ | ల - య - జ్ఞు - | లు తా - - - మ - ||

ప మ గ మ రి స స స స ని ధ ని | సా - పా మ గ మ |
ను - చు - - - వ ద రే - - ర | య్యా - (ి) - రా - |

- - - - స ని ద ని ||
- - - - - - - - - ||

ప మ గ మ రి స స పా మా - గ | మా - దా - ని | పా - - ||
ము - - - - - - వ ర రా - గ | ల - య - జ్ఞు | లు - - ||

అ. ప. - - - ప ప మ దా ని | పా - మా - మ గ | మా ద ని స ని ||
- - - స్వ ర - జా తి | మూ - ర్ఛ - న - | - భే - ద - ||

2. స సా ప ప మ దా ని | పా - మా - మ గ | మా ద ని సా స ని ||
ము లు స్వ ర - జా తి | మూ - ర్ఛ - న - | - భే - - ద - ||

ద ని స ని ద ని సా మ మ గ గ రి | సా - స ని | ద ని ప మ ని ద ||
ము - లు - - - స్వాం త మం - - - | దు - తె - | లి - య క యుం - ||

ప మ గ మ రి స స పా మా - గ | మా - దా - ని | పా - - ||
- - డి - న - వ ర రా - గ | ల - య - జ్ఞు | లు - - ||

చ. - - - ప ప మ దా ని | పా - మా - ద ని | స ని దా ని ||
- - - దే - - హో ద్భ | వం - - - బ - | గు - నా ద ||

ప పా పా ప మ దా ని । పా - మా - మ గ । మా ద ని సని ॥
ము లు దా - వాం బె । రు - గ - ని - । - మా - - న ॥

స సా సా మ మ గ గ రి । సా - సా - స ని । ద ని ప మ ని ధ ॥
వు లు త్యా గ రా - జ - । ను - త - యే - । - - చే - - రు ॥

ప మ గ మ రి స స పా మా - గ । మా - దా - ని । పా - - ॥
రా - - - మ - వ ర రా - గ । ల - య - జ్ఞు । లు - - ॥

## అవతారిక

ఈ కీర్తనము నందు "శాంతమనునది సర్వ సంపదలకును, సర్వ సిద్ధులకును, సమస్తములగు ఇహ పర సాధనములకును మూల"మని సూచించుచూ, "విద్య నెరిగిన వారును, వేదముల సారమును తెలిసికొనిన వారును, ధనధాన్యములును, దారసుతాదులు కలిగిన వారును, యజ్ఞ యాగాదులు చేసినవారును, వారు వీరననేల, ఎవరికైనను రాజాధిరాజ శ్రీరామచంద్రా! శాంతమనునది యుండియే తీరవలెను సుమా!" అని త్యాగరాజస్వామి చెప్పుకొనుచున్నారు.

## రాగ లక్షణము :

సామ ప్రాచీన రక్తి రాగములలో నొకటి.

ఆరోహణ : స రి మ ప ద స

అవరోహణ : స ద ప మ గ రి స

ఈ రాగము నందు ప్రాచీనుల రచనలు ఒకటి రెండు మాత్రము కానవచ్చుచున్నవి. ఇందు నిషాదము లేకుండటచే దీనిని ఇంకను ఒకటి రెండు మేళకర్తలకు జన్యముగా చెప్పుకొన వచ్చును. కాని సంప్రదాయజ్ఞులు దీనిని 28వ మేళమగు హరికాంభోజి జన్యముగానే నిశ్చయించిరి. తాళ్లపాకవారి తరువాత దీనిని ప్రచారమునకు తెచ్చిన ఘనత అయ్యవారిదే గనుక నిదియు వారు సృష్టించిన రాగములలోనిదిగానే భావించవచ్చును.

### సామ - ఆది

ప. శాంతము లేక సౌఖ్యము లేదు సారసదళ నయన! ॥శాం॥

అ. ప. దాంతునికైన వేదాంతునికైన! ॥శాం॥

చ. దార సుతులు ధన ధాన్యము లుండిన
సారెకు జప తప సంపదగల్గిన! ॥శాం॥

2. యాగాది కర్మము లన్నియు జేసిన!
బాగుగ సకల హృద్భావము దెలిసిన! ॥శాం॥

3. ఆగమ శాస్త్రము లన్నియు జదివిన
భాగవతులనుచు దాగుగ పేరైన! ॥శాం॥

4. రాజాధి రాజ శ్రీ రాఘవ త్యాగ
రాజ వినుత సాధు రక్షక తన కుప! ॥శాం॥

ప. - - - సా రి మా | పా - - | - - పా ||
- - - శాం త ము | లే - - | - - క ||

- - - మ ప ద పా | ప మ మ గ | గ రి రీ గా మ గ ||
- - - సౌ - ఖ్య ము | లే - - - | - - దు - - - ||

2. రి రి మ గ రి సా రి మా | పా - - | - - మ ప ద ప ||
- - - - - శాం త ము | లే - - | - - క - - - ||

దా ద సా ద పా | ప మ మ గ | గ రి రీ గా మ గ ||
- సౌ - ఖ్య ము | లే - - - | - - దు - - - ||

3. రి రి మ గ రి సా రి మా | పా - - | - - మ ప ద ప ||
- - - - - శాం త ము | లే - - | - - క - - - ||

దా ద సా ద పా | మ మ ప ద ప | ప మ గా గ రి గా మ గ ||
- సౌ - ఖ్య ము | లే - - - - | - - - దు - - - - ||

4. రి రి మ గ రి సా రి మా | పా - - | - - ప రి ||
- - - - - శాం త ము | లే - - | - - - - ||

రి మ ప ద సా ప స ద రి స ద పా | మ మ ప ద ప | ప మ గా గ రి గా మ గ ||
శా - - - - - - - - - ఖ్య ము | లే - - - - | - - - దు - - - - ||

రి రి మ గ రి స రి గ సా | సా ధా | - స రి స ||
- - - - - సా - ర స | ద శ | - న య - ||

రీ - - - - రి మ ప ద | సా ద ప | ప మ గా గ ం గా మ గ ||
నా - - - - - - - - - | - - - | - - - - - - - - ||

రి రి మ గ రి సా రి మా | పా - - | పా - -
- - - - - - శాం త ము | లే - - | క - -

౧. ప - - - పా మ దా | సా పా - ద | స ద సా
- - - దాం తు ని | కై - - - | - న వే

సా ప స ద రీ సా ద ద ప | మ మ ప ద పా | ప మ గా గ రి గా మ గ ||
- దాం - - - - - తు ని - | కై - - - - | - - - న - - - - ||

రి రి మ గ రి సా రి మా | పా - - | పా - - ||
- - - - - - శాం త ము | లే - - | క - - ||

చ. - - - పా ప పా | పా ప మ మ గ | గ రి రీ ||
- - - దా ర సు | తు - - లు - | - ధ న ||

రీ - రి స రి గ స | రి స ధా | - స సా ||
- - ధా - న్య ము - | లుం - - | - డి న ||

౨. - - - పా ప పా | ప రి రి మ ప ద | స ద పా - మ ||
- - - దా ర సు | తు - లు - - - | - ధ న - - ||

గ రి రి రి స రి గ స | రి స ధా | - స సా ||
- - - ధా - న్య ము - | లుం - - | - డి న ||

పా - పా మ దా | సా పా - ద | స ద సా ||
- - పా రె కు | జ వ - - | - త వ ||

సా వ స ద రి సా ద ద ప | మ మ ప ద పా | ప మ గా గ రి గా మ గ ||
- సం - - - - వ ద - | క - - - - | త్రి - - న - - - - ||

రి రి మ గ రి సా రి మా | పా - - | పా - -
- - - - - శాం త ము | లే - - | క - -

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "భవరోగములకు మందగు శ్రీరామచంద్రుని పద భక్తిని ఎటులైన సంపాదించుకొనుటకు యత్నించవే మనసా! భోగభాగ్యములకాశించి తిరిగెడు వారు భాగవతులు కారుసుమా! మటుమాయ సంసారమును మనదని యెంచుక తిరుగకువే! నీయందు త్యాగరాజవరదుడగు ఆ శ్రీరామచంద్రుని దర్శించుకొని తరించుటకు మార్గమగునది ఆభక్తియే సుమా" అని అయ్యవారు భగవంతునియందలి భక్తిని నిలుపుకొనుమని తన మనస్సునకు చెప్పుకొనుచున్నారు. మనోజ్ఞములగు ఇట్టి కీర్తనలు నేడు వినిపించుటయే దుర్లభమగుచున్నది.

సామ - చాపు

ప. ఎటులైన భక్తి వచ్చుటకే యత్నము సేయవే ఓమనసా! ॥ఎ॥

అ. ప. మటుమాయ భవమును మనదని యెంచక
వటపత్రశయనుని పాదయుగమునందు! ॥ఎ॥

చ. విద్యాగర్వము లేలే నీవ
విద్యావశముగా నేలే
ఖద్యోతాన్వయ తిలకుని పురమేలే
బుద్ధ్యాళున తోచదేలే ఓమనసా! ॥ఎ॥

2. రామనామము సేయసిగ్గా కారా
దేమి బల్కవు పుంటి బుగ్గా
భామలకడ దాటకుమంటే జగ్గా
పామరతనువు నమ్మ నీరుప్పిగ్గా! ॥ఎ॥

3. భోగ భాగ్యములయందు నిజ
భాగవతులు గాని పొందు రోసి
త్యాగరాజ వరదుని నీయందు
బాగుగా ధ్యానించు భవరోగమందు! ॥ఎ॥

ప. - - ద స | దా పా || మ ప మా - గ | గ రి రీ ||
- - ఎటు | లై న || భ - - - - | క్తి - వ ||

- - స ధ | సా రీ || స రి మ గ గ రి | రి స రి మ ||
- - చ్చుట | కేయ || త్న - - - ము - | సే - - య ||

2. పా ద స | దా పా || మ ప ద మ ప మ | మ మ గ రి రీ ||
వే ఎటు | లై న || భ - - - - - | క్తి - - - వ ||

రి స స ధ | సా రీ || స రి ప మ మ గ | గ రి రి స రి మ ||
- - చ్చుట | కేయ || త్న - - - ము - | సే - - - య - ||

3. పా ద స | దా పా || రి మ ప ద సా | ద ప ప మ మ గ గ రి ||
వే ఎటు | లై న || భ - - - - | క్తి - - - వ - - - ||

రి స స ధ | సా రీ || స రి ప మ మ గ | గ రి రి స రి మ ||
- - చ్చుట | కేయ || త్న - - - ము - | సే - - - య - ||

4. పా ద స | దా ప ద స రీ || మ గ గ రి రి స | స ద ద ప ప మ మ గ ||
వే ఎటు | లై న - - - || భ - - - - - | క్తి - - - వ - - - ||

గ రి పా స ధ | సా రీ || స రి ప మ మ గ | గ రి రి స రి మ ||
- - - చ్చుట | కేయ || త్న - - - ము - | సే - - - య - ||

పా ద స | దా పా || - - - | - - - - ||
- ఎటు | లై న || - - - | - - - - ||

అ. ప. - - ప ద | సా స ద దా || ప పా ద ప మా | ప ద సా ||
- - మటు || మా య - - || భ వ - - - | ము - ను ||

- - ప ద | స రి మ గ రి || స రి గా స | రి స సా ||
- - మ న | ద - - - ని || ఎం - - - | చ - క ||

- - ప ద | సా సా || స ద స ద రి స | దా పా ||
- - వ ట | ప త్ర || శ - య - - - | ము ని ||

పా ప మ | ప ద సా ద ద || పా - మా - | మ గ గ రి స రి గా ||
- పా - | ద - - యు గ || ము - - - | నం - - - దు - - ||

2. రి మ పా ప ద | సా స ద ప మ || గ రి స రి మ ప | ద ప దా ||
- - - మ టు | మా య - - - || భ - వ - - - | ము - ను ||

సా ప ద | స రి మ గ రి || స రి ప మ మ గ | గ రి రి సా ||
- మ న | ద - - - ని || యెం - - - - - | చ - - క ||

- - ప ద | సా సా || స రి గా స | రి స ద ప ||
- - వ ట | ప త్ర || శ - య సు | - ని - - ||

- - రి మ | ప ద సా ద ప || ప ద స ద పా | మ మ గ రి స రి గా ||
- - పా - | ద - - యు గ || ము - - - - | నం - - - దు - - ||

రి మ పా ద స | దా పా || - - - | - - - - ||
- - - ఎ టు | లై న || - - - | - - - - ||

చ. - - ద స | దా పా || మ ప ద మ ప మ | మ గ గ రి రి ||
- - భో - | గ భా || గ్య - - ము - - | లం - - - దు ||

రి స స ధ | స స రి రి || స రి ప మ మ గ | గ రి రి సా ||
ని జ భా - | గ వ తు లు || గా - - - ని - | పొం - - దు ||

రి మ ప ద సా । ప ద పా ప మా ॥ పా -
రో - - - - । - - - - - - ॥ సి -

ప ద । సా స ద దా ॥ ప పా ద ప మా । ప ద సా ॥
శ్యా - । గ రా - - ॥ జ - - - - । వ - ర ॥

ప ద । స రి మ గ రీ ॥ స రి గా స । రి ని సా ॥
దు - । - - - - ని ॥ నీ - - - । యం - దు ॥

ప ద । సా సా ॥ స ద స ద రి స । దా పా ॥
బా - । గు గా ॥ ధ్యా - - - - - । నిం చు ॥

ప మ । ప ద సా ద ద ॥ పా - మా - । మ గ గ రి స రి గా ॥
భ వ । రో - - గ - ॥ మం - - - । దు - - - - - - ॥

రి మ పా ద స । దా పా ॥ - - - । - - - - ॥
- - - ఎ టు । లై న ॥ - - - । - - - - ॥

అవతారిక :

ఈ కీర్తనము నందు "భవాబ్ధి తరుణోపాయము నెరుగని నరులు దుర్జనులను దూషించుట, సజ్జనులను గౌరవించుట సప్తకోటి మంత్రములను పునశ్చరణ చేయుట సర్వాధికారములను కలిగిన సంపన్నులై యుండుట సహస్రనామ భజనలు, సమారాధనములు మొదలగునవి చేయుట ధర్మకర్మాదుల నెన్నిటినైనను చేయుట యందు శ్రద్ధ చూపుదురుగాక. శివాపరాధమును చేయకుండుట వలననే వారికి మోక్షము కలుగుచున్నది కాని ఇతరములగు మపాయముల వలన కాదుసుమా !'' అని అయ్యవారు తన మనస్సునకు బోధించుచున్నారు.

ఇదియు మరుగుపడి యుండి ఇప్పుడు బయల్పడిన రచనలలో నొకటి. ఇందుగల సాహిత్యము కొంతవరకు అయ్యవారి ధోరణికి అనుగుణముగానున్నను మాటలు మాత్రము అందముగా అమరుటలేదు. యతి ప్రాసలయందు సౌలభ్యమును కనబడుటలేదు.

సామ - ఆది

ప. శివాపరాధము చేయ రాదు
చింతించక వినవే ఓ మనసా ! ॥శి॥

అ. ప. భవాబ్ధి కారణ బాధలు తీర్పగ
పామరుల నెవరు పాలింతురు ! ॥శి॥

చ. దుర్జనులను దూషించితేనేమి
సజ్జనులను భూషించితేనేమి
ధర్మ కర్మము జేసితేనేమి
నిర్మల త్యాగరాజు పొగడితేనేమి ! ॥శి॥

ప. ప దా సీ దా ప ప | మ ప దా ప మ | గ రి రీ ||
శి వా ప రా ము - | చే - - - య | రా - దు ||

- స ధా స రీ స రి ప మ మ గ గ రి | రీ సా | ధ స రి మ ||
- చిం - తిం - చ - క - వి - న - | వే ఓ | మ న సా - ||

2. ప ద సీ రి మ గీ గ రి రి స సీ ద ద ప ప మ | ప మ ప దా ప మా | గ రి రీ ||
శి - వా - - - ప - రా - - - ధ - ము - | చే - - - - య | రా - దు ||

స రి ప మ మ గ గ రి రి స రి ధ | సా రి మ ప ద | సా ద ప ద ప మా ||
చిం - - - తిం - - - చ క వి న | వే ఓ - - - | మ న - సా - - ||

3. ప ద సీ రి మ గీ గీ రి రి సీ సీ ద ద ప ప మ | రి మ పా ద సీ ద ప మా |
శి - వా - - - ప - రా - - - ధ - ము - | చే - - - - - - య |

మ గ గ రి రీ
రా - - - దు

- స రి గ స రీ స స రి ధ | సా రి మ ప ద | సా ద ప ద ప మా ||
- చిం - - తి - చ క వి న | వే ఓ - - - | మ న - సా - - ||

ప దా సీ దా ప ప | మ ప దా ప మ | గ రి రీ ||
శి వా ప రా ధ ము | చే - - - య | రా - దు ||

సా - - - | - - - - | - - - - ||
- - - - | - - - - | - - - - ||

అ. ప. ప ద పా ప మ ప ద సీ సీ | స రి మా మ గీ గ రి | స రి స స ||
భ వా - - బ్ధి తా - ర ణ | భా - - ధ - లు - | దీ - ర్చ గ ||

- ద రి స సా స ద దా పా ప మ | పా ద స ద ప మ గ గ రి | సా స రి మా ||
- పా - మ రు ల - నె వ రు - | పా - - - - లిం - - - | తు రు - - ||

౩. పా ద ప మ గ సా రి మ ప ద స స | స రి స మ మ గ గ రి | స రి స స ||
శ వా - - - ద్ది తా - - - ర ణ | చా - - - ధ - ల - | దీ - ర్ఘ గ ||

- ప దా ద రీ స స ద దా ప | స రి మ ప ద స ద ప | మ గ గ రి స రి మా ||
- పా - మ రు ల నె - వ రు | పా - - - లిం - - - | తు - - - రు - - ||

ప దా స దా ప ప | మ ప దా ప మ | గ రి రి ||
శి వా ప రా ధ ము | చే - - - య | రా - డు ||

సా - - - - - - | - - - - | - - - - ||
- - - - - - - | - - - - | - - - - ||

చ. - పా ప పా - ద ప మ గ గ రి రి | - స రి గ సా | రి స ఖ స ||
- దు ర్జ ను - - - ల - ను - - | - దూ - షిం - | చి తే నే మి ||

- స ధా స రి స రి మా మా | - ప దా స సా | దా ప ప ||
- స - జ్జ ను ల - - ను | - భూ - షిం చి | తే నే మి ||

- ప దా ప మా ప ద స స | స రి మా మ గ గ రి | స రి స స ||
- ధ - ర్మ - క - ర్మ ము | జే - - - - సి - | తే - నే మి ||

- ద రీ స సా స ద దా పా ప మ | పా ద స ద ప మ గ గ రి | సా స రి మా ||
- ని - ర్మ ల త్యా - గ రా - జు | పొ - - గ - డి - తే - | నే మి - - ||

ప దా స దా ప ప | మ ప దా ప మ | గ రి రి ||
శి వా ప రా ధ ము | చే - - - య | రా - డు ||

సా - - - - - - | - - - - | - - - - ||
- - - - - - - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు సీతాపతియగు శ్రీరామచంద్రుడు వాతాత్మజాదులు తన్ను కొలుచు సమయమున ప్రేమతో నా భక్తులకు ఈ మహిని భయమేమిటికి ? అని పలికిన పలుకులు నిజమని తాను నమ్మినట్లు చెప్పుకొనుచున్నారు.

కొన్ని కీర్తనముల యందు అయ్యవారు శ్రీరామచంద్రుని దర్శించినట్లును, ఆ దేవుడు తనతో పలికినట్లును చెప్పుకొన్నారు. దీనిని బట్టి అయ్యవారికి శ్రీరామచంద్రుని స్వప్న సాక్షాత్కారము కలుగుచుండుటయో భావనా బలమో యుండి యుండునని తలచవలసి యున్నది.

**రాగ లక్షణము :**

ఖమాసు లేక ఖమాచ్ 28వ మేళమగు హరికాంభోజి జన్యము. ప్రాచీనము, రక్తి రాగము.

ఆరోహణ : స మ గ మ ప ద ని స

అవరోహణ : స ని ద ప మ గ రి స

ఇందు కాకలి నిషాదచ్ఛాయలను పలికించుచూ కొందరు భాషాంగముగా పాడు చున్నారు. కాని త్యాగరాజస్వామి వారి కీర్తనల యందు అట్టి ప్రయోగములు సంప్రదాయజ్ఞుల వలన వినవచ్చుటలేదు. ఇది దేశీయ రాగమనియు కొందరి మతము. ఇందు కొందరు వాగ్గేయ కారుల రచనలు కూడ అచ్చటచ్చట కనబడుచున్నవి. మహానుభావులైన రామదాసుల వారు యీ రాగమున కొన్ని రచనలను చెప్పియున్నారు.

**ఖమాసు - ఆది**

ప. సీతాపతీ నా మనసునా సిద్ధాంతమని యున్నానురా ॥సీ॥

అ. ప. వాతాత్మజాదుల చెంతనే వర్ణించిన పలుకులెల్ల ॥సీ॥

చ. ప్రేమజూచి నాపై పెద్దమనసు జేసి
నీ మహిమ లెల్ల నిండార జూపి
ఈ మహిని భయమేటి కన్న మాట
రామచంద్ర త్యాగరాజ వినుత ! ॥సీ॥

ప. - - - మా మ గ గ మ | పా - మ | ని ద ని ద ||
- - - సీ తా - - - | తి - నా | - మ న సు ||

2. పా ప ద ప మ మా మ గ గ మ | పా - ప ద | సీ ద ని సా ని ద ||
నా - - సీ - - తా - - ప | తి - నా - | - మ - న సు - ||

ప ద ని ద ద ప మా మ గ గ రి | మ గ రి సా - స మ |
సి ద్ధాం - - త | మ - - ని - యు -

గ మ ప ద ని స దా ||
- - నా్న - - - ను ||

ద నీ ద ప మ ప మ మా మ గ గా మ | పా - - | - - - - ||
రా - - - - సీ - - తా - - ప | తీ - - | - - - - ||

అ. ప. - - - ప ద నీ ద ని సా స ని | సా - స | స సా స ద ||
- - - వా - - తా - - త్మ - | జా - దు | ల చెం త - ||

ద నీ ద ప మ ప ద ని ద ని సా స ని | సా - స మ | గ సా స ద ||
నే - - - - వా - - తా - - త్మ - | జా - దు - | ల చెం త - ||

ద నీ దా - ప స స ద స ద | ద పా దా - ని ద | ప మ పా ద ప ||
- నే - - వ - ర్ణిం - - చి | న - నీ - ప - | లు - కు లె - ||

మ గ మా ప స స రి ని ద | ద పా దా - ప మ | గ మ ప మ ||
- - ల్లి వ - ర్ణిం - - చి | న - నీ - ప - | లు కు లె - ||

ప ద ని స ద ప ప మ మా మ గ గా మ | పా - - | - - - - ||
ల్లి - - - - - సీ - - తా - - ప | తీ - - | - - - - ||

చ. - - - పా పా - పా - మా | దా - దా - ద ని | స స ద సీ ద ||
- - - ప్రేమ - జూ - పి | నా - పై - పె - | ద్ద మ - న సు ||

ని ద ప మ గ మ ప ద నీ ద ప మ | మ గ రి సా - స మ |
చే - - సి - - నీ - - మ హి మ | తె - - ల్లా - నిం - |

గ మ ప ద ని స స ద ||
- - డా - - - ర - ||

1. ద నీ ద ప మ ప ద నీ ద ని స ని | సా - సా - స | స సా స ద ||
జూ - పి - - ఈ - - మ - హి ని | భ - య - మే | టి క న్న - ||

2. ద నీ ద ప మ ప ద నీ ద ని స ని | సా - సా - స మ | గ సా స ద ||
మా - ట - - ఈ - - మ - హి ని | భ - య - మే - | టి క న్న - ||

ద ని దా - ప స స ద ని ద | ద పా దా - ని ద | ప మ పా ద మ ||
మా - ట - రా మ చం - ద్ర - | త్యా - గ - రా - | - - జ వి - ||

మ గ మా ప స స రి ని ద | ద పా దా - ప మ | గ మ ప మ ||
ను - త రా మ చం - ద్ర - | త్యా - గ - రా - | - జ వి ను ||

ప ద ని స ద ప శ మ మా మ గ గా మ | పా - - | - - - - ||
త - - - - - సీ - - తా - - ప | తి - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు శ్రీరామచంద్రుని సుజన జీవన, సుగుణ భూషణ, చారునేత్ర, శ్రీకళత్ర, శ్రీరమ్యగాత్ర, తారకాధి పానన, ధర్మపాలన మొదలగు విశేషణములతో త్యాగరాజ స్వామి కీర్తించుచున్నారు. ఇచట ఒక విశేషము పేర్కొనవలసి యున్నది. భక్తులు, పండితులు ఐన వారెవరో త్యాగరాజస్వామి కీర్తనల నుండి అష్టోత్తరము, సహస్రనామావళి, ఏర్చి కూర్చి అయ్యవారి సమాధి వద్ద రామచంద్రునికి పూజాకైంకర్యములు చేయునపుడు ఉపయోగించునట్లు ఏర్పరచి యున్నారు. ఇట్టి మహాత్కార్యములను చేసెడివారు మహనీయులు గాక సామాన్యులు కారు.

ఖమాసు - రూపకం

ప. సుజన జీవన రామ సుగుణ భూషణ రామ ! ॥సు॥

అ. ప. భుజగ భూషణార్చిత బుధజనావన
అజవందిత శ్రిత చందన దశతురంగమా రామ ! ॥సు॥

చ. చారునేత్ర శ్రీకళత్ర శ్రీరమ్యగాత్ర
తారకనామ సుచరిత్ర దశరథ పుత్ర
తారకాధి పానన ధర్మపాలక
తారయ రఘువర నిర్మల త్యాగరాజ సన్నుత ! ॥సు॥

వ. మ గ । స స గ రి గ ॥ మా । - - - - ॥
సు జ । న జీ - - వ ॥ నా । - - - - ॥

2. మ గ । స స గ రి గ ॥ మా । - - గ మ ॥
సు జ । న జీ - - వ ॥ నా । - - రా మ ॥

3. ప మ గ । - స స గ రి గ ॥ మా - మ ప దా ॥
- సు జ । - న జీ - - వ ॥ నా - రా - మా ॥

4. ప మ గ । - స స గ రి గ ॥ మా । - - గ మ ॥
- సు జ । - న జీ - - వ ॥ నా । - - రా మ ॥

ప ద । ప - ద ని సా ని ద ॥ పా । - మ పా ద పా ।
సు గు । ణ - భూ - - ష - ॥ ణా । - రా - మా - ॥

5. మ గ । స స గ రి గ ॥ గ మ ప మ । ప ద ప ద ని ద ద ప ॥
సు జ । న జీ - - వ ॥ నా - - - । - - రా - మా - - - ॥

మ ని । ద ద ని సే ని ॥ సా । - మ పా ద పా ॥
సు గు । ణి భూ - - ష ॥ ణా । - రా - మా - ॥ ॥సు॥

6. మ గ । స స గ రి గ ॥ గ మ ప మ । ప ద ప ద ని ద ద ప ॥
సు జ । న జీ - - వ ॥ నా - - - । - - రా - మ - - - ॥

ప మ నీ । ద ద ని సా స ని ॥ సా । - ప సే ని ద పా ॥
సు - గు । ణ భూ - - ష - ॥ ణా । - రా - - మా - ॥

మ గ । స స గ రి గ ॥ మా । పా - - ॥
సు జ । న జీ - - వ ॥ న । - - - ॥

అ. ప. - ప ద । - ప ద ని సా సని ॥ సా । - - స స ॥
- భు జ । - గ భూ - - ష - ॥ ణా । - - ర్భి త ॥

స మ । గ సా ని ॥ ద స ని । దా ద ప మా ॥
బు ధ । జ నా వ ॥ నా - - । - - - - ॥

2 - ప ద । - ప ద ని సా స ని ॥ సా । - - స స ॥
- భు జ । - గ భూ - - ష - ॥ ణా । - - ర్భి త ॥

- స మ । గ సా ని ॥ ద స నీ । దా - - ॥
- బు ధ । జ నా వ ॥ నా - - । - - - ॥

ని స రీ । సా ని ద ॥ ని స । స ద ని ద ప ॥
అ - జ । వం ది త ॥ శ్రిత । చం - - ద న ॥

ప ద । ప ద ని సా రి స ని ద ॥ పా । - ప స ని ద పా ॥
ద శ । తు రం - - - - గ - ॥ మా । - రా - - మా - ॥

మ గ । స స గ రి గ ॥ మా । పా - - ॥
సు జ । న జీ - - వ ॥ న । - - - ॥

చ. - గ । మ పా ద ॥ ద ని సా । ని దా ప ॥
- చా । రు నే త్ర ॥ శ్రీ - - । క ళ త్ర ॥

పా । స ని ద ప మ ॥ మ గ రి ప । మా - - ॥
శ్రీ । - - ర - మ్య ॥ గా - - - । త్ర - - ॥

2. - గ । మ పా ద ॥ ద ని సా । స ని ని ద ద మ ॥
- చా । రు నే త్ర ॥ శ్రీ - - । క - ళ - - త్ర ॥

పా । స ని ద ప మ ॥ మ గ రి ప । మా - - ॥
శ్రీ । - - ర - మ్య ॥ గా - - - । త్ర - - ॥

- గ । మ పా ద ని సా ॥ స ప । స స ని ని ద మ ॥
- శా । ర శ నా - - ॥ మ ను । చ రి - - - త్ర ॥

- ప స । ని ద పా మ గ రి ప ॥ మా । - - గ రి సా ॥
- ద శ । - ర ధ పు - - - ॥ త్రా । - - - - - ॥

1. - పా । ద ప ద ని సా స ని ॥ సా । - - స స ॥
- శా । ర - శా - - ధి - ॥ పా । - - న న ॥

2. - పా । ద ప ద ని సా స ని ॥ ని స రీ । సా స స ॥
- శా । ర - శా - - ధి - ॥ పా - - । - న న ॥

- స మ । గా సా స ॥ ద స నీ । దా - ని ద ప మా ॥
- ధ - । ర్మ పా ల ॥ కా - - । - - - - - - - ॥

3. - పా । ద ప ద ని సా స ని ॥ ని స రీ । సా స స ॥
- శా । ర - కా - - ధి - ॥ పా - - । - న న ॥

- స మ । గా సా స ॥ ద స నీ । దా - - ॥
- ధ - । ర్మ పా ల ॥ కా - - । - - - ॥

ని స రీ । స స ని ద ॥ ద ని సా । స ద నీ ద ప ॥
శా - - । ర య ర ఘు ॥ వ - ర । ని - - ర్మ ల ॥

ప ద । ప ద ని సా రి స ని ద ॥ మా । - ప స ని ద పా ॥
త్యా - । గ రా - - - - జ - ॥ స । - న్ను - - త - ॥

మ గ । స ప గ రి గ ॥ మా । పా - - ॥
ను జ । న జీ - - వ ॥ నా । - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "సామదాన భేద దండములను ఉపాయములు రాజనీతి దురంధరుడవగు నీకు తెలిసినట్లు వేరెవ్వరికిని తెలియవు. అందు వలననే విభీషణునికి లంకాపట్టణము నొసగుదునని వాగ్దానము చేయు సమయమున, లక్ష్మణాదులు రావణుడు శరణనిన నో ఏమిచేసెద వనియడుగగా అతనికి అయోధ్యనిత్తునని చెప్పితివి. ఇట్టి మహానుభావుడవగు నీ మహిమను పరమ శాంభవాగ్రేసరుడైన రావణుడు కూడ తెలుసుకొన జాలక పోయె"నని త్యాగరాజ స్వామి శ్రీరామచంద్రుని గుణగణములను పొగడుచున్నారు.

**రాగ లక్షణము :**

కాపి నారాయణి 28 వ మేళమగు హరికాంభోజి జన్యము. రక్తిరాగము.

ఆరోహణ : స రి మ ప ద ని స

అవరోహణ : స ని ద ప మ గ రి స

ఇందు యితరుల రచనలు కానవచ్చుట లేదు. ఇది ప్రాచీనము కాదు దీనిని కూడా అయ్యవారే సృష్టించి యుండవచ్చును.

**కాపినారాయణి - ఆది**

ప. సరస సామదాన భేదదండ చతుర సాటిదైవమెవరె బ్రోవవే ! ॥స॥

అ. ప. పరమ శాంభవాగ్రేసరుండనుచు-బల్కు రావణుండు తెలియలేకపోయె ॥స॥

చ. హితవుమాటలెంతో బాగ బల్కితివి
సతముగా నయోధ్య నిచ్చేనంటివి
అతని సహోదరుని రాజుగాను చేసి
హితము జేసితివి త్యాగరాజనుత ! ॥స॥

ప. - - - పసస రి మ | పా - పా - ప | మ మా గ ||
- - - సర స సా మ | దా - న - భే | ద దం డ ||

2. రి గా రి - స స స రి మ | ప ద ప ద నీ ని ద | ద ప మా గ ||
చ తు ర - స ర ప సా మ | దా - న - - భే - | ద - దం డ ||

3. రి గా రి - స స స రి మ రి మ ప మ | ప ద ప ద ని స సి ని |
చ తు ర - స ర స సా - - - మ - | దా - న - - - భే - |

ని ద ద ప ప మ మ గ
ద - దం - - - డ -

రి గా రి - స స స ని ని ధ ని | సా - సా - రి మ | ప ద నీ ద ||
చ తు ర - సా టి దై - - - వ | మె - వ - రే - | - - బ్రో వ ||

స ని ని ద ద ప మ గ రి స రి మ రి మ ప మ | పా - పా - - | - - - - ||
వే - - - - - స ర స - సా - - - మ - | దా - న - - | - - - - ||

అ. ప. - - - ని ని ని నీ ని | ని ద దా ద ప | మ పా ద ||
- - - ప ర మ శాం చ | వా - - గ్రే - | స రుం డ ||

2. నీ - సా - ని ని ని నీ ని | ద ని ద ని ద ని ద ప | మ పా ద ||
ను - చు - ప ర మ శాం భ | వా - - - - - గ్రే - | స రుం డ ||

3. నీ - సా - ని ని ని నీ ని | ని ద స ని ని ద ద ప | ప మ పా ద ||
ను - చు - ప ర మ శాం భ | వా - - - - - గ్రే - | స - రుం డ ||

1. నీ - సా - స స స స ని స రి | నీ - నీ - ద ని | ద ప మా మ గ ||
ను - చు - ప లు కు రా - - వ | ణు - డు - తె లి | య - తే క - ||

2. రీ - మా - సస స షదనిసరిస | నీ - నీ - దని | దపమామగ ||
పో - యె - పలుకురా - - - - వ - | ణు - డు - తెలి | య - లే క - ||

రీ - మా - మగరిసరిమరిమపమ | పదపదనిసనిని |
పో - యె - పరస - సా - - - మ - | దా - న - - - భే - |

నిదదపపమమగ ||
ద - దం - - - డ - ||

రిగా రీ - సస సధినిధని | సా - సా - రిమ | పద నీ ద ||
చతుర - సాటిదై - - - - వ | మె - వ్వ - రే - | - - ద్రో వ ||

సనినిదదపమగరిసరిమరిమపమ | పా - పా - - | - - - - ||
వే - - - - - నరస - సా - - - మ - | దా - న - - | - - - - ||

చ. - - - నిదప దాప | దా - దా - రి | మపదనిద ప ||
- - - హితవుమాట | లెం - తో - జా | గప - - ల్కి - ||

దా - దా - రిమమమామగ | రి గా సా - రి | మ పదనీద ||
తి - వి - సతముగా న - | యో - ధ్య - ని | చ్చెనం - - టి ||

2. పా - నిదపా దానిదపా దానిద | పా దానిదపమరి | మపదనీ దప ||
వి - హిత వుమా - - - ట - - | లెం తో - - - - జా | గప - - ల్కి - ||

దా - దా - రిమమమామగ | రీ - సా - రి | మ పదనీద
తి - వి - సతముగా న - | యో - ధ్య - ని | చ్చెనం - - టి

1. పా - నినినినీని | నిదదాదప | మపాద ||
వి - అతనిసోద | రు - వి రా - | ఖగాము ||

2. నీ - సా - ని ని ని నీ ని | ని ద దా ద ప | మ పా ద ||
చే - సి - అ త ని సో ద | రు - ని రా - | జు గా ను ||

నీ - సా - ని ని ని నీ ని | ని ద స ని ని ద ద ప | ప మ పా ద ||
చే - సి - అ త ని సో ద | రు - ని - - - రా - | జు - గా ను ||

1. నీ - సా - ప స సా స ని స రి | నీ - నీ - ద ని | ద ప మా మ గ ||
చే - సి - హా త ము చే - - సి | వి - వి - శ్యా - | గ - రా జ - ||

2. రీ - మా - స స సా ప ద ని స రి స | నీ - నీ - ద ని | ద ప మా మ గ ||
ను - త - హా త ము చే - - - సి - | వి - వి - శ్యా - | గ - రా జ - ||

రీ - మా - మ గ రి స రి మ రి మ ప మ | ప ద ప ద ని స స ని |
ను - త - స ర స - సా - - - మ - | దా - న - - - భే - |

ని ద ద ప ప మ మ గ ||
ద - దం - - - డ - ||

రి గా రీ - స స స ని ని ధ ని | సా - సా - రి మ | ప ద నీ ద ||
చ తు ర - సా టి దై - - - వ | మె - వ్వ - రే - | - - బ్రో వ ||

స ని ని ద ద ప మ గ రి స రి మ రి మ ప మ | పా - పా - - | - - - - ||
వే - - - - - స ర స - సా - - - మ - | దా - న - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "రాజాధిరాజువును, రవికోటితేజుడవును, అగు నిన్ను పూజించి ఇంద్రాదులు దిక్కులకు రాజులైనారట. శ్రీపతీ ! నీ పదచింతనమే నాజీవనము" అని త్యాగరాజస్వామి శ్రీవారిని కీర్తించుచున్నారు.

**రాగ లక్షణము :**

నాగస్వరావళి 28 వ మేళమగు హరికాంభోజి జన్యము.

**ఆరోహణ** : స గ మ ప ద స

**అవరోహణ** : స ద ప మ గ స

ఇది రక్తిరాగము. ఇందు ఇతరుల రచనలు కానవచ్చుట లేదు. ఇదియు అయ్యవారు సృష్టించిన రాగములలో నొకటికావచ్చును. దీనియందు రిషభ, నిషాదములు లేకుండుటచే దీనిని మరికొన్ని ఇతర మేళకర్తలకు జన్యముగా చెప్పుకొనవచ్చును. కాని దీనిని హరికాంభోజిజన్యము గనే పెద్దలు చెప్పియున్నారు.

### నాగ స్వరావళి - ఆది

ప. శ్రీపతే నీపద చింతనే జీవనము ! ॥శ్రీ॥

అ.ప. నే పరదేశి నా గాసి బాపవే చనువున దయచేసి ॥శ్రీ॥

చ. రాజాధిరాజ రవికోటితేజ
పూజించి నిన్నింద్రాదులు ది
గ్రాజులై వెలయలేదా
రాజిల్లు శ్రీత్యాగరాజునికి ! ॥శ్రీ॥

ప. - - - ప ద సీ ద పా | మా - గ మ | ప ప మ ప ద ప ||
- - - శ్రీ - - ప తే | నీ - - - | - - పా - - - ||

2. ప ద ద ప ద సీ ద పా | మా పా ద ప మా గ మ | ప ప మ ప ద ప ||
ద - - శ్రీ - - ప తే | నీ - - - - - - - | - - పా - - - ||

1. ప ద ద ప ద సీ ద ప ద సా | - సీ ద ప మ గ మ | గ గ సా స గ మ ప ||
ద - - చిం - - త నే - - | - జీ - - - - - - | - - వ - - - - - ||

2. ద ద ప మ గ మ ప ద సా ద ప ద సా | - సీ ద ప మ గ మ |
ము - - - - - - చిం - - త నే - - | - జీ - - - - - - |

గ గ స గ మ గ మ ప ||
- - వ - న - - - ||

మ ద ద ప ప మ - ప ద సీ ద పా | - మ - - - | పా - - ||
ము - - - - - - - శ్రీ - - ప తే | - - - - - - | - - - ||

అ. ప. - - - గ స గ గా | స గ మ గ స గ మ గ | స గ మ గ పీ మ మ గ ||
- - - నే - వ ర | దే - - - శి - - - | నా - - - గా - - - ||

సా - సీ ద నీ ద సీ | ద నీ స ద | ప ప ద సా ||
సి - శా - ప వె చ | ను వు న ద | య చే - - ||

సీ ద ప ద ప మ ప ద సీ ద పా | - మ - - | పా - - ||
సి - - - - - - శ్రీ - - ప తే | - - - - | - - - ||

చ. - - - పా మ ప మ మ ప | మ ప మ ప ప మ ప | మ గ ప మ మ గ ||
- - - రా జా - - - - | రా - - - జ ర వి | కో టి తే - - - ||

సా - సా గా గ । సగమా మ గ మ । పా ప మ ప ద ద ॥
జా - పూ జిం చి । ఇం - - - ద్రా - । - - దు - లు - ॥

పా - గ స గ గా । స గ మ గ స గ మ గ । స గ మ గ ప మ మ గ ॥
ది - గ్రా - జు లై । వె - - - ల - - - । య - - - లే - - - ॥

సా - స ద స ద స । ద స ద ద సా ప ద । సా సా స ద ప ద ॥
చా - రా - శి - ల్లు । శ్రీ - - - - త్యా - । - గ రా - - - ॥

స ద ప ద ప మ ప ద స ద పా - మ । పా - - । - - - - ॥
జు - ని - కి - శ్రీ - - ప తే - - । - - - । - - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు శరణాగత వత్సలుడును, శేషశయనుడును వగు పరమాత్మునికి అసూయాగ్రస్తులై తన చుట్టు నుండు జనులు తనను పెట్టెడి బాధలకు తాళజాలక ఇంకను తీను కర్మానుభవము పూర్తి కాలేదా? "అని అనుకొనుచూ'' యీవరకు జూచినది చాలదా ? నన్ను ఇంకను రక్షించుటకు వేళకాలేదా ?" అని త్యాగరాజస్వామి మొరబెట్టుకొనుచున్నారు.

**రాగ లక్షణము :**

శంకరాభరణము ప్రాచీనము. సంపూర్ణసంపూర్ణము. సర్వగమకవరికాదులతో నొప్పు చున్న రక్తిరాగము. ఇందు త్యాగరాజస్వామివారికి పూర్వులైన వాగ్గేయకారులనేకులు ఎన్నియో రచనలు చేసియున్నారు. ఇది అనేకజన్యరాగములకు జనకరాగమై కర్ణాటక సంగీత సామ్రాజ్యమున ఒక మహాప్రభువు వలె నొప్పుచున్నది ఇప్పటి వాడుకప్రకారము ఇది 29 వ మేళకర్త. నిజమునకు మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వమే అత్యంత మధురమగు యీరాగము వాడుకయందున్నది.

### శంకరాభరణం - ఆది

ప. ఈవరకు జూచినది చాలదా యింకనారీతియా ॥ఈ॥

అ. ప. పావనము సేయుశక్తి కణగని
పాపముగలదా కరివరద న ! ॥నన్ను॥

చ. శ్రీశరణాశుగాశన శయన వ
రేశ నీపద కుశేశ యార్చనము
నేసేయక దురాశచే భవ
పాశబద్ధుడై గాసి తాళని న ! ॥నన్ను॥

2. పరలోక భయ విరహితులైన
నరులు నాదుపై మరి యసూయల
బలచిన బాధలు తరముగాక నీ
చరణ యుగములను శరణొందిన ! ॥నన్ను॥

3. నాగాశన సదాగమన ఘృణా
సాగర నిన్నువినాగతి యెవరు నీ
వేగతి యని మొరలనిడు
త్యాగరాజుని రాగరహిత న ! ॥నన్ను॥

ప. - - - గ మ ప ద ని | సా - స | స స ని దా ప మ ||
- - - ఈ - వ ర కు | జూ - చి | న ది - - చా - ||

2. గ మ ప గ మ రి గ మ ప ద ని | ని స గ రి స ని స | స స ని దా పా
అ - - దా - - ఈ - వ ర కు | జూ - - - - - - చి | న ది - - చా

3. ప ద ప మ గ రి గ మ ప ద ని | స రి గ మ గ రి స | స రి స ని ద ప ||
అ - - దా - - ఈ - వ ర కు | జూ - - - - - - చి | న - ది - - చా ||

4. ప ద ప మ గ రి గ మ ప ద ని | స రి గ మ గ రి స ని | ద రి స ని ద ప ప మ ||
అ - - దా - - ఈ - వ ర కు | జూ - - - - - చి - | న - ది - - - చా - ||

గ మ ప గ మ రి రి మ రీ సా ధ ని | సా - స రి | గ మ ప ద ని స రి స ||
అ - - దా - - యిం - - క నా - | - - రీ - | - - తే - - - - - - ||

5. ని ద ప మ గ రి గ మ ప ద ని | స రి గ మ గ రి స ని |
నా - - - - - - ఈ - వ ర కు | జూ - - - - - - చి - |

ద రి స ని ద ప ప మ ||
న - ది - - - చా - ||

గ మ ప గ మ రి రి మ రీ సా ధ ని | సా - ప మ | గ రి స ని ద ప రి స ||
అ - - దా - - యిం - - క నా - | - - రీ - | - - తే - - - - - - ||

ని ద ప మ గ రి గ మ ప ద ని | సా - స | స ద నీ సా ||
నా - - - - - - ఈ - వ ర కు | జూ - చి | న - - ది ||

అ. ప. - - - సా స ని దా ప మ | గ మ ప గ మ రి గ | మ ప ప ద నీ ||
- - - పా వ - న ము - | సే - - యు - - క | క్తి క ల - గ ||

17)

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "శ్రీరామచంద్రుని దర్శించి తరించు ఆపేక్షతో ఎదుట నిలచితే నీదు సొమ్మేమిపోవురా? నిన్ను చూచి యానందించెదను గాని వరాలడుగను సుమా! విదేహజా రమణుడవైన నిన్ను గాక వేరు దేవతలను వేడను. నాకు దర్శన మీయకుండుటయేనా నీ శౌర్యము! ఇట్టి హరామితనములు చేయుటవలన సురాసురులు మెత్తురా ?'' అని శ్రీరామ చంద్రునికి చెప్పుకొనుచూ త్యాగరాజస్వామి 'నుదుటివ్రాతగాని, మట్టుమీర తరమా' అని వాపోవుచున్నారు.

శంకరాభరణము - ఆది

ప. ఎదుట నిలచితే నీదు సొమ్ములేమి పోవురా ! ॥ఎ॥

అ. ప. నుదుటివ్రాత గాని మట్టుమీరను నా
తరమా తెలిసి మోస పోదునా ! ॥ఎ॥

చ. సరాసరిగ జూతురా నా యవ
సరాల దెలియుము వరాలడుగ జా
లరా సకల దేవరాయ మనవి వి
న రాఘహర సుందరాకార నా ! ॥ఎ॥

2. విదేహజా రమణ దేవ బ్రోవగ
నిదే సమయ మన్యదేవతల వే
డదే మనసు దెలియదేమి రాఘవ
ఇదేటి శౌర్యము పదే పదే నా ! ॥ఎ॥

3. తరాన దొరకని పరాకు నాయెడ
హరామ జేసితే సురాసురులు మె
త్తురా ఇపుడు ఈ హరామి తన మే
లరా ధర త్యాగరాజనుత నా ! ॥ఎ॥

వ. - - మ గ మా పా | పా ప మ ప | ప ద నీ సా ||
- - ఎదు ట ని | లచి - - | - - - తే ||

2. - - గ ప ప ప మ గ గ ప మ | పా ప మ ప | ప ద ని సా ||
- - ఎ దు ట - - - ని - - | ల చి - - | - - - తే ||

- - సా స ని ద ని పా | పా - మ గా - మ | పా - మ గా మ ప ||
- - నీ - - - - దు | - - - సొ - - | - - - మ్ము - - ||

గ మ రి సా - ని సా గ రి రి ప | రి గా | గ మ ద ప ప గ రి ||
- - - ఏ - - - - - - మి - | పో - | - - - - - వు - ||

సా - - - - సా - రి | స ని దా పా | పా - మ గా మ ప || గ మ రి
రా - - - - నీ - - | - - - దు | - - - సొ - - || మ్ము - -

3. - - గ ప ప ప మ గ గ మ ప మ | మ ప ద ప ప ద ని ద | ద ని స ని ని స గ రి ||
- - ఎ దు ట - - - ని - - - | ల - - - చి - - - | - - - - తే - - - ||

స ని ద ప మ ప ద ని సా - రి స ని ద | పా ప మ |
- - - - నీ - - - - - - - - - - | దు - - |

గ మ ప మ ప మ గ రి || గ రి స ని
సొ - - - మ్ము - - - || - - - -

- - సా - ని స గ రి రి స | రి గా | గ మ ద ప ప గ రి ||
- - ఏ - - - - - - మి - | పో - | - - - - - వు - ||

సా - - - - మ ప ద ని | సా - రి స ని దా | పా - మ గ మ ప మ ||
రా - - - - నీ - - - | - - - - - - | దు - - సొ - - - ||

ప మగ రి
మ్మ - - -

4. - - సా - ని స గ రి రి స | రిగా | గ మ ద ప ప గ రి ||
- - ఏ - - - - - - మి - | పో - | - - - - - - వు - ||

సా - - - - మ ప ద ని | స రి గ మ గ రి స ని | ద పా రి స ని ద ప ||
రా - - - - నీ - - - | - - - - - - - - - - | దు - - సొ - - - ||

ప మ గ రి
మ్మ - - -

5 - - సా - ని స గ రి రి స | రి గా | గ మ ద ప ప గ రి ||
- ఏ - - - - - - మి - | పో - | - - - - - వు - ||

సా - - - - గ రి స ని | ద ప రి స ని ద పా | స ని ద ప మ గ ప మ ||
రా - - - - నీ - - - | - - - - - - - - | దు - - - - - - సొ - ||

గ రి స ని సా - ని స గ రి రి స | మ ప ద ని స ని ద ప | గ మ ద ప పా గ రి ||
- - - - మ్మే - - - - - మి - | పో - - - - - - - - | వు - - - - - - - - ||

సా మ గ మా పా | పా ప మ ప | ప ద నీ సా ||
తా ఎ దు ట ని | ల చి - - | - - - తే ||

అ. ప. - - నీ స ని ద ప ప స | స ని ధ పా - మ | గా మ ప గా మ రి ||
- - మ దు - - టి వ్రా - | - - - త - - | గా - - - - - - ||

1. మ ప ద ని స రి స ని ని స ని ద ద ని ద ప | ప సా ని ద పా మ |
ని - - - ను - ఈ - - - టి - వ్రా - - - | - - - త - - |

గ మ ప మ ప మ గ రి ||
గా - - - - - - - - ||

గా మ ప మ ప ద ప | ప మ పా ప ద నీ | సా స ని ద ప ||
ని మ - - ట్టు - - | మీ - - - - ర | ను నా - - - ||

3. మ ప ద ని స రి స ని ని స ని ద ద ని ద ప | ప సా ని ద పా మ |
- - - - ను - దు - - - టి - వ్రా - - - | - - - త - - |

గ మ ప మ ప మ గ రి ||
గా - - - - - - - - ||

గా మ గ మ పా మ ప మ ప దా ప | ప మ పా ప ద నీ | స రి గ మ గ రి స ని ||
ని మ - - - - ట్టు - - - - - | మీ - - - - ర | ను - - - - - - - - ||

గ రి స ని స ని సా గ రి రి మ గ | గ రి సా | స ని ప ద ని ||
- - - నా - - త - - ర - - | మ - తె | లి - - సి - ||

సా - రి స ని ద పా మ ప ద ని | స రి గ మ గ రి స ని |
మో - - - - - వ లో - - - | - - - - దు - - - |

ద పా రి స ని ద ప ||
వా - - - - - - ||

ప మ గ రి మ గ మా పా | పా ప మ ప | ప ద నీ సా ||
- - - - ఎదు ట ని | లి చి - - | - - - తే ||

చ. - - దా - పా - మ గ రి | గ మ పా - ప | - - మ గ రి ||
- - శ్రీ - ధా - శధొర | క ని వ - ర్గా | - - కు వా - ||

ప ధ ప గ రి సా - ని ప రి | గ మ పా - ప మ | గా మ రి గ ||
ఎ ఢ మ - - రా - మ జే - | సి తే సు - రా - | - సు రు లు ||

మా పా మ సా - ప ద ని స | రి స గ రి మ | గ రి స స ద నీ ||
మె త్తు - రా - యి - పుడు | ఈ హా - - రా | - - మి త - న ||

సా స సా - రి స ని ద ప | పా స ని దా | పా ప మ గ మ ప మ ||
మే ల రా - - భ - - క్త | త్యాగ - రా | - జ - ను - త - ||

ప మ గ రి మ గ మా పా | పా ప మ ప | ప ద నీ సా ||
- - - - ఎ దు ట ని | ల చి - - | - - - తే ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "వేదశాస్త్రముల మర్మములను తెలిసినను, భేదరహిత తత్త్వార్థములు తెలిసినను నాదవిద్యా రహస్యములు తెలిసినను, నాకు పెద్దలవలె బుద్ధి కలుగకున్నది. ఇతరులవలె అందరాని పండ్లకు ఆశించి వదరుబోతునై నే తిరిగితినా ! ఎందు బోదువయ్యా ! రామయ్యా!" అని త్యాగరాజస్వామి తన యజ్ఞానమును పోగొట్టి భక్తిభావమును దృఢమగునట్లు చేయుమని శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

శంకరాభరణము - ఆది

ప. ఎందుకు పెద్దలవలె బుద్ధీయవు
ఎందుబోదునయ్యా రామయ్యా ॥ఎం॥

అ. ప. అందరివలె దాటి వదరితి
అందరాని పండా యెగదరా ! ॥ఎం॥

చ. వేదశాస్త్ర తత్త్వార్థము తెలిసి
భేదరహిత వేదాంతములు తెలిసి
నాద విద్యామర్మంబులను దెలిసి
నాథ త్యాగరాజనుత నిజముగ ! ॥ఎం॥

ప. - - ప రి గ గా - మ | మ గా రి రి రి మ | రి స సా ||
- - ఎం - దు కు - - | - - - పె - - | - ద్ద - ||

- - రి రి గ గా | గ మ గా గ మ రి | ప మ గ రి ||
- - వ లె బు - | ద్ది - - - - - | ఇ య్య వు - ||

2. స ని స రి గ గ మ ప మ | మ గా రి రి రి మ | రి స సా ||
- - ఎం - దు కు - - - | - - - పె - - | - ద్ద ల ||

- - పా - మా - పా - గా - | గ మ గా గ మ రి | ప మ గ రి ||
- - వ - లె - బు - - - | ద్ది - - - - | ఇ య్య వు - ||

1. స ని సా స ని ధా ధ ధ నీ | సా సా | రి రి గ గ ||
- - ఎం దు - - బో - - | - దు | న - - - ||

1. మ మ పా - - పా | - - ప మ | గ రి గ రి ||
- - యూ - - రా | - - మ - | - - యూ - ||

2. స ని సా స ని ధా ధ ధ నీ | సా సా | రి రి గ గ ||
- - ఎం దు - - బో - - | - దు | న - - - ||

మ మ పా - - సా | - - స ని దా | ప మ గ రి ||
- - యూ - - రా | - - మ - - | - - యూ - ||

గ రి స ని స రి గ మ ప దా | పా ప ప మ గ | - గ గ రి సా - ||
- - - - ఎం - దు కు - - | - పె - - - | - ద్ద - ల - - ||

3. - - ప రి గ మ ప ద ని | సా - ని ద ప గ మ | ద ప గ రి సా ||
- - ఎం - దు కు - - - | - - - పె - - - | - - ద్ద - ల ||

సా పా ప మ మా పా ప మ గా | గ మ గా గా మ రి | ప మ గ రి ||
- వ లె - - ఖ - - - | ద్దీ - - - - - | ఇ య్యా వు - ||

స ని సా స ని ఫా ఫ ధ నీ | సా సా | రి రి గ గ ||
- - ఎం దు - - బో - - | - దు | న - - - ||

మ మ పా - - మ ప ద ని | స రి గ మ గ రి స ని | ద పా మ ప మ గ రి ||
- - య్యా - - రా - - - | - - - - మ - - - | య్యా - - - - - - - ||

గ రి స ని స రి గ గా - మ | మ గా రి రి రి మ | రి స సా ||
- - - ఎం - దు కు - - | - - - వె - - | - ద్ద ల ||

సా సా స మ గా సా | సా స ధా - | ని సా ని సా ||
- వ - - లె ఖ | - ద్దీ - - | ఇ - య్యా వు ||

అ. ప. - - పా - ప పా | మ గా మ పా | మ గా మ పా ||
- - అం - ద రి | వ - - లె | దా - - - ||

ప రి రి గ మ ప పా | ప ద ని స ని | సా ని ద ||
టి - దా - - - టి | తి - - రి - | గి తి - ||

2. ప మ పా - స ని ద పా - | ప గా మ పా | మ గా మ పా
- - అం - - ద - రి - | వ - - లె | దా - - -

ప రి రి గ మ ప పా | ప ద ని స ని | సా సా ||
టి - దా - - - టి | తి - - రి - | గి తి ||

1. - - రి రి సా రి స | నీ సా | స ని ద ని ||
- - అం ద రా - - | - ని | వం - - - ||

సా - -　ద రీ | స ని దా ప మ | గ రి గ రి
డా - -　యె - | గ - - ద - | రా - - -

౭. సా రీ రీ స రీ గ మ గ | స రీ గ రీ సా | స ని ద ని ||
- అం ద - రా - - - | - - - - ని | వం - - - ||

సా - - - - మ ప ద ని | స రీ గ మ గ రీ స ని | ద ప మా ప మ గ రి ||
డా - - - - యె - - - | గ - - - ద - - - | రా - - - - - - - ||

గ రి స ని స రీ గ గా - మ | మ గా రి రీ రి మ | రి స సా ||
- - - - ఎం - దు కు - - | - - - పె - - | - ద్ద ల ||

పా సా స మ గా సా | సా ప దా - | ని సా ని సా ||
- వ - - లె ఖ | - ద్దీ - - | ఇ - య్యవు ||

చ. - - గ రి మా గా గ రి గా | రి గ మా గా | గ రి గా రి గ మ గ ||
- - వే - - ద శా - - | - - - స్త్రు | త - - - - - - ||

ఘా మ గా మ ప మ గ రి | గా మ ప గ మ రీ | రి మ రీ సా ||
- శ్యా - - - ర్ధ ము - | ను - - తె - - | లి - - సి ||

- - పా - గ మ గ గ రి | రి ప సా | రి గ మ గ గ రి స ని
- - ఖే - - ద - ర - | హి - త | వే - - - - - - -

సా స నీ స రి ప ప ధ సా | ప ధ నీ స ని | సా సా ||
- దాం - - - త ము - - | ను - - తె - | లి సి ||

- - పా - ప సా | మ గా మ పా | మ గా మ పా ||
- - నా - ద వి | ద్య - - - | మ - - - ||

ప రిరిగమపపా | పదనీసని | నాపద ||
ర్మం - బు - - - లు | ను - - తె - | లి సి - ||

2. పమపా - సనిదపా - | పగామపా | మగామపా ||
- - నా - - ద - వి - | ద్య - - - | మ - - - ||

ప రిరిగమపపా | పదనీసని | సా సా ||
ర్మం - బు - - - లు | ను - - తె - | లి సి ||

- - రీ రీ సా రి స | నీ సా | సనిదని ||
- - నా ధ న్యా - - | - గ | రా - - - ||

సా - - - - దరి | సనిదా పమ | గరిగరి ||
జ - - - - ను - | త - - ని - | జ - ము - ||

2. సా రీ రి స రి గ మ గ | స రి గ రి సా | సనిదని ||
గ నా ధ - న్యా - - - | - - - - గ | రా - - - ||

సా - - - - మపదని | సరిగమగరిసని | దపామప మగరి ||
జ - - - - ను - - - | త - - - ని - - - | జ - - ము - - - ||

గరిపనిస రిగగా - మ | మగా రిరిరిమ | రిససా ||
గ - - - పా - దు కు - - | - - - - పె - - | - ద్ద ల ||

సా - - - - - - - | - - - - | - - - - ||
- - - - - - - - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "మధురభక్తి భావముతో స్వామిని ప్రార్థించుచు నన్ను కాపాడవలదని, నాదరికి రావలదని కౌసల్య, అహల్య, సీత, శబరి, స్వయంప్రభ మొదలగు భక్తురాండ్రు నీపరిచర్య అను మహాభాగ్యమును పొందిన వారు చెప్పినారో ?" అని మర్మగర్భితముగా ఆనారీమణుల యదృష్టమునకు జోహారులర్పించుచు త్యాగరాజస్వామివారు, రామచంద్రుని యడుగుచున్నారు.

శంకరాభరణము – ఆది

ప. ఎందుకీ చలము నేనెవరితో దెల్పుదు ! ॥ఎం॥

అ.ప. కందర్పజనక నీ కేకాంత చెప్పెనో హరి హరి । ॥ఎం॥

చ. కౌసల్య చెప్పెనో నీకే నమ్మతి లేదో
అహల్య చెప్పెనో నన్నాదరించ లేవో ! ॥ఎం॥

2. శబరి భామిని సీతాకాంత జెప్పెనో లేక
శబరి చెప్పెనో నీదు కాంత మెందు బోయె ! ॥ఎం॥

3. బాలయౌ స్వయం ప్రభ జెప్పెనో
పాలనాతరమా త్యాగరాజునిపై నీ ! ॥కెం॥

ప. - - స ని | సా - రి గా - మ || మ ద ప గ రి | సా రి గ మ గ ||
- - ఎం - | దు - - కీ - - || చ - - ల - | ము నే - - - ||

గ రి స ని స ని | సా - రి స ని ధ ప || ప సా ధ నీ | సా సా ||
- - - - ఎ వ | రి - - తో - - - || తె - - - | ల్పు దు ||

2. - - స ని | సా - రి గా || స రి గ మ ద ప | గ రి రి సా ||
- - ఎం - | దు - - కీ || చ - ల - - - | ము - - - ||

- - స ని | సా - రి స ని ధ ప || ప సా ధ నీ | సా సా ||
- - ఎ వ | రి - - తో - - - || తె - - - | ల్పు దు ||

3. - - స ని | సా - రి గ మ || ప స ని ద పా | ప మ గ రి సా ||
- - ఎం - | దు - - కీ - || చ - ల - - | ము - - - - ||

- - స స | స ధ స ని ధ ప పా || ధ ప మ ప ధ ని | స రి సా ||
- - ఎ వ | రి - - - తో - - || తె - - - - - - | ల్పు - దు ||

4. - - స ని | స రి గ మ ప ద ని స || గ రి స ని ద ప | ప మ గ రి సా ||
- - ఎం - | దు - - - - కీ - - - || చ - ల - - - | ము - - - - ||

- - స ని | సా రి గ రి గ మ గ రి సా || నీ రి స ప ధ ని ప | ప ధ నీ సా ||
- - ఎ వ | రి - - - - - తో - - || తె - - - - - - - | ల్పు - - దు ||

అ. ప. - - ప | ప ద నీ సా || సా ద సా ని | ద ప ద ప మ గ మా ||
- - శం | ద - - ర్ప || జ - న - | కా - - - నీ - - ||

పా స ని | స రి గ మ రి గ సా || స రి స ద ని | సా - ని ద ప ||
శే శాం - | త - - - - - - చె || ప్పే - - - - | నో - - హా రి ||

గ మ రి స ని | సా - రి గా - మ || మ ద ప గ రి | సా - - ||
హా - రి ఎం - | దు - - కీ - - || చ - - ల - | ము - - ||

చ. - - ద | దా దా || ద ప ద ని స ని | ద పా మ ద ప మ గ ||
- - కా | స ల్య || చె - - - - - - | ప్పె - - నో - - - ||

మ ప గ మ | ప ద ద ప || ప సా ద నీ | సా సా ||
- - నీ - | కే - స - || మ్మ - తి - | లే దో ||

- - ని స | రీ స రి గ మ || గ రీ మ రి | సా - ని ద ని ||
- - అ - | హా ల్య - - - || చె - - - | ప్పె - - నో - ||

సా గ మ | ప దా ప ప ప మ గ || గ రి ప మ గ రి | సా - ని స ధ ని ||
- న - | న్నా - - ద - - - || రిం - - - - - | చ - - లే - - ||

సా ప ని | సా - రి గా - మ || మ ద ప గ రి | సా - - ||
వో ఎం - | దు - - కీ - - || చ - - ల - | ము - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు మోహరహితుడగు పరమాత్ముని బిరుదు నామావళిని ఉగ్గడించుచూ నామస్మరణము వలన కలుగు సంతోషమును సూచించుచూ శ్రీరామచంద్రుని కీర్తించుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తనములయందలి ఒక రచన.

శంకరాభరణము - రూపకం

ప. గత మోహాశ్రిత పాలాద్భుత సీతారమణ ! ॥గ॥

చ. భవ సారస భవ మానస భవనామర వినుత ! ॥గ॥

2. భవతారక నవ పాలన భవాశరహరణ ! ॥గ॥

3. వినతాజగమన రాఘవ ముని పూజిత చరణ ! ॥గ॥

4. శతకోటి చరిత మానవ మద భేదక దమన ! ॥గ॥

5. కరశోభిత శర పాప తిమిర భాస్కర సుగుణ ! ॥గ॥

6. శరజానన కరుణాకర వరవారణ శరణ ! ॥గ॥

7. నతమానస హితకర పాలిత త్యాగరాజ ! ॥గ॥

ప. పా గ రి | సా సా - ని || ప స రి | గ స రీ ||
గ త - | మో హా - - || శ్రి త - | పా - ల ||

గ మ | ద ప ప మ గ రి || సా స ని | సా - - ||
ద్భు త | సీ - తా - - - || ర మ - | ణా - - ||

2. పా గ రి | సా సా - ని || స ప రి | గ స రీ ||
గ త - | మో హా - - || శ్రి త - | పా - ల ||

గ మ పా | ద ని సా ద ప || ప మ గ రి | సా - ని సా ||
ద్భు - త | సీ - - తా - || ర - మ - | ణా - - - ||

3. సా గ రి | సా సా - ని || స స రి | గ స రీ ||
గ త - | మో హా - - || శ్రి త - | పా - ల ||

గ మ పా | ద ని స రి గ రి స ని || ద ప | ప మ గ రి సా ||
ద్భు - త | సీ - - - తా - - - || ర మ | ణా - - - - ||

సా గ రి | పా - ని సా ||
గ త - | మో - - హా ||

చ. ప ప | పా స ద ద ప || ప మ గ | మా ద ప ప మ గ ||
శ త | కో - - టి చ || రి - త | మా - - న - వ ||

గ గ రి | గా గ మ ప || ప మ గ | గ రి రీ ||
మ త - | భే ద - క || ద - మ | నా - - || ||గ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "నీవలె భక్తులను రక్షించువారెవ్వరు? ఏవిధముననైన నన్ను నీవే రక్షింపవలెను. దీనులయందు దయయుంచి బ్రోచెడు నీకు నాయందు కరుణయేలరాదు ?" అని త్యాగరాజస్వామి శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

శంకరాభరణము — ఆది

ప. ఏవిధముసైన గాని న
న్నేలుకో మనసురాద రామ ! ॥ఏ॥

అ. ప. భావించి జూచువట్ల నీవే
బ్రోవ వలెను గాని వేరెవరు ! ॥ఏ॥

చ. పావనరూప పరాత్పర నీపద
సేవను కోరితియే భూసురులను
నీవలె కరుణానిధియై బ్రోచిన
దేవతలెవ్వరురా రామ ! ॥ఏ॥

2. దీన దయాపరమూర్తివి నీవని
నేనెఱనమ్మితిరా అది గాకను
దానవగర్వ విదారణ నేను స
దా నిను వేడితిరా రామ ! ॥ఏ॥

3. సాక్షాత్కారము నీవే నీదు క
టాక్షము లేకెవరు బ్రతికిరి జగత్
సాక్షియైన జీవనజదళాయ
తాక్ష త్యాగరాజ పక్ష ఇపు ! ॥ఏ॥

ప. - రి మ గా మ ప గ మ గ । గ రి గా గ మ గా । గ రి రి సా ॥
- ఏ - - వి త ము నై - । న - - గా - - । ని - - న ॥

- ని రి సా స ధ నీ స రి । రి స స రి గ మ । పా ప మ గ రి ॥
- న్నే - లు కో - - మ న । సు - రా - - - । దా రా - - - ॥

2. స రి మ గా మ ప గ మ గ । రి గ మ ద ప ప మ గ । రి గ మ గ గ రి సా ॥
మ ఏ - - వి త ము నై - । న - - - గా - - - । ని - - - న - - ॥

- గ రి సా స ధ నీ స రి । స రి గ మ ప ద ని స । రి స ని ద ప మ గ రి
- న్నే - లు కో - - మ న । సు - - - రా - దా

స రి మ గా మ ప గ మ గ । రి - - । సా - - ॥
ము ఏ - - వి త ము నై - । న - - । - - - ॥

ప. - మ గ మా ప ప ద ప । ప గ మా ప ద నీ । సా గ రి సా ॥
- ఖా - విం చి చూ - చు । ప - - ట్ల - - । నీ - - వే ॥

- గ రి మ గ గ రి సా స ని స ద నీ । స రి సా । ద ప మ గ ॥
- ప్రో - వ - - - వ లె - ను - - । గా - ని । వే - రె వ ॥

రి రి మ గా మ ప గ మ గ । రి - - । సా - - ॥
రు ఏ - - వి త ము నై - । న - - । - - - ॥

చ. మ గ మ ద పా మ గ । గ రి మ గ । గ రి స స ॥
పా - వ న రూ ప ప । రా - త్ప ర । నీ - ప ద ॥

స ధి స రి రి స రి గ । గ రి గ మ । ప మ ప ప ॥
సే - వ ను కో - రి తి । నే - భూ - । సు రు ల ను ॥

స ని స రి̇ రి̇ స రి̇ గ̇ | గ̇ రి̇ మ̇ గ̇ | గ̇ రి̇ స̇ స̇ ||
నీ - వ లె క రు ణా - | ని ధి యై - | బ్రో - చి న ||

ద ప మ గ మ ప ద ని | సా - - | గ̇ రి̇ స ని ద ప ప మ ||
దే - వ త లె - వ్వ రు | రా - - | రా - - - - - మ - ||

గ రి రి మ గా మ ప గ మ గ | రీ - - | సా - - ||
- - ఏ - - వి త ము నై - | న - - | - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "పరమ పావనుడవును, సద్గుణ గణసాంద్రుడవును, నీరద నీల శరీరుడవును, గజరాజును రక్షించిన వాడవును, భక్తుల శోకములను పోగొట్టెడి వాడవును, నారదాది మునులచే కీర్తింపబడెడి వాడవును అగు ఓ రామచంద్రా! నన్ను రక్షింపు" మని అయ్యవారు కీర్తించుచున్నారు.

ఇదియు దివ్యనామ సంకీర్తనముల యందలి రచనయే.

శంకరాభరణము - ఆది

ప. పాహి రామచంద్ర పాలిత సురేంద్ర
పరమ పావన సద్గుణ గణ సాంద్ర! ||పా||

చ. నీరద నీల మునీంద్ర హృదయ
నారద సేవిత సారస నయన! ||పా||

2. శ్రీకరరూప సుధాకర వదన
శోక నివారణ సుందర రదన! ||పా||

3. నిర్మల రూప నిందిత మదన
శర్మద నత శేషార్ణవ సదన! ||పా||

4. రాజ రాజనుత రాఘవ త్యాగ
రాజ హృదాలయ రక్షిత నాగ! ||పా||

ప. సా - సని ద ప మ గ | గ రి సా రి గ | మ ప ద ని ||
పా - హి - రా మ చం ద్ర | పా - - లి త | సు రేం - ద్ర ||

2. స రి గ మ గ రి స ని ద ప మ గ | గ రి సా రి గ | మ ప ప ద ని ||
పా - - - - - హి - రా మ చం ద్ర | పా - - లి త | సు రేం - - ద్ర ||

స ని ద ని స రి స స రి | గ గ మ గా గ రి | స ని ప ద ని ||
ప ర మ పా - వ న స - | ద్గు - ణ గ - | ణ - సాం - ద్ర ||

సా స ద నీ సా - - | - - - - | - - - - ||
పా - - - హి - - | - - - - | - - - - ||

చ. పా ప స ని ద ప పా - మ | ద ప ప మ గా | గ స మ గ మ రి గా ||
నీ - - - ర ద నీ - - | లము నీం - - | ద్ర - హ్యా - ద - య ||

ప మ గా మ ద ప ప మ గా గ రి సా | స రి గా గ మ పా | ప మ పా ప ద నీ ||
నా - - ర ద - సే - - వి - త | సా - - ర - స | న - య నా - - ||

సా స ద నీ సా - - | - - - - | - - - - ||
పా - - - హి - - | - - - - | - - - - ||

2032

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "భోగభాగ్యములెన్ని యున్నను దాన ధర్మములెన్ని చేసినను రామాయణ భాగవతాది సత్కథలనెన్ని చదివినను మానుషావతారుడైన రాముని తత్త్వమును గ్రహింపకున్నచో భగవద్భక్తులగు రామదాసుల చెలిమి చేయకున్నచో అట్టి భక్తుల వాగామృతమును సేవింపకున్నచో బుద్ధి ఎట్లు వచ్చును ! పెద్దల సుద్దులు వినకమంచి బుద్ధి కలుగదు సుమా!" అని త్యాగరాజస్వామి చెప్పుచున్నారు.

శంకరాభరణము - చాపు

ప. బుద్ధిరాదు బుద్ధిరాదు పెద్దల సుద్దులు వినక ! ॥బు॥

అ. ప. బుద్ధిరాదు బుద్ధిరాదు భూరివిద్యల నేర్చిన ! ॥బు॥

చ. ధాన్యధనములచేత ధర్మమెంతయు జేసిన య
నన్య చిత్తభక్తుల వాగమృత పానము సేయక ! ॥బు॥

2. మానక భాగవతాది రామాయణములు చదివిన
మానుషావతార చరిత మర్మజ్ఞుల జతగూడక ! ॥బు॥

3. యోగము లభ్యసించిన భోగములెంతో కల్గిన
త్యాగరాజనుతుడౌ రామదాసుల చెలిమి సేయక ! ॥బు॥

- - గ | మా పా || - పా | పా స ద ద ప ||
- - బు | ద్ధి రా || - దు | బు - - ద్ధి - ||

పా మ ధ ప మ | గా మ ప గ మ రి ||
రా - - - - | దు -

రి గ | మా ద ప || ప మ గ మ గ రి | రి మ రి సా || స ధ నీ | సా ||
- పె | ద్ద ల - || సు - - - - - - | ద్దు - - లు || వి న - | క

స రి గ మ గ | మా పా || - పా | - - - - ||
- - - - బు | ద్ధి రా || - దు | - - - - ||

అ. ప. - - స | సా సా || - సా | స గ రి స ని || ని ద ని | సా - - ||
- - బు | ద్ధి రా || - దు | బు - - ద్ధి - || రా - - | దు - - ||

స ని | స రి గ మ గ రి స ని ||
భూ - | రి - - - - - - - ||

స ని దా పా | ద పా - ప మ గ రి || గ మ ద ప గ రి | సా - ని సా
వి - - - | ద్య - - లు - - - || నే - - - - - - | రృ - - న

ప మ గ రి గ | మా పా || - పా | - - - - ||
- - - - బు | ద్ధి రా || - దు | - - - - ||

చ. - - మ | పా ప ప || ప స ని ద పా | ప ప మ గ గ మ రి ||
- - ధా | న్య ధ న || ము - - ల - | చే - - - త - - ||

రి గ మ | ద ప ప మ గ ||
- ధ - | ర్మ - మెం - - ||

గ రి రి గా రి । పా ప ధ ని ॥ సా ప । సా సా ॥ ప గ రి సా , । ప [illegible] ॥
త - యు - - । తే - - వ ॥ య న । వ్య చి ॥ త్ర - - ర - । క్షు - ల వా ॥

పా ప ని । ప - గ రి సా ॥ ప ని ద ప । గ మ పా గ రి సా ॥
- గ - । మ్ము - త - పా ॥ న - ము - । సే - - య - - ॥

ప మ గ రి గ । మా పా ॥ - పా । - - - - ॥
క - - - ఖు । ద్ది రా ॥ - దు । - - - - ॥

ద. పా మా పా - మ | గ మ ప మ | గా మ గ రి గ రి ||
మ రి యా - - | - - - - - | ద - - - - - - ||

సా - - - - స ని | సా స గ | రి గా మ ||
గా - - - - - - - | - దు - | - - - ర ||

2. పా మా పా - రి | గ మ ప మ | గా మ గ రి గ రి ||
మ రి యా - - | - - - - - | ద - - - - - - ||

సా - - స ని సా | సా స గ | రి గా మ ||
గా - - - - - | - దు - | - - ర ||

3. పా మా పా - రి | గ మ ప మ | గా మ గ రి గ రి ||
మ రి యా - - | - - - - - | ద - - - - - ||

సా - - స ని సా | - - స గ | రి మ గ రి ||
గా - - - - - | - - దు - | - - - ర ||

4. సా రి గా - - | మ గ మ రి | గ రి మ రి ||
మ రి యా - - | - - - - | ద - - - ||

సా - - - - స ని | సా స గ | రి మ గ రి ||
గా - - - - - - - | - దు - | - - - ర ||

5. సా రి గా స రి | గ మ ప మ | గా మ గ రి గ రి ||
మ రి యా - - | - - - - | ద - - - - - ర ||

సా - - - - స ని | సా స గ | రి గా మ ||
గా - - - - - - - | - దు - | - - ర ||

౧. పా మా పా - మ | గ మ ప మ | గా మ గ రి గ రి ||
మ రి యా - - | - - - - | ద - - - - - - ||

సా - - - - స ని | సా స గ | రి గా మ ||
గా - - - - - - | - దు - | - - ర ||

౨. పా మా పా - రి | గ మ ప మ | గా మ గ రి గ రి ||
మ రి యా - - | - - - - | ద - - - - - ||

సా - - స ని సా | సా స గ | రి గా మ ||
గా - - - - - | - దు - | - - ర ||

౩. పా మా పా - రి | గ మ ప మ | గా మ గ రి గ రి ||
మ రి యా - - | - - - - | ద - - - - - ||

సా - - స ని సా | - - స గ | రి మ గ రి ||
గా - - - - - | - - దు - | - - - ర ||

౪. సా రి గా - - | మ గ మ రి | గ రి మ రి ||
మ రి యా - - | - - - - | ద - - - ||

సా - - - - స ని | సా స గ | రి మ గ రి ||
గా - - - - - - | - దు - | - - - ర ||

౫. సా రి గా స రి | గ మ ప మ | గా మ గ రి గ రి ||
మ రి యా - - | - - - - | ద - - - - ర ||

సా - - - - స ని | సా స గ | రి గా మ ||
గా - - - - - - | - దు - | - - ర ||

6. గ మ ప ప మ గ రి గ | మ మ గ రి | గా మ గ రీ గ రి ||
మ - - రి - - యా - | - - - - | ద - - - - - - ||

సా - - - - - స ని | సా స గ | రి గా మ ||
గా - - - - - - - | - దు - | - - ర ||

7. ప ద ని స ని ద మ ప | ద ని ద ప | మ గ గ రి ||
మ - - రి - - యా - | - - - - | ద - - - ||

సా - - స ని సా | సా - - | సా - - ||
గా - - - - - | దు - - | రా - - ||

అ. ప. - - ద ని సా - - | స ని ద ని | స ని సా ||
- - క రు ణా - - | - - - - | - క ర ||

2. - - ని సా రి రీ | ని రి స ని | ద స ని ||
- - వా - రి ని | పీ - - - | రి - ని ||

పా ద ని స ని ద ప | మ ప ద ని | స ని సా ||
- క రు ణా - - - | - - - - - | - క ర ||

- - ని సా రి రీ | గ మ గ గ | రి రి స ని ||
- - వా - రి ని | పీ - - - | రి - ని - ||

3. ద ప ద ని స ని ద ప | మ ప ద ని | స ని సా ||
- - క రు ణా - - - | - - - - | - క ర ||

- - ని సా రి రీ | గా మ ప గ రి | స ని సా ||
- - వా - రి ని | పీ - - - - | రి - ని ||

- - ని రి సా ని స ని | దా ని ద పా | మ ప ద ని ||
- - స రి తే - - - | - - - - | సి - - - ||

సా గ రీ సా పా ప ద | ప పా మ | గ రి గ మ ||
జా - - చు చుం దే - | - - - | ది - - - ||

చ. - - సా పా ప మ గా | గా - మ ప మ గా | మా పా ||
- - రా - గ - ము | తా - - - - - | ళ ము ||

- - గా - మ ప మ గా | గ రి గా మ గ | గ రి సా ||
- - ర - - - కి ళ | కి - - జ్ఞా - | - - న ||

2. - - ప పా ప మ గా | గా - మ ప మ గా | మా మ ప ద ని ||
- - రా - గ - ము | తా - - - - - | ళ ము - - - ||

సా ద ని ద ని పా | ప మ గా మ గ | గ రి సా ||
- ర - కి - ళ | కి - - జ్ఞా - | - - న ||

- - సా - - స ని | సా స రి గా | మ ప గ మ రీ ||
- - యో - - గ - | ము మ - - | రి - యు - - ||

సా స మా గ మా | పా ప మ గ మ | పా ప మ పా ||
మ రా - గ ము | లే - - - - | - - - ని ||

- - ని సా ని సా | స ని ద ని | స ని సా ||
- - భా - గ వ | తు - లు - | - ద ర ||

- - ని సా రి రీ | స రి గా మ గ రీ | గ రి సా స ని పా ||
- - ళ య ను లే | గా - - - - - | - - - - ని - ||

ద ని స ని రీ సా సి స ని | దా ని ద పా | మ ప ద ని ||
- - త్యా - - గ రా - - | - - - జా | ర్చి - త - ||

సా గ రి సా పా స ద | ప పా మ | గ రి గ మ ||
తా - - - - ర - | క చ - | రి - త - ||

పా మా పా - మ | గ మ ప మ | పా - - ||
మ రి యా - - | - - - - | ద - [illegible] ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "తనువు తాను గాదని యెంచు ఘనునికి తపసు చేయనేల ? అన్ని నీవని యెంచువానికి ఆశ్రమ భేదములేల ? భోగములన్నియు కనుకట్టు మాయలని ఎంచు వానికి కాంతల భ్రమలేల ? రాజరాజేశ్వర ! మనసు స్వాధీనమైన ఆ ఘనునికి మరి మంత్ర తంత్రములేల ?" అని శ్రీరామచంద్రునికి చెప్పుచున్నట్లు త్యాగరాజస్వామి రాజయోగ సారమును చెప్పుచున్నారు.

శంకరాభరణము - త్రిపుట

ప. మనసు స్వాధీనమైన ఆ ఘనునికి మరి మంత్ర తంత్రము లేల ! ॥మ॥

అ. ప. తనువు తాను గాదని యెంచువానికి తపసు సేయనేల దశరథ బాల ! ॥మ॥

చ. అన్ని నీవనుచు యెంచిన వానికి ఆశ్రమభేదములేల
కన్నుగట్టు మాయలని యెంచువానికి కాంతల భ్రమలేల దశరథబాల ! ॥మ॥

2. ఆజన్మము దుర్విషయ రహితునికి గతాగతమిక యేల
రాజరాజేశ నిరంజన నిరుపమ రాజవదన త్యాగరాజవినుత ! ॥మ॥

ప. - - గ ప । ప ప మ గ గా ప మ ॥ పా - । ద ప ప ద నీ ॥
- - మ న । సు - - - స్వా - - ॥ ధీ - । న - మై - - ॥

సా - । - - ప సౕ ॥ సౕ ద ని ద పా । ప ప మ గ గా మ రి ॥
న - । - - అ - ॥ ఘ - - ను - । ని - - - కి - - ॥

రి గ మ । ప ద ప మ గ ॥ రి గా మ గ రి । సా స ధ నీ ॥
- మ రి । మం - - త్ర - ॥ తం - త్ర - - । ము లే - - ॥

సా - । - - పా ॥ ప మ ద పా మ । గా మ ప గా మ రి ॥
రా - । - - అ ॥ ఘ - - ను - । ని - - కి - - ॥

2. రి గ ప । ప ప మ గ గా ప మ ॥ పా - । ద ప ప ద నీ ॥
- మ న । సు - - - స్వా - - ॥ ధీ - । న - మై - - ॥

1. సా - । - - ప సౕ ॥ సౕ ద ని ద పా । ప ప మ గ గా ప మ మ రి ॥
న - । - - అ - ॥ ఘ - - ను - । ని - - - కి - - - - ॥

రి గ మ । పా ద ని ద ని సౕ ని ద ప ॥ ప గ మ ద ప ప । గ రి సా ప ధ నీ ॥
- మ రి । మం - - - - - - - త్ర - ॥ తం - - త్ర - - । ము - - లే - - ॥

2. సా - । - - ప సౕ ॥ స ని ద పా మ । గా - మ ప మ గా మ ప గ మ రి ॥
ల - । - - అ - ॥ ఘ - - ను - । ని - - - - కి - - - - - - ॥

రి గ మ । పా ద ని ద ని సౕ ని ద ప ॥ ప గ మ ద ప ప । గ రి సా ప ద నీ ॥
- మ రి । మం - - - - - - - త్ర - ॥ తం - - త్ర - - । ము - - లే - - ॥

3. సా - । - - మ ప ద ని ॥ స రి గ మ గ రి । స ని ద ప ప మ గ రి ॥
లా - । - - అ - - - ॥ ఘ - ను - - - । ని - - - కి - - - ॥

- - గ ప | ప ప మ గ గా ప మ || పా - | ద ప ప ద నీ ||
- - మ న | సు - - - స్వా - - || ధీ - | న - మై - - ||

సా - | - - సా || - - - | - - - - ||
న - | - - - || - - - | - - - - ||

అ. ప. - - స స | స ద స ని ద పా - || ప మ ద పా మ | గ మ ప మ ప మ గ రి ||
- - త ను | వు - - - శా - - || సు - - - - | గా - - - - - - - - ||

గా గ మ | పా ద ప || ద ప మ ప ద ని | స రి సా ||
- ద ని | యెంచు - || వా - - - - - - | ని - కి ||

2. - - స స | స ద స ని ద పా - || ప మ ద పా మ | గ మ ప మ ప మ గ రి ||
- - త ను | వు - - - శా - - || సు - - - - | గా - - - - - - - - ||

గా గ మ | పా ద ప || ప స ద ద స ని | స రి సా ||
- ద ని | యెంచు - || వా - - - - - - | ని - కి ||

సా స ని | స రి గ మ గ రి స ని || స ద ని ద పా | ప మ పా ప ద నీ ||
- త వ | సు - - - సే - - - || య - - గ - | నే - - లా - - ||

స సా - రి | స ని దా పా || స ని ద పా మ | ద పా మ ప మ గ రి ||
ద శ - - | ర - - థ || బా - - - - | ల - - - - - - ||

రి గ ప | ప ప మ గ గా ప మ || పా - | ద ప ప ద నీ ||
- మ న | సు - - - స్వా - - || ధీ - | న - మై - - ||

సా - | - - - - ||
న - | - - - - ||

చ. - - మ గ | మ ప పా || పా - | ద ద ప మ పా ||
- - అ - | న్ని - నీ || వ - | ను - - - చు ||

పా స ని | ద ద పా || ప మ ద పా మ | గా మ ప గా మ రి ||
ఎం - - | చి - న || వా - - - - | నీ - - కి - - ||

రి గ మ | పా ద ని ద ని స ని ద ప || గ మా ద ప ప | గ రి పా ప ధ ని ||
- అ - | శ్రీ - - - - - - - మ - || భే - ద - - | ము - - తే - - ||

1. సా స | స ద నీ పా || ప మ ద పా మ | గ మ ప మ ప మ గ రి ||
లా క | న్ను - - గ || ట్టు - - - - | మా - - - - - - - - ||

రి గ మ | పా ద ప || ద ప మ ప ద ని | సా సా ||
య ల ని | యెం చు - || వా - - - - - - | ని కి ||

2. మ ప ద ని స | స ద నీ పా || ప మ ద పా మ | గ మ ప మ ప మ గ రి ||
- - - - క | న్ను - - గ || ట్టు - - - - | మా - - - - - - - - ||

రి గ మ | పా ద ప || ప స ద ద స ని | స రి సా ||
య ల ని | యెం చు - || వా - - - - - - | ని - కి ||

- - స ని | స రి గ మ గ రి స ని || స ద ని ద పా | ప మ పా ప ద నీ ||
- - కాం - | త - - - ల - - - || శ్రీ - - మ - | తే - - ల - - ||

స సా - రి | స ని దా పా || స ని ద పా మ | ద పా మ ప మ గ రి ||
ద శ - - | ర - - థ || కా - - - - | ల - - - - - - - ||

రి గ ప | ప ప మ గ గా ప మ || పా - | ద ప ప ద నీ ||
- మ న | సు - - - స్వా - - || ధీ - | న - మై - - ||

సా - | - - - - ||
న - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "శేషునికైనను నీమహిమలను పూర్ణముగా పొగడుటకు వశము గాదు. కలాధరుడగు శివునిచే నుతింపబడు చుండెడి వాడవును, శత మన్మథుల లావణ్యమును ధిక్కరించు సౌందర్యము గలవాడవును, ఆర్తులను రక్షించువాడవును నగు ఓ రమారమణా, రారా ! దశరథార్భకా, రారా!" అని శ్రీరామచంద్రుని త్యాగరాజస్వామి వర్ణించు చున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తనముల యందలిదగు ఒక రచన.

శంకరాభరణము - ఆది

ప. రమారమణ రారా ఓ ! ॥ర॥

చ. సమానమెవరు వినుమా నా మనవి
తమాము పొగడతర మాహిపతికిని ! ॥ర॥

2. బుధాద్యవన దశరథార్భక మనో
రథంబొసగు సుమ రథార్హ్వాసద్గుణ ! ॥ర॥

3. కలార్థభూష సకలార్ధ శశధర
కలాధర నుత వికలార్తి సంహర ! ॥ర॥

4. రణాధి శూర శరణాగతాత్మ చ
రణంబు భవ తారణంబు చేసున ! ॥ర॥

5. ముఖాబ్జమును శతముఖారి జూపు స
ముఖాన గొలుతు దుర్ముఖాసుత హరణ ! ॥ర॥

6. విరాన బ్రోవగరాద శ్రీమద
గరాజ ధర త్యాగరాజ సన్నుత ! ॥ర॥

ప. గ గ మ ప ప ద నీ పా ద ని | సా - - | స̇ ని ద ప ప మ గ రి ||
రమా - రమ - ణ రా - - | రా - - | ఓ - - - - - - - ||

2. గ గ మ ప ప ద నీ స̇ రి̇ గ̇ మ̇ | గ̇ రి̇ స̇ ని ద ప | స̇ ని ద ప ప మ గ రి ||
రమా - రమ - ణ రా - - - | రా - - - - - - | ఓ - - - - - - - ||

గ గ మ ప ప ద నీ సా ద ని | సా - - | - - - - ||
రమా - రమ - ణ రా - - | రా - - | - - - - ||

చ. ప పా ప మ గ ప మ గ మ రి గా | గ మ పా ద | ప ప ద నీ స̇ ||
సమా న - మె - వ - రు - వి | ను - మా నా | - ము - న వి ||

ని స̇ రి̇ స̇ మ̇ గ̇ గ̇ రి̇ | స̇ సా స̇ ని | ద ప ప మ గ రి ||
త మా - ము పొ గ డ త | ర మా హి - | ప తి కి - ని - ||

గ గ మ ప ప ద నీ సా ద ని | సా - - | - - - - ||
రమా - రమ - ణ రా - - | రా - - | - - - - ||

అవతారిక :

ఈకీర్తనమునందు "నాకుగల బంధువర్గమంతయు నీవేనని భావించితిని. నామనసు నందు నిన్నే నమ్మితినని ప్రమాణముచేసి చెప్పుచున్నాను. లోకమునందు నిన్ను దూషించిన వారు చెడిపోలేదు. నిన్ను నమ్మి భజించిన వారి సంగతి చెప్పవలెనా ? సాత్వికమగు భక్తితో నిన్నారాధించిన, నన్ను రక్షించుటకు రారాదా ! నీవు తప్ప వేరెవ్వరు గలరు ?" అని త్యాగరాజస్వామి తన ఆరాధ్యదైవమగు రాముని ప్రార్థించుచున్నారు. అయ్యవారు భగవంతుని యందు ద్వేషముగలవారు కూడ చెడిపోలేదని చెప్పుచున్నారు. బహుశః దుష్టులైన హిరణ్యకశిప, కంస, శిశుపాలాదులు శ్రీహరియందు ద్వేషమును పెంచుకొనినను వారిచే చంపబడి పుణ్యలోకములనే పొందినారు కదాయని అయ్యవారికి తోచియుండవచ్చును.

ఇదియు దివ్యనామ సంకీర్తనయే.

శంకరాభరణము - రూపకం

ప. రామా నిను వినా నను రక్షింప నొరుల గాన ! ॥రా॥

చ. తల్లిదండ్రి యన్నదమ్ములు దైవము నీవని
యుల్లమునను యన్నిట నిను జల్లగ బాగుగ జూచెద ! ॥రా॥

2. పావన నీభక్తి సదా పాలించును మోక్షమొసగు
మా వర నీసన్నిధిని ప్రమాణముచేసి బల్కెద ! ॥రా॥

3. సత్వగుణంబునను యుపాసన యొనరించిరి పెద్దలు
తత్త్వము దెలిసెను ఇక భవ తరుణోపాయము నీవని ! ॥రా॥

4. లోకులు నిజదాసులగని లోపడుదు రసూయలలో
శ్రీకర నిను దూషించిన చెడిపోలేరు గాని ! ॥రా॥

5. కోరిన కోరిక లొసగే శ్రీరమణా నిన్ననిశము
చేరితి శరణముకొంటిని శ్రీత్యాగరాజ వినుత ! ॥రా॥

ప. గ మ । పా ద ప ॥ ప ద నీ । స ని సా ॥
రా - । మా ని ను ॥ వి - నా । - న ను ॥

స రి గ మ । గ రి స ని ద ప ॥ ప స ని । ద ప ద ప మ గ మ రి ॥
ర - - - । - - ఉం - - ప ॥ నొ రు - । ల - గా - - న - - ॥ ॥రా॥

చ. సా । ని ద ప మ ॥ ద ప । మ గ మ రి ॥
త । ల్లి తం - డ్రి ॥ య న్న । ద - మ్ము లు ॥

మ గ । మ ప ద ప ॥ ప ద । ని సా - ॥
దై - । వ ము నీ - ॥ - - । వ ని - ॥

స ని । స రి రి స ॥ స రి గ మ । గ రి గ స స ॥
యు - । ల్లి ము న ను ॥ య - - - । న్ని - ట ని ను ॥

పా । స రి స ని ద ప ॥ ప మ । ద పా మ గ రి ॥
చ । ల్లి - గ - కా - ॥ గు గ । జూ - - చె ద ॥

గ మ । పా - - ॥
రా - । మా - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు సీతారాముని భజన చేయుచు నీవాడనగు నావలన నేమైన తప్పులున్నచో వానిని పట్టించుకొనకుమనియు, మాయలుచేసి నన్ను భవమునందు పడద్రోయకుమనియు, నా మనసు నీయందే లగ్నమైనదనియు, ఇతరులయందు తగులదనియు, శ్రీరామచంద్రునికి చెప్పుకొనుచున్నారు. ఇది దివ్యనామ సంకీర్తనలలోని రచనయే.

అయ్యవారి కొన్ని రచనలు ఇటువంటివి పరిశీలించినచో భద్రాచల రామదాసులవారి ప్రభావము వారిపై ఎంతగా ప్రసరించినదో గమనించవచ్చును. ఇట్టి రచనలయందు, ముద్రగల చరణమును తొలగించినచో అయ్యవారిదా, రామదాసులదా యను సందేహము కలుగు నంతటి సన్నిహితములుగా ఇవి కనబడుచున్నవి.

శంకరాభరణము - ఆది

ప. రామసీతా రామరామ రామ సీతారామ
రామ సీతారామ రామ రామ సీతారామ రామ ! ॥రా॥

చ. తప్పులెన్న బోతే మాకు గొప్పతనము రాదు మా
యప్ప దయచేసి కండ్ల గప్పుకొని పాలింపవే ! ॥రా॥

2. దాపులేక నేను నీదు ప్రాపుగోరి యుంటిగాని
రేపు మాపనుచు దోవ జూపగ రాదయ్య ప్రోవ ! ॥రా॥

3. నీలవర్ణ పాపముల కాలయమైతిని నాదు
జాలిదీర్చి భయము నీకేల యని యాదుకోవే ! ॥రా॥

4. వాలాయముగ కృపాలవాల రక్షించు కనక
చేల యిందరిలోను నాదు చెయి లాగియ్య సమయము ! ॥రా॥

5. ఇతరులందు మనసుబోదు వెతలు నీకు దెలియరాదు
గతియు ముమ్మాటికి లేదు క్షితినెవ్వరిని వేడబోదు ! ॥రా॥

6. రామ రామ నిత్యశత్రు భీమ భీమ నుతగత
కామ కామ వైరినుత నామ నా మదిని రావే ! ॥రా॥

7. దేవ దేవార్చిత సర్వ జీవ జీవన మహాను
భావ భావజరూప శ్రీపావ పావన రాఘవ! ॥రా॥

8. మాయ మాయెడ వద్దురా ధ్యేయ ధ్యేయ విషయాలేల
శోయకో యెప్పుడు దేవరాయ రాయ యీ దేహము! ॥రా॥

9. రాజ రాజ వందిత విరాజ రాజ హారే దిన
రాజ రాజ నయన త్యాగరాజ రాజ రాజ దశరథ! ॥రా॥

ప. సా - రి గ మ గా - రి స ని । సా - రి స ని । సా - ని ధ ని ॥
రా - మ సీ త రా - మ రా మ । రా - మ సీ త । రా - మ రా మ ॥

ప ద ని స సి రి రి స । స రి గ మ । ద ప గ రి సా ॥
రా మ సీ త రా మ రా మ । రా మ సీ తా । రా - - - మ ॥ ॥రా॥

చ. పా - మ గ మ ప ప ద ప । పా - ద ని ని సా । స ద ని సా ॥
తె - ప్పు తె న్న బో తె మా కు । గొ - ప్ప త న ము । రా - దు మా ॥

స గ రి స స ని ద ప మ గ । మ ద ప ప మ గ । గ రి గ రి స స ని ॥
య ప్ప - ద య - చే సి క ం డ్ల । గ ప్ప - కొ - ని । పా - లిం - ప వె - ॥రా॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "భగవంతుని లీలా విశేషములను ఒకటొకటిగా చెప్పుకొనుచూ, స్తంభమునందు నరసింహావతారుడవై అవతరించి ప్రహ్లాదుని రక్షించితివి. తరు మరుగున నిలిచి వాలి సంహారము గావించి సుగ్రీవుని కాపాడితివి. పసిబాలుడవై యశోద యొడిలో నరుండి నోరు తెరచి ఆమెకు బ్రహ్మాండములను చూపినావు. కాలయవనుని సంహరించుటకై ముచికుందుని వెనుక దాగితివి. యుగ యుగముల యందును సంభవించి దుష్టశిక్షణ చేసి శిష్ట రక్షణ చేయుదుననియు, పార్థసారథివై యోగ రహస్యములను లోకమునందు నిలిపితివి. సీతా వల్లభా! నా వల్ల గాదనక రక్షించుమయ్యా!" అని త్యాగరాజస్వామి ప్రార్థించుచున్నారు.

ఇట్టి కీర్తనములను చెప్పుటయందు అయ్యవారు చూపిన ప్రతిభకన్న ఆ మాటలను పలికెడివారు చూపవలసిన ప్రతిభ దశ గుణితము. ఏలననగా ఒక్కొక్కగాథను చెప్పుకొనుచు నరుగిడిన ఆచరణమును అర్థము చేసికొనుటకు పురాణములను, యోగవిద్యా రహస్యములను తెలిసికొని మనసునందాకళించుకొని గాని గాయకుడు భావసౌందర్యమును శ్రోతలకు అందియ్య లేడుగదా! దీనిని హరికాంభోజిరాగమున అయ్యవారి సాహిత్యములను సంపాదించి ముద్రించిన గ్రంథకర్తలు కొందరు చెప్పియున్నారు. కాని మాగురువులు దీనిని శంకరాభరణమునందే చెప్పుటచే ఆపాఠమునే యిందు పొందుపరచుట జరిగినది.

### శంకరాభరణము - రూపకం

ప. వల్లగాదనక సీతా వల్లభ నను బ్రోవరా ! ॥వ॥

అ. ప. అల్లనాటి భక్తచరిత మెల్ల వ్రాయనేలరా ! ॥వ॥

చ. స్తంభమున తరు మరుగున డింభుడై యశోద యొడిలో
దంభుడైన ముచికుందుని డాసి మరుగుచు
సంభవించి యుగ యుగమున సరసత్యాగరాజవినుత
కుంభరేచక విదులను కోరి బ్రోచినావు నీ ! ॥వ॥

౧. - స | స స ని ద ప || ప మ గ మ | గ రి గ మా ద ప ||
- వ | ల్లి గా - - ద || న - - క | - - సీ తా - - ||

ప మ గా | గ రి గ రి స స || ని స ధ | ని సా - ||
వ - - | ల్లి - భ - న ను || బ్రో - - | వ రా - ||

౨. - స | స స ని ద ప || ప మ గ మ | గ రి గ మా ద ప ||
- వ | ల్లి గా - - ద || న - - క | - - సీ తా - - ||

ప మ గా | గ రి గ రి స స || ని స ధ | ని స రి గ మ ప ||
వ - - | ల్లి - భ - న ను || బ్రో - - | వ రా - - - - ||

౩. ద ని సా | స రి స ని ద ప || ప మ గ మ | గ రి గ మ ప దా ప ||
- - వ | ల్లి - గా - - ద || న - - క | - - సీ - తా - - ||

ప మ గా | గ రి గ రి స స || ని స ధ ని | స స ని ద ప మ ప ||
వ - - | ల్లి - భ - న ను || బ్రో - - - | వ రా - - - - - ||

4. ద ని స | స రి ద స ద ప || ప మ గ మ | గ రి గ మ ప దా ప ||
- - వ | ల్లి - గా - - ద || న - - క | - - సీ - తా - - ||

ప మ గా | గ రి గ రి స స || ని ప ధ ని | స స ని ద ప మ ప ||
వ - - | ల్లి - భ - న ను || బ్రో - - - | వ రా - - - - - ||

5. ద ని స | స రి ద స ద ప || ప మా గ మ | గ రి గ మ ప ధ ||
- - వ | ల్లి - గా - - ద || న - - క | - - సీ - తా - ||

ని స గ రి | స ని ద ప ప గ మ ప || గ మ రి గ | స స ని ద ప మ ప ||
వ - - - | ల్లి - భ - న - ను - || బ్రో - - - | వ రా - - - - - - ||

6. ద ని స | స ద ని స ని ప ద ని ద ప || ప మ గ మ | గ రి గ మ ప ద ||
- - వ | ల్లి - గా - - - - - - - - ద || న - - క | - - సీ - తా - ||

ని స గ రి | స ని ద ప ప గ మ ప || గ మ రి గ | స స ని ద ప మ ప ||
వ - - - | ల్లి - భ - న ను - - || శ్రీ - - - | వ రా - - - - - - ||

7. ద ని స | స ద ని స ని ప ద ని ద ప || ప మ గ మ | గ రి గ మ ప ద ||
- - వ | ల్లి గా - - - - - - - - - ద || న - - క | - - సీ - తా - ||

ప మ గా | గ రి గ రి స ని సా || రి స | రి గా - || మ గ రి స | రి సా ||
వ - - | ల్లి - భ - న - ను || శ్రీ - | వ రా - || - - - - | - - ||

అ. ప. - స | స గా మ గ రి స || ని స రి గ రి | స ని రి స ని స ||
- అ | ల్లి నా - - - - టి || భ - - - - | క్తు చ - రి - త ||

ద ని స | - రి ద స ద ప || మ గ మ ప | ద ని స రి గ రి స ని || ద ప
మె - ల్లి | - - రా - - య || నే - - - | - - - - - ల - - - || - - ||వల్లి||

చ. - మ గ | మ ప పా || ద ప | ప స ని ద ప ||
- స్తం - | భ ము న || త రు | మ రు - గు న ||

- గ మ | ప ద ని స ప || స ని ద | ప ప గ మ ప గ రి ||
- డిం - | భు డై - - య || శో - - | ద యొ - డి - లో - ||

రి గ | మ గా గ || గ రి రి | రి రి రి ||
- దం | భు డై న || ము - చు | కుం దు ని ||

గ మ | ద ప ప ప గ రి స ని || సా - | - - - - ||
శా - | సి - మ - రు - గు - || చు - | - - - - ||

ప | స స ని ద ప || ప గ మ ద | ప ప మ గ మ రి ||
సం | భ విం - - చి || యు - గ - | యు - గ - ము ల ||

- గ మ | - ప పా ద ప || ప ని ద ద | స ని స స స ||
- స ర | - స త్యా - గ || రా - - జ | - - వి ను త ||

- స | స గా మ గ రి స || స ని స | రీ గ రి స స ని స ద ||
- కుం | భ రే - - - చ || క వి - | దు - - ల ను - - - ||

ప స | స రి స ని ద ప || మ గ మ ప | ద ని స రి గ రి స ని ||
కో - | రి - ప్రో - - చి || నా - - - | వు - - - నీ - - - || ||వ

**అవతారిక :**

ఈ కీర్తనమునందు నీలగళుడగు పరమశివుని హృదయమునందుండు వాడును. గానలోలుడును, కరుణాలవాలుడును, మందరధరుడును, నరకాంతకుడునునగు శ్రీహరిని ఇంకను ఎన్నో విశేషములతో కీర్తించుచూ త్యాగరాజస్వామి చెప్పుకొన్నారు. ఇట్టి కీర్తనలు విద్యార్థులకు చెప్పి అర్థమును వివరించి ఆయా చరణములయందలి పురాణగాధలను వివరించి వారి మనసునందు దైవభక్తిని పెంపొందింప జేయుట సద్గురువులు చేయవలసిన పని. అట్లు చేసినచో చిన్నతనమునుండియు మంచి విషయములయందాసక్తి పెంచుటలో సంగీతము ఒక సాధనముగా తోడ్పడ గలదు. శంకరాభరణము వంటిగల రాగస్వరూపమును చిన్న చిన్న సంచారములతో సమర్చి చెప్పిన అయ్యవారికి జోహార్లు.

ఇది దివ్యనామ సంకీర్తనలలోని ఒక రచన.

శంకరాభరణము - రూపకం

ప. వరలీల గానలోల సురపాల సుగుణజాల ! ॥వ॥

అ. ప. భరిత నీలగళ హృదాలయ శృతి మూల సు
కరుణాలవాల పాలయాశుమాం ! ॥వ॥

చ. సురవందితాప్త బృంద వర మందర ధర సుందరకర కుం
దరదనేందు ముఖ సనందన నుత నంద నంద నేందిరావరా ! ॥వ॥

2. (ముని) చింతనీయ స్వాంత నరకాంతక నిగమాంతచరణ సుకాంతకుశల
వాంత రహిత దాంత కుజవ సంతతాంతకస్తుత ! ॥వ॥

3. వరపూషవంశ భూషనతపోషణ మృదు భాషణ రిపుభీషణ
నరవేష నగపేషణ వరశేష భూష తోషితానఘ ! ॥వ॥

4. శుకవీత హృన్నివేశ జగదీశకుభవ పాశరహిత శ్రీశ
సురగణేశ హితజలేశ శయన కేశ వాశమీశ దుర్లభ ! ॥వ॥

5. రణధీర సర్వసార సుకుమార బుధవిహార దనుజ నీరధర
సమీరణ కరుణారస పరిపూర్ణ జారచోర పాహిమాం ! ॥వ॥

6. నర రక్షక నీరజాక్ష వరరాక్షసమద శిక్షక సురయక్ష సన
కరుణవతి సుతాక్ష హరణ పక్షదక్ష శిక్షక ప్రియ ! ॥వ॥

7. రఘురాజ త్యాగరాజనుత రాజదివస రాజనయన భో
జగ దవనా జనకరాజసుతా విరాజ రాజ రాజ పూజిత ! ॥వ॥

ప. స రి । పా సా - ని ॥ సా । రి గా రి ॥ మ గ । మ ద ప మ ॥
వ ర । శీ ల - - ॥ గా । న లో ల ॥ సు ర । పా - ల - ॥

గ రి । మ గ సా ని ॥ స రి । సా సా ॥
సు గు । ణ - జా ల ॥ వ ర । శీ లా ॥

అ. ప. మ గ । మ పా ప ॥ ద ప । ద ని స ని ॥
ధ రి । త ని ల ॥ గ ళ । హృ దా - ల ॥

స రి । స రీ గ ॥ మ గ । రి సా ని ॥
య శృ । తి మూ ల ॥ సు క । రు ణా ల ॥

ద ప । మ పా మ ॥ గ రి । స స ని సా ॥ స రి । పా పా ॥
వా - । ల పా ల ॥ య - । శు మాం - - ॥ వ ర । శీ ల ॥

చ. గ మ । ప ప మ గ ॥ రి గ । మ గ గ రి ॥
సు ర । వం - ది త ॥ ఆ - । ప్త బృం - ద ॥

స రి । సా స ని ॥ స రి । గ ప రి రి ॥
వ ర । మం ద ర ॥ ధ ర । సుం - ద ర ॥

గ మ । పా - - ॥ మ గ । మ పా ప ॥
శ ర । కుం - - ॥ ద ర । ద సాం శు ॥

ద ప | ద ని స ని || స రి | స రి గ ||
ము ఖ | స నం - ద || న ను | త నం ద ||

మ గ | రి పా ని || ద ప | మ పా మ ||
నం - | - - ద || నేం - | ది రా - ||

గ రి | స ని సా || స రి | సా సా ||
- - | వ - రా || వ ర | శీ ల ||

అవతారిక :

ఈ కీర్తనమునందు హిమగిరిజారమణుడును, సురసేవితుడును, నిగమ సన్నిహితుడును కరుణాంతరంగుడునగు ఈశ్వరుని త్యాగరాజస్వామి కీర్తించుచున్నారు. ఇది దివ్యనామ సంకీర్తన.

## శంకరాభరణము - రూపకం

ప. శంభో శివశంకరా గురు అంభోరుహ నయన ! ॥శం॥

చ. ధరణీధర వరభూషణ సురసేవిత చరణ ! ॥శం॥

2. తరుణారుణ కిరణాభ సుచరణా సురహరణా ! ॥శం॥

3. కమనీయ నిగమ సన్నుత హిమగిరిజారమణ ! ॥శం॥

4. శమనాంతక విమలాంగ పరమకారుణ్యనిధే ! ॥శం॥

5. సమలంకృత కమలాహిత కమలాసుతహరణ ! ॥శం॥

6. నతపోషణ హిత భాషణ ధృతచారుకురంగ ! ॥శం॥

7. మతభేద పతితమానవ మద సంతత భంగ ! ॥శం॥

8. సు తపోధన హితకర పాలిత త్యాగరాజ ! ॥శం॥

T. [illegible] D. GIFT BOOK

ప. గ మ | పా ద ప || ప ద ని | స̇ స̇ స̇ ||
శం - | భో శి వ || శం - క | రా గురు ||

సా | స ని దా ప మ || ద ప | ప మ గ ప మ గ మ రి ||
అం | భో - - రు హ || నయ | న - - - - - - - ||

గ మ | పా ద ప || పా - ద | ని సా -
శం - | భో శి వ || శం - - | క రా -

చ. ద ని | సా స̇ ని || స̇ రి̇ | రీ̇ స̇ ని ||
ధ ర | ణీ ధ ర || వ ర | భూ ష ణ ||

స̇ రి̇ | గా̇ మ̇ గ̇ || రి̇ రి̇ | సా̇ - - ||
సు ర | సే వి త || చ ర | ణా - - ||

స̇ స̇ | ని ద ప మ || గ మ | ద ప గ రి సా ||
అసు | ర హా ర ణ || శం - | భో - - - - ||

గ మ | పా ద ప || పా - ద | ని సా - ||
శం - | భో శి వ || శం - - | క రా - ||

ఈ కీర్తనమునందు "శుద్ధమగు మనసులేక భజన సేయుట సూకర వృత్తియనియు, తాళగతులు తెలియక మృదంగమును మర్దించుట కర్ణకఠోరమనియు చెప్పుచూ, బహుజన్మముల యందు ఆర్జించిన జ్ఞానముతో మూలాధారమందుద్భవించు చున్న నాదమును తెలుసుకొని కోలాహల సప్తస్వర గృహముల గురుతును తెలుసుకొని ఎవడు స్వరరాగ సుధారస యుతమగు భక్తితో భగవంతుని భజించుచున్నాడో వానికి మోక్షము సులభము. అట్టి భక్తి యలవడని వారు చేయుగానము పరమానందమను కమలముపై కొంగలు, కప్పలు తిరిగిన విధముగా నుండును సుమా !" అని తన మనసునుద్దేశించి త్యాగరాజస్వామి చెప్పుకొనుచున్నారు.

అయ్యవారి కాలమునాటికి నృత్యము, నృత్తము, అభినయనము అను వానితో జతగూడిన సంగీతము రాజాస్థానములయందు మంచి ప్రచారమును గడించియున్నది. ఇది తరచుగా శృంగార రస ప్రధానము. అప్పుడప్పుడే భక్తిసంగీతము తన బలమును పుంజుకొనుచున్నది. విద్యా ప్రదర్శనములయందు గాయకులు గాన విద్యాపాటవమును చూపుటకు వివిధములగు ప్రక్రియలను ప్రదర్శించు చుండెడివారు – కనుక యిట్టివన్నియు సంగీతముగానే పరిగణింప బడుచుండెడివి. షట్కాలములలో పల్లవులు పాడువారు, తాళగతుల ననుసరించి తిల్లానాలు ఆడెడివారు ఎక్కువగా నుండెడివారు. వారికి రాజాదరణయు, రసికుల ఆదరణయు, ఎక్కువగా నుండెడిది. దేవాలయముల యందు భజన బృందములు, భక్తిగానమును చేయువారును, కథాకాలక్షేపములు చేయువారును, అప్పటివరకు రాజసభల యందలి హద్దుమీరిన శృంగారముతో విసుగు చెందిన ప్రజాబాహుళ్యముయొక్క ఆదరణను పొందుచుండిరి. మహానుభావులైన అన్నమయ్య పురందరదాసు, క్షేత్రయ్య, రామదాసు, నారాయణతీర్థులు వంటివారి రచనలు ప్రచారమునుండి తొలగి పోవుచున్నవి. అట్టి సమయమున సంగీతజ్యోతులవలె ఆవిర్భవించిన త్యాగయ్య, దీక్షితులు, శ్యామశాస్త్రిలు వంటి మహానుభావులు తిరిగి భక్తిరసపూరితమగు సంగీతమును ప్రచారమునకు తెచ్చుటకు కారణభూతులగుచున్న సమయము, అదియేగనుక, అయ్యవారి ఈకీర్తనమున భక్తిరస విరహితమైన సంగీతపు గారడి చేయువారి ఆరడి భరింపలేక శ్రీరామునితో మొరపెట్టుకున్నారేమోనని తోచుచున్నది.

### శంకరాభరణము - ఆది

ప. స్వరరాగ సుధారసయుత భక్తి స్వర్గాప వర్గమురా ఓ మనసా ! ॥స్వ॥

అ. ప. పరమానంద మనే కమలముపై బక భేదము చెలగేమి ఓ మనసా ! ॥స్వ॥

చ. మూలాధారజ నాద మెఱుగుటే ముదమున మోక్షమురా
కోలాహల సప్త స్వర గృహముల గురుతే మోక్షమురా ఓ మనసా ! ॥స్వ॥

2. మద్దల తాళగతులు తెలియవలె మర్దించుట సుఖమా
శుద్ధ మనసు లేక భజన చేయుట సూకరవృత్తిరా ఓ మనసా ! ॥స్వ॥

3. బహు జన్మములకు పైని జ్ఞానియై బరగుట మోక్షమురా
సహజ భక్తితో రాగజ్ఞాన సహితుడు ముక్తుడురా ఓ మనసా ! ॥స్వ॥

4. రజత గిరీశుడు నగజకు దెలిపిన స్వరార్ణవ మర్మములు
విజయము గల త్యాగరాజు డెరుగే విశ్వసించి తెలుసుకో మనసా ! ॥స్వ॥

ప. - - స రి గా - - | గా గ రి సా | రి గ మ గ మా ||
- - స్వ ర రా - - | గ సు - - | ధా - - - - ||

మా పా మా గా | రి గా మ గ | గ రి గ రి ||
ర స యు త | భ - - - | క్తి - - - ||

2. ప ని స రి గ స స రి గ మ | గా గ రి సా | రి గ మ గ మా ||
- - స్వ ర రా - - - - - | గ సు - - | ధా - - - - ||

మా పా మా గా | గ రి గ రి గా మ ప | గ మ రి గ రి ||
ర స యు త | భ - - - - - - | క్తి - - - - ||

1. ప ని సా - రి - | గా మా పా ద ప | పా గ రి స ని ||
- - స్వ - ర్గా - | ప వ - - - | - ర్గ - ము - ||

పా - - - - పా | - మ గా మ ప | గ మ రి గ రి ||
రా - - - - ఓ | - - మ - - | న - - స - ||

2. స ని సా - రీ - | గా మా పా ద ప | గ మ ప గ రి ||
- - స్వ - ర్గా - | వ వ - - - | ర్గ - - ము - ||

సా - - - - సా | - - స ని దా | ప మ గ రి ||
రా - - - - ఓ | - - మ - - | న - సా - ||

3. సా - - రి గ మ ప ద ని స రి | గ మ గ రి స ని ద ప | స ని ద ప ప మ గ రి ||
- - - ఓ - - - - - - - - - | మ - - - న - - - | స - - - - - - - - ||

గ రి స ని సా - రీ - | గా మ ప ద ని | స ని ద పా గ రీ ||
- - - - స్వ - ర్గా - | ప వ - - - | - - ర్గ - ము - ||

4. సా - - మ ప ద ని స రి గ మ | గ రి స ని ద పా రి | స ని ద ప ప మ గ రి ||
రా - - ఓ - - - - - - - | మ - - - న - - | స - - - - - - - - ||

గ రి స ని స రి గా - - | గా గ రి సా | రి గ మ ప మా ||
- - - - స్వ ర రా - - | గ సు - - | ధా - - - - ||

అ. ప. - - స స సా - - | స ని రి స ని స ప ద | - ద నీ సా ||
- - ప ర మా - - | నం - - - - - ద - | - మ - నే ||

- - సా ని సా - రి రీ | రి గ మా గ రి | స ని ద ప ||
- - - శ మ - అ ము | పై - - - - | - - - - ||

2. ద ని స రి సా - - | స ని రి స ని స ప ద | - ద నీ సా ||
- - ప ర మా - - | నం - - - - - - ద - | - మ - నే ||

- - సా ని సా - రి రీ | రి గ మ ప గ మ రీ | స ని ద ప ||
- - - శ షు - భ ము | పై - - - - - - | - - - - ||

3\. ప మ గ మ పా - - | పా మ పా - ప | స ద ని సా ||
- - ప ర మా - - | నం - - - ద | - - మ నే ||

- - సా ని సా - రి రీ | రి గ మ ప గ మ రీ | స ని ద ప ||
- - క మ - లము | పై - - - - - - - | - - - - - ||

4\. ప మ గ మ పా - - | ద ప మ ప ద ని స | గ రి స ని సా ||
- - ప ర మా - - | నం - - - - - - ద | - - మ - నే ||

- - సా ని సా - రి రీ | రి గ మ ప గ మ రీ | స ని ద ప ||
- - - క మ - లము | పై - - - - - - - | - - - - - ||

1\. ద ని స ని స గ రీ సా | ద ద పా | మ ప ద ని ||
- - లక్షి - - - - | క - ము | చె - ల - ||

సా స రి స ని ద ప పా | - మ గా మ ప | గ రి గ రి ||
గే - - - - మి - ఓ | - - మ - - | న - సా - ||

2\. ప ని స ని స గ రీ సా | ద ద పా | మ ప ద ని ||
- - లక్షే - - - | క - ము | చె - ల - ||

సా స రి స ని ద ప మ ప ద ని | స రి గ మ గ రి స ని | ద పా మ ప మ గ రి
గే - - - - మి - ఓ - - - | - - - - మ - - - | న - - స - - -

3\. - - స ని స గ రీ రి మ గ | గ రి సా | ద ప ద ని ||
- - లక్షే - - - - - | క - ము | చె - ల - ||

పా స రి స ని ద ప మ ప ద ని । స రి గ మ గ రి స ని ।
గే - - - - మి - ఓ - - - । - - - - మ - - - ।

ద పా మ ప మ గ రి ॥
న - - న - - - ॥

గ రి స ని స రి గా - - । గా గ రి సా । రి గ మ గ మా ॥
- - - - స్వర రా - - । గ సు - - । ధా - - - - - ॥

చ. - - పా - పా - । పా - - । - ప పా ॥
- - మూ - లా - । ధా - - । - ర జ ॥

- - - మా మ మా । గ రి స రి గా । రి రి రి ॥
- - - నా ద మె । రు - - - - । - గు శే ॥

- - పా - ప మ గా మా - మ గ రి । గ స రి । గా మ గ గా మ గ ॥
- - ము - ద - - మ - గు - - । మో - - । హ - - - - - ॥

గా రి గ రి రి గ రి రి । సా ర స సా రి స । సా - - ॥
- మ - - - - - - - । రా - - - - - । - - - ॥

2. స రి గ మ పా - స ని ద ప । పా - మ గా - మ । పా - మ పా ॥
- - - - మూ - లా - - - । ధా - - - - - । - - ర జ ॥

పా మా మ మా మ ద । పా - మ గా మ ప । గ మ రి రి ॥
- నా ద మె - - । రు - - - - - । - - గు శే ॥

- - పా ద ప మ గ మా ప మ గ రి । గ స రి । గా మ గ గా మ గ ॥
- - ము - ద - - ము - గు - - । మో - - । హ - - - - - ॥

గా రి గ రి రి గ రి రి | సా రి స పా రి స | సా - - ||
- ము - - - - - - - | రా - - - - - - | - - - ||

1. పా పా సా - - | స ని రి స ని స ప ద | - ద నీ సా ||
- కో లా - - | హా - ల - - - - స - | - - - వ్ర ||

- - సా ని సా - రి రీ | రి గ మా గ రి | స ని ద ప ||
- - స్వ - ర - ము ల | గృ - - హా - | ము - ల - ||

2. ద ని స రి సా - - | స ని రి స ని స ప ద | - ద నీ సా ||
- - కో - లా - - | హా - ల - - - స - | - - - వ్ర ||

- - సా ని సా - రి రీ | రి గ మ ప గ మ రీ | స ని ద ప ||
- - స్వ - ర - ము ల | గృ - - - హా - - | ము - ల - ||

3. ప మ గ మ పా - - | పా మ పా - పా | స ద నీ సా ||
- - కో - లా - - | హా - ల - స | - - - వ్ర ||

- - సా ని సా - రి రీ | రి గ మ ప గ మ రీ | స ని ద ప ||
- - స్వ - ర - ము ల | గృ - - - హా - - | ము - ల - ||

4. ప మ గ మ పా - - | ద ప మ ప ద ని సా | సా గ రి సా ||
- - కో - లా - - | హా - ల - - - - | స - - వ్ర ||

- - సా ని సా - రి రీ | రి గ మ ప గ మ రీ | ప ని ద ప ||
- - స్వ - ర - ము ల | గృ - - - హా - - | ము - ల - ||

1. ద ని స , స గ రీ సా | ద ద పా | మ ప ద ని ||
- - గు రు తే - - - | మో - - | హ - ము - ||

సా స రి స ని ద ప పా | పా - మ గా మ ప | గ రి గ రి ||
రా - - - - - - - ఓ | - - - మ - - | న - సా - ||

2. స ని స ని స గ రి సా | ద ద పా | మ ప ద ని ||
- - గు రు తే - - - - | మో - - | తు - ము - ||

సా స రి స ని ద ప మ ప ద ని | స రి గ మ గ రి స ని | ద పా మ ప మ గ రి
రా - - - - - - - ఓ - - - | - - - - మ - - - | న - - సా - - -

3. గ రి స స్ని స ని స గ రి రి మ గా | గ రి సా | ద ప ద ని ||
- - - - గు రు తే - - - - - - | మో - - | తు - ము - ||

సా స రి స ని ద ప మ ప ద ని | స రి గ మ గ రి స ని | ద ప మా ప మ గ రి ||
రా - - - - - - - ఓ - - - | - - - - మ - - - | న - - సా - - - ||

గ రి స న్ని స రి గా - - | గ రి సా రి గ మ గ మ | గ రి సా సా ||
- - - - స్వ ర రా - - | గ - - ను - - - - - | ధా - - - ||

T. T. D. GIFT BOOK

అవతారిక :

ఈ కీర్తనమునందు "దిక్కు తెలియక యల్లాడుచున్నప్పుడు నాకు నీవు దొరికితివి. ఎట్లనగా కాసు వెదుకబోగా రత్నము దొరికినట్లును అంబలి త్రాగునప్పుడు అమృతము అబ్బి నట్లును ప్రవాహమునందు కొట్టుకొని పోవుచున్నప్పుడు తెప్ప దొరికినట్లును, సిగ్గుపోవువేళ చీర లబ్బినట్లును, అడబోయిన తీర్థ మెదురైనట్లును, నీవు నాకు దొరికితివి, ఆగమ నిగమములకు అర్థము నీవే ! ఇంక నిన్ను విడువను." అని త్యాగరాజస్వామి శ్రీరామచంద్రుని ప్రార్థించు చున్నారు.

ఇదియును దివ్యనామ సంకీర్తనములయందలి రచనయే.

శంకరాభరణము - చాపు

ప. నన్ను బ్రోవకను విడువనురా రామ ||న||

చ. కాసును వెదకగ కన్న రత్నము రీతి
దోసము తొలగింప దొరికితివిగాని ! ||న||

2. అంబలి తినువేళ అమృతమబ్బిన రీతి
తుంబుర సన్నుత దొరికితివిగాని ! ||న||

3. చెయ్యివలసినవేళ తెప్ప దొరికిన రీతి
అయ్య నాపాలిటికి అమరితివి గాని ! ||న||

4. అడబోయిన తీర్థ మెదురైన రీతి
నీడుజోడు లేని ఇష్టుడవైతివి ! ||న||

5. సిగ్గుబోవువేళ చీరలబ్బిన రీతి
ఒగ్గి మాయింటికి వచ్చితివిగాని ! ||న||

6. ఆగమ నిగమ చయార్థము నీవని
త్యాగరాజనుత తలచియున్నాను రామ ! ||న||

ప. - - గ మ | ప దా ప ప ద ని స || సా ద నీ ప | ప ద నీ సా ||
- - వ - | న్ను - - | బ్రో - - - || వ క - - | ను - - - ||

స స గ రి | సా - ని ద ప || ప మ ద పా మ | గా మ ప గా మ రి ||
- వి దు - | వ - - ను - || రా - - - - | రా - - మా - - ||

2. రి గ మ | ప దా ప ప ద ని స || దా - పా - | ప మ గా మ గ రి ||
- న - | న్ను - - | బ్రో - - - || వ - క - | ను - - - - - ||

స సా గ రి | సా - ని ధ ని || సా - | స ని ద ప ప మ గ రి ||
- డు - - | వ - - ను - || రా - | రా - - - మ - - - ||

చ. - - గ మ | పా ప మ గా || గ రి గా - ప | మ గ రి సా ||
- - కా - | ను ను - - || వె - డు - - | క - - గ ||

- - గ రి | సా సా - ని || ప రి రి ప | ప రి గ మ గా ||
- - క - | న్న ర - - || త్న - ము - | రీ - - - తి ||

- - గ మ | పా ప ద నీ || స సా - ని | సా సా ||
- - దో - | స ము - - || తొ ల - - | గిం పు ||

- సా గ రి | సా - ని ద ప || ప మ ద పా మ | గా మ ప గా మ రి ||
- దొ రి - | కి - - తి - || వి - - - - | గా - - ని - - ||

- - గ మ | ప దా ప ప ద ని || సా ద స ని | సా - - ||
- న - | న్ను - - | బ్రో - - || వ - క - | ను - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమున "కాశికి సమానమగు కోవూరు పురమునందు వెలసిన సుందరేశ్వరుని సౌందర్యమును, వైభవమును వర్ణింపుచూ ఆ దేవుని చూచిన తరువాత ఇతర దేవతలను చూచుటకు మనసొచ్చునా ? "అని" అతని సముఖమ్మున తుంబుర నారదులు గానము సేయుచున్నారు. రంభాద్యప్సరసలు నాట్యము లాడుచున్నారు. బంగరు నూపురములు ధరించి కరముల యందు రత్నకంకణములు మెరయుచుండ కస్తూరి తిలకముతో జగన్మోహనముగా నా స్వామి కొలువు తీర్చియున్నాడు." అని త్యాగరాజస్వామి కీర్తించుచున్నారు.

ఇది కోవూరు పంచరత్నములలోని ఒక రచన.

శంకరాభరణము - ఆది

ప. సుందరేశ్వరుని జూచి
సురల జూడ మనసొచ్చునా ! ॥సుం॥

అ. ప. అందముగల వరకాశికి సమాన
మైన గోపురమందు వెలయు మా ! ॥సుం॥

చ. చరణములను బంగరు నూపురములు
కరముల వర కంకణ యుగములు (శ్రీ)
కరముఖమున కస్తూరి తిలకము
మెరయుచు నుండు లావణ్యము గల ! ॥సుం॥

2. ఒకచో బ్రహ్మాది సురలు
ఒకచో నిర్జర వారతరుణులు
ఒకచో తుంబుర నారదులు
ఒకచో భక్తులెల్ల పాడు ! ॥సుం॥

3. రాజరాజునికి చెలికాడయిన
రాజశేఖరుని గోపురనిలయుని
రాజ సగుణ రహితుని (శ్రీ) త్యాగ
రాజ పూజితుని రజత గిరీశుని ! ॥సుం॥

1. సా ప ప మ గా గ మ రి | గా - మ పా - మ | పా - - ||
సుం ద రే - - శ్వ రు ని | చూ - - - - - | చి - - ||

ప ప ద నీ సా స ని ద ప | పా ప మ గా గ రి | ప మ గ రి గ రి స ని ||
సు ర - ల చూ - డ మ న | సొ - - చ్చు - - | నా - - - - - - - ||

2. సా ప ప మ గా గ మ ప మ గ రి | గా - మ పా - మ | ప ద ద ప
సుం ద రే - - శ్వ - రు - ని - | చూ - - - - - | చి - - -

ప ప ద నీ సా స ని ద ప | పా ప మ గా గ రి | ప మ గ రి గ రి స ని ||
సు ర - ల చూ డ - మ న | సొ - - - చ్చు - | నా - - - - - - - ||

3. సా - పా - ప ప మ గ గ ప మ గ మ రి | గ మ పా మ ప దా | ద ప ప మ పా ||
సుం - ద - రే - - - శ్వ - రు - ని - | చూ - - - - - | చి - - - - ||

ప ప ద నీ సా - రి స ని ద ప | మ ప ద ని స ని ద ప
సు ర - ల చూ - - డ - మ న | సొ - - - - - చ్చు -

ప మ గ రి గ రి స ని ||
నా - - - - - - - ||

4. సా - పా - ప ప మ గ గ ప మ గ మ రి | గ మ పా మ ప దా |
సుం - ద - రే - - - శ్వ - రు - ని - | చూ - - - - - |

ద ప ప మ పా
చి - - - -

ప ప ద నీ స రి గ మ గ రి స ని ద ప | మ ప ద ని స ని ద ప |
సు ర - ల చూ - - - డ - మ - న - | సొ - - - - - చ్చు |

ప మ గ రి గ రి స ని
నా - - - - - - -

అ. ప. గ మ ప మ ప ద ద ప | ప ద నీ సా స ని | స రి స ని ||
అం - ద ము గ ల వ ర | శా - - శి కి - | స మా - న ||

స రి గా గ మ గా గ రి సా స ని దా | పా ప మ గా గ రి | రి మ రీ సా ||
మై- - - - న గో - - పు - ర | మం - - దు వె - | ల - యు మా ||

2. గ మ ప మ ప ద ద ప | ప ద నీ సా స ని | స రి స ని ||
అం - ద ము గ ల వ ర | శా - - శి కి - | స మా - న ||

స రి గా గ మ గా గ రి స ని ద ప | మ ప ద ని స ని ద ప |
మై - - - - న గో - - - పు ర | మం - - - దు - వె - |

ప మ గ రి గ రి స ని ||
ల - యు - మా - - - ||

సా ప ప మ గా గ మ రి | గా - మ పా - మ | పా - - ||
సుం ద రే - - శ్వ రు ని | చూ - - - - - | చి - - ||

చ. గా గ మ పా ప మ గా గ మ గా గ రి | ప మ గ రి | రి మ రీ స ప ||
చ ర - ణ ము - ల ను - బం - - | గ రు నూ - | పు - ర ము లు ||

ప ప ప మ గా గ ప మ గ గా మ రి | గా గ మ పా ప మ | ప ప పా ||
క ర ము - న వ - ర - కం - - | క ణ - యు గ - | ము లు (ఓ) ||

1. పా స ని స రి రి రి స ని | స రి గ మ | గ రి స ని ||
క ర - ము ఖ ము న క - | స్తూ - - రి | తి ల క ము ||

ప ప సా స ని ద పా మ | గ మ ప మ | గ రి స ని ||
మె ర యు చు - నుం - దు | లా - - - | ణ్యా ము గ ల ||

౨. పా స ని స ṙ ṙ ṙ స ని | స ṙ గ మ | గ ṙ స ని ||
క ర - ము ఖ ము న క - | స్తూ - - రి | తి ల క ము ||

ప ప సా స ని ద పా మ | మ ప ద ని స ని ద ప | ప మ గ రి గ రి స ని ||
మె ర యు చు - నుం - డు | లా - - - వ - - - | ణ్య - ము - గ - ల - ||

సా ప ప మ గా గ మ రి | గా - మ పా - మ | పా - - ||
సుం ద రే - - శ్వ రు ని | చూ - - - - - | చి - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు మందర ధరుడగు పరమాత్మని కీర్తించుచూ "రఘుకులము నందుదయించిన దాశరథీ, సుధాకరవదనుడవగు నీవు దేవతలచే నుతింపబడువాడవు. మన్మధునికి తండ్రివి. పురారియగు శివునిచే నుతింపబడువాడవు. పాపములను పోగొట్టువాడవు" అని త్యాగరాజ స్వామి శ్రీ రామచంద్రుని నామ విశేషములను కీర్తించుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తన.

అయ్యవారు బహుశః కురంజి రాగమునందీ కీర్తనను చెప్పియుండవచ్చునని యిందలి సంచారములను గమనించిన తోచుచున్నది. అయ్యవారి సాహిత్యములను సంకలనములుగా ముద్రించిన వారును, పాడెడి విద్వాంసులును దీనిని శంకరాభరణమునందే చూపియుండుటవలన అట్లే యిందు పొందుపరచుట జరిగినది.

శంకరాభరణము - రూపకం

ప. శ్రీ రఘువర దాశరథే రామ! ॥శ్రీ॥

చ. వందిత సురముని బృందం పరాత్పర
మందర ధర శ్రీ సుందర రామ! ॥శ్రీ॥

2. శ్రీకర కోటి దివాకర భాస సు
ధాకర వదన ఘృణాకర రామ! ॥శ్రీ॥

3. సారాత్సార పురారి నుతాఘ వి
దారణ శ్రీ రఘు వీర హరే రామ! ॥శ్రీ॥

4. పాలిత సుజన విశాల నయన గో
పాల విధృత శరజాల హరే రామ! ॥శ్రీ॥

5. అగణిత గుణ గణ విగళిత మోహా వి
హాగ రాజ వర తురగ శ్రీ రామ! ॥శ్రీ॥

6. కాయజ జనక వినాయక నుతవర
దాయక శ్రీ రఘు నాయక రామ! ॥శ్రీ॥

7. భావజ దమన విభావిత దనుజ
భావ మహానుభావ హరే రామ ! ||శ్రీ||

8. సనకాది వినుత కనకాంబర ధర
ఇనకుల తిలక జనక సుతా రామ ! ||శ్రీ||

9. రాక్షస గణ మద శిక్షక దేవా
ధ్యక్ష సారస దళాక్ష హరే రామ ! ||శ్రీ||

10. శంకర సఖ నిశ్శంక ముఖ జిత శ
శాంక సుగుణ సీతాంక హరే రామ ! ||శ్రీ||

11. రాజానలదిన రాజ సునయన వి
రాజిత త్యాగరాజ నుత రామ ! ||శ్రీ||

ప. స ని | స రి గ రి || గ మ | ప మ గ రి ||
శ్రీ - | ర ఘు వ ర || దా - | శ ర థే - ||

మ రి | స ని ధ ని || సా | ప మ గ రి ||
రా మ | శ్రీ - రా - || మా | - - - - || ||శ్రీ||

చ. పా | ద ప మ గ || మ ప | మ గ మ రి ||
వం | ది త సు ర || ము ని | బృం - ద వ ||

మ రి | స ని ధ ని || ని ప | ధ ని ప రి ||
రా - | - - త్స ర || మం - | ద ర ధ ర ||

స ని | స రి గ రి || ప మ | గ రి స ని ||
శ్రీ - | సుం - ద ర || రా మ | రా మ రా మ || ||శ్రీ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు సీతా కల్యాణ వైభోగమును వర్ణింపుచూ రమణీయ గాత్రుడును రవి శశి నేత్రుడును, భక్తజన పరిపాలుడును, భుక్తిముక్తి ప్రదాతయును, పరిపూర్ణ కాముడును, జగదాభిరాముడును, గర్వమానస దూరుడును, సకల లోకాధారుడును, నిగమాగమములయందు నిండిన వాడునగు శ్రీరామ చంద్రుని త్యాగరాజస్వామి కీర్తించు చున్నారు.

ఇది ఉత్సవ సంప్రదాయ కీర్తనములలోనిది.

ఇదియు కురంజి రాగమునందలి కీర్తనము వలెనే తోచుచున్నది. కాని అనుశ్రుతముగా శంకరాభరణమనియే అందరు చెప్పుచున్నారు. గనుక శంకరాభరణము నందలి రచనలలోనే పొందుపరచుట జరిగినది.

## శంకరాభరణము - ఝంపె

ప. సీతా కల్యాణ వైభోగమే
శ్రీరామ కల్యాణ వైభోగమే ! ॥సీ॥

చ. పవనజ స్తుతి పాత్ర పావన చరిత్ర
రవి సోమ వరనేత్ర రమణీయ గాత్ర ! ॥సీ॥

2. భక్తజన పరిపాల భరిత శర జాల
భుక్తి ముక్తిద లీల భూదేవ పాల ! ॥సీ॥

3. పామరా సుర భీమ పరిపూర్ణ కామ
శ్యామ జగదాభిరామ సాకేతధామ ! ॥సీ॥

4. సర్వ లోకాధార సమరైక వీర
సర్వమానస దూర కనకాగ ధీర ! ॥సీ॥

5. నిగమాగమ విహార నిరుపమ శరీర
నగధ రాఘ విదార నతలోకాధార ! ॥సీ॥

6. పరమేశ నుత గీత భవ జలధి పోత
తరణి కులసంజాత త్యాగరాజ నుత ! ॥సీ॥

ప. - స | సా - || - స | సా స ని || సా | స రి గ మ గ || గ రి మ గ | రి - ||
- సీ | తా - || - క | ల్యాణ - || వై | భో - - - గ || మే - - - | - - ||

స ని సా | రి గ || గ మ ద ప | గ మ రి రి || సా | స ని ధ ని ||
శ్రీ - - | రామ || క - - - | ల్యా - - ణ || వై | భో - - గ ||

సా | - - - ||
మే | - - - || ||సీ||

చ. మ గ | మా మ || గ రి | గా గ || రి స | రి రి రి || గ మ | పా - ||
ప ర | మే శ || ను త | గీ త || భ వ | జ ల ధి || పో - | త - ||

ప మ | ద ప మ || గ ప | మ గ రి || రి మ | గ గ రి || స ని | సా - ||
త ర | ణి కు ల || సం - | జా - త || త్యా - | గ రా - || జ ను | త - || సీ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు శ్రీరామ చంద్రుని జలకము లాడించుచు నలుగుబెట్టుచు అయ్యవారు రామచంద్రుని సౌందర్యమును కొనియాడుచున్నారు. "నీవు నిరుపేదకు నిధి యిచ్చినట్లు నాకు దొరికితివి. నీ యందే మనసుంచి నిన్ను నా లోనే నిలుపుకొన్నాను. ఈ సేవ జేసెడి భాగ్యమును వదలలేను. ఓ రాజరాజ! త్యాగరాజార్చిత!" అని రామచంద్రుని అయ్యవారు కీర్తించుచున్నారు. ఇది ఉత్సవ సంప్రదాయ కీర్తనలయందలి ఒక రచన. దీనిని మధ్యస్థాయి 'పదని' ప్రయోగము చేయకయే పాడుచు నవరోజు రాగ మని చెప్పుటయు కలదు.

శంకరాభరణము - ఆది

ప. నా పాలి శ్రీరామ భూపాలక స్తోమ
కాపాడు సమయము నీ పాదము లీర ! ॥నా॥

చ. కలికలి భక్తుల పూజాఫలము నీ వనుకొంటి
నళినలోచన నీకు నలుగు బెట్టేర ! ॥నా॥

2. కోటి మన్మథులైన సాటిగా నీ సొగసు
నాటి యున్నది మదిని మేటి శ్రీరామ ! ॥నా॥

3. తొలి పూజా ఫలమేమో కలిగె నీ పదసేవ
నలువకైన నను నిన్ను దెలియగా తరమా ! ॥నా॥

4. పతిత పావన నీవు పాలించకుంటేను
గతి మా కెవరు మమ్ముగ్గకున్న బ్రోవు ! ॥నా॥

5. కోరి నీ పదసేవ సారెకు సేయను దలచి
మారరమణ నాలోనే మరులు కొన్నాను ! ॥నా॥

6. నిరుపేద కబ్బిన నిధిరీతి దొరికితివి
వర త్యాగరాజునికి వరద ప్రముఖేశ్వర ॥నా॥

ప. - స రీ గా మ గ గ రి | పా రి గ మ గ | గ రి సా సా ||
- నా పా లి - - - - | (శ్రీ) రా - - - | - - - మా ||

స రీ గ మ ప ద ప మ గ మ గ రి | గ మ పా గ మ రీ | స రి గ స రీ ||
భూ పా - - ల - - - - - - - - | క - - స్తో - - | మ - - - - || రా ||

- స రీ గ మ ప ద ని ద ప మ | గ మ ప మ మ గ గ రి | ప మ గ రి సా ||
- శా పా ద - - - - - - - - | స - మ - య - - - | ము - - - - ||

- ఫ ధ ని స రి గ మ ద ప మ గ రి స ని | సా ప మ గ రి | గ రి స ని
- నీ - పా - - - ద - ము - - - లి - | ర - - - - | - - - -

చ. - ప ప పా ద ప ప ద నీ | ప ద మ ప | గ మ రి గ ||
- ని రు వే ద - క - - | బ్బ - న - | ని - ధి - ||

మ గ మ ద ప మ గ రి | ప మ గ రి | సా - - ||
శ్రీ - తి - దొ - రి - | కి - తి - | వి - - ||

- ప ని సా ధ ని ఫ ఫ ధ | ని స రి స | రీ - - ||
- వ ర త్యా - - గ రా - | జు - ని - | కి - - ||

- రి గ మా ద ప మ గ రి | గా మ ప గ మ రీ | సా - - ||
- వ ర ద ప్రె - - - - | క్కై - - - - - - | రా - - ||

స రీ గా మ గ గ రి | సా రి గ మ గ | గ రి సా సా ||
నా పా లి - - - - | (శ్రీ) రా - - - | - - - మ ||

అవతారిక :

ఈ కీర్తనమునందు పరమాత్ముఁడగు శ్రీరామ చంద్రునికి శేష తల్పమున మల్లెపూలు పరచి మంచి సింగారములు చేసి సవ్వళింపు చేయుచు వనమాలియగు ఆ దేవునికి విడెము లిచ్చి త్యాగరాజస్వామి లాలి పాడుచున్నారు. ఇది ఉత్సవ సంప్రదాయ కీర్తన.

శంకరాభరణ రాగమునందలిది అని చెప్పినను రాగస్వరూపము మాత్రము ఇందు నిండుగా కనబడుటలేదు. స్వరములు మాత్రము శంకరాభరణ స్వరములు. శంకరాభరణమునందు గల ఈ కీర్తన వంటి వాటిని రాగనామములతో పిలచుట యేలనన గా ఆయా స్వరములు, ఆయా రాగములలోని వని తెలిసికొనుటకు మాత్రమే. అదియును గాక కురంజి, నవరోజు, పున్నాగ వరాళి, సైంధవి, ఘంటా, నాదనామక్రియ మొదలగు రాగములు జానపద సంగీతమునందు ప్రచారమునకు ఎప్పటినుండి వచ్చినవో తెలియదు గాని, నిజమునకు శంకరాభరణము, తోడి, ఖరహరప్రియ, మాయామాళవగౌళ మొదలగు పూర్ణములగు రాగస్వరూపములు గల మేళ కర్తలుగా అవిర్భవించుటకు పునాదులేమోనని విజ్ఞులు చెప్పుకొనుచుందురు. ఇందలి నిజానిజములు తెలిసికొనుటకు ఆదారములు మాత్రము కానవచ్చుట లేదు.

శంకరాభరణము - ఆది

ప. రామ శ్రీరామ లాలీ ఊఁగుచు ఘన
శ్యామ నను బ్రోవు లాలీ ! ॥రా॥

చ. చాల పాలింతు లాలీ మీగడ వెన్న
పాలు త్రాగింతు లాలీ శయ్యపైని మల్లె
పూల బరతు లాలీ వరమైన వి
డెల నొసగె లాలీ ఓ వనమాలీ ! ॥రా॥

2. కాచి సేవింతు లాలీ శేష తల్పము
నూచి పాడుచు లాలీ ఏకాంతమున
దాచి పూజింతు లాలీ ఆ వేళ నిన్ను
జూచు చుప్పొంగే లాలీ ఓ వనమాలీ ! ॥రా॥

3. వేద వేద్యమా లాలీ కన్నుల జూడ
వే దయానిధి లాలీ నాదురమున నీ
పాదములుంచు లాలీ శ్రీ త్యాగరాజు
హ్లాద రూపమా లాలీ ఓ వనమాలీ ! ॥రా॥

వ. - - - స సా - రి స రి | గా మ గ | గ రి మ గ గ రి ||
- - - రా మ - - (శ్రీ) - | - రా - | మా - లా - - - ||

పా - - సా - రి గ మ | పా - - | గ రి సా ||
- - - ఊ - - గు - | చు - - | ఘు - న ||

స రి గ రి స ని స రి గ గ | మా పా | గ రి స ని ||
- - - - - - - శ్యా మా న ను | బ్రో వు | లా - - - ||

పా - - - - - - - | - - - - | - - - - ||
లి - - - - - - - | - - - - | - - - - ||

చ. - - - స రి గా | మా పా | గ రి స ని ||
- - - కా చి సే | - విం | సి - లా - ||

పా - - స ని స రి | గ మ ప మ | గ రి స ని ||
లి - - శే - ష - | త - - - | ల్ప - ము - ||

స రి గ రి స ని స రి గా | మా పా | గ రి స ని ||
- - - - - - నూ చి పా | - డు | దు - లా - ||

సా - - - - - - - | - - - - | - - - - ||
లి - - - - - - - | - - - - | - - - - ||

- - - స రి గ మ | ప మ గ రి | గ రి స ని ||
- - - ఏ కాం త - | - - ము - | - - - - ||

పా - - స ని స రి | గ మ ప మ | గ రి స ని ||
న - - దా - - - | - - - - - | - - చి - ||

స రి గ రి స ని స రి గా | గ మ ప మ | గ రి స ని ||
- - - - - - పూ - - | జిం - - - | తు - లా - ||

సా - - స ధ స రి | గ మ ప మ | గ రి స ని ||
రీ - - అ - వే - | - - ళ - | ని - న్ను - ||

స రి గ రి స ని ని సా - ని ధా | ధా ధ ని | సా - ని ప ధ నీ ||
- - - - - - - జూ చు - - చు | ఉ ప్పొం - | గే - - లా - - ||

సా - - పా సా - ని | ద ప మ గ | గ రి స ని ||
రీ - - ఓ - - - | వ - న - | మా - - - ||

స రి గ రి స ని ప సా - ని స రి | గా మ గ | గ రి మ గ గ రి ||
రీ - - - - రా మా - - (శ్రీ) - | - రా - | మా - లా - - - ||

సా - - - - - - | - - - - | - - - - ||
రీ - - - - - - | - - - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు సాగరార్తిహరుడగు శ్రీ రామచంద్రుని సామజ రక్షకుడనియు, పాపములను పోగొట్టువాడనియు, మునిమానస రాజీవములయందు సంచరించెడి తుమ్మెదవనియు, రాగలోభదూరుడవనియు, పొగడుచూ అయ్యవారు కీర్తించుచున్నారు.

అయ్యవారి కాలమునాటికే పాశ్చాత్య సంగీతము విదేశీయులతో పాటు మన దేశమునకు వచ్చి అక్కడక్కడ అనేక వాద్యములు కలసి బ్యాండు మేళముల రూపమున వినబడుచుండెడిది. పాశ్చాత్య వాద్యమైన వాయులీనము అప్పుడే కర్నాటక సంగీతమున స్థానము సంపాదించుకొనుచున్నది. మహానుభావులైన నాదోపాసకులు, వాగ్గేయకారులు తాము వినుట కలవాటు పడిన పద్ధతులకు భిన్నముగా వినబడుచున్నదైనను, నాద స్వరూపమును ఆరాధించి ఆనందించెడి వారు గనుక కొన్ని పాశ్చాత్య సంగీత పోకడలను తమ రచనలయందు అక్కడక్కడ యిముడ్చుకొనినారు. అట్టివే అయ్యవారి 'కుంతలవరాళి' కీర్తన శరశర సమరైక శూర, 'సుపోషిణి' 'రమించువారెవరురా,' శంకరాభరణమునందలి కొన్ని చిన్న చిన్న రచనలు అనుకొనవలసియున్నది. అయ్యవారి తరువాతి వారు ఇట్టి పాశ్చాత్య సంగీతపు పోకడలు కొంత యెక్కువగానే ఉపయోగించుకొన్నారు. ఈ రచన అయ్యవారి సాహిత్యములు సంపాదించి ముద్రించిన వారి గ్రంథములలో కానవచ్చుటలేదు.

శంకరాభరణము - ఆది

ప. సారస నేత్రాపార గుణ సామజ రక్షాగోద్ధరణ ॥సా॥

అ. ప. పాప గణాభ్రసమీరణ పామర పాలిత పావన తమచరణ ॥సా॥

చ. యోగి వంద్య పాహి హే సాగరార్తిహరణ
రాగలోభ దూర శ్రీ త్యాగరాజ పోషణ ! ॥సా॥

ప. పా ప రి గా గ మ | పా మ గ | గ రి రీ ||
సా ర స నే త్రా - | పా ర గు | ణా - - ||

పా మ గ గ రి గా | మా గ రి | సా - - ||
సా మ జ ర - క్షా | గో ధ ర | ణా - - || ||సా||

అ. ప. పా ప గ పా మ రి | మా గ మ | పా ద ని ||
పా ప గ ణా గ్ర స | మీ ర ణ | పా మ ర ||

సా̇ ప ద పా మ గ | రి రి గ మ | గ రి రీ ||
పా లి త పా వ న | త మ చ ర | ణా - - ||

గా గ స గా గ స | మా మ రి | మా మ రి ||
తా ప స మా న స | సా ర స | సు భ్ర మ ||

మా ప ద పా మ గ | గ రి స ని̣ | సా - - ||
రా న ఘ రా ఘ వ | మా - ర మ | ణా - - ||

(చరణం తిశ్రగతి యందు పాడుకొనవలెను)

చ. సా̇ స̇ సా̇ స̇ సా̇ స̇ నీ - | సా̇ స̇ గా̇ గ̇ మా̇ గ̇ రీ̇ - ||
యో గి వం ద్య పా హి పే - | సా గ రా త్రి పో ర ణా - ||

సా̇ స̇ పా ప సా̇ స సా - | సా̇ స̇ పా ప గా రి సా - ||
రా గ లో భ దూ ర (శ్రీ) - | త్యా గ రా జ పో ష కా - || ||సా||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "తొల్లిటి భక్తులు, మునులు, నిను కొలిచి రక్షింపబడుట లోక విదితము. నీవు దీనులకు బంధువుడవని, మాన ఘనుడవని, ధర్మమును పాలించెడి వాడవని, జ్ఞాన ధనులైన తపస్వులు నీ గుణగానమును చేయుదురని, నీ దేవదేవుడవని నమ్మిన నాపై ఏమి నేరములు మోపి నన్ను కాపాడుకున్నావు" అని అయ్యవారు శ్రీ రామచంద్రుని ఆర్తితో ప్రార్థించుచున్నారు.

శంకరాభరణము - ఆది

ప. ఏమి నేరమో నన్ను బ్రోవ ఎంత భారమో నా వల్ల ! ॥ఏ॥

అ. ప. సామజ రాజు వరదుడని మునుపే
సత్కీర్తి కల్గలేదా నాపై ! ॥ఏ॥

చ. దీన బంధువని దేవదేవుడని
మాన ఘనుడని ధర్మాత్ముడనుచును
జ్ఞాన ధనులు గుణగానము సేయ వి
రాన జూడవో త్యాగరాజార్చిత నాపై ! ॥ఏ॥

ప. - ని స రి రి స రి | - రి గ మా గ | - గ రి మ గ గ రి ||
- ఏ మి నే ర మో - | - న - న్ను బ్రో | - - - వ - - - ||

2. - రి స ని స రి స ని స రి గా | - రి గ మా గ | - గ రి ప మ గ రి ||
- ఏ - మి - నే ర - మో - - | - న - న్ను బ్రో | - - - వ - - - ||

3. స రి స ని స రి స ని స రి గ మ | ప రి గ మా గ | - గ రి ప మ గ రి ||
- ఏ - మి - నే - ర మో - - - | - న - న్ను బ్రో | - - - వ - - - ||

1. స గ రి స ని రి స ని ధ ఫ ధ ని సా | రి గ మ పా మ గా |
- ఎం - త - ఘా - - - - ర మో - - | నా - - - వ |

గ రి ప మ గ రి సా ||
- - ల్లి - - - - ||

2. - గ రి స ని రి స ని ధ ని స రి గ మ | పా ద ని ద ప మ గ మా ద ప |
- ఎం - త - ఘా - - - ర మో - - - | నా - - - - - - - వ - - |

ప మ గ రి ప మ గ రి ||
- - - - ల్లి - - - ||

3. స గ రి స ని రి స ని స రి గ మ ప ద ని | స ని ద ప మ గ మ ద |
- ఎం - త - ఘా - - - ర - మో - - - | నా - - - - - వ - |

ప మ గ రి ప మ గ రి ||
- - - - ల్లి - - - ||

స రి స ని స రి స ని సా | - - - - | - - - - ||
- ఏ - మి - నే ర - మో | - - - - | - - - - ||

ప. - పా - మ గా మ ద ప మ గ ప మ గ | మ రి గా మా ప మ | పా ప మ గ రి ||
- సా - మ జ రా - - - జ - వ - | ర - దు డ ని - | - - - - - - ||

2. గ మ ప సి ని ద పా మ ద ప మ గ ప మ గ | మ రి గా మ ప |
- - సా - - మ జ రా - - - జ - వ - | ర - దు డ ని |

ప రి గ మ ప దా ప ||
- - - - - - - - ||

3. - ప స ని ద పా మ ద ప మ గ ప మ గ | మ రి గా మ ప | ప రి గ మ ప దా ప ||
- సా - - మ జ రా - - - జ - వ - | ర - దు డ ని | - - - - - - - ||

4. - ప స ని ద పా మ ద ప మ గ ప మ గ | మ రి గా మ ప | ప ద నీ సా - ని ||
- సా - - మ జ రా - - - జ - వ - | ర - దు డ ని | ము - ను పే - - ||

5. ద ప ప స ని ద పా మ ప ద ని సి ని ద ప | మ గ మ రి గ మ | ప ద నీ సా ||
- - సా - - మ జ రా - - - జ - వ - | ర - దు - డ ని | ము - ను పే ||

1. - రీ సా ని సా ద ని సా ప ద నీ | సా - ని ద ప | పా - మ గ రి ||
- న - తి్క - త్రి - - క - ల్లి | లే - - దా - | నా - - వై - ||

2. - రీ సా ని సా ద ని సా ప ద ని స | రీ గ మ గ గ రీ స ని |
- సి - త్క - త్రి - - క - ల్గి - | లే - - - దా - - - |

ద పా మ ప మ గ రి ||
వా - - వై - - - ||

- రి స ని స రి స ని సా | - - - - | - - - - ||
- ఏ - మి - సే ర - మో | - - - - | - - - - ||

చ. - మా గ మా - రి గ మ గ మ ప | ద నీ స స ని ద ప | ప మ గ ప మ గ మ రి ||
- దీ న బం - ధు - - - వ ని | దే - వ దే - వు - | - - డ - ని - - - ||

2. - రి గా మ గా స రి గా మ ప | ద ని స స ని ద ప | మ ద ప మ గ ||
- దీ - న బం ధు - - వ ని | దే - వ దే - వు - | - - డ - ని ||

1. - రి గా రి గా మ ద ప మ గ మ గ రి | ని సా ధ నీ స ని | స రి గా మ ప ||
- మా - న ఘ ను - డ - ని - - - | ధ - ర్మా - త్మ - | డ - ను చు ను ||

2. - మ రీ గా - మ ద ప మ గ మ గ రి | స మ గ గ రీ స ని | స రి గా మ ప ||
- మా - న - ఘ - ను - డ - ని - | ధ - - ర్మా - త్మ - | డ - ను చు ను ||

- ప స ని ద పా మ ప ద ని స ని ద ప | మ గ మ రి గ మ | ప ద నీ సా ||
- జ్ఞా - - న ధ ను - లు - గు - ణ - | గా - - - న ము | సే - య లి ||

- రీ సా ని సా ద ని సా ప ద ని స | రి గ మ గ గ రి స ని |
- రా - న జా డ - - వో - - - | త్యా - గ - రా - జా - |

ద పా మ ప మ గ రి ||
ర్చి త - నా - పై - ||

స రి స ని స రీ స ని సా | - - - - | - - - - ||
- ఏ - మి - నే ర - మో | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "ముక్తి సాధనకు అతి మేలిమియగు శక్తి కలిగిన త్రిమూర్తులకును, అతీతమగునట్టిది యగు రామభక్తి యను భిక్షము నీవయ్యా భక్తిలేని బ్రతుకు ప్రాణము లేని వానికి బంగారు పాగజుట్టి సొమ్ముల నలంకరించినట్లును, జాణలై, కాముకులై తిరిగెడి వారికి పురాణాగమాది చర్చలు, జపతప యోగముల వివరములను బోధించినట్లుండును గదా! భూమి యందు సంపదలు, సౌఖ్యములు, తెలివితేటలు, ఎన్ని యున్నను, రామ భక్తిలేని వారి బ్రతుకులు వ్యర్థము గదా!" అని త్యాగరాజస్వామి శ్రీరామ చంద్రుని పదభక్తిని యిమ్మని ప్రార్థించుచున్నారు.

### శంకరాభరణము - రూపకం

ప. భక్తి బిచ్చమీయవే భావుక మగు సాత్విక ॥భ॥

అ. ప. ముక్తి కఖిల శక్తికి త్రిమూర్తుల కతిమేల్మి రామ ॥భ॥

చ. ప్రాణము లేని వానికి బంగారు పాగ జుట్టి
అణివజ్ర భూషణ మురమందు బెట్టు రీతి
జాణలకు పురాణాగమ శాస్త్రవేద జపప్రసంగ
త్రాణ గల్గి యేమి భక్త త్యాగరాజనుత రామ! ॥భ॥

ప. - స ని సా రి గ || గ మ గా గ రి మ గ గ రి ||
- భ - క్తి బి చ్చ || మీ - య్య - - వే - - - - ||

2. స స ని సా రి గ || గ మ గ రి ని స రి గ మ గ ||
- భ - క్తి బి చ్చ || మీ - - య వే - - - - - ||

3. గ రి స ని సా రి గ || మ రి గా మ పా గ రి ||
- - భ - క్తి బి చ్చ || మీ - - య వే - - ||

4. స స ని సా రి గ || మ రి గా మ పా - ||
- భ - క్తి బి చ్చ || మీ - - య వే - ||

గ మ పా ప మ పా ప రి గా || రి గ మ పా మ మ గ గ రి సా ||
భా - - వు - క మ - గు || సా - - - - శ్రీ - - - - క ||

5. స స ని సా రి గ || మ రి గా మ పా - ||
- భ - క్తి బి చ్చ || మీ - - య వే - ||

గ మ పా ప మ పా ద ప || ద ని సా ధ ప ప మ గ రి ||
భా - - వు - క మ గు || సా - - - శ్రీ క - - - ||

6. స స ని సా రి గ || మ రి గా మ పా - ||
- భ - క్తి బి చ్చ || మీ - - య వే - ||

గ మ పా ప మ పా ద ని స రి || స సా ద ప మ ద పా మ గ రి ||
భా - - వు - క మ - గు - || సా - - - - - శ్రీ - క - - ||

7. ప ని స ని సా రి గ || స రి గ మ పా మ ప ద ని సా ||
- - భ - క్తి బి చ్చ || మీ - - - - య - - - వే ||

ని స ꠲రి గ మ గ గ ꠲రి స ని ద ని || ꠲రి స ని ద ప మ ద ప మ గ గ రి ||
భా - వు - - - క - మ - గు - || పా - - - - - త్య - క - - - ||

స ని స ని సా రి గ || మ రి గా మ పా - || గ రి సా - - ||
- - భ - క్తి బి చ్చ || మీ - - యి వే - || - - - - - ||

అ. ప. - స ని సా స ని ద ని స ని || ప ద ని స ని సా - ||
- ము - క్తి క - ఖ - ల - || క - - క్తి - కి - ||

2. - ప ని సా స ని ద ని స ని || ప ద ని స ని స రి స ||
- ము - క్తి క - ఖ - ల - || క - - క్తి కి - - - ||

3. - స ని సా స ని ద ని స ని || ప ద ని ప మ ప దా ప ||
- ము - క్తి క - ఖ - ల - || క - - క్తి కి - - - ||

4 - స ని సా స ని ద ని స ని || ప ద ని స ꠲రి స స ని ని ద ద ప ||
- ము - క్తి క - ఖ - ల - || క - - - క్తి - కి - - - - - ||

5. ద ని స ని సా ꠲రి గ స || స ని ద ప ద ని సా స ||
- - ము - క్తి క ఖ ల || క - - - క్తి - కి ద్రి ||

1. స ꠲రి స ని సా స ద ని || ప ని దా ప మ ప ద ని స ||
మూ - ర్తు - ల క - తి || మే - - ల్మి రా - - - మ ||

2 స ꠲రి గ మ గ ꠲రి స ని ద ప ద ని || సా ꠲రి స ని ద ప మ ద ప మ గ గ రి ||
మూ - - - ర్తు - ల - క - తి - || మే - - ల్మి - - - రా - మ - - - ||

ప ని స ని సా రి గ || మ రి గా మ పా - ||
- - భ - క్తి బి చ్చ || మీ - - యి వే - ||

చ. సా ప మ పా - మ ప మ గ రి || మ ప గ మ రి గా మ ప ప ||
ప్రా ణ ము లే - ని వా - ని కి || బం - గ రు పా - గ జు ట్టి ||

సా గ సా స ప మ ద ప ప ప || స ని ద పా మ గ మ పా ||
ఆ ణి వ జ్ర భూ - ష ణ ము ర || మం - దు బె ట్టు రీ - తి ||

సా స ని స ద ని ప ద ని స స || గ రి స స ని స ద ని ప ద ని స ||
జా ణ ల కు పు రా - ణా - గ మ || శా - స్త్ర వే - ద జ ప ప్ర సం - గ ||

గ మ ప ద ప మ ప ద ని సా స || స ని ద పా మ ద ప మ గ గ రి ||
త్రా - ణ గ ల్గి - యే - మి భ క్తి || త్యా - గ రా జ ను త రా - మ - ||

స ని స ధ సా రి గ || మ రి గా మ పా - ||
- - భ - క్తి బి చ్చ || మీ - - య వే - ||

అవతారిక :

ప్రహ్లాద భక్తవిజయమను యక్షగానమునందలిదగు ఈ కీర్తనమున ఖగరాజగు గరుత్మంతుని కొనియాడుచూ "నీవు బంగారు దేహకాంతులు గలవాడవు. హరిభక్తులయందు అత్యంత ముఖ్యుడవు. శ్రీరంగపతిని నీ అంత రంగముననే నిలుపుకొన్న వాడవు. హరిభక్తులగు వారి పరితాపములను గని కరుణాంతరంగుడవై కాపాడెడి వాడవు" అని అయ్యవారు గరుడస్వామి రాకను కొనియాడుచున్నారు.

శంకరాభరణము - రూపకం

ప. విష్ణువాహనుండిదిగో వెడలె జూడరే ! ॥వి॥

అ. ప. కృష్ణచరణ భక్తులలో కీర్తిగల్గు భాగ్యశాలి ! ॥వి॥

చ. రంగపతిని పొంగుచు హృద్రంగమునను దలచి
బంగరుసరి రంగుగల పతంగరాజు తాననుచును ! ॥వి॥

వరుణాలయు మొరలిడవిని కరుణాపూరితుడై
హరి భక్తుల పరితాపము హరియింతుననుచు వేడ్కగ ! ॥వి॥

రాజిల్లు విరాజాధిపుడి జగమునకేగి యహి
రాజ రాజ భోజత్యాగ రాజనుతని దా బొగడుచు ! ॥వి॥

ప. - ప | ప మ గా మ గ గ రి || సా | స ధ నీ సా ||
- వి | ష్ణు - వా - - - హ || నుం | డి - ది గో || 

స రి | గ మ ప మ || పా | - - ప మ గ రి ||
వెడ | లె జూ - డ || రే | - - - - - - - ||

2. గ మ ప | స ని ద ప ప మ గ రి || గ రి స ని | స ధ నీ సా ||
- - వి | ష్ణు - వా - - - హ - || నుం - - - | డి - ది గో ||

స రి | గ మ ప మ || పా | - - ప మ గ రి ||
వెడ | లె జూ - డ || రే | - - - - - - - ||

3. గ మ ప | స ని మ ప ద ని స ని || ద ప మ గ | ప మ గ రి సా ||
- - వి | ష్ణు - వా - - - హ - || నుం - - - | డి - ది - గో ||

సా రి స | రి గా మ గ మ || ద ప గ రి | సా - - ||
వె - డ | లె జూ - - డ || రే - - - | - - - ||

అ. ప. - స | ప ప ప మ గ మ రి || గ మ పా | ప ద నీ సా ||
- కృ | ష్ణ చ - ర - ణ - || భ - - | క్తు - ల లో ||

సా | సీ స ని దా ప || ప ప మ గ | మ రి ప మ గ రి సా ||
కీ | ర్తి క - - ల్గు || శా - - - | గ్య - శా - - - లి ||

2. - స | ప ద ప ప మ గ మ రి || గ మ పా | ప ద నీ స రీ ||
- కృ | ష్ణ - చ - ర - ణ - || భ - - | క్తు - ల లో - ||

స రీ గ మ | గ రీ స ని ద ప ద ని || రీ స ని ద | ప మ ప మ గ రి గ రి ||
కీ - - - | ర్తి - క - - - ల్గ - || శా - - - | గ్య - శా - - - లి - ||

స ని స | ప ప ప మ గ మ రి || రి మ రీ | స ద నీ సా ||
- - వి | ష్ణు వా - - - హ - || నుం - - | డి - ది గో ||

చ. - గ | మా ప ప || పా | ప ప మ గ మ రి ||
- రా | జి ల్లు వి || రా | జా - - - ధి పు ||

గ గ మ | ప ప మ గా మ రి || మ గ | మా ప ప ||
దే వ గ | ము న - కే - - || గి - | - య హి ||

- ప | ప ప ప మ గ మ రి || గ మ పా | ప ప ద నీ స ||
- రా | జ రా - - - జ - || భో - - | జ త్యా - - గ ||

సా | స స ని దా ప || పా | ప మ గ రి గ రి సా ||
రా | జ ను - తు ని || తా | పొ - గ - డు - చు ||

- స | ప ప ప మ గ మ రి || రి మ రీ | స ధ నీ సా ||
- వి | ష్ణు వా - - - హ - || నుం - - | డి - ది గో ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు సౌందర్యమూర్తియు, భక్తవశంకరుడును, నగు శంకరుని పద పంకజముల భజించి తరించి అనంగుని జయించిన ఆ యద్భుత చరితుని కీర్తిని పొగడుచూ, "చిత్తశుద్ధి గలిగి శివునియందు మనసుంచిన ఎట్టి వారికినీ ముక్తిమార్గము సులభము గదా !" అని అయ్యవారు తమ మనసు నుద్దేశించి చెప్పుకొనుచున్నారు

శంకరాభరణము - ఆది

ప. శంకర గురువరుల చరణ పంకజములు
సాత్త్వికముగ భజింపవే మనసా ! ॥శం॥

అ. ప. అంగ అనంగ అద్భుత చరితుని
శృంగారము జేసి జన్మమీడేర జేయు ! ॥శం॥

చ. చిత్తశుద్ధముతో చింతింపవే స
ద్భక్తుల చేరి శ్రీ ప్రణతార్తి హరుని
యుక్తానుక్త ఉపాయము దెలిసి
వ్యక్తమనుచు శ్రీ త్యాగరాజ వినుత ॥శం॥

ప. - సా స ని ద ని పా ప ప మ గ | మా గ రి గా | మా ద ప ప ప మ గ ||
- శం - క - - - గు - - - | రు వ - - | రు - - ల - - - ||

గ రి గ రి సా నీ రి స ని స స ధ నీ | సా - - | - ని స రి గ మ ప ||
చ - ర - ణ పం - - - - - క - - | జ - - | - ము - - - లు - ||

ద ని స ని స రి గా మ గ రి గ సా స ని ద ని | పా మ ప ద ని |
- - శం - క - - - - - - - ర గు - - - | రు వ - - - |

స ని ద ప ప మ గ రి ||
రు - - - ల - - - ||

స గ రి రి మ గ సా నీ రి స ని స స ధ నీ | సా - - | స రి గా మా ||
చ - - ర - - ణ పం - - - - క - - | జ - - | ము - - లు ||

పా స ని దా పా ప మ గా గ రి | స ని నీ రి స | రి గా ||
సా - - త్వి - క - ము గ - | భ - - జి - | యిం ప ||

మ ద ప ప గ రి సా - పా | ద ని స రి స ని ద ప | ప మ గ రి గ మ ప ద ||
వే - - - - - - - - ట | మ - - - న - - - | సా - - - - - - - - ||

ని సా స ద నీ నీ - - | - - - - | - - - - ||
శం క - - - ర - - | - - - - | - - - - ||

అ. ప. - ప ప ప మ గ మా పా | ప మ పా ప ద నీ | సా - - ||
- అం గ - - - అ పం | - - - - - - - | గ - - ||

స ని స రి రి స రీ | స రి గ మ గ రి గా | సా సా ||
- అ - ద్భు - త - చ | రి - - - - - - | తు ని ||

- స ని సా - రి గ స రీ । సా స ద నీ । సా - - ॥
- శృం - గా - - ర - ము । తే - - - । సి - - ॥

- స ని సా గ రి సా స ద నీ । స ని ద ని పా ద ప । మ గ మా పా మ ప ॥
- జ - న్మ - - మీ దే - - । ర - - - - తే - । - - - - యు - ॥

ద ని సా స ద నీ సా - - । - - - - । - - - - ॥
- - శం క - - ర - - । - - - - । - - - - ॥

చ. - మ గ మా పా - - । మ గా మ పా - మ । గా మ ప గ మ రి ॥
- చి - త్త శు - - । ద్ధ - - ము - - । తో - - - - - ॥

స స ని సా - రి గ స రి । గా మ గ గ రి గ రి । సా ని స రి గ ॥
- చిం - తిం - - - - ప । వే - - - - - - । - స - - - ॥

మ మ గ మా పా ప మ పా । ప ద ని సా । స ని ద ని పా ॥
- దృ - క్తు ల చే - - । - - - రి । ౦ - - - - ॥

- గ మ పా ద ద మ పా ప గ మా । మ రి గా గ స రీ । ప మ గ రి పా ॥
- ప్రణ తా - - - ర్థి హ - - । - - - రు - - । - - - - ని ॥

- ప ప ప మ గ మా పా । ప మ పా ప ద ని । సా - - ॥
- యు క్తా - - - ను - । క్త - - - - - । యు - - ॥

- స ని స రి రి స రీ । స రి గ మ గ రి గా । సా - - ॥
- పా - య - ము - దె । లి - - - - - - - । సి - - ॥

- స ని సా - రి గ స రీ । సా స ద ని । సా సా ॥
- వ్య - క్త - - మ - ను । చు - - - । ౦ - ॥

- స ని సా గ రి సా స ద నీ | స ని ద ని పా ద ప | మ గ మా పా మ ప ||
- త్యా - గ - - రా జ - - | వి - - - ను త - | - - - - - - ||

ద ని సా స ద నీ సా - - | - - - - | - - - - ||
- - శం క - - ర - - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "సదా గతిజుని కుమారుడగు ఆంజనేయునికి, పరమ శివునికి బ్రహ్మాది దేవతలకు, నీవు అత్యంత ప్రేమ పాత్రుడవు. దానవులను హరించెడి వాడవు. భవసాగరమును తరించుటకు నీవు గాక యెవరున్నారు? భూదేవి భారమును తీర్చి పాలించుచున్న సీతాపతీ, నన్ను కష్టముల నుండి కాపాడి రక్షింపవయ్యా! సత్కృతంబులు చేయ నెఱుగను. వినతాసుతగమన, నీకే నతుడనై యున్నాను." అని అయ్యవారు సకలలోక సార్వభౌముడగు శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

శంకరాభరణము - ఆది

ప. సీతాపతి కావవయ్యా! ॥సీ॥

అ. ప. నతాఘహరణ విన తాసుతగమన
కృతాపరాధి సత్కృతం బెరుగనే! ॥సీ॥

చ. సదా గతిజ హిత సదాశివప్రియ
ముదాన నను మునుపు దానవ హారా ॥సీ॥

2. ధరావన ధురంధరాజ భవ సా
గరార్తి హార త్యాగరాజ వినుత! ॥సీ॥

౫. గా గ మ పా - ద పా | ద ని స రి స ని దా | ప మ ద ప ప మ గ రి ||
సీ - - తా - ప తి | కా - - - - - - వ | వ - - - య్య - - - ||

౬. గ మ ప ద ని స రి స ని ద పా | ద ని స రి గ రి స ని | ద రి స ని ద ప మ ప ||
సీ - తా - - - - - - ప - తి | కా - - - - - - వ - | వ - - - య్య - - - ||

౭. గ మ ప ద ని స రి స సా పా | ద ని స రి గ మ గ రి | స ని ద ప ప మ గ రి ||
సీ - తా - - - - - - ప తి | కా - - - - - - వ - | వ - - - య్య - - - ||

గా గ మ పా - ద పా | - - - - | - - - - ||
సీ - - తా - ప తి | - - - - | - - - - ||

అ. ప. మ ప ద ప ప మ గా గా మ రి | పా స గ రి స ని | స రి గ మ ||
న తా - ఘ వా - ర ణ వి - | న తా - - సు - | త గ మ న ||

గ మా ప ప ద నీ స స | సా స గ రీ స | స ద నీ సా ||
కృ తా ప రా - - ధి సు | కృ తం - - బె | రు - గ నే ||

చిట్ట స్వరము :

రి స ని ద పా మ గ మ ద ప మ గా రి స | ని స రి గ మా గ మ |
స రి గ మ పా - ద ||

ప మా గ మ ప మ గ రి గా మ గ రి స ని | స సా రి గ మ ప మ |
ద ప ని ద స ని రి స ||

గ రీ స ని ద పా ద పా మ గ రి సా | మ గ రీ స రి గా | రి గ మ ప ద ని సా ||

రీ - గ రి స ని ద నీ - రి స ని ద ప | దా - ద ప మ గ రి | స ని ద ప ప మ గ రి ||

గా గ మ పా - ద పా | - - - - | - - - - ||
సీ - - తా - ప తి | - - - - | - - - - ||

చ. సి దా ప ప మ గా మ ప | గ మ పా ప ద | నీ స సా ||
స దా గ తి - జ హి త | స - దా శి వ | వ ప్రి య ||

సా ని గ రీ స సి ని దా ప మ | ప పా స ని | ద ప మ గ మ ప ద ని ||
ము దా - - న న - ను మ ను | పు దా న - | వ - హా - ర - ణ - ||

చిట్ట స్వరము పాడి పల్లవి యెత్తవలెను.

గ మ పా - దా పా | - - - - | - - - - ||
సీ - తా - ప తి | - - - - | - - - - ||

చ. 2. గ మా ప ద ని సా | ని స రీ స రి | గ మ గ రి సా ||
ధ రా వ న ధు రం | ధ - రా - జ | భ - వ - సా ||

గ రి సా స ని ద ప ప మ | ద పా మ | గ మ పా ప ద నీ ||
గ - రా త్రి - హా ర శ్యా - | గ రా జ | స - - న్ను - త ||

చిట్ట స్వరము పాడి పల్లవి యెత్తవలెను.

గా గ మ పా - ద పా | - - - - | - - - - ||
సీ - - తా - ప తి | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు భోగి శాయి యగు శ్రీ రంగనాధుని ప్రార్థించుచూ "నీవు నీల మేఘ శ్యాముడవు పంకజోద్భవయగు లక్ష్మి నాధుడవు. భక్తులను రక్షించెడి పరమ దయా శీలుడవు. నిరుపమాన సౌందర్యమూర్తివగు ఓ రంగనాధా! నా వంటి వానిని కాపాడుటకు కాలహరణ మేల చేయుచున్నావయ్యా!" అని అయ్యవారు రంగ పురాధీశుని ప్రార్థించు చున్నారు.

శంకరాభరణము ఆది

ప. రంగనాయక రక్షింపుమయ్యా
రచ్చసేయనేల రఘువంశనాథ! ॥రం॥

అ. ప. పంకజారమణ భవతారక శ్రీ
రంగపురాధీశ శృంగార నిలయ ॥రం॥

చ. కాలహరణమేల కరుణాలవాల
చాల నమ్మితిని శరణంబు నీవే
నీలనీరదాభ నిరుపమ గాత్ర
శీల త్యాగరాజ నుత భోగి శాయి! ॥రం॥

ప. - - - సస ప ధ సా స ని | సా - స రి | - గా - మ గ ||
- - - రం గ నా - - - య | క - ర - | - ఉం - పు మ ||

2. రి మ గ రి స ని స స స ధ పా స ని | స రి గ రి స రి | - గా - మ ప ||
య్యొ - - - - - రం గ నా - - - య | క - - - ర - | - ఉం - పు మ ||

3. గ రి స స స స ధ సా స ని | స రి గ మ పా రి గ | - మా - మ ద పా ||
య్యొ - - రం గ నా - - య - | క - - - - ర - | - ఉం - పు - మ ||

4. గ రి స స ప స ధ సా స ని | స రి గ మ పా గ మ | - ప దా ని స ||
య్యొ - - రం గ నా - - య - | క - - - - ర - | - ఉం - పు మ ||

5. ద ప మ గ గ రి స స స ధ ని స | రి గ మ ప ద ని స గ |
య్యొ - - - - - రం గ నా - - య | క - - - - - - ర - |

రి సా ని ద ప ||
- ఉం - పు మ ||

1. ప మ గ రి స ని స రి గా గ మ పా ప మ | పా - పా - గ | మ ప ద ప ||
య్యొ - - - - - ర - చ్చ సే - - య - | నే - ల - ర | ఘు నం - శ ||

ప మ గ రి స ని స స స ధ ని స | రి గ మ ప ద ని స గ |
నా - - - థ - రం గ నా - - య | క - - - - - ర - |

రి సా - సా సి ని ||
- ఉం - పు మ - ||

2. ద ప మ గ మా ప ద ని స రి గ మ గ రి | సా ని సా - ప |
య్యొ - - - - ర - చ్చ సే - - - య - | నే - ల - ర |

ని ద ని దా ని ||
ఘు నం - - శ ||

ప మ గ రి స ని స స స ధ స్రి స | రి గ మ ప ద ని స గ |
నా - - - థ - రం గ నా - - య | క - - - - - ర - |

రి సా - సా స ని ||
- ఉం - పు మ - ||

3. ద ప మ గ మా ప ద నీ స రి గ మ గ రి | స ని ద ప ద ని గ రి |
య్య - - - - ర - చ్చ సే - - - య - | నే - - - ల - ర - |

స ని ద రి స ని ద ప ||
ఘు - వం - - - శ - ||

ని ద ప మ గ రి స స స ధ స్రి స | రి గ మ ప ద ని స రి |
నా - - - థ - రం గ నా - - య | క - - - - - ర - |

- గ సా రి రి ||
- ఉం - పు మ ||

4. సా - గ మ పా ద ని స రి గ మ | గ రి స ని ద ప గ మ |
య్య - ర - చ్చ సే - - - య - | నే - - - ల - ర - |

ప ద ని స రి స ని ||
ఘు - వం - - శ - ||

ద ప ప మ గ రి స స స ధ స్రి స | సా - - | సా - - ||
నా - - - థ - రం గ నా - - య | క - - | - - - ||

అ. ప. - - - స స స ని దా స ని | ద పా పా - గ మ | పా ప ద ని స ||
- - - వం శ జా - - ర - | మ - ణి - థ - | ష ణా - - ర ||

2. ద నీ సా - స స గా మ గ రీ సా రి గ | రి స సా సా - స ని |
శ - (శ్రీ) - పం క జా - - - - ర - - | మ - - ణ - థ - |

ద ప మ గ మ ప ద ని ||
- వ శా - - - ర - ||

స గ రి సా - ప మ గ మ పా | ప ద నీ స ని స | గ రి స ని దా ప ||
క - - (శ్రీ) - రం - గ పు రా | ధీ - - శ శృ - | - - గా - - - ర ||

ప మ గ రి స ని స స స ధ నీ స | సా - - | - - - - ||
ని - ల - య - రం గ నా - - య | క - - | - - - - ||

చ. - - - గ మ పా ద ద ప | పా మ పా - గ మ | ప ద మ ప గ మ రి ప ||
- - - శా - ల హా ర ణ | మే - ఖ - క రు | ణా - - - - - - ల - ||

మ గ గ రి సా స స స ని ధ ధ ధ ని | స రీ రి సా స రి | గ మా ప మ ||
వా - - - ల చా ల వ - - - మ్మి - | శి - ని - శ ర | ణ ము నీ - ||

పా - స స గా మ గ రీ సా రి గ | రి స సా సా - స ని |
వే - నీ ల నీ - - - ర - - | దా - - శ - ని - |

ద ప మ గ మ ప ద ని ||
రు - ప - - - మ - ||

స గ రి సా - ప మ గ మ పా | ప ద నీ స ని స | గ రి స ని దా ప ||
గా - - త్ర - శీ - ల త్యా గ | రా - - జ ను - | త - భో - - గి ||

ప మ గ రి స ని స స స ధ నీ స | పా - - | - - - - ||
శా - - - ఝు - రం గ నా - - య | క - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు అనుశృతముగా వినవచ్చుచున్న ఒక విషయము ధృవమగుచున్నది. అయ్యవారు పోతనామాత్యుల భాగవతమును పారాయణము చేయుటకు అలవాటు గల వారని వినికిడి. ఈ కీర్తనము పోతన భాగవతమునందలి 'కమలాక్షునర్చించు కరములు' మొదలుగా గల కొన్ని పద్యములను తలపునకు తెచ్చుచున్నది. ఇందు 'నిన్ను చూడని కన్నులు ఎంత అందమైనవైనను, కనుబొమ్మలు ఎంత సొగసైనవైనను ఏమి? వ్యర్థములే గదా! నీల మేఘ శ్యాముడవైన నిన్ను కౌగిలించుకొని ఆనందించని దేహము, అట్టి యానందమును కోరుకొనని యాత్మగల యా దేహము ఎట్టిదైననూ ఏమి ఫలము? తులసి, మల్లె, పారిజాతాది సుగంధ సుమములను తెచ్చి నన్ను పూజించక దుర్వ్యాపారములకు ఉపయోగించుకొనెడి కరములు కరములే అని అయ్యవారు మధురభక్తి భావముతో పరమాత్ముడగు శ్రీరామ చంద్రుని ఆత్మ సాక్షాత్కారమును దర్శించి పారవశ్యముతో చెప్పుకొనుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తన,

రాగ లక్షణము :

నీలాంబరి ప్రాచీనము. భాషాంగము. ఇప్పటి వాడుక ప్రకారము 29వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ద ప ని స

అవరోహణ : సం ని ద ని ప మ గ రి గ స

'ప ద ని స' అను ప్రయోగము కూడ అచ్చటచ్చట కనబడుచున్నది. 'ప ని ద ని అనునపుడు కైశికి నిషాదము పలుకుచున్నది. ఇదియే భాషాంగ స్వరము. ఆటీవలి గ్రంథకర్తలు కొందరు దీనిని 28వ మేళజన్యముగా చెప్పియున్నారు. కాని ఇది న్యాయము కాదు. సకృత్తుగా వచ్చు కైశికి నిషాదమును భాషాంగ స్వరముగా అంగీకరించి దీనిని శంకరాభరణ జన్యముగా చెప్పుటయే న్యాయము. ఇందు 'స రి గ సా' అను తారస్థాయి ప్రయోగమును 'స ని ధ ని సా' అను మంద్రస్థాయి ప్రయోగమునూ తప్ప తక్కిన రాగ సంచారములన్నియు, మధ్యస్థాయియందే తిరుగు చుండుట గమనార్హము. ఇందలి గమక వరికాదులను మహానుభావులైన వాగ్గేయకారుల రచనలు గురుముఖతః అభ్యసించి తెలిసికొననిచో కేదార, సామంతము మొదలగు కొన్ని రాగముల ఛాయలు కలిసిపోవుటకు అవకాశమున్నది.

## నీలాంబరి - ఆది

ప. ఎన్నగ మనసుకు రాని పన్నగ శాయి సొగసు
పన్నగ కనుగొనని కన్ను లేలే కన్నెమిన్న లేలే! ॥ఎ॥

చ. మోహముతో నీల వారివాహ కాంతిని గేరిన
శ్రీహరిని కట్టుకొనని దేహమేలే ఈ గేహమేలే! ॥ఎ॥

2. సరసిజ మల్లె తులసి విరజాజి పారిజాత
విరులచే పూజించని కరములేలే ఈ కాపురము లేలే!

3. మాలిమితో త్యాగరాజు నేలిన రామమూర్తిని
లాలించి పొగడని నాలికేలే సూత్ర మాలికేలే! ॥ఎ॥

ప. - గ మ పా పా ప ప | పా పా | పా - ని ని ప మా ||
- ఎ - న్న గ మ న | సు కు | రా - - ని - - ||

- ప ప ద ని సా - ని స ద నీ | స రి స ని పా | ప ప మ గ మా ||
- ప న్న - - గ - - శా - - | యి - - - సొ | గ - - - సు ||

- గ మ పా - ని దా ని ప ప స దా | ద ప ప మ | మ గ మా ||
- ప - న్న - - గ - - క - - | ను - గొ - | న - ని ||

1. - గ మ పా - ద ప గ మ గ | గ రి గా గ రి పా | మా - - ||
- క - న్ను - - లే - - - | లే - - - - - | - - - ||

2. - గ మ పా ప ద నీ సా - ని | స ద నీ స రి స ని | పా - గ మా ||
- క - న్ను లే - - లే - - | కం - - - - - - - | టి - - - ||

1. - గ మ పా ని ప పా - గ మ గ | రి గ మ ప మ గ గ రి | గా పా ||
- ఘి - న్ను - - లే - - - - | లే - - - - - - - - | - - ||

2. - గ మ పా ని ప పా - గ మ గ | రి గ మ ప ద ని ద ప | మ గ గ రి గా || ప
- మి - న్న - - లే - - - - | లే - - - - - - - | - - - - - - || -
||ఎ||

చ. - గ మ పా పా పా | పా పా | పా - ని ని ప మా ||
- మా - లి మి తో | త్యాగ | రా - - జు - - ||

- ప ప ద నీ సా - ని స ద నీ | స రి స ని సా | ప ప మ గ మా ||
- నే లి - - న - - రా - - | మ - - - మూ | ర్తి - - - ని ||

- గ మ పా - ని దా ని ప ప స దా | ద ప ప మ | మ గ మా ||
- లా - లిం - - చి - - పొ - - | గ - డ - | ని - - ||

- గ మ పా - ద ప గ మ గ | గ రి గా గ రి పా | మా - - ||
- నా - లి - - కే - - - | తే - - - - - | - - - ||

- గ మ పా ప ద నీ సా - ని | స ద నీ స రి స ని | పా - గ మా ||
- నా - లి కే - - తే - - | - సూ - - - - - - | త్ర - - - ||

- గ మ పా ని ప పా - గ మ గ | రి గ మ ప మ గ గ రి | గా సా ||
- మా - లి - - కే - - - - | లే - - - - - - - | - - ||

- గ మ పా ని ప పా - గ మ గ | రి గ మ ప ద ని ద ప | మ గ గ రి గా ||
- మా - లి - - కే - - - - | లే - - - - - - - - | - - - - - - ||

స గ మ పా పా ప ప | పా పా | పా - ని ని ప మా ||
- ఎ - న్న గ మ న | సు కు | రా - - ని - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు "మనసును నిలుపలేనివారు తమను చుట్టియున్న మనుజులను మాయచేసి భ్రమింపజేయగలరు గాని ముక్తిని సాధించగలరా? తన యందు మక్కువ గలిగి కనుసంజ్ఞ చేసినచో రానికాంతను కరములు జాపి కౌగిలించుకొనిన యనుభవమునకు వచ్చునా? విద్యలను సాధించి అదుపునం దుంచుకొనలేనివారు సభలయందు వాదించగలరా? చాడీలు విని అందరి నిజానిజములు తెలిసికొనలేని వారందరును సరసులా? ఇతరుల మెప్పులకై దానధర్మములు చేసెడి వారికి దైవ కృప కల్గునా? నేను తప్పు మాటలాడక నీ యందు అగ్నమైన మనసు కలిగి యున్నానే! నా యందు నీకే దయరాకున్నచో నే జేయు పనులు నెరవేరునా"! అని అయ్యవారు లోకవృత్తములు ఉదాహరణములుగా నిచ్చుచూ తన ఆరాధ్య దైవమగు శ్రీరామ చంద్రునికి విన్నవించుకొనుచున్నారు.

నీలాంబరి - చాపు

ప. నీకే దయరాక నే జేయు పనులెల్ల
నెరవేరునా రామ! ॥నీ॥

అ. ప. ఏ కోపించక నేను నీ వను జ్ఞాని
కేలాగు సుఖమిచ్చువే ఓ రాఘవ! ॥నీ॥

చ. మనసు నిల్పని వారు మాయా జాలము జేసి
మటి ముక్తి గొననౌనే
కను సంజ్ఞకు రాని కాంతను బలిమిని
గరమిడ వశమౌనే ఓ రాఘవ! ॥నీ॥

౨. వాదిక లేని విద్యలచేత సభలోన
వాదించ లోకానే
సాడి విన్నమాట మదిని నిల్పలేని
సరసుని వితమౌనే ఓ రాఘవ! ॥నీ॥

౩. మెప్పులకై బహుధర్మములు జేసితే
మిగుల బ్రోవదగునే
తప్పుమాటలు గాదు తారకనామ శ్రీ
త్యాగరాజుని పైని ఓ రాఘవ! ॥నీ॥

ప. స ని | స రి గా || మ పా | ప ప మ గ గ రి మ గ ||
నీ - | కే - - || ద య | రా - - - - - - - - ||

మా గ మ | పా - ని ప ప మ గ || రి గ మ ప మ గ | రి గా ||
క నే - | జే - - యు - - - || వ - సు - - - | లె ల్ల ||

పా స ప | ప ప మ గ మా || పా - | పా - - ||
- నెర | వే - - - రు || నా - | - - - ||

మ గ రి గ మ ప | ద ప మ గ గ రి గా || సా
రా - - - - - - | - - - - - మా - - || - ||నీ||

అ. స పా | సా - - || స సా | స ని ద ని సా ||
ఏ కో | పిం - - || చ క | నే - - - ను ||

- - స ని | స రి గా || సా - | స ని ని ద ని ||
- - నీ - | వ - ను || జ్ఞా - | ని - - - - ||

పా గ మ | పా ద ని ద ని సా || స ని ద ని ద | ప ప మ గ మా ||
- కే - | లా - - - - - గు || సు - - ఖ - | మి - - - చ్చు ||

మ గ రి గ మ ప | ద ప మ గ గ రి గా || పా స ని | స రి గా ||
నే - ఒ - - - | రా - - - ఘ - - || వా నీ - | కే - - ||

మ పా | ప ప మ గ మా || మ గ గ రి గా | సా - - ||
ద య | రా - - - - - || క - - - - | నే - - ||

చ. - - గ మ | పా పా || పా ద ని ద ని ప | పా పా ||
- - మె - | ప్పు అ || కే - - - - - | అ పా ||

- - గ మ | పా ద ని ద ని స ద || పా - | ద ప మ గ గ రి రి ప ||
- - ధ - | ర్మ - - - - ము - || లు - | తే - - - సి - - - ||

మా రి గ | మ ప ద ప మ గ || రి గ మ ప మ గ | రి గ మ ప మ గ గ రి ||
తే మి - | గు ం బ్రో - - - || వ - - - - - - | త - - - గు - - - ||

గా - | సా - - || స సా | సా - - || స సా | స ని ద ని సా ||
నే - | - - - || త ప్పు | మా - - || ట లు | గా - - - డు ||

- - స ని | స రి గా | సా - | స ని ని ద ని ||
- - శా - | ర - క | నా - | మా - - - - ||

పా గ మ | పా ద ని ద ని సా || స ని ద ని ప ప ప మ గ మా ||
శ్రీ త్యా - | గ - - - - రా || జు - - ని - | పై - - - ని ||

మ గ రి గ మ ప | ద ప మ గ గ రి గా || సా ని ని | స రి గా ||
మ - - - - - | రా - - - ఘు - - || వా సి - | కే - - ||

మ పా | ప ప మ గ మా || మ గ గ రి గా | సా - - ||
ద య | రా - - - - || క - - - - | నే - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు "బ్రహ్మాది దేవతలు నిన్ను కొనియాడుచున్నారు. సద్భక్తులైన భాగవతాగ్రేసరులు నీ గుణగానమును చేయుచున్నారు. దేవ భామినులు నయ్యాటలాడుచు పాటలను పాడుచున్నారు. నారదాది మునులు నిను కీర్తించుచున్నారు. వేదసారములను విని పించెడి వారి సభలు జరుగుచున్నవి. లోకములను పాలించెడి ఓ పరమాత్మా, శ్రీ రామచంద్రా ఉయ్యాలలూగుచు ఆనందింపవయ్యా!" అని అయ్యవారు తన నిత్య సేవా కైంకర్యములను చేసుకొనుచూ పాడుచున్నారు.

ఇది ఉత్సవ సంప్రదాయ కీర్తన.

నీలాంబరి - ఝంపె

ప. ఉయ్యాల లూగవయ్య శ్రీరామ ! ॥ఉ॥

అ. ప. సయ్యాట పాటలను సత్సార్వభౌమ ! ॥ఉ॥

చ. కమల జాద్యఖిల సురల నిను గొల్వ
విమలులైన మునీంద్రులు ధ్యానింప
కమనీయ భాగవతులు గుణకీర్త
నమున నాలాపంబులు సేయగ ! ॥ఉ॥

౨. నారదాదులు మెఱయుచు నుతియింప
సారముల బాగ వినుచు విను నమ్ము
వారల సదా బ్రోయుచు వేద
సార సభలను జూచుచు శ్రీరామ ! ॥ఉ॥

౩. నవ మోహనాంగులైన సురసతులు
వివరముగ బాడగ నా భాగ్యమా
నవరత్న మంటపమున త్యాగ రా
జ వినుతాకృతి బూనిన శ్రీరామా ! ॥ఉ॥

౭. - స స రి గ మ || పా ప మ మ గ రి గ || గా మ గ మా - ||
- ఉ య్యా - - ల || లూ గ - వ - - - || య్యా - - - - ||

రి గ మ ప మ గ గ రి గ ||
శ్రీ - - - రా - - - మ ||

౨. స స స రి గ మ || ప ని స ని ప మ మ గ గ రి ||
- ఉ య్యా - - ల || లూ - - - గ - వ - - - ||

గ మ పా ద ప ప గ మా || రి గ మ ప మ గ గ రి గ ||
య్యా - - - - - - - || శ్రీ - - - రా - - - మ ||

౩. స స ని స రి గ మ || ప ని స ని ప మ మ గ రి గ ||
- ఉ - య్యా - - ల || లూ - - - గ - వ - - - ||

గ మ పా ద ప ప గ మా || రి గ మ ప ని ప మ గ రి గ ||
య్యా - - - - - - - || శ్రీ - - - రా - - - మ - ||

స స స రి గ మ || ప ని ని ప ప మ మ గ గ రి ||
- ఉ య్యా - - ల || లూ - - - గ - వ - - - ||

గా సా - ||
య్యా - - ||

అ.ప - స పా ప || సా స స స || - స ని ద ని స రి స ని ||
స య్యా ట || పా ట ల ను || - స - త్యా - - - ర్వ - ||

ప ప మ గ రి గ మ ప మ గ ||
శా - - - మ - - - - - ||

2. రి గ స సా స || సా స స స || - స ని స రి గ స స ని ||
- - స య్యా ట || పా ట ల సు || - స - త్వా - - - ర్వ - ||

ద ని స ని ప ప మ గ గ రి || గ స స రి గ మ ||
శౌ - - - మ - - - - - - || - ఉ య్యా - - ల ||

ప ని ని ప ప మ మ గ గ రి || గా సా - ||
లూ - - - గ - వ - - - || య్యా - - ||

చ. - స ని స రి గ మ | ప ని ని ప ప మ మ గ రి గ ||
- న వ మో - - హ | నాం - - - గు - లై - - - ||

గా మ గ మా - | రి గ మ ప మ గ గ రి గ ||
న - - - - | సు - ర - న - తు - లు ||

స ప ని స రి గ మ | ప ని స ని ప మ గ రి గ ||
- వి వ ర - ము గ | పా - - - డ - గ - - ||

గా మ గ మా - | రి గ మ ప మ గ గా ||
నా - - - - | శా - - - గ్య - మా ||

స స స సా స | సా స స ని ద ని || సా సా స ని | ద ని స ని పా ప మ ||
- న వ ర త్న | మం ట ప - ము - || న త్యా గ - | రా - - - - జ - ||

- గ మ పా ప | ప స దా ప ప మ గ రి గ || రి ప ప ప మ గ మా ||
- వి ను తా క్ర | తి - - లూ - - - ని - || న - - - - - - ||

రి గ మ ప మ గ గ రి గ | స స స రి గ మ || ప ని స ని ప మ మ గ రి గ ||
శ్రీ - - - - - - - - - | - ఉ య్యా - - ల || లూ - - - గ - వ - - - ||

గా సా - ||
య్యా - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "నునుగాలి దిండియగు ఫణి తల్పమున సీతా మహాదేవి యొనగు మడుపులను అందుకొనుచు పవ్వళింపవయ్యా శ్రీరామ చంద్రా! బ్రహ్మాది దేవతలు, భూసురులు, సురలు త్యాగరాజునితో పాటు నిన్ను కొలుచుచున్నారు." అని త్యాగరాజ స్వామి పవ్వళింపు సేవ సేయుచున్నారు.

ఇది ఉత్సవ సంప్రదాయ కీర్తన.

నీలాంబరి - రూపకం

ప. లాలి యూగవే మా పాలిదైవమా! ॥లా॥

అ. ప. లాలి యూగవే నును గాలి దిండి పాన్పుపైని! ॥లా॥

చ. పమ్మిన వేడుక మీర తమ్ములతోను
కమ్మని విడెమొసగు యా జనకాత్మజ తోను
బొమ్మదేవర తండ్రి భూమీశుల తోడను
సమ్మతమున త్యాగరాజు సన్నుతి సేయగ! ॥లా॥

ప. - స సని స రి గ మ గా || రి గ మ గ గా మ గ మా ||
- లా లి - యూ - - - గ || వే - - - - - - - మా ||

- గ మ ప ద ధ ప ప మ మ గ || రి గ మ ప మ గ రి గ మ గ రి గ ||
- పా - లి - దై - - - వ - || మా - - - - - - - - - - - - ||

స స సని స ప ప మ గా || రి గ మ గ గా మ గ మా ||
- లా లి - యూ - - - గ || వే - - - - - - - మా ||

2. - గ మ ద ని స ని పా మ గ || రి గ మ ప మ గ రి గ మ గ రి గ ||
- పా - లి - దై - - వ - || మా - - - - - - - - - - - - ||

- స సని స రి గ మ ప || మ గ గ రి గా సా ||
- లా లి - యూ - - - గ || వే - - - - - ||

అ ప. - స ప సా స స || స ని ద ని సా స స ||
- లా లి యూ గ - || వే - - - - ను ను ||

- ద ని సా స ని స ప || రి గ మ ప ని ప మ గ రి గ గా ||
- గా - లి దిం - - డి || పా - - - న్పు - పై - - - - ||

స స సని స రి గ మ ప || మ గ గ రి గా సా ||
ని లా లి - యూ - - - గ || వే - - - - - ||

చ. - గ మ ప ప పా || ప ప ప స ని స ని ప ||
- వ - మ్మిన వే || డు క మీ - - - - ర ||

- ప మ ద ప ప మ గ ప మ గ || రి గా రి రి స ప గ మా ||
- త - మ్ము - ల - తో - - - || ను - - - - - - ||

- గ మ ప ని సా సా స ని || ద ని సా స స ని ప ప ప మ గ ||
- క - మ్మ - ని వి దె - || మొ - స గు - - - యా - - - ||

గ మ ప ద ప మ గ ప మ మ గా || రి గ మ ప మ గ రి గ గ ప ||
జ - న - కా - - - త్మ - జ || తో - - - ను - - - - - ||

- ప ప సా స ని || స ని ద ని సా సా ||
- కో మ్మ దే వ - || ర - - - తం డ్రి ||

- ద ని సా స ని నీ ప || రి గ మ ప ని ప మ గ రి గ గా ||
- భూ - మీ - - శు ల || తో - - - - - డ - - - ను ||

- గ మ ప ప ప ప || పా స ద ద ప ప మ మ గ మా ||
- న - మ్మ త ము న || త్యా - - గ - రా - - - జు ||

గ మ ప ద ప మ గ ప మ మ గా || రి గ మ ప మ గ రి గ మ గ రి గ ||
ప - - - - - న్న - - - తి || సే - - - య - గ - - - - - ||

- ప ప ని స రి గ మ ప || మ గ గ రి గా సా ||
- లా లి - యా - - - గ || తే - - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనందు మధుర భక్తి భావముతో మనసు నిండిన అయ్యవారు "నీవు నాతో సముఖము దొరికినపుడు మధురాధరములను కలిపి ఆనంద భరితములగు మాటలు రెండు పలుక రాదా ? సాటి దొరకని ఓ స్వామీ దయజూపరాదా, నీ కొరకై ఎదురెదురు జూచి ఎందును గానక ఇంతవరకు అలమటించుచున్నానే" అని జాలిగా పలుకుచున్నారు.

నీలాంబరి - ఆది

ప. మాటాడవేమి నాతో మాధుర్య పురాధరా ॥మా॥

అ. ప. సాటి దొరకని రామస్వామి మదిరంజిల్ల ! ॥మా॥

చ. ఎదురెదురే జూచి ఎందు గానక నా
హృదయానికెంతో హితవు లేక
సదయుడని నేమండగ సముఖ
ము దొరికితే నీరదవర్ణ (శ్రీ) త్యాగరాజార్చిత ముద్దుగ ! ॥మా॥

ప. - - - ప ని సా మ గ మ | గ మ పా పా ప మ | ప మ గ మా - మ గ ||
- - - మా - - టా - డ | వే - - మి - - | నా - - - - - లో - ||

2. రి గా గ సా ప ని సా మ గ మ | గ మ పా స ప | మ గ రి గ మ ప మ గ ||
- - - - మా - - టా - డ | వే - - మి - | నా - - - - - - లో - ||

3. రి గా గ సా స ని సా మ గ మ | ప ద ప ని స ని ప మ |
- - - - మా - - టా - డ | వే - - - మి - - - |

మ గ రి గ మ ప మ గ ||
నా - - - - - లో - ||

రి గా గ సా గ మ పా పా - | స ని ద ని ని ప | ప ప మ గ మా ||
- - - - మా - ధు ర్య - | పూ - - ర్ణా - - | ధ - - రా ||

మ గ రి గా స స ని సా మ గ మ | ప ప మ గ మా | గా సా ||
- - - - - మా - - టా - డ | వే - - - - | మి - ||

అ. ప. - - - ప ని పా పా స ని | సా - స | - - స ని ద ని ||
- - - సా - టి దొ - - | ర - క | - - ని - - - ||

2. సా - ప మ గ మ ప పా స ని | సా - స | - - స ని ద ని ||
- - సా - టి - - దొ - - | ర - క | - - ని - - - ||

3. సా - ప మ గ మ ప పా స ని | సా - రి - గ | సా స ని ద ని ||
- - సా - టి - - దొ - - | ర - - - క | ని - - - - - ||

స ని ప మ గ మ గ మ ప దా - దా | ప ద ప ని స ని ద మ |
రా - మ - - - స్వా - మి - - మ | ది - - - రం - - - |

మ గ రి గ మ ప మ గ ||
నీ - - - - - లో - ||

రి గా సా - స ధ్రి సా మ గ మ | ప ప మ గ మా | గా సా ||
- - - - మా - - టా - డ | వే - - - - | మి - ||

చ. - - - గ మా ప మ | గ మ పా గ మ | పా ప ను మా ||
- - - ఎ దు రె దు | రె - - ఞా - | - చి - - ||

మ గ గా గ మ సా - ద | పా - మ మా - గ | మ గ రి గ మ ప మ గ
- - - ఎం - దు - - | గా - - వ - - | గ - - - - - - నా -

రి గా సా - స రి స మ గ | గా - మ పా | ప మ గ మా గ రి గ ||
- - - - హృ ద యా - ని | కెం - - - | తో - - - - - - - ||

గా మ గ స గ మ పా ద | మ పా మ గ మా గ | మ గ రి గ మ ప మ గ ||
- - - - హి త వు - | తే - - - - - | కే - - - - - - - - ||

రి గా సా - స స సా - | రి గ మ గ రి గా స | రి గ మ ప మ గ రి గ ||
- - - - స ద యు - | డ - - - ని - - | నే - - - - - నుం - ||

మ మ మ గ మ ప ని ధా ని ప | ప ద ప ని స ని ప మ | మ పా మ గ మా గ ||
- ద గ స ము ఖ - - ము - | దొ - - - రి - - - | కి - - తే - - ||

రి గా సా - స స సా స | ప స స ని నీ | ని స రి స ని స ||
నీ - - - ర ద వ ర్ణ | శ్రీ - - - - | త్యా - - - - -

స ని ని ప ప ద ప ని సా ప రి | స ని పా - మ గ మ | ప ని స ని ప మ ప మ ||
గ - - - రా - - - జా ర్చి - | - - త - - ము - | - - ద్దు - - - గ - ||

గ రి గా స స ధ్రి ప మ గ మ | మ ప మ గ | మా గా సా ||
- - - - మా - టా - - డ | వే - - - - | మి - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు అయ్యవారు స్వామికి పవ్వళింపు సేవ చేయుచు "మల్లికా తల్పమునందు పాపేభసింహుడవైన ఓ పరమాత్మా, నీవు పవ్వళింపుము. కనకమయమగు సురటిచే జనక రాజు నింటబుట్టిన సీతమ్మ విసరుచున్నది. తామర రేకుల వంటి నేత్రములు గల ఓ త్యాగరాజ వినుతా పవ్వళించు" మని పాడుచున్నారు.

ఇది ఉత్సవ సంప్రదాయ కీర్తనములలోనిది.

నీలాంబరి - ఝంపె

ప. శ్రీరామ రామ రామ - శ్రీమానసాబ్ధి సోమ
నారాయణాప్తకామ నళినాక్ష పవ్వళించు ॥శ్రీ॥

చ. పల్లవాధర వరేణ్య పాపేభ సింహ ధన్య
మల్లికా తల్పమందు మాధవా పవ్వళించు ॥శ్రీ॥

2. ధారాధరాభదేహ తారాధిపానన సదా
నీ రాక కోరియుంటి శ్రీరామ పవ్వళించు ॥శ్రీ॥

3. జనక రాజింటి పట్టి జానకి చెట్టబట్టి
కనకమౌ సురటి బట్టి గాచినది పవ్వళించు ॥శ్రీ॥

4. వర్ణింపతరము గాని స్వర్ణంపు మేను సీత
పూర్ణమౌ భక్తితోను పూజించు పవ్వళించు ॥శ్రీ॥

5. అళుగాళన సుశయన అంభోజ పత్రనయన
అనతో త్యాగరాజు అర్చించ పవ్వళించు ॥శ్రీ॥

అ. గ మ | పా ప || పా | ప ని ద నీ ప ||
ఓ - | రా మ || రా | మా - రా - - ||

ప ప మ గ | మా - || పా | ప ద నీ స ||
మ - - - | - - || ఓ | మా - - న ||

స స ని ద | ని ని ప || ప ప మ గ | మా - ||
సా - - - | ద్ధి సో - || మ - - - | - - ||

గ మ | ప స స || స ని ద ని | స రి స ని పా ||
వా - | రా - య || ణా - - - | ప్త రా - - - ||

ప ప మ గ | మా - || మ గ రి గ | మ ప ని ని ద ప ||
మ - - - | - - || న - రి - | నా - - - కు - ||

మ గ రి గ | మ ప మ గ గ రి || గా | సా - ||
వ - - - | వ్వ - రిం - - - || చు | - - ||

చ. గ మ | పా ప || పా | ప ని ద నీ ప ||
అ కు | రా శ || న | సు - శ - య ||

ప ప మ గ | మా - || పా | ప ద నీ స ||
న - - - | - - || అం | భో - - జ ||

స స ని ద | ని ని ప || ప ప మ గ | మా - ||
వ - - - | త్ర న య || న - - - | - - ||

గ మ | ప ప స || స ని ద ని | స రి స ని పా ||
అ - | ప తో - || ద్యా - - - | గ - రా - - ||

ప ప మ గ । మా - ॥ మ గ రి గ । మ ప ని ని ద ప ॥
జూ - - - । - - - ॥ అ - - - । రిం - - - చ - ॥

మ గ రి గ । మ ప మ గ గ రి ॥ గా । సా - ॥
వ - - - । వ్య - శిం - - - ॥ చు । - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "అష్టాక్షరీ మంత్రమూర్తి యగు శ్రీ మహా విష్ణువునకు హృదయ వాసినినైన ఆదిలక్ష్మిని అనుగ్రహించిన వాడవు. నీ చిత్ర విచిత్రములగు లీలలను పొగడుటకు గాని, తెలుసు కొనుటకు గాని ఎవరికి సాధ్యమగును ? ప్రణతార్తి హారుడవగు నీకు నా కష్టములను తీర్చుట ఒక లెక్కా ? రాజ రాజేశ్వరుడవగు నీకు నాచే చేయించు కొనదగిన పనులే లేవా ?" అని అయ్యవారు పరమశివుని ప్రార్థించు చున్నారు.

నీలాంబరి - మిశ్రచాపు

ప. నీ చేయు విచిత్రములు ఎవరు చేయుదురు
ఓ ప్రణతార్తి హార హారా ! ॥నీ॥

అ. ప. రాజ రాజేశ్వరా నీ రాజ్యములలో
నే జేయు పని లేదా ఓ దేవ దేవ ! ॥నీ॥

చ. అష్టాక్షరములలో అంతర్గతముగ
విష్ణు చిత్తమున విహరించిన శ్రీ
అష్ట లక్ష్మికి యనుగ్రహము జేయ లేదా
శిష్ట త్యాగరాజు కష్టము ఘనమా ! ॥నీ॥

24)

ప. - - స | సా సా || స ని ద ని స ని | పా స గ మా ||
- - నీ | జే యు || వి - చి - - - | త్ర ము - లు ||

- - గ మ | పా ని ద ద ప || పా ప ప మ గ | మా మా ||
- - ఎ వ | రు - - చే - || యు డు - - - | రు ఓ ||

- - మ గ | రి గ మ ప స స ద ప || మ గ గ రి గా | సా గ మ ప ని ||
- - ప్ర ణ | తా - - - - - - త్రి - || హ - - - - | రా హ - - - ||

సా స | సా సా || స ని ని ద నీ | స స సా ||
రా నీ | జే యు || వి - చి - - | త్ర ము లు ||

అ. ప. - - గ | సా సా || సా - | సా సా ||
- - రా | జ రా || జే - | శ్వ రా ||

సా స ని | స రి గా || గ సా | స ని ద ని సా ||
నీ రా | జ్య - ము || అ | లో - - - - ||

సా స | సా సా || స ని ద ని స రి | స ని ద ని పా ||
- నే | జే యు || వ - ని - - - | తే - - - దా ||

పా గ మ | పా ని ద దా ని ప || మ గ గ రి గా | సా గ మ ప ని ||
- ఓ - | దే - - వ - - || దే - - - - | - వ - - - ||

సా స | సా సా || స ని ని ద నీ | స స సా ||
- నీ | జే యు || వి - చి - - | త్ర ము లు ||

చ. - - గ మ | పా ప ప || ప స ని సా ని | ప ప మ గ మా ||
- - అ - | ష్టా క ర || ము - ఇ - - | లో - - - - ||

- - గ మ । పా ని ద దా ని ప ।। ప ప మ గ రి ప । ప ప మ గ మా ।।
- - అం - । త - - గ్గ - - ।। త - - - - - । ము - - - గ ।।

స । సా స ప ।। ప ప మ గ మా । మ గ రి ప మా ।।
వి । ష్ణు చి - ।। త్త - ము - - । న - - - - ।।

మా గ మ । పా పా ద ని ద ని సా ।। సా ద ద పా । ప ప మ గ మా ।।
- వి హా । రిం - - - - - - ।। చి - న - । (ఉ) - - - - ।।

- - గ । సా సా ।। సా - । సా స స ।।
- - అ । ష్ట ల ।। క్ష్మి - । కి య ను ।।

సా స ని । స రి గా ।। గ సా । స ని ద ని సా ।।
- గ్ర హా । ము - తే ।। య - । తే - - - దా ।।

- - స । సా సా ।। స ని ద ని స రి । స ని ద ని పా ।।
- - కీ । ష్ట త్యా ।। గ - - - - - । రా - - - జా ।।

- - గ మ । పా ని ద దా ని ప ।। మ గ గ రి గా । సా గ మ ప ని ।।
- - క - । ష్ట - - ము - - ।। ఘ - న - - । మా - - - - ।।

సా స । సా పా ।। స ని ని ద ని । స ని సా ।।
- నీ । జే యు ।। వి - చి - - । త్ర ము లు ।।

అవతారిక :

ఈ కీర్తనమునందు "పరమాత్ముడగు శ్రీరామ చంద్రుని యందు స్థిరబుద్ధిని నిలిపిన అయ్యవారు తామస రాజస గుణములతో తబ్బిబ్బులై ద్వేషములను పెంచుకొనెడి వారిని జూచి అద్వైత సిద్ధాంతమునకు పరమ ప్రమాణ వాక్యమగు 'తత్వమసి' అనునది తెలియక జనులు ఇట్లు తన్నుకొనుచున్నా"రని చెప్పుచూ "ఈ మహా వాక్యార్థము తెలియని వారికి నీ తత్వమెట్లు తెలియును" అని ప్రశ్నించుచున్నారు.

రాగ లక్షణము :

గరుడ ధ్వని 29వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ద ని స

అవరోహణ : స ద ప గ రి స

ఇది ప్రాచీనము కాదు. ఇందు అయ్యవారి రచనలు రెండు మాత్రమే దొరుకుచున్నవి. ఇదియును అయ్యవారు సృష్టించిన శతరాగ రత్న మాలిక యందలిదగు నొక రాగము కావచ్చును. అధునాతనులగు పట్నం సుబ్రహ్మణ్యయ్యగారు యీ రాగమునందు రచనలు చెప్పియున్నారు.

## గరుడ ధ్వని - రూపకం

ప. తత్త్వమెరుగ తరమా పర! ॥త॥

అ. ప. తత్త్వమసి యనే వాక్యార్థము, రామ నీవను పర ॥త॥

చ. తామస రాజస గుణముల తన్నుకోళ్ళు బోదయా
రామ భక్తుడైన త్యాగరాజ వినుత! ॥త॥

ప. సద | ప గ రి స || రి గ | మా పా ద ని ||
త - | త్వ మె రు గ || త ర | మా ప ర - ||

2. స ద | ప గ రి స || రి గ మా | రి గ మా పా ద ని ||
త - | త్వ మె రు గ || త - ర | మా - - ప ర - ||

3. స ద | ప గ రి స || రి గ మా | రి గ మ ప ద ని స రి ||
త - | త్వ మె రు గ || త - ర | మా - - - ప - ర - ||

4. స ద | ప గ రి స || రి గ మ ప | ద ని స రి గ రి ||
త - | త్వ మె రు గ || త - ర - | మా - - - ప ర ||

స ద | ప గ రి స || రి గ | మా పా ||
త - | త్వ మె రు గ || త ర | మా - ||

అ. ప. దా | ని స రి స || రీ | గ రి స రి గా ||
త | త్వ మ సి య || నే | వా - క్యా - - ||

రి రి | స ద ని సా || ద ప | గ మ పా ద ని స రి ||
ర్థ ము | రా - - మ || నీ - | వ - ను ప - ర - ||

స ద | ప గ రి స || రి గ | మా పా ||
త - | త్వ మె రు గ || త ర | మా - ||

2. దా | ని స రి స || రీ | గ మ పా గ రి ||
త | త్వ మ సి య || నే | వా - - క్యా - ||

స స | ప ద ని సా || ద ప గ రి | స రి గ మ పా ద ని ||
ర్థ ము | రా - - మా || నీ - - - | వ - ను - ప - ర ||

సీ ద | ప గ రి స || రి గ | మా పా ||
త - | త్వ మెరుగ || త ర | మా - ||

చ. - ప | ప ప పా || ద ని సా | ద ప గ మ ||
- శా | మ న రా || జ - న | గుణ ము ల ||

ద ప ద ప | గ మ ప గ ప గ రి స || రి గ మ ప | ద ని సా ద ప ||
త - - - | న్నా - కో - - - న్ను - || పో - - - | ద - య - - ||

1. దా | ని స రి సీ || రీ | గ రి స రి ||
రా | మ భ - క్తు || దై | న శ్యా - గ ||

గ రి | స రి స స || ద ప | గ మ పా ద ని స రి ||
రా - | జ వి ను త || వేద | శా - - స్త్ర - - - ||

2. దా | ని స రి రి || గ మ పా | గ రి స స ||
రా | - మ భ క్తు || దై - - | న శ్యా - గ ||

సీ ద | ని సీ స స || ద ప గ రి | స రి గ మ పా ద ని ||
రా - | జ వి ను త || వే - - - | ద - శా - - స్త్ర - ||

స ద | ప గ రి స || రి గ | మా పా ||
త - | త్వ మెరుగ || త ర | మా - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "స్వర రాగ లయాదులచే కూడినదియు, నిగమాగమముల యందలి పారమార్థిక విషయములను వస్తువుగా గలిగినదియు, విధిశంకరాదులచే నుపాసింపబడిన మహా విద్యయునగు సంగీతమునందలి యానందమును కొనియాడుచూ ఇట్టి బ్రహ్మానంద విద్యను పొంది ఆనందింపలేని వారి జన్మములు వృథా"యనియు, "అట్టి వారి తనువులు భూభారము"లనియు అయ్యవారు చెప్పుచున్నారు.

### గరుడధ్వని - ఆది

ప. ఆనంద సాగర మీదని దేహము
భూ భారమె రామ బ్ర ! ॥హ్మా॥

అ. ప. శ్రీ నాయకాఖిల నైగమాశ్రిత
సంగీత జ్ఞాన మను బ్ర ॥హ్మా॥

చ. శ్రీ విశ్వనాథ శ్రీకాంత విధులు
పావన మూర్తు లుపాసించ లేదా
భావించి రాగ లయాదుల
భజియించే శ్రీ త్యాగరాజనుత ! ॥ఆ॥

ప. - - - గా రి స | రి - గ | మ పా గ మ ||
- - - ఆనంద | సా - గ | ర మీ ద - ||

2. పా - గా రి స | రి - గ | మ పా గ మ ||
ని - ఆనంద | సా - గ | ర మీ ద - ||

3. పా గ మ పా గా రి స | రి - గ | మ పా ప ద ||
ని - - - ఆనంద | సా - గ | ర మీ ద - ||

ని సా ద ప గ రి స | స ధ ఫా ధ ని | సా స రి గా గ మ ||
ని దే హా ము ఖా - - | ఖా - - ర - | ము రా - - రా - ||

4. పా గ రి స రి గా రి స | రి - గ | మ పా ప ద ||
మ బ్ర - - - హ్మా నంద | సా - గ | ర మీ ద - ||

ని సా ద ప గ రి స | స ధ ఫా ధ ని | స రి గ మ ప ద ని స
ని దే హా ము ఖా - - | ఖా - - ర - | ము - రా - - - రా -

రి స ద ప గ రి గా రి స | రి - గ | మ పా గ మ || పా
మ - బ్ర - - - హ్మా నంద | సా - గ | ర మీ ద - || ని

అ. ప. - - - ప ద ని సా స | రి - గ | రి సా స ||
- - - శ్రీ - - నా య | కా - ఖ | ల నై గ ||

2. ద పా ప ద ని సా స | రి - గ మ | పా గ రి సా ||
మ - శ్రీ - - నా య | కా - ఖ - | ల నై - గ ||

ద పా గ మ పా ప ద | ని సా ద | ప గ మ పా గ మ ||
మా - శ్రిత నం గి - | - త జ్ఞా | న మ - - ను - ||

పా గ రి స రి గా రి స | రి - గ | మ పా గ మ || పా
- బ్ర - - - హ్మా నం ద | సా - గ | ర మీ ద - || వి

చ. - - - గ మ పా ప | ద నీ సా - ద | ప గ రి స ||
- - - శ్రీ - వి శ్వ | నా - థ - శ్రీ | - కాం - త ||

రి రీ రీ - గ మ పా పా ద ప | గ రి సా స ధ | పా ధ ని స రి గా ||
వి ధు లు - పా - వ న మూ - | ర్తు - లు పా - | - సిం - - - చ ||

గ మ పా ప ద నీ సా స | రీ - గ | రి సా స ||
తే - దా ళా - - వి చి | రా - గ | ల యం దు ||

ద పా గ మ పా ప ద | నీ సా ద | ప గ మ పా గ మ ||
అ - భ జ యిం చే - | - ము ద్రా | గ రా - జ - ||

పా గ రి స రి గా రి స | రి - గ | మ పా గ మ ||
ను త - - - ఆ నం ద | సా - గ | ర మీ ద - ||

పా - - - - - - | - - - - | - - - - ||
ని - - - - - - | - - - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు వ్యర్థములగు విషయములను త్యజించి పరమేశ్వరుడు, బ్రహ్మ మొదలగు దేవతలచే నుపాసింపబడువాడును, లోకములను సృజించిన వాడును, శోకములను పోగొట్టువాడును, భక్తుల తాపత్రయములను అంధకారమును తొలగించువాడును, శాంత స్వరూపుడును, భూసుతాకాంతుడునగు శ్రీరామ చంద్రుని భజించి తరించుమని తన మనసు నుద్దేశించి త్యాగరాజ స్వామి బోధించుచున్నారు.

రాగ లక్షణము :

కన్నడ ప్రాచీనము 29వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స మ గ మ ద ని స

అవరోహణ : స ద ని ప మ గా మ రి స

ఇది రక్తి రాగము. ఇందు ప్రాచీన రచనలు సకృత్తుగా కానవచ్చుచున్నవి. 'స దా ని పా' అనునపుడు కైశికి నిషాదచ్ఛాయలు కనబడుచున్నవి. అదియే భాషాంగ స్వరూపము. దీనిని వెంకటమఖి సంప్రదాయమున 28వ మేళమగు హరికాంభోజి జన్యముగాను, భాషాంగముగాను చెప్పియున్నారు. కాని కాకలి నిషాద ప్రయోగములు రాగస్వరూపమును తెలియజేయునవిగా నుండుటవలనను, కైశికి నిషాద ప్రయోగములు ఛాయా మాత్రములుగా నుండుట వలనను దీనిని 29వ మేళముగనే చెప్పుట సమంజసమని పెద్దలు చెప్పియున్నారు. మహానుభావులైన క్షేత్రజ్ఞుల వారి పదము ఒకటి యీ రాగమున కలదు. ప్రాచీన రాగ స్వరూపము పదమునందు గమనించినచో స్పష్టము కాగలదు.

## కన్నడ - త్రిపుట

ప. భజరే భజమానస రామం ! భ॥

అ. ప. అజ ముఖ శుక వినుతం శుభ చరితం ! భ॥

చ. నిర్జితలోకం నిర్జిత శోకం
పాలిత ముని జన మధునా నృపపాకం ! భ॥

2. శంకర మిత్రం శ్యామల గాత్రం
శంకర జనగణ తాపత్రయ తమో మిత్రం ! ॥భ॥

3. ఘనసమ శాంతం భూజాకాంతం
వారముఖలదం త్యాగరాజ హృద్యాభ్యజం ! ॥భ॥

ప. స సా | గా - - || మ మా | పా - - ||
భ జ | రే - - || భ జ | మా - - ||

మ గా | మా పా || గా - మ పా | గ రి సా ||
న స | రా - || - - - - | - - మం ||

2. స సా | గ మ ప మ మ గ గా || మ దా | పా - - ||
భ జ | రే - - - - - - - || భ జ | మా - - ||

మ గా | మా పా || గా - ప ప | గ రి సా ||
న స | రా - || - - - - | - - మం ||

3. ద దా | దా - - || ద దా | దా - - ||
భ జ | రే - - || భ జ | మా - - ||

దా - నీ - | సా - - || దా - ని సా | ద ప మా ||
న - స - | రా - - || - - - - | - - మం ||

4. ద ద ప | ప మ ద ప మ గ మా || ద దా | దా - - ||
భ జ - | రే - - - - - - || భ జ | మా - - ||

దా - నీ - | సా - - || దా - ని సా | ద ప మా ||
న - స - | రా - - || - - - - | - - మం ||

5. ద దా । ద ని సీ ద ప మ మా ॥ పా ద ప ప మ మా । దా - - ॥
భ జ । రే - - - - - - ॥ భ - - జ - - । మా - - ॥

దా - గ - । సా - - ॥ దా - ని స । ద ప మా ॥
న - స - । రా - - ॥ - - - । - - మం ॥

6. ద దా । ద ని సా రి సి ని స దా ॥ ద దా । దా - - ॥
భ జ । రే - - - - - - - ॥ భ జ । మా - - ॥

దా - నీ - । సా - - ॥ ద పా । గ మ రీ సా ॥
న - స - । రా - - ॥ - - । - - - మం ॥

7. ప గా । రి గ మ గ రి స సా ॥ స దా । ప ద సి ద ద ప పా ॥
భ జ । రే - - - - - - ॥ భ జ । మా - - - - - - - ॥

స గా । రి గ మ గ రి స సా ॥ ద పా । గ మ రీ సా ॥
న స । రా - - - - - - ॥ - - । - - - మం ॥

స సా । గా - - ॥ మ మా । పా - - ॥ మ గా । - - - - ॥
భ జ । రే - - ॥ భ చ । మా - - ॥ న స । - - - - ॥

అ.ప. దా - నీ - । సా రీ ॥ గ మా । రీ సా ॥
అ - జ - । ము ఖ ॥ శు భ । వి ను ॥

దా - ని స । దా పా ॥ గ మా ద ప ప । గ మ రీ సా ॥
తం - - - । శు భ ॥ చ రి - - - । తం - - - ॥

ప సా । గా - - ॥ మ మా । పా - - ॥
భ జ । రే - - ॥ భ జ । మా - - ॥

మ గా | - - - - ||
న స | - - - - ||

చ. - - - | - - ప మ || ద దా | ని స ధ రి ||
- - - | - - భూ - || స మ | శాం - - - ||

సా - | - - ద రి || సా రి | ని స దా ||
తం - | - - భూ - || జా - | శాం - - ||

పా - | - - పా || ప ప ద | ప మ మా గ మ ||
తం - | - - వా || ర మ - | ణ - - ల - ||

దా - | ద ని స రి || సా - | దా పా ||
దం - | త్యా - - గ || రా - | జ హృ ||

గ మా ద ప ప | గ మ రి సా || స సా | గా - - ||
ద్భాం - - - - | తం - - - || భ జ | రే - - ||

మ మా | పా - - || మ గా | - - - - ||
భ జ | మా - - || న స | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "ఆశ లను పాశములను తెగగోసి దుస్సంగతులను చేసి శరీరమును దుర్వినియోగము చేసికొనక సౌందర్య నిధి వగు నిన్ను పరమాత్మవని నమ్మి హృదయమున నుంచుకొని పూజించుకొనెడి భాగ్యమును పొంది, భోగి శయనుడవును, శంకరాది దేవతలచే పూజింపబడెడి వాడవును, అగు నీకు దాసుడనై బ్రహ్మానంద సుఖములను పొందుచుంటిని. ఇట్టి అదృష్టమును పొందగలుగుట కన్న భాగ్యమేమున్నది?" అని అయ్యవారు ఆనంద పారవశ్యమున చెప్పుకొనుచున్నారు.

కన్నడ - త్రిపుట

ప. ఇదే భాగ్యము కాకేమి యున్నదిరా రామ ! ॥ఇదే॥

అ. ప. సదా నీ పద పంకజములను సమ్మతముగ సేవించు వా ! ॥ది॥

చ. సుందర దశరథ నందన హృదయార
